SRI VENKATESWARA UNIVERSITY
LIBRARY
TIRUPATI

# మధురాంతకం నరేంద్ర రచనలు - ఒక పరిశీలన

# MADHURANTHAKAM NARENDRA RACHANALU - OKA PARISEELANA

పిహెచ్.డి. డిగ్రీ కోసం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన

సిద్ధాంతగ్రంథం


పరిశోధిక
**యల్. మనోహరి**
ఎం.ఏ., ఎం.ఫిల్., బి.ఇడి,
కాంట్రాక్ట్ లెక్చరర్ ఇన్ తెలుగు
బి.ఎస్. కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల
చిత్తూరు.

పర్యవేక్షకుడు
**ఆచార్య కె. మునిరత్నం**
ఎం.ఏ., ఎం.ఫిల్, పిహెచ్.డి.,
జూ. డిప్లొమా ఇన్ తమిళ్,
డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లర్నింగ్స్ &
ప్రిన్సిపాల్, ఎస్.వి.యూ.కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్
తిరుపతి.

**తెలుగు అధ్యయనశాఖ**
**శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం**
**తిరుపతి - 517 502 (ఆం.ప్ర.)**



**ఫిబ్రవరి - 2016**

## <u>స్పష్టీకరణ పత్రం</u>

**"మధురాంతకం నరేంద్ర రచనలు–ఒక పరిశీలన"** అనే ఈ పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం నా స్వీయపరిశోధనా ఫలితం. ఈ సిద్ధాంత గ్రంథం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయనశాఖలోని ఆచార్య కె.మునిరత్నం గారి పర్యవేక్షణలో రూపొందించబడింది. ఈ గ్రంథం ఇంతకుముందు ఏ విశ్వవిద్యాలయానికీ గానీ, ఏ పట్టాకోసం గానీ, డిప్లొమా లేదా బిరుదుకోసం గానీ, సమర్పించలేదని స్పష్టీకరిస్తున్నాను.

తిరుపతి **(యల్.మనోహరి)**

తేది. 5-2-2016

**ఆచార్య కె. మునిరత్నం**
తెలుగు అధ్యయన శాఖ
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి-517502

**<u>స్పష్టీకరణ పత్రం</u>**

**"మధురాంతకం నరేంద్ర రచనలు-ఒక పరిశీలన"** అనే ఈ పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాన్ని యల్.మనోహరి నా పర్యవేక్షణలో నిర్మించింది. ఈ గ్రంథం ఇంతవరకు ఏ విశ్వవిద్యాలయానికీ గానీ, ఏ పట్టాకోసం గానీ, డిప్లొమా లేదా బిరుదుకోసం గానీ, సమర్పించలేదని స్పష్టీకరిస్తున్నాను.

(కె.మునిరత్నం)

తిరుపతి
తేది. 5-2-2016

# కృతజ్ఞతలు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో పిహెచ్.డి చేయాలని అడిగిన వెంటనే అంగీకరించి పర్యవేక్షణా బాధ్యతను వహించి, పరిశోధనా సమయంలో తగిన సూచనల్ని సలహాల్ని అందించి, ఈ సిద్ధాంత వ్యాసం సకాలంలో పూర్తికావడానికి కారణభూతులైన నా పూజ్య గురువర్యులు ఆచార్య కె. మునిరత్నంగారికి. . . . . . .

నా ఈ పరిశోధనా సమయంలో సందేహాల్ని తీర్చి సలహాల్ని అందించిన తెలుగు అధ్యయనశాఖ అధ్యాపక బృందానికి. . . . . ఉర్దూ విభాగం అధ్యాపకుడు డా॥ నిషార్ అహమద్‌గారికి, తెలుగు అధ్యయన శాఖలో పరిశోధన చేసిన డా॥ జి. ప్రసాద్‌గారికి . . . .

నేను పిహెచ్.డి పరిశోధన చేయడానికి అంతో ఇంతో కాలం వెసులుబాటును కల్పించిన గౌరవనీయులు బి.యస్. కణ్ణన్ కాలేజీ ప్రిన్సిపాల్ సి. ఆనందరెడ్డిగారికి, . . . ఆ కళాశాల సిబ్బందికి. . . .

నా చిన్నతనం నుంచి డిగ్రీ స్థాయిదాక అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసి చక్కగా చదివించిన పూజ్యులు మా అమ్మా, నాన్నలు యల్. నీలావతి, యమ్. లక్ష్మణరెడ్డిగార్లకు. . .

నేను ఈ స్థాయికి ఎదగడానికి కారణభూతులైన నా జీవిత భాగస్వామి యస్. చక్రపాణి గారికి, పిహెచ్.డి, చేయమని నన్ను ప్రోత్సహించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన యమ్. రాధకు, మిత్రులు డా॥ జ్యోతి, శ్రీదేవి,

ఉజ్వల, దీపా, డి. గాయత్రీ, సుమలత, సుశ్మిత, లీనా హేమలత, కె. క్రిష్ణజ్యోతి, నాగరాజ మేడమ్‌గార్లకు. . . పరిశోధనా సమయంలో నాకు చేదోడువాదోడుగా ఉన్న సోదరుడు ఎల్. చంద్రశేఖర్‌రెడ్డి అతని సతీమణి స్వాతికి, సోదరుడు రెడ్డెప్పసార్ గారికి, మా అన్నా వదినలు, లేట్ నాగరత్నంరెడ్డి రాజేశ్వరిగారికి. . .

నా ఈ సిద్ధాంత గ్రంథం సకాలంలో పూర్తి కావడానికి ప్రోత్సహించి అన్ని విధాల సహకరించి నన్ను ముందుకు నడిపించిన నా ముద్దుల కుమారులు సి. నవీన్‌కుమార్, టి.సి. శ్రీకాంత్‌లకు విద్యాశ్రమమ్ స్కూల్ కరస్పాండెంట్స్ నిర్మల, గిరిజ, మేడంగార్లకు...

నా యీ పరిశోధనకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో సహాయసహకారాల్ని అందించిన అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

(యల్. మనోహరి)

# ప్రవేశిక

నేను ఇంటర్మీడియట్ చదివే రోజుల నుంచీ దిన, వార, మాస పత్రికల్లో వచ్చే కథల్ని, సీరియల్స్‌ని, నవలల్ని చాలా ఇష్టంగా చదివేదాన్ని. ఎం.ఏ., తెలుగు చదివిన తర్వాత ఒక సాహిత్య విద్యార్థిగా అన్ని రకాల సాహిత్య ప్రక్రియల్ని చదివేదాన్ని. పరిశోధన చేయాలని నాలో కోరిక కలిగినపుడు, ఎవరైనా ఒక వ్యక్తి రచనలపై పరిశోధన చేస్తే బాగుంటుందనుకున్నాను. ఆచార్య కె. మునిరత్నం సార్‌తో సంప్రదించి మధురాంతకం నరేంద్ర కథలపై పరిశోధన చేస్తానని చెప్పాను. సార్ కూడా అంగీకరించారు. 'మధురాంతకం నరేంద్ర కథలు – ఒక పరిశీలన' అనే శీర్షికతో 22 కథల పై పరిశోధన చేసి ఎం.ఫిల్ డిగ్రీని పొందాను.

నేను ఎం.ఫిల్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, పిహెచ్.డి చేయాలనుకొని మధురాంతకం నరేంద్ర ఇంకా ఏమైనా రచనలు చేశారా అని పరిశీలించాను. నరేంద్ర పదమూడు కథలు గల మరో సంపుటాన్ని ప్రకటించాడు. అంతేకాదు, మూడు నవలలు ఐదు నాటికలు, పదిహేను కవితలు కూడా రచించాడు. వీటి అన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆచార్య కె. మునిరత్నం సార్‌ను కలిసి మధురాంతకం నరేంద్ర రాసిన అన్ని రచనల పైన పరిశోధన చేస్తానని చెప్పాను. సార్ కూడా సానుకూలంగా స్పందించి "మధురాంతకం నరేంద్ర రచనలు – ఒక పరిశీలన" అనే అంశాన్ని నా పిహెచ్.డి, పరిశోధనకు అంశంగా సూచించారు.

మధురాంతకం నరేంద్ర రచించిన రచనలన్నింటినీ చదివిన తర్వాత నా సిద్ధాంత గ్రంథ రచనా సౌలభ్యం కోసం పరిశోధనా అంశాన్ని ఆరు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం: మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు

రెండో అధ్యాయం: మధురాంతకం నరేంద్ర కథలు

మూడో అధ్యాయం: మధురాంతకం నరేంద్ర నవలలు

నాల్గో అధ్యాయం: మధురాంతకం నరేంద్ర నాటికలు

ఐదో అధ్యాయం: మధురాంతకం నరేంద్ర కవితలు

ఆరో అధ్యాయం: మధురాంతకం నరేంద్ర రచనలు భాషా విశేషాలు

# విషయసూచిక

ప్రవేశిక

**1. మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు 1-23**

1.1. జన్మస్థలం

1.2. తల్లిదండ్రులు

1.3. కుటుంబం

1.4. విద్యాభ్యాసం

1.5. రచనలు

1.5.1. కథలు

1.5.1.1. కుంభమేళా

1.5.1.2. అస్తిత్వానికి అటూ యిటూ

1.5.1.3. రెండేళ్ళ పద్నాలుగు

1.6. కవితలు

1.7. నవలలు

1.8. నాటికలు

1.9. అనువాద రచనలు

1.10. పరిశోధక వ్యాసాలు

1.11. నరేంద్ర స్థాపించిన సాహితీ సంస్థ

1.12. అవార్డులు

1.13. రేడియో ప్రసంగాలు

1.14. నిర్వహించిన పదవులు

1.15. న్యాయ నిర్ణేతగా

1.16. నరేంద్ర వ్యక్తిత్వం

1.17 రచనలకు ప్రేరణ

1.17.1. కథలు రాయడానికి ప్రేరణ

1.17.2. నవలలు రాయడానికి ప్రేరణ

1.17.3. నాటికలు రాయడానికి ప్రేరణ

1.17.4. కవితలు రాయడానికి ప్రేరణ

**2. మధురాంతకం నరేంద్ర కథలు 24-104**

2.0. ఉపోద్ఘాతం

2.1. మధురాంతకం నరేంద్ర కథలు - వస్తు వైవిధ్యం

2.1.1. స్త్రీ సమస్యల్ని చిత్రించే కథలు

2.1.2. స్నేహ సంబంధ కథలు

2.1.3. సామాజిక సమస్యల కథలు

2.1.4. శ్రమను చిత్రించే కథలు

2.1.5. విశ్వాసాలు నేపథ్యంగా గల కథలు

2.1.6. ఆర్థికాంశాల్ని చిత్రించే కథలు

2.1.7. మనస్తత్వ చిత్రణ కథలు

2.1.8. వివాహ సంబంధ కథలు

2.2. పాత్ర చిత్రణ

2.2.1. పురుష పాత్రలు

2.2.1.1. పెత్తందారీ పాత్రలు

2.2.1.2. వ్యాపారి పాత్రలు

2.2.1.3. ఆదర్శ పాత్రలు

2.2.1.4. నీచ పాత్రలు

2.2.1.5. సాంప్రదాయ పాత్రలు

2.2.1.6. పల్లెటూరి వాళ్ళ పాత్రలు

2.2.1.7. వృత్తి పాత్రలు

2.2.1.7.1. జర్నలిస్టు పాత్రలు

2.2.1.7.2. చిరుద్యోగి పాత్ర

2.2.1.7.3. లాయరు పాత్ర

2.2.1.7.4. కళాకారుని పాత్ర

2.2.2. స్త్రీ పాత్రలు

2.2.2.1. ఆదర్శపాత్రలు

2.2.2.2. కష్టజీవి పాత్ర

2.2.2.3. నీతిబాహ్యమైన పాత్ర

2.2.2.4. అవకాశవాద పాత్రలు

2.2.2.5. సాహసవంతురాలి పాత్ర

2.2.2.6. వస్తు వ్యామోహంగల పాత్ర

2.2.2.7. నేరస్వభావం గల పాత్ర

2.2.2.8. వృత్తి పాత్ర

2.2.2.9. ఆత్మాభిమానంగల పాత్ర

2.3. మధురాంతకం నరేంద్ర కథల్లో సామాజిక అంశాలు

2.3.1. పల్లెటూరి జీవితం

2.3.2. పట్టణ జీవితం

2.3.3. మధ్యతరగతి జీవితం

2.3.4.వృత్తి జీవితం

2.3.5. స్త్రీ జీవితం

2.3.6. వివాహ వ్యవస్థ

2.3.7. మానవీయ సంబంధాలు

2.3.8. వ్యాపార జీవితం

2.3.9. రాజకీయ జీవితం

2.3.10. ఉద్యోగ జీవితం

2.3.11. వేశ్యా జీవితం

2.3.12. సాంప్రదాయ జీవితం

2.3.13. విశ్వాస జీవితం

2.3.14. జానపదన్యాయం

2.4. మధురాంతకం నరేంద్ర కథలు శైలి–శిల్పం

2.4.1. సంఘటనాశిల్పం

2.4.2. పాత్ర చిత్రణాశిల్పం

**3. మధురాంతకం నరేంద్ర నవలలు** **105–163**

3.1. మధురాంతకం నరేంద్ర నవలలు వర్గీకరణ

3.1.1. 'భూచక్రం' – వ్యాపార సంబంధ నవన

3.1.2. 'సహగమనం' – కుటుంబ సంబంధ నవల

3.1.3. ఆమ్స్టర్‌డాంలో అద్భుతం – యాత్రా సంబంధ నవల

3.2. మధురాంతకం నరేంద్ర నవలలు – పాత్ర చిత్రణ

3.2.1. పురుష పాత్రలు

3.2.1.1. కౌలు రైతు పాత్ర

3.2.1.2. రియల్ ఎస్టేట్ బ్రోకరు పాత్రలు

3.2.1.3. భూస్వామి పాత్రలు

3.2.1.4. సెటిల్‌మెంట్ చేసే పాత్ర

3.2.1.5. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు పాత్ర

3.2.1.6. చైతన్యవంతమైన పాత్ర

3.2.1.7. స్నేహపూరిత పాత్రలు

3.2.1.8. ప్రేమ పాత్రలు

3.2.1.9. మోసపూరిత పాత్రలు

3.2.1.10. ప్రొఫెసర్ పాత్ర

3.2.1.11. తాత్విక పాత్ర

3.2.2. స్త్రీ పాత్రలు

3.2.2.1. విధివంశిత పాత్ర

3.2.2.2. నిరుపేద పాత్ర

3.3. మధురాంతకం నరేంద్ర నవలల్లో సామాజిక అంశాలు

3.3.1. కుటుంబ జీవనం

3.3.2. వ్యాపార జీవితం

3.3.3. యాత్రా జీవితం

3.4. మధురాంతకం నరేంద్ర నవలల్లో శైలి–శిల్పం

**4. మధురాంతకం నరేంద్ర నాటికలు** **164–203**

4.1. మధురాంతకం నరేంద్ర నాటికలు సంక్షిప్త పరిచయం

4.1.1. నిరంతరద్వయం

4.1.2. మాయ లేడి

4.1.3. గమ్యం - గమనం

4.1.4. దయచేసి తలుపులు తెరవండి

4.1.5. పెళ్ళిళ్లు జరిగేచోటు

4.2. మధురాంతకం నరేంద్ర నాటికలు - పాత్ర చిత్రణ

4.2.1. పురుష పాత్రలు

4.2.1.1. పేరులేని పాత్రలు

4.2.1.2. మోసపోయిన పాత్రలు

4.2.1.3. ఆదర్శపాత్రలు

4.2.1.4. వ్యవసాయదారుల పాత్ర

4.2.1.5. పెళ్ళికొడుకు పాత్రలు

4.2.1.6. ఆగంతకుని పాత్ర

4.2.2. స్త్రీ పాత్రలు

4.2.2.1. మోసపూరిత పాత్ర

4.2.2.2. సాంప్రదాయ పాత్రలు

4.2.2.3. ధనవ్యామోహం గల పాత్ర

4.3. మధురాంతకం నరేంద్ర నాటికలు - సామాజిక-అంశాలు

4.3.1. జానపద జీవితం

4.3.2. మోసపూరిత జీవితం

4.3.3. వ్యవసాయదారుని జీవితం

4.3.4. ఆదర్శ జీవితం

4.4. మధురాంతకం నరేంద్ర నాటికలు శైలీ–శిల్పం

4.4.1. సంఘటన ఘటనా శిల్పం

4.4.2. సన్నివేశ కల్పనా శిల్పం

4.4.3. సంభాషణా శిల్పం

4.4.4. శీర్షికా శిల్పం

**5. మధురాంతకం నరేంద్ర కవితలు** **204–256**

5.1. వచన కవిత్వం – ప్రాచ్య–పాశ్చాత్యుల నిర్వచనాలు

5.2. వచన కవిత్వం – స్వరూప స్వభావాలు

5.3. మధురాంతకం నరేంద్ర కవితలు – వర్గీకరణ

5.3.1. మానవ సంబంధ కవితలు

5.3.1.1. బహిష్కృత గీతం

5.3.1.2. మార్మికరాగం

5.3.1.3. ప్రస్థానం

5.3.1.4. మాయాలాంతరు

5.3.2. సమాజ సంబంధ కవితలు

5.3.2.1. వర్తమానం

5.3.2.2. కదలిక

5.3.2.3. జీవనం

5.3.2.4. కలకత్తా కల

5.3.2.5. సాహితి

5.3.3. తత్వసంబంధ కవితలు

5.3.3.1. వైరుధ్యాలు

5.3.4. మత సంబంధ కవితలు

5.3.4.1. హేల

5.3.4.2. యే పాసేజ్ టు డెత్

5.3.5. ప్రకృతి సంబంధ కవితలు

5.3.5.1. వొకమరణం రెండు స్మృతి గీతాలు

5.3.5.2. వైమాయిని

5.3.5.3. అసంగతాంతం

5.4. సామాజిక స్పృహ

5.5. సాదృశ్యాలు

5.6. నరేంద్ర కవితల్లో శైలీ-విశేషం

**6. మధురాంతకం నరేంద్ర రచనలు - భాషా విశేషాలు 257-271**

6.1. జాతీయాలు

6.2. సామెతలు

6.3. అలంకారాలు

6.4. జంటపదాలు

6.5. ధ్వన్యనుకరణ శబ్దాలు

6.6. మాండలిక పదాలు

6.7. నిందార్థక పదాలు

6.8. ఇంగ్లీషు పదాలు

6.9. హిందీ వ్యాక్యాలు

6.10. ఉర్దూ వ్యాక్యాలు

**ఉపసంహారం** **272-276**

**ఆధారగ్రంథాలు** **277-279**

**44-45**

# మొదటి అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు

# 1. మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు

ఈ పుణ్య భూమిలో ఆధునిక యుగంలో పలువురు రచయితలు పలురకాలైన సాహిత్య ప్రక్రియల్ని పండించారు, పండిస్తున్నారు. ఈ కోవకు చెందిన రచయితే మధురాంతకం నరేంద్ర.

కొంత మంది నవలల్ని రాశారు. కొంతమంది కథల్ని రాశారు. మరికొంతమంది కవితల్ని రాశారు. ఇంకొంతమంది నాటికల్ని రాశారు, రాస్తున్నారు. అయితే నరేంద్ర ఈ నాలుగు విధాలైన ప్రక్రియల్ని చేపట్టి నిర్వహించారు. చిత్తూరు జిల్లా రచయితల్లో చెప్పుకోదగ్గ వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు.

ఒక రచయిత రచనలపై పరిశోధన చేయదలచుకున్నప్పుడు పరిశోధకుడు ఆ రచయిత జీవిత విశేషాల్ని తెలియచెప్పడం అతని ముఖ్యకర్తవ్యం ధర్మం కూడా. ఆ ఉద్దేశంతో మధురాంతకం నరేంద్రగారి జీవిత విశేషాల్ని, రచనల్ని ఈ అధ్యాయంలో పొందుపరిచాను.

## 1.1. జన్మస్థలం:

మధురాంతకం నరేంద్రగారు 16.07.1957వ సంవత్సరంలో రమణయ్యగారి పల్లెలో జన్మించాడు. ఆ వూరు చిత్తూరు జిల్లా పాకాల మండలంలో ఉంది. నరేంద్రగారు జన్మించే నాటికి అది చిన్న కుగ్రామం. పచ్చని పైరుపంటలు ఒక ప్రక్క, చిట్టడవుల సోయగాలు, మరోప్రక్క పచ్చని పొలాలు ఆ వూరి రమణీయతను పెంచాయి. ఆ గ్రామానికి సమీపంలో దామలచెరువు అనే పెద్ద ఊరు ఉంది.

రాయలసీమలోనే మామిడి పళ్లకు మంచి వ్యాపార కేంద్రంగా ఆ ఊరికి పేరు ఉంది. సుప్రసిద్ధ కథకులు మధురాంతకం రాజారాంగారు. ఆ ఊరిలో పుట్టి పెరగడం వల్ల తెలుగు కథకులకు సాహితీప్రియులకు, పాఠకులకు ఆ ఊరు సుపరిచితమే. ఆ రచనా వారసత్వమే రాజారాం కొడుకైన నరేంద్రకు కూడా అబ్బినట్లు తెలుస్తుంది. తండ్రికి మించిన తనయుడుగా రచనలు సాగిస్తున్నాడు. ఆ కారణంగా ఆ వూరి పేరు తెలుగు సాహితీ లోకంలో అన్ని దిశలకు వ్యాపించింది. రమణయ్యగారి పల్లె తండ్రీ కొడుకులనే ఇద్దరు కథకులకు జన్మనిచ్చింది. వారిద్దరూ జన్మభూమి ఋణం తీర్చుకున్నామన్నట్లుగా ఆ వూరి ఖ్యాతిని ఇనుమడింపజేశారు.

## 1.2. తల్లిదండ్రులు:

మధురాంతకం నరేంద్ర తల్లి కలువకొలను నాగభూషనమ్మ. ఆమె ఆదర్శ గృహిణి. తండ్రి మధురాంతకం రాజారాం. వీరు మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయులుగా పనిచేశారు. సుమారు నాలుగు వందలకు పైగా కథలు రాశారు. "బరువు గుండెల స్పందనల్ని, విభిన్న కోణాలమానవ జీవన సరళిని, విభిన్న ప్రవృత్తులరాగద్వేషాల్ని, ఆశ నిరాశల గమనాల్నీ కథల మణిహారాలుగా, వాస్తవికతా నేపథ్యంలో వివిధ సామాజికాంశాలకు సాక్షీభూతాలుగా నిలిచిన పాత్రల చిత్రణలో సన్నివేశాల కల్పనతో తనదైన ఒరవడిని సృష్టించి, కథా సంవిధానంలో అందెవేసిన చేయిగా, సీమ ప్రతినిధిగా తెలుగు సాహిత్య లోకంలో అగ్రస్థానాన నిలిచిన కథా

చక్రవర్తి, నవలాకారుడు, నాటకకర్త, గేయ రచయిత, శ్రీ మధురాంతకం రాజారాం"[1] అటువంటి సాహితీవేత్త కుమారుడు మధురాంతకం నరేంద్ర.

## 1.3. కుటుంబం:

కలువకొలను నాగభూషణమ్మ, మధురాంతకం రాజారాం దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్దవాడు నరేంద్ర. రెండవవాడు మహేంద్ర. మహేంద్ర కూడా కథకుడే. వృత్తిరీత్యా బ్యాంకు ఉద్యోగి. విధి వక్రించిన కారణంగా విధి నిర్వహణకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు.

నరేంద్రగారి ధర్మపత్ని కలువకొలను శ్రీలత. ఇతనికి ఇద్దరు అమ్మాయిలు. మొదటి అమ్మాయి పేరు మధురాంతకం సింధూర. రెండో అమ్మాయి పేరు మధురాంతకం ఇందుమిత్ర.

## 1.4. విద్యాభ్యాసం:

నరేంద్ర తండ్రి వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు కావడం వల్ల ఆ కుటుంబంలో తండ్రి ప్రభావం కొడుకులపై ప్రగాఢంగా పడిందని చెప్పవచ్చు.

నరేంద్ర దామల్ చెరువు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నాడు. అక్కడే 1972వ సంవత్సరంలో S.S.C. పాస్ అయ్యాడు. ఇంటర్మీడియట్ ప్రయివేటుగా చదువుకున్నాడు. శ్రీ వేంకటేశ్వరా ఆర్ట్స్ కళాశాలలో

1. సీమ సాహితీ రత్నాలు — డా॥ కొత్వాలు అమరేంద్ర — పు-94

1979వ సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశాడు. ఈ విశ్వవిద్యాలయంలోనే 1981వ సంవత్సరంలో యమ్.ఎ. ఇంగ్లీషు డిగ్రీని పొందాడు. ఆ తర్వాత 'రవీంద్రనాథ టాగోర్ కథానికలు-ఒక అధ్యయనం' అనే అంశం పై పరిశోధన చేసి యం.ఫిల్ పట్టాను తీసుకున్నాడు. ఆ తర్వాత "నయనతార సాగల్ కల్పనా సాహిత్యం-ఒక అధ్యయనం" అనే అంశం పై పరిశోధన చేసి 1993వ సంవత్సరంలో డాక్టరేట్ పట్టాను స్వీకరించాడు.

**1.5. ఉద్యోగ జీవితం:**

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖలో 1985లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి 2000 సం॥లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్ పొందాడు. ఆ తర్వాత 2007లో ప్రొఫెసర్ పదవిని చేపట్టి ఇప్పటి వరకు ఆ పదవిలోనే కొనసాగుతున్నాడు.

**1.5. రచనలు:**

మధురాంతకం నరేంద్ర మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగాడు. ఉద్యోగ రీత్యా నగరంలో ఉంటున్నాడు. ఈ కారణాల వల్ల ఇతనికి అథమ, మధ్య ఉన్నత వర్గాల ప్రజల జీవన విధానం, ఒడిదుడుకులు, కష్టనష్టాలు, సుఖసౌఖ్యాలు అన్నీ కరతలామలకమే. అయినా ఈయన పేద, దళిత, దిగువ, మధ్యతరగతి ప్రజల సాధక బాధకాలను తన రచనలకు వస్తువుగా స్వీకరించాడు. తండ్రి నుంచి రచనా వ్యాసంగాన్ని వారసత్వంగా ఒడిసి

పట్టుకున్నాడు. చక్కని సామాజిక స్పృహతో, తండ్రిగారి స్ఫూర్తితో కలం పట్టాడు. వివిధ ప్రక్రియల్లో రచనలు చేశాడు, చేస్తున్నాడు. నరేంద్ర రచనల్ని ఐదు రకాలుగా వర్గీకరించవచ్చు అవి:

1. కథలు
2. నవలలు
3. కవితలు
4. నాటికలు
5. అనువాద రచనలు

వీటిలో మొదటి నాలుగు సృజనాత్మక రచనల్ని మాత్రం నా పరిశోధనకు తీసుకున్నాను.

**1.5.1. కథలు:**

తల్లిదండ్రుల నుంచి ఆస్తి సంపద వారసత్వంగా వస్తుంది కానీ; నరేంద్రకు తండ్రి నుంచి సాహిత్య సంపద వారసత్వంగా వచ్చిందని చెప్పవచ్చు.

మధురాంతకం రాజారాంగారు కథక చక్రవర్తిగా వాసికెక్కారు. వారి ఒరవడిలో నరేంద్ర సాహితీ రచనల మెలకువలు దిద్ది నేర్చుకున్నారు. వారి అడుగుజాడల్లో నడిచి ఇప్పటి వరకు 70 కథలు రాసి తండ్రికి తగ్గ తనయుడనిపించుకున్నాడు. ఈయన రాసిన కథలను మూడు సంపుటాలుగా వెలువరించాడు. అవి:

1. కుంభమేళా

2. అస్తిత్వానికి అటూయిటూ

3. రెండేళ్ళ పద్నాలుగు

**1.5.1.1. కుంభమేళా:**

ఈ సంపుటంలో మధురాంతకం నరేంద్ర రాసిన 13 కథలున్నాయి అవి:

1. మిత్ర- ఆంధ్రప్రభ, వారపత్రిక-17-8-1988లో ప్రచురించబడింది.

2. కాకులు-గద్దలు- ఈ కథ 1988, విపుల మాస పత్రికలో ప్రచురించబడింది.

3. మృగతృష్ణ- నవంబర్ 1988, స్వాతి మాస పత్రికలో ప్రచురించబడింది.

4. అత్యాచారం- 26 జూలై 1991 నాడు ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురించబడింది.

5. నాలుగు కాళ్ల మండపం- ఇండియా టుడె: 06.04.1993లో ప్రచురించబడింది

6. నిత్యమూ-నిరంతరమూ- ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక 3-9 నవంబరు 1993 నాడు ప్రచురించబడింది.

7. జాతరలో వేషదారి-సెప్టెంబరు 1993 ఆహ్వానం మాస పత్రికలో ప్రచురించబడింది.

8. గమనం-ఇండియా టుడే 6-21, డిసెంబరు 1994లో ప్రచురించబడింది

9. నిరంతర ద్వయం-రచన మాసపత్రిక డిసెంబరు 1994లో ప్రచురించబడింది

10. కుంభమేళా-వినూత్న కథ-మే 1996లో ప్రచురించబడింది

11. చోటు-ఆగష్టు 1996, ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో ప్రచురించబడింది.

12. గమ్యం-ఈ కథ ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక-1-8 సెప్టెంబరు 1997లో ప్రచురించబడింది.

13. యుగసంధి-ఈ కథ 23-30 జనవరి 1998, ఆంధ్రజ్యోతి వార పత్రికలో ప్రచురించబడింది.

తాను ఈ కథలు రాయటానికి గల నేపథ్యాన్ని గూర్చి మధురాంతకం నరేంద్ర ఇలా తెలిపాడు. "ఏదైనా రాయకుండా వుండడానికి ప్రయత్నించి విఫలుడైనప్పుడే రాయాలని అనుకుంటాను నేను. పూర్తిగా మంచి తనమే మూర్తీభవించిన మనషులెలా వుండరో అలాగే చెడునే రూపుదిద్దుకున్న మనుషులూ వుండరని నాకు సాహిత్యం నేర్పింది. ప్రతి వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని సజావుగా తీర్చిదిద్దుకున్నపుడే సమాజం బాగుపడుతుందని అర్థమైంది. కథానికా రచన నాకు సాహిత్య సాధనగానూ, వ్యక్తిగత శోధనగానూ, ప్రాపంచిక అవగాహనా వేదికగానూ, సత్యాన్వేషణ వాహికగానూ తోడ్పడింది. క్రమంగా నేను ప్రతి రచయిత తన

కోసమే రచనలు సాగించాలని తెలుసుకున్నాను. సర్వ మానవాళికి తనకూ తేడా లేదని తెలుసుకున్న రచయిత, తన అంతఃప్రపంచానికి బాహ్య ప్రపంచానికి తేడా ఉండదని తెలుసుకోగలుగుతాడని నాకర్థమైంది. రచన చేయడమన్నది వొక ప్రయాణం లాంటిదేనని నాకు తెలిసి వచ్చింది" అని రచయిత తన అభిప్రాయాన్ని తెల్పాడు. ఈ అనుభవాలతోనే నరేంద్ర సామాజిక స్పృహతో కూడిన కథలు రాశాడని చెప్పవచ్చు.

**1.5.1.2. అస్తిత్వానికి అటూ ఇటూ:**

ఈ సంపుటంలో తొమ్మిది కథలున్నాయి. తిరుపతిలోని మహేంద్ర పబ్లికేషన్స్ అనే సంస్థ ఈ గ్రంథాన్ని 2005 జనవరిలో వెలువరించింది. ఈ పుస్తక ప్రచురణకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కొంత ఆర్థిక సహాయాన్ని అందించింది. ఇందులోని కథలు ఇవి:

1. **నెంబర్ 1947 సంతోషాబాద్ పాసింజెరు:** ఈ కథ నవలంబరు 1998లో 'రచన ఇంటింటి పత్రిక'లో ప్రచురించబడింది.

2. **పురోహిత పరిషత్:** ఈ కథ 13 సెప్టెంబరు 1999లో ఆంధ్రప్రభ సచిత్రవార పత్రికలో ప్రచురించబడింది.

3. **ముక్క–పుల్ల:** ఈ కథ ఇండియాటుడే వార్షిక సంచిక, 2000లో ప్రచురించబడింది.

4. **వొక ఇంద్రధనస్సు విరిసే ముందు:** ఈ కథ 19 జూన్ 2001లో ఇండియాటుడేలో ప్రచురించబడింది.

5. **అస్తిత్వానికి అటూ ఇటూ:** ఈ కథ సెప్టెంబరు 2001, విపులలో ప్రచురించబడింది.

6. **మూగబోయిన పాట:** ఇది 31 డిసెంబరు 2002, ఇండియాటుడేలో ప్రచురించబడింది.

7. **మహిమ:** ఈ కథ ఇండియాటుడే వార్షిక సంచిక 2002లో ప్రచురించబడింది.

8. **డోలనం:** ఇది నవంబరు 2002, పత్రిక దీపావళి సంచికలో ప్రచురించబడింది.

9. **నిన్నటికీ రేపటికీ మధ్య:** ఈ కథ 24 జూన్ 2003 ఇండియాటుడేలో ప్రచురించబడింది.

ఈ కథా సంకలనాన్ని చదివాక ప్రముఖ సాహితీ విమర్శకులు వల్లంపాటి వెంకట సుబ్బయ్యగారు ఇలా వ్యాఖ్యానించారు.

“నరేంద్ర కథల్లో రెండు లక్షణాలు ప్రముఖంగా కనిపిస్తాయి. అందులో ఒకటి ప్రభావ జాలాన్ని ఉద్యమాన్నీ సంపూర్ణంగా ఆమెదించలేకపోవటం ఇది వ్యవస్థకు సంబంధించిన అంశం. ఇక రెండవది కథా వస్తువుల ఆవిష్కరణకు

సంఘర్షణను ఆధారం చేసుకోవటం. ఇది శిల్పానికి సంబంధించిన అంశం"[1] అంటారు.

**1.5.1.3. రెండేళ్ళ పద్నాలుగు:** ఇది మధురాంతకం నరేంద్ర రాసిన మూడవ కథా సంకలనం ఇందులో 13 కథలున్నాయి.

1. **ప్రత్యర్థి:** ఈ కథ జనవరి 2010, విపుల మాస పత్రికలో ప్రచురించబడింది.
2. **నమ్మకం:** ఈ కథ 12 మార్చి 2008, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.
3. **ప్రహేళిక:** ఈ కథ 26 డిసెంబరు, 2006, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.
4. **అబద్ధం:** ఈ కథ ఏప్రిల్ 2009లో చినుకు మాస పత్రికలో ప్రచురించబడింది.
5. **నిషా:** ఇది జనవరి 2006, అరుణతారలో ప్రచురించబడింది.
6. **మూల కారణం:** ఈ కథ 10 జూన్ 2009, నవ్య వారపత్రికలో ప్రచురించబడింది
7. **హరేరామ హరేకృష్ణ రోడ్డు:** ఈ కథ 28, ఏప్రిల్ 2010, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.

---

1. కరచాలనమ్ – పు:177 అస్తిత్వానికి అటూ ఇటూ

**8. హింస రచన:** ఈ కథ డిసెంబరు 2005, సాహిత్య నేత్రంలో ప్రచురించబడింది.

**9. ప్రార్థన:** ఈ కథ 31 జనవరి 2010, వార్త దినపత్రికలో ప్రచురించబడింది.

**10. దొంగతనం:** ఈ కథ 5 జూలై 2009, ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురించబడింది.

**11. మేరా గావ్‌కో జానా:** ఈ కథ జూలై 2009, చినుకు మాస పత్రికలో ప్రచురించబడింది.

**12. న్యాయం:** ఈ కథ 2009, నవ్య దీపావళి సంచికలో ప్రచురించబడింది.

**13. చిత్రలేఖ:** ఈ కథ మార్చి 2010, పాలపిట్టలో ప్రచురించబడింది.

ఈ కథా సంపుటికి ముందు మాట రాస్తూ బి. తిరుపతిరావుగారు ఇలా అభిప్రాయపడ్డారు. "ఈ సంపుటిలోని నరేంద్ర కథలు ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణాలకు వలస వచ్చిన వారివి. పట్టణాలలో వాళ్లు ఎదుర్కొనే ఇబ్బందులనూ, ఆ ఇబ్బందులు వాళ్ల అస్తిత్వాన్ని అతలాకుతలం చేస్తున్న తీరును, అంతకంటే ఎక్కువగా Pre-Modern Communitarian ధ్వంసమయి మనుషులు వ్యక్తులుగా (Individuals) దిగజారటంలో ఉన్న దారుణాలు ఈ కథల్లో ప్రతిఫలిస్తున్నాయి. కుల వృత్తులు అమలు జరుగుతున్న కాలంలో ఆ సామాజిక శ్రమ విభజనలో, హింస ఏదో ఒక స్థాయిలో ఉన్నప్పటికీ, అవి ధ్వంసమైన తరువాత

ప్రత్యామ్నాయాల్ని చూపించలేని ఆధునిక వ్యవస్థల్లో మనుషులు మరింత హింసకు గురవుతున్న తీరును కూడా నరేంద్ర కథలు చిత్రిస్తాయి"[1]. వీరి అభిప్రాయాలకు నిలువెత్తు సాక్ష్యాలుగా వీరి కథలు నిలుస్తున్నాయి.

**1.6. కవితలు:**

మధురాంతకం నరేంద్ర కలం నుండి కథలు, నవలలేగాదు కవితలు వెలువడ్డాయి. వీరి కవితలు సుమారు 24 వరకూ ఉన్నాయి. వీటిలో పదిహేడు ముద్రితాలు, ఏడు అముద్రితాలు ఉన్నాయి.

**ముద్రిత కవితలు:**

1. బహిష్కృత గీతం
2. వైరుధ్యాలు
3. మార్మిక రాగం
4. ప్రస్థానం
5. వర్తమానం
6. మాయులాంతరు
7. హేల
8. కదలిక

---

1. రెండేళ్ల పద్నాలుగు పు:169, [illegible]

9. టెస్ట్‌మేచ్

10. ఒక మరణం – రెండు స్మృతి గీతాలు

11. జీవనం

12. దాగుడు మూతలు

13. కలకత్తా కల

14. వైమాయిని

15. అసంగతాంతం

16. యే పాసేజ్‌టు డెత్

17. సాహితి.

**అముద్రిత కవితలు:**

1. ప్రబుద్ధుడి వీలునామా

2. హృదయాలు

3. స్క్వేర్ వన్

4. కనిపించుట లేదు

5. చరమాంకం

6. అంతరంగం

7. అనుగతరాగం వంటివి ఉన్నాయి.

వీరి కవితలు ఆహ్వానం, సాహిత్య ప్రస్థానమ్, వార్త, పాల పిట్ట వంటి పత్రికల్లో ప్రచురించబడ్డాయి. వీరు ఆకాశవాణి, చైతన్య భారతిలాంటి ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసే కవి సమ్మేళనాల్లో పాల్గొని కవితలు చదివారు. చక్కని సామాజిక స్పృహ కలిగిన వీరి కవితలు పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా ఉన్నాయి.

**1.7. నవలలు:**

మధురాంతకం నరేంద్ర రాసిన నవలలు మూడు అవి: 1. భూచక్రం, 2.సహగమనం 3. ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం.

**1. భూచక్రం:** ఈ నవల ఆంధ్రప్రభ దినపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడింది. దీనిని గురించి "వర్తమాన సామాజిక విషాద బీభత్సాన్ని దృశ్యీకరించిన నవల" అంటూ సింగమనేని నారాయణ విశ్లేషించారు.

**2. సహగమనం:** ఈ నవల భారతి, మాసపత్రికలో ప్రచురించబడింది. ఇది కుటుంబ జీవన విధానాలను మన కళ్లకు కట్టినట్లు చిత్రిస్తుంది.

**3. ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం:** ఆచార్య నరేంద్ర, ఆచార్య గుర్రంకొండ గుర్రం రౌతు, వీళ్ళిద్దర

అక్కడ జరిగిన విశేషాల్ని తిరుగు ప్రయాణంలో విమానాశ్రయంలో వాళ్ళ బాధను, ప్రాణాలతో వాళ్ళు ఇఇంటికి తిరిగి రావడమనే అద్భుతాంశమే ఇందులోని కథ.

**1.8. నాటికలు:**

మధురాంతకం నరేంద్ర 8 నాటికల్ని రాశారు అవి ఆకాశవాణి తిరుపతి, కడప కేంద్రాలలో ప్రసారమయ్యాయి.

1. మోడరన్ పనిమనిషి-ఆంధ్రప్రభ వారపత్రిక 12.04.1978
2. మానవి-ఏ.ఐ.ఆర్., కడప
3. నిరంతర ద్వయం-శ్రవ్య నాటకం
4. మాయలేడి- ఏ.ఐ.ఆర్., తిరుపతి
5. గమ్యం-గమనం-ఏ.ఐ.ఆర్., తిరుపతి
6. ఇంద్రధనస్సు-ఏ.ఐ.ఆర్., తిరుపతి
7. దయచేసి తలుపులు తెరవండి-ఏ.ఐ.ఆర్, తిరుపతి
8. పెళ్ళిళ్లు జరిగే చోటు-ఏ.ఐ.ఆర్., తిరుపతి

**1.8. సాహిత్య వ్యాసాలు:**

మధురాంతకం నరేంద్ర రాసిన వ్యాసాలు దాదాపు పదిహేను వరకూ ఉన్నాయి. అవన్నీ సాహితీ వ్యాసాలే. వాటిలో ఇచ్ఛాపురపు జగన్నాధరావు,

కొలకలూరి ఇనాక్ వంటి ప్రసిద్ధ కథకుల రచనలపైన, వడ్డెర చండీదాస్, శరత్ చంద్ర చటర్జీ లాంటి నవలాకారుల పైన వీరి వ్యాసాలు వెలువడ్డాయి. ఇవే కాకుండా, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి లాంటి దిన పత్రికల్లో వీరు తెలుగుకథా సాహిత్యం పై రాసిన వ్యాసాలు పాఠకుల మన్ననలు అందుకున్నాయి. వీటిలో 'సరికొత్త కథన రూపం' అనే వ్యాసం ఉత్తమమైందిగా చెప్పవచ్చు. ఇది ఆంధ్రభూమి దిన పత్రిక 9.04.2012లో ప్రచురించబడింది. అంతేకాదు, ఈయన ఆధునిక తెలుగు సాహిత్యం పై వివిధ పత్రికలకు ఇంటర్వ్యూ కూడా ఇచ్చాడు.

కథా రచనలో చేయి తిరిగిన కథకునిగా నరేంద్ర పేరు తెచ్చుకున్నాడు. కథా సాహిత్యం

పై ఈయన ఎన్నో పత్రికలకు ఇంటర్వ్యూలను కూడా ఇచ్చాడు అవి సాహితీ ప్రియులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయి.

**1.9. అనువాద రచనలు:**

మధురాంతకం నరేంద్రకు తెలుగు, ఆంగ్లభాషల్లో విశేషమైన పట్టు ఉంది. ఈయన తెలుగులోనే కాదు ఆంగ్ల భాషలో కూడా రచనలు చేశాడు. తెలుగు నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువాదాలు అలవోకగా చేశాడు. ఇంగ్లీషు నుంచి తెలుగులోనికి అనువదించినవి-3.

తెలుగులో నుంచి ఆంగ్లంలోనికి అనువదించినవి-3 అవి:

1. 'జాతరలో వేషధారి' కథను The Masquarade పేరుతో అనువదించాడు. ఇది Indian Literature లో ప్రచురించబడింది.

2. 'నిరంతర ద్వయం' కథను "The Eternal Twain" పేరుతో Indian Literature అనే పత్రికలోనే ప్రచురించబడింది.

3. 'వొక యింద్ర ధనస్సు విరిసే ముందు' అనే కథను Before dawn of a Rainbow పేరుతో ఆంగ్లంలోకి అనువదించాడు.

ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించినవి:

నరేంద్ర ఆంగ్లం నుంచి తెలుగులోకి మూడు పుస్తకాల్ని అనువదించాడు. అవి

1. 'Meditation' అనే ఆంగ్ల గ్రంథాని 'ద్యానం' పేరుతో అనువదించాడు. ఇది ఏక్‌నాథ్ ఈశ్వరన్, సుభాషిణి ప్రచురణలు తిరుపతివారు 1998లో ప్రచురించారు.

2. అంబేద్కర్ రచనల్లో 6వ భాగాన్ని తెలుగులోకి అనువదించాడు. ఇది తెలుగు అకాడమి, హైదరాబాదు వారు 1996లో ప్రచురించారు.

3. Confest of the mind - అనే గ్రంథాన్ని 'మనస్సును జయించింది' అనే పేరుతో అనువదించాడు. ఇది అలకానంద ప్రచురణలు, విజయవాడ వారు 2003లో ప్రచురించారు.

**1.10. పరిశోధక వ్యాసాలు:**

నరేంద్ర ఇప్పటి వరకు నలభై దాకా పరిశోధక పత్రాల్ని రాసి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించినట్లు రచయిత నరేంద్ర తెలియజేశాడు. వీరి ఆధ్వర్యంలో పదిహేను ఎం.ఫిల్.లు, పది పిహెచ్.డీ డిగ్రీలు వచ్చాయి.

**1.11. నరేంద్ర స్థాపించిన సాహితీ సంస్థ:**

మధురాంతకం రాజారాం స్మృత్యర్థం నరేంద్ర 'మధురాంతకం రాజారాం సాహితీ సంస్థ' అనే సంస్థను 1999లో స్థాపించాడు. దానికి సంచాలకుడుగా నరేంద్ర కొనసాగుతున్నాడు.

ప్రతిఏటా ఉత్తమ కథలను ఎంపిక చేసి కథాకోకిల పురస్కారం బహుమతిగా ఇస్తుంది. ఆ కథలను కథా వార్షిక పేరిట సంకలనంగా తెస్తున్నారు.

**1.12. అవార్డులు:**

నరేంద్ర సాహితీ కృషిని గుర్తించి జాతీయ అంతర్జాతీయ సంస్థలెన్నో అవార్డులను ప్రదానం చేశాయి. అవి:

1. కాటమరాజు రామారావ్ బహుమతి ఎమ్.ఏ.లో ఎక్కువ మార్కులు సాధించినందుకు 1981వ సంవత్సరంలో ఇచ్చారు.
2. నాలుకాళ్ళ మండపం కథకు కథా బహుమతి 1994వ సంవత్సరంలో లభించింది.

3. మద్రాసు తెలుగు అకాడమి అవార్డు పురస్కారం 1994వ సంవత్సరంలో లభించింది.

4. పరుచూరి రాజారాం అవార్డు పురస్కారం గుంటూర్లో 2008వ సంవత్సరంలో లభించింది.

5. మెక్సికో లేసెడ్ విశ్వవిద్యాలయ పురస్కారం 2005వ సంవత్సరంలో లభించింది.

6. తెలుగు విశ్వవిద్యాలయం, పురస్కారం హైదరాబాద్ 2007వ సంవత్సరంలో లభించింది

7. కేతు విశ్వనాథరెడ్డి కథా పురస్కారం 2009లో లభించింది.

8. ఏగళ్ళ పురస్కారం శ్రీకాకుళంలో 2012వ సంవత్సరంలో లభించింది.

9. పెద్దిబొట్ల సాహితీ పురస్కారం విజయవాడలో 2012వ సంవత్సరంలో లభించింది.

## 1.13. రేడియో ప్రసంగాలు:

నరేంద్ర రాసిన కొన్ని కవితలు, కథలు సూక్తి ముక్తావళి, సూక్తి రత్నావళి, ఆకాశవాణి కడప, తిరుపతి కేంద్రాల్లో ప్రసారమయ్యాయి.

**1.14. నరేంద్ర నిర్వహించిన పదవులు:**

1. ఆంగ్లశాఖ అధ్యక్షుడిగా
2. బి.ఒ.యస్. ఛైర్మన్‌గా
3. డీన్‌గా,

**1.15. న్యాయ నిర్ణేతగా:**

1. నంది నాటకోత్సవాలు
2. నంది అవార్డులు
3. పాఠ్య పుస్తకాల రచన
4. సంపాదకత్వ బాధ్యతలు

**1.16. నరేంద్ర వ్యక్తిత్వం:**

'నిరాడంబరత్వం, మితభాషిత్వం, స్నేహతత్వం పరోపకార గుణం, శిష్యవాత్సల్యం, సహృదయత్వం, ఉత్తమ బోధనాపటుత్వం లాంటి విశేషణాల సమూహ రూపమే ఆచార్య మధురాంతకం నరేంద్ర' అని స్పష్టంగా చెప్పవచ్చు. పల్లెలో పుట్టి నగరంలో పెరిగిన మధురాంతకం నరేంద్ర అన్ని వర్గాల ప్రజల జీవన స్థితిగతులను తన రచనల్లో కళ్లకు కట్టినట్లు చిత్రించాడు.

## 1.17. రచనలకు ప్రేరణ:

### 1.17.1. కథలు రాయడానికి ప్రేరణ:

మధురాంతకం నరేంద్ర తండ్రి మధురాంతకం రాజారాం. చిత్తూరు జిల్లాలో మంచి కథకుడు. తండ్రి మంచి కథకుడు అయినప్పటికీ మధురాంతకం నరేంద్రకు ఎప్పుడూ కథలు రాయాలనే కోరిక కలుగలేదు. 16 ఏళ్ళ వయసులో పాలిటెక్నికల్ కాలేజీలో చదువుకునే రోజుల్లో ఆ కాలేజీ జర్నల్‌కు ఒక కథను రాసి ఇమ్మని ఒక అధ్యాపకుడు అడిగాడట. నరేంద్ర తన మిత్రుడు ఒకడు దుర్వ్యసనానికి అలవాటుపడి, పీకల దాక తాగి టాయిలెట్ రూమ్‌లో పడి ఉండడాన్ని చూశాడట. ఆ వయసుకే ఎందుకు ఇలా తయారయ్యాడు అనే కోపంతో, బాధపడ్డాడట. ఇలా ఉండగా నరేంద్ర అతని మిత్రుడు ఇద్దరు కలిసి మరొక మిత్రుడు దుర్వ్యసనాలకు లోనై చనిపోగా చూడడానికి అక్కడికి వెళ్ళారట. శవాన్ని స్మశానానికి తీసుకెళ్ళి అందరూ బోరుమని ఏడుస్తుండగా, వాళ్ళను చూచి మీరు ఎందుకిలా ఏడుస్తున్నారు? అతని వల్ల ఎవరికీ లాభంలేదు. అతడు చనిపోవడమే మేలు అంటారు. అప్పుడు ఏడుస్తున్నవాళ్ళు మేము వాళ్ళ బంధువులు కాదు. కూలీ డబ్బులకు ఏడ్వడానికి వచ్చిన వాళ్ళం అంటారు. ఎవరికీ ఉపయోగం లేని ఒక తాగుబోతు చనిపోయినా అతనివల్ల ముప్పయి మందికి ఒక రోజు కూలి దొరకినందుకు వీళ్ళు సంతోషిస్తారు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర "చివరికి దొరికిన జవాబు" అనే పేరుతో కథనురాసి వాళ్ళ కాలేజీ జర్నల్‌కు ఇవ్వడం జరిగిందని రచయిత స్వయంగా తెలియజేశాడు.

### 1.17.2. నవలలు రాయడానికి ప్రేరణ:

కథలు రాయడానికి అలవాటుపడ్డ మధురాంతకం నరేంద్రకు నవలలు రాయాలనే కోరిక కూడా కలిగిందట.

రాజారాం మోహన్‌రాయ్ కాలం నాటికి ముందు సతీసహగమనం అనే పద్ధతి సమాజంలో ఉండేది. రాజరాం మోహన్‌రాయ్ ఈ పద్ధతిని వ్యతిరేకించి, సమాజంలో ఈ దురాచారాన్ని రూపుమాపాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా భర్త లేని స్త్రీ రకరకాల ఇబ్బందులకు గురౌతూనే ఉంది. అవమానాన్ని భరిస్తూనే ఉంది. అత్యాచారాలకు లోనౌతూనే ఉంది. ఇలాంటి సంఘటనల్ని కళ్ళార చూచిన రచయిత మధురాంతకం నరేంద్ర వితంతువుకు సతీసహగమనం ఉంటేనే మేలు అనే ఉద్దేశంతో 'సహగమనం' నవలను రాశాడట.

తిరుపతి పరిసర ప్రాంతాల్లో 1972వ సం॥ నుంచి జరుగుతున్న భూ ఆక్రమణలు, భూవివాదాలు, భూముల మార్పిడి, భూ అమ్మకాలు విశేషంగా జరుగుతూనే ఉండే రోజుల్లో ప్రముఖ కథా, నవలా రచయిత అయిన సింగమనేని నారాయణ ప్రోత్సాహంతో మధురాంతకం నరేంద్ర పై విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని 'భూచక్రం' నవలను రాశాడట.

2006 ఆగస్టు 22వ తేదీన కేంద్ర సాహిత్య అకాడమీ వాళ్ళు మెక్సికో దేశానికి మధురాంతకం నరేంద్రను తొలి సాహిత్య ప్రతినిధి వర్గ సభ్యుడుగా పంపారట. ఆయన తిరుపతి నుంచి బయలుదేరి మెక్సికోలోని 'ఆమ్‌స్టర్ డాంలో'

సెమినార్‌లో పాల్గొని తిరిగి తిరుపతికి వచ్చేంత దాక జరిగిన అనుభవాన్నంతా 'ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం' అనే పేరుతో నవలగా రాయడం జరిగిందట.

**1.17.3. నాటికలు రాయడానికి ప్రేరణ:**

తిరుపతి ఆకాశవాణి కేంద్రంలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న మల్లేశ్వరరావుగారి ప్రేరణే మధురాంతకం నరేంద్ర నాటికలు రాయడానికి మూలమయ్యిందట.

**1.17.4. కవితలు రాయడానికి ప్రేరణ:**

ఒకసారి మధురాంతకం నరేంద్ర 'షిల్లాంగ్'కు యాత్ర వెళ్ళాడట. అక్కడ మేఘాలయ ప్రాంతంలో వర్షం కురిసే సమయంలో అతని మనసులో కలిగిన భావాల్ని కవిత్వ రూపంలో చెపితే బాగుంటుందనే ఉద్దేశంతో కవితలు రాయడం మొదలుపెట్టి వరుసగా అక్కడే పది కవితలు రాశాడట. అదే కవితలు రాయడానికి ప్రేరణయ్యిందని రచయితే ముఖాముఖిగా చెప్పాడు.

# మొదటి అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు

# 1. మధురాంతకం నరేంద్ర జీవన రేఖలు

ఈ పుణ్య భూమిలో ఆధునిక యుగంలో పలువురు రచయితలు పలురకాలైన సాహిత్య ప్రక్రియల్ని పండించారు, పండిస్తున్నారు. ఈ కోవకు చెందిన రచయితే మధురాంతకం నరేంద్ర.

కొంత మంది నవలల్ని రాశారు. కొంతమంది కథల్ని రాశారు. మరికొంతమంది కవితల్ని రాశారు. ఇంకొంతమంది నాటికల్ని రాశారు, రాస్తున్నారు. అయితే నరేంద్ర ఈ నాలుగు విధాలైన ప్రక్రియల్ని చేపట్టి నిర్వహించారు. చిత్తూరు జిల్లా రచయితల్లో చెప్పుకోదగ్గ వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు.

ఒక రచయిత రచనలపై పరిశోధన చేయదలచుకున్నప్పుడు పరిశోధకుడు ఆ రచయిత జీవిత విశేషాల్ని తెలియచెప్పడం అతని ముఖ్యకర్తవ్యం ధర్మం కూడా. ఆ ఉద్దేశంతో మధురాంతకం నరేంద్రగారి జీవిత విశేషాల్ని, రచనల్ని ఈ అధ్యాయంలో పొందుపరిచాను.

## 1.1. జన్మస్థలం:

మధురాంతకం నరేంద్రగారు 16.07.1957వ సంవత్సరంలో రమణయ్యగారి పల్లెలో జన్మించాడు. ఆ వూరు చిత్తూరు జిల్లా పాకాల మండలంలో ఉంది. నరేంద్రగారు జన్మించే నాటికి అది చిన్న కుగ్రామం. పచ్చని పైరుపంటలు ఒక ప్రక్క, చిట్టడవుల సోయగాలు, మరోప్రక్క పచ్చని పొలాలు ఆ వూరి రమణీయతను పెంచాయి. ఆ గ్రామానికి సమీపంలో దామలచెరువు అనే పెద్ద ఊరు ఉంది.

రాయలసీమలోనే మామిడి పళ్లకు మంచి వ్యాపార కేంద్రంగా ఆ ఊరికి పేరు ఉంది. సుప్రసిద్ధ కథకులు మధురాంతకం రాజారాంగారు. ఆ ఊరిలో పుట్టి పెరగడం వల్ల తెలుగు కథకులకు సాహితీప్రియులకు, పాఠకులకు ఆ ఊరు సుపరిచితమే. ఆ రచనా వారసత్వమే రాజారాం కొడుకైన నరేంద్రకు కూడా అబ్బినట్లు తెలుస్తుంది. తండ్రికి మించిన తనయుడుగా రచనలు సాగిస్తున్నాడు. ఆ కారణంగా ఆ వూరి పేరు తెలుగు సాహితీ లోకంలో అన్ని దిశలకు వ్యాపించింది. రమణయ్యగారి పల్లె తండ్రీ కొడుకులనే ఇద్దరు కథకులకు జన్మనిచ్చింది. వారిద్దరూ జన్మభూమి ఋణం తీర్చుకున్నామన్నట్లుగా ఆ వూరి ఖ్యాతిని ఇనుమడింపజేశారు.

## 1.2. తల్లిదండ్రులు:

మధురాంతకం నరేంద్ర తల్లి కలువకొలను నాగభూషనమ్మ. ఆమె ఆదర్శ గృహిణి. తండ్రి మధురాంతకం రాజారాం. వీరు మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయులుగా పనిచేశారు. సుమారు నాలుగు వందలకు పైగా కథలు రాశారు. "బరువు గుండెల స్పందనల్ని, విభిన్న కోణాలమానవ జీవన సరళిని, విభిన్న ప్రవృత్తులరాగద్వేషాల్ని, ఆశ నిరాశల గమనాల్నీ కథల మణిహారాలుగా, వాస్తవికతా నేపథ్యంలో వివిధ సామాజికాంశాలకు సాక్షీభూతాలుగా నిలిచిన పాత్రల చిత్రణలో సన్నివేశాల కల్పనతో తనదైన ఒరవడిని సృష్టించి, కథా సంవిధానంలో అందెవేసిన చేయిగా, సీమ ప్రతినిధిగా తెలుగు సాహిత్య లోకంలో అగ్రస్థానాన నిలిచిన కథా

చక్రవర్తి, నవలాకారుడు, నాటకకర్త, గేయ రచయిత, శ్రీ మధురాంతకం రాజారాం"[1] అటువంటి సాహితీవేత్త కుమారుడు మధురాంతకం నరేంద్ర.

### 1.3. కుటుంబం:

కలువకొలను నాగభూషణమ్మ, మధురాంతకం రాజారాం దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్దవాడు నరేంద్ర. రెండవవాడు మహేంద్ర. మహేంద్ర కూడా కథకుడే. వృత్తిరీత్యా బ్యాంకు ఉద్యోగి. విధి వక్రించిన కారణంగా విధి నిర్వహణకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు.

నరేంద్రగారి ధర్మపత్ని కలువకొలను శ్రీలత. ఇతనికి ఇద్దరు అమ్మాయిలు. మొదటి అమ్మాయి పేరు మధురాంతకం సింధూర. రెండో అమ్మాయి పేరు మధురాంతకం ఇందుమిత్ర.

### 1.4. విద్యాభ్యాసం:

నరేంద్ర తండ్రి వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు కావడం వల్ల ఆ కుటుంబంలో తండ్రి ప్రభావం కొడుకులపై ప్రగాఢంగా పడిందని చెప్పవచ్చు.

నరేంద్ర దామల్ చెరువు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నాడు. అక్కడే 1972వ సంవత్సరంలో S.S.C. పాస్ అయ్యాడు. ఇంటర్మీడియట్ ప్రయివేటుగా చదువుకున్నాడు. శ్రీ వేంకటేశ్వరా ఆర్ట్స్ కళాశాలలో

1. సీమ సాహితీ రత్నాలు — డా॥ కొత్వాలు అమరేంద్ర — పు-94

1979వ సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశాడు. ఈ విశ్వవిద్యాలయంలోనే 1981వ సంవత్సరంలో యమ్.ఎ. ఇంగ్లీషు డిగ్రీని పొందాడు. ఆ తర్వాత 'రవీంద్రనాథ టాగోర్ కథానికలు-ఒక అధ్యయనం' అనే అంశం పై పరిశోధన చేసి యం.ఫిల్ పట్టాను తీసుకున్నాడు. ఆ తర్వాత "నయనతార సాగల్ కల్పనా సాహిత్యం-ఒక అధ్యయనం" అనే అంశం పై పరిశోధన చేసి 1993వ సంవత్సరంలో డాక్టరేట్ పట్టాను స్వీకరించాడు.

**1.5. ఉద్యోగ జీవితం:**

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖలో 1985లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి 2000 సం॥లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్ పొందాడు. ఆ తర్వాత 2007లో ప్రొఫెసర్ పదవిని చేపట్టి ఇప్పటి వరకు ఆ పదవిలోనే కొనసాగుతున్నాడు.

**1.5. రచనలు:**

మధురాంతకం నరేంద్ర మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగాడు. ఉద్యోగ రీత్యా నగరంలో ఉంటున్నాడు. ఈ కారణాల వల్ల ఇతనికి అధమ, మధ్య ఉన్నత వర్గాల ప్రజల జీవన విధానం, ఒడిదుడుకులు, కష్టనష్టాలు, సుఖసౌఖ్యాలు అన్నీ కరతలామలకమే. అయినా ఈయన పేద, దళిత, దిగువ, మధ్యతరగతి ప్రజల సాధక బాధకాలను తన రచనలకు వస్తువుగా స్వీకరించాడు. తండ్రి నుంచి రచనా వ్యాసంగాన్ని వారసత్వంగా ఒడిసి

పట్టుకున్నాడు. చక్కని సామాజిక స్పృహతో, తండ్రిగారి స్ఫూర్తితో కలం పట్టాడు. వివిధ ప్రక్రియల్లో రచనలు చేశాడు, చేస్తున్నాడు. నరేంద్ర రచనల్ని ఐదు రకాలుగా వర్గీకరించవచ్చు అవి:

1. కథలు
2. నవలలు
3. కవితలు
4. నాటికలు
5. అనువాద రచనలు

వీటిలో మొదటి నాలుగు సృజనాత్మక రచనల్ని మాత్రం నా పరిశోధనకు తీసుకున్నాను.

**1.5.1. కథలు:**

తల్లిదండ్రుల నుంచి ఆస్తి సంపద వారసత్వంగా వస్తుంది కానీ; నరేంద్రకు తండ్రి నుంచి సాహిత్య సంపద వారసత్వంగా వచ్చిందని చెప్పవచ్చు.

మధురాంతకం రాజారాంగారు కథక చక్రవర్తిగా వాసికెక్కారు. వారి ఒరవడిలో నరేంద్ర సాహితీ రచనల మెలకువలు దిద్ది నేర్చుకున్నారు. వారి అడుగుజాడల్లో నడిచి ఇప్పటి వరకు 70 కథలు రాసి తండ్రికి తగ్గ తనయుడనిపించుకున్నాడు. ఈయన రాసిన కథలను మూడు సంపుటాలుగా వెలువరించాడు. అవి:

1. కుంభమేళా

2. అస్తిత్వానికి అటూయిటూ

3. రెండేళ్ళ పద్నాలుగు

**1.5.1.1. కుంభమేళా:**

ఈ సంపుటంలో మధురాంతకం నరేంద్ర రాసిన 13 కథలున్నాయి అవి:

1. మిత్ర- ఆంధ్రప్రభ, వారపత్రిక-17-8-1988లో ప్రచురించబడింది.

2. కాకులు-గద్దలు- ఈ కథ 1988, విపుల మాస పత్రికలో ప్రచురించబడింది.

3. మృగతృష్ణ- నవంబర్ 1988, స్వాతి మాస పత్రికలో ప్రచురించబడింది.

4. అత్యాచారం- 26 జూలై 1991 నాడు ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురించబడింది.

5. నాలుగు కాళ్ల మండపం- ఇండియా టుడె: 06.04.1993లో ప్రచురించబడింది

6. నిత్యమూ-నిరంతరమూ- ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక 3-9 నవంబరు 1993 నాడు ప్రచురించబడింది.

7. జాతరలో వేషదారి-సెప్టెంబరు 1993 ఆహ్వానం మాస పత్రికలో ప్రచురించబడింది.

8. గమనం-ఇండియా టుడే 6-21, డిసెంబరు 1994లో ప్రచురించబడింది

9. నిరంతర ద్వయం-రచన మాసపత్రిక డిసెంబరు 1994లో ప్రచురించబడింది

10. కుంభమేళా-వినూత్న కథ-మే 1996లో ప్రచురించబడింది

11. చోటు-ఆగష్టు 1996, ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రికలో ప్రచురించబడింది.

12. గమ్యం-ఈ కథ ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక-1-8 సెప్టెంబరు 1997లో ప్రచురించబడింది.

13. యుగసంధి-ఈ కథ 23-30 జనవరి 1998, ఆంధ్రజ్యోతి వార పత్రికలో ప్రచురించబడింది.

తాను ఈ కథలు రాయటానికి గల నేపథ్యాన్ని గూర్చి మధురాంతకం నరేంద్ర ఇలా తెలిపాడు. "ఏదైనా రాయకుండా వుండడానికి ప్రయత్నించి విఫలుడైనప్పుడే రాయాలని అనుకుంటాను నేను. పూర్తిగా మంచి తనమే మూర్తీభవించిన మనషులెలా వుండరో అలాగే చెడునే రూపుదిద్దుకున్న మనుషులూ వుండరని నాకు సాహిత్యం నేర్పింది. ప్రతి వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని సజావుగా తీర్చిదిద్దుకున్నపుడే సమాజం బాగుపడుతుందని అర్థమైంది. కథానికా రచన నాకు సాహిత్య సాధనగానూ, వ్యక్తిగత శోధనగానూ, ప్రాపంచిక అవగాహనా వేదికగానూ, సత్యాన్వేషణ వాహికగానూ తోడ్పడింది. క్రమంగా నేను ప్రతి రచయిత తన

కోసమే రచనలు సాగించాలని తెలుసుకున్నాను. సర్వ మానవాళికి తనకూ తేడా లేదని తెలుసుకున్న రచయిత, తన అంతఃప్రపంచానికి బాహ్య ప్రపంచానికి తేడా ఉండదని తెలుసుకోగలుగుతాడని నాకర్థమైంది. రచన చేయడమన్నది వొక ప్రయాణం లాంటిదేనని నాకు తెలిసి వచ్చింది" అని రచయిత తన అభిప్రాయాన్ని తెల్పాడు. ఈ అనుభవాలతోనే నరేంద్ర సామాజిక స్పృహతో కూడిన కథలు రాశాడని చెప్పవచ్చు.

**1.5.1.2. అస్తిత్వానికి అటూ ఇటూ:**

ఈ సంపుటటంలో తొమ్మిది కథలున్నాయి. తిరుపతిలోని మహేంద్ర పబ్లికేషన్స్ అనే సంస్థ ఈ గ్రంథాన్ని 2005 జనవరిలో వెలువరించింది. ఈ పుస్తక ప్రచురణకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కొంత ఆర్థిక సహాయాన్ని అందించింది. ఇందులోని కథలు ఇవి:

1. **నెంబర్ 1947 సంతోషాబాద్ పాసింజెరు:** ఈ కథ నవలంబరు 1998లో 'రచన ఇంటింటి పత్రిక'లో ప్రచురించబడింది.

2. **పురోహిత పరిషత్:** ఈ కథ 13 సెప్టెంబరు 1999లో ఆంధ్రప్రభ సచిత్రవార పత్రికలో ప్రచురించబడింది.

3. **ముక్క-పుల్ల:** ఈ కథ ఇండియాటుడే వార్షిక సంచిక, 2000లో ప్రచురించబడింది.

4. **వొక ఇంద్రధనస్సు విరిసే ముందు:** ఈ కథ 19 జూన్ 2001లో ఇండియాటుడేలో ప్రచురించబడింది.

5. **అస్తిత్వానికి అటూ ఇటూ:** ఈ కథ సెప్టెంబరు 2001, విపులలో ప్రచురించబడింది.

6. **మూగబోయిన పాట:** ఇది 31 డిసెంబరు 2002, ఇండియాటుడేలో ప్రచురించబడింది.

7. **మహిమ:** ఈ కథ ఇండియాటుడే వార్షిక సంచిక 2002లో ప్రచురించబడింది.

8. **డోలనం:** ఇది నవంబరు 2002, పత్రిక దీపావళి సంచికలో ప్రచురించబడింది.

9. **నిన్నటికీ రేపటికీ మధ్య:** ఈ కథ 24 జూన్ 2003 ఇండియాటుడేలో ప్రచురించబడింది.

ఈ కథా సంకలనాన్ని చదివాక ప్రముఖ సాహితీ విమర్శకులు వల్లంపాటి వెంకట సుబ్బయ్యగారు ఇలా వ్యాఖ్యానించారు.

"నరేంద్ర కథల్లో రెండు లక్షణాలు ప్రముఖంగా కనిపిస్తాయి. అందులో ఒకటి ప్రభావ జాలాన్ని ఉద్యమాన్నీ సంపూర్ణంగా ఆమోదించలేకపోవటం ఇది వ్యవస్థకు సంబంధించిన అంశం. ఇక రెండవది కథా వస్తువుల ఆవిష్కరణకు

సంఘర్షణను ఆధారం చేసుకోవటం. ఇది శిల్పానికి సంబంధించిన అంశం"[1] అంటారు.

**1.5.1.3. రెండేళ్ళ పద్నాలుగు:** ఇది మధురాంతకం నరేంద్ర రాసిన మూడవ కథా సంకలనం ఇందులో 13 కథలున్నాయి.

1. **ప్రత్యర్థి:** ఈ కథ జనవరి 2010, విపుల మాస పత్రికలో ప్రచురించబడింది.
2. **నమ్మకం:** ఈ కథ 12 మార్చి 2008, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.
3. **ప్రహేళిక:** ఈ కథ 26 డిసెంబరు, 2006, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.
4. **అబద్ధం:** ఈ కథ ఏప్రిల్ 2009లో చినుకు మాస పత్రికలో ప్రచురించబడింది.
5. **నిషా:** ఇది జనవరి 2006, అరుణతారలో ప్రచురించబడింది.
6. **మూల కారణం:** ఈ కథ 10 జూన్ 2009, నవ్య వారపత్రికలో ప్రచురించబడింది
7. **హరేరామ హరేకృష్ణ రోడ్డు:** ఈ కథ 28, ఏప్రిల్ 2010, నవ్య వార పత్రికలో ప్రచురించబడింది.

---

1. కరచాలనమ్ – పు:177 అస్తిత్వానికి అటూ ఇటూ

**8. హింస రచన:** ఈ కథ డిసెంబరు 2005, సాహిత్య నేత్రంలో ప్రచురించబడింది.

**9. ప్రార్థన:** ఈ కథ 31 జనవరి 2010, వార్త దినపత్రికలో ప్రచురించబడింది.

**10. దొంగతనం:** ఈ కథ 5 జూలై 2009, ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ప్రచురించబడింది.

**11. మేరా గావ్‌కో జానా:** ఈ కథ జూలై 2009, చినుకు మాస పత్రికలో ప్రచురించబడింది.

**12. న్యాయం:** ఈ కథ 2009, నవ్య దీపావళి సంచికలో ప్రచురించబడింది.

**13. చిత్రలేఖ:** ఈ కథ మార్చి 2010, పాలపిట్టలో ప్రచురించబడింది.

ఈ కథా సంపుటికి ముందు మాట రాస్తూ బి. తిరుపతిరావుగారు ఇలా అభిప్రాయపడ్డారు. "ఈ సంపుటిలోని నరేంద్ర కథలు ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల నుంచీ పట్టణాలకు వలస వచ్చిన వారివి. పట్టణాలలో వాళ్లు ఎదుర్కొనే ఇబ్బందులనూ, ఆ ఇబ్బందులు వాళ్ల అస్తిత్వాన్ని అతలాకుతలం చేస్తున్న తీరును, అంతకంటే ఎక్కువగా Pre-Modern Communitarian ధ్వంసమయి మనుషులు వ్యక్తులుగా (Individuals) దిగజారటంలో ఉన్న దారుణాలు ఈ కథల్లో ప్రతిఫలిస్తున్నాయి. కుల వృత్తులు అమలు జరుగుతున్న కాలంలో ఆ సామాజిక శ్రమ విభజనలో, హింస ఏదో ఒక స్థాయిలో ఉన్నప్పటికీ, అవి ధ్వంసమైన తరువాత

ప్రత్యామ్నాయాల్ని చూపించలేని ఆధునిక వ్యవస్థల్లో మనుషులు మరింత హింసకు గురవుతున్న తీరును కూడా నరేంద్ర కథలు చిత్రిస్తాయి"[1]. వీరి అభిప్రాయాలకు నిలువెత్తు సాక్ష్యాలుగా వీరి కథలు నిలుస్తున్నాయి.

**1.6. కవితలు:**

మధురాంతకం నరేంద్ర కలం నుండి కథలు, నవలలేగాదు కవితలు వెలువడ్డాయి. వీరి కవితలు సుమారు 24 వరకూ ఉన్నాయి. వీటిలో పదిహేడు ముద్రితాలు, ఏడు అముద్రితాలు ఉన్నాయి.

**ముద్రిత కవితలు:**

1. బహిష్కృత గీతం
2. వైరుధ్యాలు
3. మార్మిక రాగం
4. ప్రస్థానం
5. వర్తమానం
6. మాయులాంతరు
7. హేల
8. కదలిక

---

1. రెండేళ్ల పద్నాలుగు పు:169, [illegible]

9. టెస్ట్‌మేచ్

10. ఒక మరణం - రెండు స్మృతి గీతాలు

11. జీవనం

12. దాగుడు మూతలు

13. కలకత్తా కల

14. వైమాయిని

15. అసంగతాంతం

16. యే పాసేజ్‌టు డెత్

17. సాహితి.

**అముద్రిత కవితలు:**

1. ప్రబుద్ధుడి వీలునామా

2. హృదయాలు

3. స్క్వేర్ వన్

4. కనిపించుట లేదు

5. చరమాంకం

6. అంతరంగం

7. అనుగతరాగం వంటివి ఉన్నాయి.

వీరి కవితలు ఆహ్వానం, సాహిత్య ప్రస్థానమ్, వార్త, పాల పిట్ట వంటి పత్రికల్లో ప్రచురించబడ్డాయి. వీరు ఆకాశవాణి, చైతన్య భారతిలాంటి ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసే కవి సమ్మేళనాల్లో పాల్గొని కవితలు చదివారు. చక్కని సామాజిక స్పృహ కలిగిన వీరి కవితలు పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా ఉన్నాయి.

## 1.7. నవలలు:

మధురాంతకం నరేంద్ర రాసిన నవలలు మూడు అవి: 1. భూచక్రం, 2.సహగమనం 3. ఆమ్స్టర్‌డాంలో అద్భుతం.

**1. భూచక్రం:** ఈ నవల ఆంధ్రప్రభ దినపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడింది. దీనిని గురించి "వర్తమాన సామాజిక విషాద బీభత్సాన్ని దృశ్యీకరించిన నవల" అంటూ సింగమనేని నారాయణ విశ్లేషించారు.

**2. సహగమనం:** ఈ నవల భారతి, మాసపత్రికలో ప్రచురించబడింది. ఇది కుటుంబ జీవన విధానాలను మన కళ్లకు కట్టినట్లు చిత్రిస్తుంది.

**3. ఆమ్స్టర్‌డాంలో అద్భుతం:** ఆచార్య నరేంద్ర, ఆచార్య గుర్రంకొండ గుర్రం రౌతు, వీళ్ళిద్దర

అక్కడ జరిగిన విశేషాల్ని తిరుగు ప్రయాణంలో విమానాశ్రయంలో వాళ్ళ బాధను, ప్రాణాలతో వాళ్ళు ఇఇంటికి తిరిగి రావడమనే అద్భుతాంశమే ఇందులోని కథ.

**1.8. నాటికలు:**

మధురాంతకం నరేంద్ర 8 నాటికల్ని రాశారు అవి ఆకాశవాణి తిరుపతి, కడప కేంద్రాలలో ప్రసారమయ్యాయి.

1. మోడరన్ పనిమనిషి–ఆంధ్రప్రభ వారపత్రిక 12.04.1978
2. మానవి–ఏ.ఐ.ఆర్., కడప
3. నిరంతర ద్వయం–శ్రవ్య నాటకం
4. మాయలేడి– ఏ.ఐ.ఆర్., తిరుపతి
5. గమ్యం–గమనం–ఏ.ఐ.ఆర్., తిరుపతి
6. ఇంద్రధనస్సు–ఏ.ఐ.ఆర్., తిరుపతి
7. దయచేసి తలుపులు తెరవండి–ఏ.ఐ.ఆర్, తిరుపతి
8. పెళ్ళిళ్లు జరిగే చోటు–ఏ.ఐ.ఆర్., తిరుపతి

**1.8. సాహిత్య వ్యాసాలు:**

మధురాంతకం నరేంద్ర రాసిన వ్యాసాలు దాదాపు పదిహేను వరకూ ఉన్నాయి. అవన్నీ సాహితీ వ్యాసాలే. వాటిలో ఇచ్ఛాపురపు జగన్నాధరావు,

కొలకలూరి ఇనాక్ వంటి ప్రసిద్ధ కథకుల రచనలపైన, వడ్డెర చండీదాస్, శరత్ చంద్ర చటర్జీ లాంటి నవలాకారుల పైన వీరి వ్యాసాలు వెలువడ్డాయి. ఇవే కాకుండా, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి లాంటి దిన పత్రికల్లో వీరు తెలుగుకథా సాహిత్యం పై రాసిన వ్యాసాలు పాఠకుల మన్ననలు అందుకున్నాయి. వీటిలో 'సరికొత్త కథన రూపం' అనే వ్యాసం ఉత్తమమైందిగా చెప్పవచ్చు. ఇది ఆంధ్రభూమి దిన పత్రిక 9.04.2012లో ప్రచురించబడింది. అంతేకాదు, ఈయన ఆధునిక తెలుగు సాహిత్యం పై వివిధ పత్రికలకు ఇంటర్వ్యూ కూడా ఇచ్చాడు.

కథా రచనలో చేయి తిరిగిన కథకునిగా నరేంద్ర పేరు తెచ్చుకున్నాడు. కథా సాహిత్యం

పై ఈయన ఎన్నో పత్రికలకు ఇంటర్వ్యూలను కూడా ఇచ్చాడు అవి సాహితీ ప్రియులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయి.

**1.9. అనువాద రచనలు:**

మధురాంతకం నరేంద్రకు తెలుగు, ఆంగ్లభాషల్లో విశేషమైన పట్టు ఉంది. ఈయన తెలుగులోనే కాదు ఆంగ్ల భాషలో కూడా రచనలు చేశాడు. తెలుగు నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువాదాలు అలవోకగా చేశాడు. ఇంగ్లీషు నుంచి తెలుగులోనికి అనువదించినవి–3.

తెలుగులో నుంచి ఆంగ్గంలోనికి అనువదించినవి–3 అవి:

1. 'జాతరలో వేషధారి' కథను The Masquarade పేరుతో అనువదించాడు. ఇది Indian Literature లో ప్రచురించబడింది.

2. 'నిరంతర ద్వయం' కథను "The Eternal Twain" పేరుతో Indian Literature అనే పత్రికలోనే ప్రచురించబడింది.

3. 'వొక యింద్ర ధనస్సు విరిసే ముందు' అనే కథను Before dawn of a Rainbow పేరుతో ఆంగ్లంలోకి అనువదించాడు.

ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించినవి:

నరేంద్ర ఆంగ్లం నుంచి తెలుగులోకి మూడు పుస్తకాల్ని అనువదించాడు. అవి

1. 'Meditation' అనే ఆంగ్ల గ్రంథాని 'ద్యానం' పేరుతో అనువదించాడు. ఇది ఏక్‌నాథ్ ఈశ్వరన్, సుభాషిణి ప్రచురణలు తిరుపతివారు 1998లో ప్రచురించారు.

2. అంబేద్కర్ రచనల్లో 6వ భాగాన్ని తెలుగులోకి అనువదించాడు. ఇది తెలుగు అకాడమి, హైదరాబాదు వారు 1996లో ప్రచురించారు.

3. Confest of the mind - అనే గ్రంథాన్ని 'మనస్సును జయించింది' అనే పేరుతో అనువదించాడు. ఇది అలకానంద ప్రచురణలు, విజయవాడ వారు 2003లో ప్రచురించారు.

**1.10. పరిశోధక వ్యాసాలు:**

నరేంద్ర ఇప్పటి వరకు నలభై దాకా పరిశోధక పత్రాల్ని రాసి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించినట్లు రచయిత నరేంద్ర తెలియజేశాడు. వీరి ఆధ్వర్యంలో పదిహేను ఎం.ఫిల్.లు, పది పిహెచ్.డీ డిగ్రీలు వచ్చాయి.

**1.11. నరేంద్ర స్థాపించిన సాహితీ సంస్థ:**

మధురాంతకం రాజారాం స్మృత్యర్థం నరేంద్ర 'మధురాంతకం రాజారాం సాహితీ సంస్థ' అనే సంస్థను 1999లో స్థాపించాడు. దానికి సంచాలకుడుగా నరేంద్ర కొనసాగుతున్నాడు.

ప్రతిఏటా ఉత్తమ కథలను ఎంపిక చేసి కథాకోకిల పురస్కారం బహుమతిగా ఇస్తుంది. ఆ కథలను కథా వార్షిక పేరిట సంకలనంగా తెస్తున్నారు.

**1.12. అవార్డులు:**

నరేంద్ర సాహితీ కృషిని గుర్తించి జాతీయ అంతర్జాతీయ సంస్థలెన్నో అవార్డులను ప్రదానం చేశాయి. అవి:

1. కాటమరాజు రామారావ్ బహుమతి ఎమ్.ఏ.లో ఎక్కువ మార్కులు సాధించినందుకు 1981వ సంవత్సరంలో ఇచ్చారు.
2. నాలుకాళ్ళ మండపం కథకు కథా బహుమతి 1994వ సంవత్సరంలో లభించింది.

3. మద్రాసు తెలుగు అకాడమి అవార్డు పురస్కారం 1994వ సంవత్సరంలో లభించింది.

4. పరుచూరి రాజారాం అవార్డు పురస్కారం గుంటూర్లో 2008వ సంవత్సరంలో లభించింది.

5. మెక్సికో లేసెడ్ విశ్వవిద్యాలయ పురస్కారం 2005వ సంవత్సరంలో లభించింది.

6. తెలుగు విశ్వవిద్యాలయం, పురస్కారం హైదరాబాద్ 2007వ సంవత్సరంలో లభించింది

7. కేతు విశ్వనాథరెడ్డి కథా పురస్కారం 2009లో లభించింది.

8. ఏగళ్ళ పురస్కారం శ్రీకాకుళంలో 2012న సంవత్సరంలో లభించింది.

9. పెద్దిబొట్ల సాహితీ పురస్కారం విజయవాడలో 2012వ సంవత్సరంలో లభించింది.

## 1.13. రేడియో ప్రసంగాలు:

నరేంద్ర రాసిన కొన్ని కవితలు, కథలు సూక్తి ముక్తావళి, సూక్తి రత్నావళి, ఆకాశవాణి కడప, తిరుపతి కేంద్రాల్లో ప్రసారమయ్యాయి.

**1.14. నరేంద్ర నిర్వహించిన పదవులు:**

1. ఆంగ్లశాఖ అధ్యక్షుడిగా
2. బి.ఒ.యస్. ఛైర్మన్‌గా
3. డీన్‌గా,

**1.15. న్యాయ నిర్ణేతగా:**

1. నంది నాటకోత్సవాలు
2. నంది అవార్డులు
3. పాఠ్య పుస్తకాల రచన
4. సంపాదకత్వ బాధ్యతలు

**1.16. నరేంద్ర వ్యక్తిత్వం:**

'నిరాడంబరత్వం, మితభాషిత్వం, స్నేహతత్వం పరోపకార గుణం, శిష్యవాత్సల్యం, సహృదయత్వం, ఉత్తమ బోధనాపటుత్వం లాంటి విశేషణాల సమూహ రూపమే ఆచార్య మధురాంతకం నరేంద్ర' అని స్పష్టంగా చెప్పవచ్చు. పల్లెలో పుట్టి నగరంలో పెరిగిన మధురాంతకం నరేంద్ర అన్ని వర్గాల ప్రజల జీవన స్థితిగతులను తన రచనల్లో కళ్లకు కట్టినట్లు చిత్రించాడు.

## 1.17. రచనలకు ప్రేరణ:

### 1.17.1. కథలు రాయడానికి ప్రేరణ:

మధురాంతకం నరేంద్ర తండ్రి మధురాంతకం రాజారాం. చిత్తూరు జిల్లాలో మంచి కథకుడు. తండ్రి మంచి కథకుడు అయినప్పటికీ మధురాంతకం నరేంద్రకు ఎప్పుడూ కథలు రాయాలనే కోరిక కలుగలేదు. 16 ఏళ్ళ వయసులో పాలిటెక్నికల్ కాలేజీలో చదువుకునే రోజుల్లో ఆ కాలేజీ జర్నల్‌కు ఒక కథను రాసి ఇమ్మని ఒక అధ్యాపకుడు అడిగాడట. నరేంద్ర తన మిత్రుడు ఒకడు దుర్వ్యసనానికి అలవాటుపడి, పీకల దాక తాగి టాయిలెట్ రూమ్‌లో పడి ఉండడాన్ని చూశాడట. ఆ వయసుకే ఎందుకు ఇలా తయారయ్యాడు అనే కోపంతో, బాధపడ్డాడట. ఇలా ఉండగా నరేంద్ర అతని మిత్రుడు ఇద్దరు కలిసి మరొక మిత్రుడు దుర్వ్యసనాలకు లోనై చనిపోగా చూడడానికి అక్కడికి వెళ్ళారట. శవాన్ని స్మశానానికి తీసుకెళ్ళి అందరూ బోరుమని ఏడుస్తుండగా, వాళ్ళను చూచి మీరు ఎందుకిలా ఏడుస్తున్నారు? అతని వల్ల ఎవరికీ లాభంలేదు. అతడు చనిపోవడమే మేలు అంటారు. అప్పుడు ఏడుస్తున్నవాళ్ళు మేము వాళ్ళ బంధువులు కాదు. కూలీ డబ్బులకు ఏడ్వడానికి వచ్చిన వాళ్ళం అంటారు. ఎవరికీ ఉపయోగం లేని ఒక తాగుబోతు చనిపోయినా అతనివల్ల ముప్పయి మందికి ఒక రోజు కూలి దొరకినందుకు వీళ్ళు సంతోషిస్తారు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర "చివరికి దొరికిన జవాబు" అనే పేరుతో కథనురాసి వాళ్ళ కాలేజీ జర్నల్‌కు ఇవ్వడం జరిగిందని రచయిత స్వయంగా తెలియజేశాడు.

### 1.17.2. నవలలు రాయడానికి ప్రేరణ:

కథలు రాయడానికి అలవాటుపడ్డ మధురాంతకం నరేంద్రకు నవలలు రాయాలనే కోరిక కూడా కలిగిందట.

రాజారాం మోహన్‌రాయ్ కాలం నాటికి ముందు సతీసహగమనం అనే పద్ధతి సమాజంలో ఉండేది. రాజరాం మోహన్‌రాయ్ ఈ పద్ధతిని వ్యతిరేకించి, సమాజంలో ఈ దురాచారాన్ని రూపుమాపాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా భర్త లేని స్త్రీ రకరకాల ఇబ్బందులకు గురౌతూనే ఉంది. అవమానాన్ని భరిస్తూనే ఉంది. అత్యాచారాలకు లోనౌతూనే ఉంది. ఇలాంటి సంఘటనల్ని కళ్ళార చూచిన రచయిత మధురాంతకం నరేంద్ర వితంతువుకు సతీసహగమనం ఉంటేనే మేలు అనే ఉద్దేశంతో 'సహగమనం' నవలను రాశాడట.

తిరుపతి పరిసర ప్రాంతాల్లో 1972వ సం॥ నుంచి జరుగుతున్న భూ ఆక్రమణలు, భూవివాదాలు, భూముల మార్పిడి, భూ అమ్మకాలు విశేషంగా జరుగుతూనే ఉండే రోజుల్లో ప్రముఖ కథా, నవలా రచయిత అయిన సింగమనేని నారాయణ ప్రోత్సాహంతో మధురాంతకం నరేంద్ర పై విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని 'భూచక్రం' నవలను రాశాడట.

2006 ఆగస్టు 22వ తేదీన కేంద్ర సాహిత్య అకాడమీ వాళ్ళు మెక్సికో దేశానికి మధురాంతకం నరేంద్రను తొలి సాహిత్య ప్రతినిధి వర్గ సభ్యుడుగా పంపారట. ఆయన తిరుపతి నుంచి బయలుదేరి మెక్సికోలోని 'ఆమ్‌స్టర్ డాంలో'

సెమినార్‌లో పాల్గొని తిరిగి తిరుపతికి వచ్చేంత దాక జరిగిన అనుభవాన్నంతా 'ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం' అనే పేరుతో నవలగా రాయడం జరిగిందట.

**1.17.3. నాటికలు రాయడానికి ప్రేరణ:**

తిరుపతి ఆకాశవాణి కేంద్రంలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న మల్లేశ్వరరావుగారి ప్రేరణే మధురాంతకం నరేంద్ర నాటికలు రాయడానికి మూలమయ్యిందట.

**1.17.4. కవితలు రాయడానికి ప్రేరణ:**

ఒకసారి మధురాంతకం నరేంద్ర 'షిల్లాంగ్'కు యాత్ర వెళ్ళాడట. అక్కడ మేఘాలయ ప్రాంతంలో వర్షం కురిసే సమయంలో అతని మనసులో కలిగిన భావాల్ని కవిత్వ రూపంలో చెపితే బాగుంటుందనే ఉద్దేశంతో కవితలు రాయడం మొదలుపెట్టి వరుసగా అక్కడే పది కవితలు రాశాడట. అదే కవితలు రాయడానికి ప్రేరణయ్యిందని రచయితే ముఖాముఖిగా చెప్పాడు.

# మూడో అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర నవలలు

# 3. మధురాంతకం నరేంద్ర నవలలు

'గద్యం కవీనాం నికషం వదన్తి' అన్న ఆర్యోక్తి అందరికీ తెలిసిందే. గద్యం రాయటమే కష్టసాధ్యమైనపని అని పెద్దలన్నారు. రచయిత ఎంతో ప్రతిభావంతుడైతే తప్ప వచనంలో పాఠకుల్ని మెప్పించలేడన్నది సత్యం. అయితే గద్యం కంటే ముందు పద్యమే అవతరించింది. ఆది కవి నన్నయ భారతాన్ని పద్యంలోకి అనువదించాడు. ఆ పరంపర దాదాపు 800 సం॥లు అప్రతిహతంగా కొనసాగిందని చెప్పవచ్చు. అయితే అక్కడక్కడా వచన కావ్యాలు రాకపోలేదు. వాటి సంఖ్య బహుస్వల్పమే. ఈ లోటును పూరించడానికేమో పద్య కవులు అక్కడక్కడ వచనాన్ని ప్రయోగించారు. ఇది కూడా నన్నయతోనే ప్రారంభమయింది.

అయితే ఆధునిక యుగంలో పద్యం కంటే గద్యమే ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చింది. దీనికి ఆంగ్లేయుల ప్రభావం, సామాజిక పరిస్థితులు, ప్రజల అభిరుచిల్లో వచ్చిన మార్పులు కారణం కావచ్చు. ఈ నేపథ్యంలోనే నవల, కథ, కథానిక, స్వీయ చరిత్ర, వ్యాఖ్యానాలు, విమర్శ, జీవిత చరిత్ర, శాస్త్ర గ్రంథాలు, పీఠికలు, జర్నలిజం వంటివి గద్యంలో వెలువడ్డాయి. అన్ని ప్రక్రియలు పాఠకుల ఆదరణను పొందాయి. వీటన్నిటిని సృజనాత్మక ప్రక్రియలుగా భావించవచ్చు.

సృజనాత్మక వచన సాహిత్య ప్రక్రియల్లో నవల ముఖ్యమైంది. ఇంగ్లీషులోని (Novel) అనే మాట నొవెల్లా (Novella) అనే ఇటాలియన్ పదం నుంచి వచ్చింది. క్రీ.శ. 1350లో బొకేషియో (Boccassio) తన రచన

Dedacameron కు Novella Storia అని పేరు పెట్టాడు. ఈ మాటకు కొత్త కథ అని అర్థం. అటు తరువాత కాలక్రమంలో నవలా ప్రక్రియ ప్రపంచంలోని అన్ని భాషల్లోకి వ్యాపించింది. క్రీ.శ. 19వ శతాబ్దంలో ఈ నవలా ప్రక్రియ తెలుగులోకి ప్రవేశించింది. నరహరి గోపాల కృష్ణమశెట్టి రచించిన 'శ్రీరంగరాజచరిత్ర'ను మొదటి నవలగా పరిగణిస్తున్నప్పటికి, కందుకూరి వారు 'రాజశేఖర చరిత్ర'నే చాలామంది మొదటి నవలగా పరిగణిస్తున్నారు. ఆ తరువాత విభిన్న వస్తువుతో వందలాది నవలలు తెలుగులో వెలువడ్డాయి.

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన నవల ఇతర సాహితీ ప్రక్రియలైన కవిత్వం, నాటకం, వ్యాసం, లేఖలు మొదలైన వాటినన్నిటిని తనలో ఇముడ్చుకోగలిగిన శక్తి దీనికి ఉంది. ఈ నవలా ప్రక్రియకు విమర్శకులు, పరిశోధకులు భిన్న కోణాల్లో నిర్వచనాలు చెప్పారు.

"వాస్తవిక జీవితాన్ని గూర్చిన కాల్పనిక కథ నవల"[1] అని అంపశయ్య నవీన్ నిర్వచించాడు. ఈ నవలలో "ఇతివృత్త నిర్మాణం, పాత్రచిత్రణ, సంభాషణలు, కాల, స్థల, ఐక్యతలు, శైలి, ఉద్దేశం అనేవి ప్రధానాంగాలుగా ఉండాలి"[2] అని మొదలి నాగభూషణశర్మ తెలియజేశాడు. అయితే ఈ కొలతలతో సంపూర్ణంగా వెలువడిన నవలలు కొన్నే ఉన్నాయి. వీటిలో హెచ్చు తగ్గులు కలిగిన నవలలు లెక్కకు మిక్కుటంగా వెలువడ్డాయి. కాలక్రమంలో అవన్నీ నవలా గౌరవాన్ని పొందాయి.

---

1. అంపశయ్య నవీన్, తెలుగు నవల - సంక్షిప్త చరిత్ర : పు-6
2. మొదలి నాగభూషణశర్మ, తెలుగు నవలా వికాసం - పుట-13

సామాజిక స్పృహ, చైతన్యం కలిగిన రచయితలు తమకు తోచిన నచ్చిన ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. ఆ పరంపరలో తెలుగు రచయితలు చాలా మంది నవలలు, కథలు రాసారు. అట్టి వారిలో మధురాంతకం నరేంద్రగారు చెప్పుకోదగ్గవారు.

మధురాంతకం నరేంద్ర రాసిన నవలలు మూడు, అవి: 1. భూచక్రం, 2. సహగమనం, 3. ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం.

**3.1. మధురాంతకం నరేంద్ర నవలలు–వర్గీకరణ:**

నరేంద్ర రాసిన నవలలు మూడే అయినప్పటికీ మూడు రకాలైన వస్తు వైవిధ్యంతో ఉన్నాయి. మొదటిది 'భూచక్రం' నవల వ్యాపార సంబంధమైంది. రెండో నవల 'సహగమనం' కుటుంబ జీవితానికి సంబంధించింది. మూడోది 'ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం యాత్రా సంబంధమైంది.

**3.1.1. భూచక్రం: వ్యాపార సంబంధ నవల**

వ్యవసాయ పొలాలను ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ మాఫియా కోట్లు గడిస్తున్న అంశాన్ని భూచక్రం నవల కళ్లకు కట్టినట్లు చిత్రిస్తున్నది. ఈ నవల మూడు భాగాలుగా విభజించబడింది.

మొదటి భాగంలో అమిత్ అనే యువకుడు వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. హైదరాబాదులో స్థిరపడి ఉంటాడు. అక్కడే ఉద్యోగం కాబట్టి తమ సొంతూరిలో

ఉండే పెద్దలు సంపాదించిన జాగా అమ్ముకొని వెళ్ళి హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనాలనుకుంటాడు. అందుకోసం కొందరు బ్రోకర్లను ఆశ్రయిస్తాడు.

రెండవ భాగంలో తిరుపతి పరిసరాల్లో మఠం భూములున్నాయి. వాటిని కొందరు దొంగస్వాములు ఆక్రమించుకొని తమ ఆధీనంలో ఉంచుకొని ఉంటారు. వేలాది కోట్లు విలువ చేసే భూములను కబ్జా చేసి పెట్టుకొని కొందరు శిష్య గణంతో వాటిని కాపాడుకొంటూ వస్తుంటారు. ఆ పొలాల్లో వ్యవసాయం చేయటానికి ముక్కూ మొహం తెలియని పేద కుటుంబాన్ని తీసుకొచ్చి కాపలాగా పెడుతుంటారు. అలాంటి కుటుంబమే వడివేలు రెడ్డిది. వీరు పొలంలో అహర్నిశలు కష్టపడి పనిచేసి పొట్టపోసుకోవలసిన వారే గాని ఆ భూమి పై వారికి ఎలాంటి హక్కు ఉండదు. సుబోధ యోగదాసు అనే ఒక పెద్ద సాధువు ఆదీనంలో ఆ భూములన్నీ ఉంటాయి. అతని కన్ను యిలవరసి మీద పడుతుంది. ఆమె భర్త వడివేలు రెడ్డి దాపునే ఉండటంతో అతడు తన ప్రయత్నాన్ని మానుకుంటాడు. అతడు అంతకుముందున్న స్వాములను మోసం చేసి ఆ భూములను సంపాదించుకొని ఉంటాడు. రాంచరణ్ లాంటి శిష్యులకు అతడు మిక్కిలి విలువనిస్తుంటాడు. ప్రథమ, రెండవ శిష్యులు అతనికి కుడి ఎడమ భుజాలుగా ఉంటారు. స్వామికి వారు అన్ని విషయాల్లో అండదండగా ఉంటారు. స్వామికి అడ్డుగా వచ్చే వారిని మాటలతోనే భయభ్రాంతులకు గురి చేస్తుంటారు. వారు స్వామిని కంటికి రెప్పలా కాపాడుతారు. భూములకు సంబంధించిన కోర్టు వ్యవహారాలన్నీ స్వామికి ఇబ్బంది కలుగని రీతిలో వారే చూచుకుంటుంటారు.

మూడవ భాగంలో కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మఠం భూములను ప్లాట్లుగా వేసి కోట్లు గడించటం, ఒకరికి అమ్మిన భూమిని తిరిగి వారే ఎందరికో అమ్మటం, దొంగ పట్టాలు సృష్టించటం, ఈ తతంగాలన్నీ తెలియక ఆ ప్లాట్లు కొన్నవారు మోసపోయామని చింతించటం, మరి కొందరు భూముల వ్యవహారాలు తీర్చే నెపంతో కోట్లు గడించటం వంటి విషయాలన్నీ పూసగుచ్చినట్లు ఈ నవలలో చెప్పబడ్డాయి.

ఈ నవలా నేపథ్యాన్ని గూర్చి సుప్రసిద్ధ కథకులు, విమర్శకులు సింగమనేని నారాయణ "ఇది రియల్ ఎస్టేట్ వ్యాపార యుగం. అమ్మటానికో, కొనటానికో, తార్చటానికో, ఏదో ఒక వ్యవహారానికి ఇందులో తలదూర్చని నరమానపుడు ఈ భూ ప్రపంచంలో వుండడుగాక వుండడు. ఒకప్పుడు తినటానికి ఇంత తిండి, ఉండటానికి కాసింత కొంప లేనివాళ్లు ఈ రియల్ ఎస్టేట్ రంగంలోకి బ్రోకర్లుగా ప్రవేశించి అతి కొద్ది కాలంలోనే కోటానుకోట్లు సంపాదించి, ఒక్క వెలుగు వెలిగి పోవడం ప్రతి ఊళ్ళోనూ మనకు కనిపిస్తూనే వుంది కదా! ఇలాంటి వాళ్లే రాజకీయ పార్టీల చుట్టూ తిరిగి, డబ్బులు వెదజల్లి పార్టీ టికెట్ సంపాదించి ఎన్నికల్లో నిలబడి కోట్లు కుమ్మరించి రౌడీలను మేపి, మన కర్మ కొద్దీ ఎమ్మెల్యేలు కూడా అయినారు. ఇలాంటి వారి పరిపాలనలో జనం బతకతా ఉన్నారిప్పుడు. ఈ రియల్ ఎస్టేట్ బిజినెస్ తయారు చేసిన మనుషులే ఇప్పుడు చిన్నాచితకా ఉద్యమాలకు కూడా ఊతమిస్తున్నారంటే ఆశ్చర్యంగాదు. ఇది ఈనాడు ఒక రాక్షస క్రీడ. మోసాలు, గొడవలు, కుట్రలూ, కుతంత్రాలూ, దోపిడీలు, అన్యాయాలు, హత్యలూ ఈ క్రీడలో

భాగం భూమికి లేని విలువను సృష్టించి దోచుకోవటం ఈ రాక్షస క్రీడ పరమార్థం. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి పెట్టిన మార్పుల వల్ల ఒక నూతన సంపన్న వర్గం దేశంలో పెచ్చరిల్లి, కోటాను కోట్లను అప్పనంగా సంపాదించి, దాన్ని దాచుకునేందుకు బ్యాంకులు చాలక ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సృష్టించుకుంది. దాని సుడిగుండంలో సాధారణ ప్రజానీకం కూడా చిక్కుకుపోయి పరుగులు తీస్తున్నదిప్పుడు మరీ ముఖ్యంగా మహిళలు ఈ పితృ స్వామిక ఆస్తి సంబంధాలలో నలిగి తీవ్రమైన మానసిక వత్తిడికి గురవుతున్నారు. మానవ సంబంధాలన్నీ మంటగలిసిపోయి, ప్రతి మనిషీ నిరంతరమూ డబ్బు సంపాదన కోసం, సర్వశక్తులూ ఒడ్డుతున్నాడిప్పుడు. ఈ దుష్ఫలితాలను ప్రతి నగరమూ, ప్రతి పట్టణమూ, ప్రతి గ్రామమూ అనుభవిస్తున్నదిప్పుడు. అలాంటి ఒక పట్టణం తిరుపతి. అయినప్పటికీ యిది ఒక నమూనా మాత్రమే. తిరుపతిలో మహమ్మారిలా విస్తరించిన ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గల చరిత్రనూ, వందేళ్ల కాలపు మూలాలను శోధించి, రాసిన ఒక పరిశోధనాత్మక ప్రయోజనాత్మక నవల ఈ భూచక్రం"[1] అంటూ వర్తమాన సామాజిక విషాద బీభత్సాన్ని ఈ నవల దృశ్యీకరించిన రీతిని అద్భుతంగా విశ్లేషించారు.

ఈ నవలలోని వస్తువును గురించి రచయిత మధురాంతకం నరేంద్ర ఇలా అంటాడు.

---

1. భూ చక్రం, పు-i,ii

"తిరుపతిలోనయితే మఠాలూ, మఠాధిపతులూ, హైదరాబాదులోనయితే నవాబులూ, దళాధిపతులు, మదరాసులోనయితే ఇంగ్లీషువాళ్లు, వాళ్ల దుబాషీలూ, ప్రతి వూర్లనూ ఇలా యెవరో వొకరు గతంలో ప్రాభవాన్ని పొందే ఉంటారు. క్రమంగా ఆస్తులు రకరకాలుగా తర్వాతి తరాల వాళ్లకు ఇలాగే సంక్రమించి ఉంటాయి. ఇది వంద సంవత్సరాల్లో తిరుపతిలో జరిగిన కథ. ఇది చారిత్రక నవల కాదు. అయితే ఇందులోని సన్నివేశాలూ, పాత్రలూ ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక రూపంలో జరిగినవే. ఇందులోని పాత్రలన్నీ కల్పితాలు. కానీ ఇందులోని పాత్రల ప్రవర్తనకు మూలాలు సర్వవేళలా సర్వ ప్రదేశాల్లోనూ కనబడుతూనే ఉంటాయి. వెరశి ఈ నవలలోని తిరుపతి యీ ప్రపంచంలోని అన్ని వూర్లకూ వొక ప్రతీక. ఇందులోని పాత్రలు సర్వమాన వాళికీ ప్రతినిధులు".

### 3.1.2. సహగమనం : కుటుంబ సంబంధ నవల

సహగమనం నవలలో కృష్ణమూర్తి, అన్నపూర్ణమ్మ దంపతులకు ఇద్దరు పిల్లలు. పెద్ద అబ్బాయి సాగర్, అమ్మాయి మానస. సాగర్ యూనివర్సిటీ ఉద్యోగి. అతని సహోద్యోగులు, మిత్రులు చిరంజీవి, రాజేష్‌లు, మానస మంచి అందగత్తె. ఆమె డిగ్రీ చదువుతున్నప్పుడే చదువు మాన్పించేసి చిరంజీవితో పెళ్ళి చేస్తారు. తల్లిదండ్రులకు పెద్దగా ఇష్టంలేకున్నా సాగర్ పట్టుబట్టి మంచి సంబంధమని చెప్పి చెల్లెలికి పెళ్లి చేస్తాడు. వారిద్దరూ చిలుక గోరింకల్లాగా హాయిగా వైవాహిక జీవితాన్ని గడుపుతుంటారు.

---

1. భూ చక్రం, పు-iii, మధురాంతకం నరేంద్ర

ఒక రోజు చిరంజీవి మద్యం సేవించి బండిలో వస్తుండగా యాక్సిడెంట్ జరుగుతుంది. తీవ్రంగా గాయాలపాలైన అతన్ని హాస్పిటల్‌లో చేర్పిస్తారు. వైద్యులు చేసిన ప్రయత్నాలు ఎంత మాత్రం ఫలించవు. అతడు చనిపోతాడు. చిన్నవయస్సులోనే తన కూతురు విధవగా మారిందని మానస తల్లిదండ్రులు ఎంతగానో కుమిలిపోతారు. తన చెల్లెలి జీవితాన్ని బుగ్గిపాలు చేశానని సాగర్ కూడా బాధపడుతుంటాడు. మిత్రుడు రాజేష్ అతణ్ణి ఓదారుస్తూ వస్తుంటాడు. ఒక్కోసారి తాను ఇల్లు వదలి ఎక్కడికైనా వెళ్లిపోతానంటుంటాడు. సాగర్‌ను ఓ కంట కనిపెట్టి ఉంచాలని తల్లిదండ్రులు రాజేష్‌ను కోరతారు. రాజేష్ సాగర్‌ని కంటికి రెప్పలా చూస్తుంటాడు.

సాగర్‌కు పెళ్లి సంబంధాలు వస్తాయి. తన చెల్లెలి జీవితం ఒక దశకు వస్తేగాని తాను పెళ్లి చేసికోనంటాడు. అనాధాశ్రమం పెట్టాలని, వితంతువులకు ఆశ్రమం పెట్టాలని, వృద్ధాశ్రమం పెట్టాలని ఏవేవో కలలుగంటుంటాడు సాగర్. ఆ బాధతో ఉద్యోగ బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతుంటాడు.

మానస అందాన్ని చూచి ఆమెను పెళ్లి చేసుకోవాలని మనసులో అనుకుంటాడు రాజేష్. అయితే అనూహ్యంగా చిరంజీవితో ఆమెకు పెళ్లౌతుంది. కొన్నాళ్లు బాధపడి తన ప్రేమకు చరమగీతం పాడతాడు రాజేష్. అయితే పెళ్లైన కొన్నాళ్లకే మానస జీవితం ఆ విదంగా అయింది. ఆమెను చూశాక రాజేష్‌లో పూర్వపు కోరికలు మళ్లీ బయటికొచ్చాయి. ఆమెను పెళ్లి చేసుకుంటే ఆదర్శ వ్యక్తిగా

గుర్తింపు కూడా పొందవచ్చు అనుకుంటాడు. తన చెల్లెలి భవిష్యత్తు తలచుకొని బాధపడే సాగర్‌తో మానసను తాను పెళ్లి చేసుకుంటానంటాడు. అందుకు మానస అత్తమామలను సంప్రదిస్తాడు. వారు కూడా ఒప్పుకుంటారు.

రాజేష్‌కు ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తూంటారు. వాటిని రాజేష్ తిరస్కరిస్తాడు. అతడు ఎందుకు పెళ్లి వద్దంటున్నాడో తల్లిదండ్రులు అతని మిత్రుల ద్వారా ఆరా తీసి, మానస పై మనసుందని తెలిసి మండిపడతారు. రాజేష్ తండ్రి ఇంజనీరుగా పని చేసి రిటైరై ఉంటాడు. అతని తల్లి గృహిణి. అతని అన్న బ్యాంకు ఆఫీసరుగా ఉంటాడు. వారు ముగ్గురూ రాజేష్ మనసు మార్చడానికి ఎంతో ప్రయత్నిస్తారు. అయితే వారి యత్నాలు ఫలించవు. పెళ్లిచూపుల ఏర్పాట్లు జరుగుతాయి. అప్పుడనగానే మానస వాంతులు చేసుకుంటుంది. తల్లిదండ్రులు, అన్న సాగర్ ఏదో కారణాలతో వాంతులు వచ్చాయని మభ్యపెట్టాలని చూస్తారు. అయితే రాజేష్ మాత్రం డాక్టర్‌ను పిలిపించాలంటాడు. డాక్టర్ వచ్చి పరిశీలిస్తే మానస గర్భవతి అని తెలుస్తుంది. దాంతో అందరూ ఆశ్చర్యపోతారు. అంతవరకు ఇష్టపడిన రాజేష్ అటు తరువాత తాను పెళ్లి చేసుకోనంటాడు. చిరంజీవికి పుట్టిన బిడ్డను తన బిడ్డగా భావించలేనంటాడు. సాగర్ అభ్యర్థించగా, అబార్షన్ చేయిస్తే మానసను పెళ్లి చేసుకుంటానంటాడు. ఆ దశలో అబార్షన్ చేస్తే తల్లీ బిడ్డల ప్రాణాలకు ముప్పని డాక్టర్లు తేల్చి చెబుతారు.

కుమార్తె జీవితంలో అడుగడుగునా ఎదురౌతున్న అవాంతరాలకు తల్లిదండ్రులు ఎంతగానో బాధపడతారు. సాగర్ మనోవేదన ఇంతా అంతా కాదు.

తానింక తల్లిదండ్రులకు భారం కాకూడదని మానస ఆత్మహత్యాయత్నం చేస్తుంది. హాస్పిటల్‌లో చేర్పిస్తారు. అబార్షన్ చేయించి తన చెల్లెలి ప్రాణాలు కాపాడాలని సాగర్, అనుకుంటాడు. అయితే మానస బతికితే తన తమ్ముడు ఆమెను పెళ్లి చేసుకుంటాడని, రాజేష్ అన్న భావిస్తాడు. చిరంజీవి ఒక్కడే మాకు కొడుకు, పుట్టే బిడ్డను అల్లారు ముద్దుగా మా వారసుడుగా పెంచుకొంటామని చిరంజీవి తల్లిదండ్రులు డాక్టర్ పై ఒత్తిడి తెస్తారు. డాక్టర్ మాత్రం పరిస్థితి క్రిటికల్‌గా ఉందంటూ తన చాంబర్‌లోకి వెళ్ళిపోతుంది.

ఈ నవలలో తమ బిడ్డ బతుకు అన్యాయమైపోయిందని మానస తల్లిదండ్రులు, చెల్లిలికి తానే ముందుబడి తొందరపడి పెళ్లి చేశానని సాగర్, అందమైన అమ్మాయిని ముందే చేసుకొని ఉంటే బాగుండేది. ఇప్పుడైనా మించిపోయింది లేదు అని పెళ్లి చేసుకొందామన్న రాజేష్, ఆమె గర్భవతి అని తెలిసి వెనుకంజ వేస్తాడు. ఆ అమ్మాయిని చేసుకున్న కారణంగా మా కొడుకు ప్రమాదంలో చనిపోయాడని చిరంజీవి తల్లిదండ్రులు భావిస్తారు. విధవను చేసుకోవాలని తన కొడుకు పట్టు పడుతున్నందుకు అతన్ని ఎలాగైనా మార్చాలని రాజేష్ తల్లిదండ్రులు అనుకుంటారు. తాను అన్నకు, తల్లిదండ్రులకు, మెట్టినింటికి, చివరికి తానై వలచి వచ్చిన రాజేష్‌కు భారమయ్యానని మానస తీవ్ర సంఘర్షణకు గురౌవుతుంది. సాగర్, మానస అత్తమామలు, రాజేష్ సాగర్ అన్న వీరి ముగ్గురి మధ్య ఎవరికీ ఏమీ చెప్పలేక ఎటూ తేల్చుకోలేక సంఘర్షణకు గురవుతుంది.

### 3.1.3. ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం : యాత్రా సంబంధమైన నవల

ఈ నవలలోని కథ ఆత్మకథగానీ, చరిత్రగానీ కాదు. కేవలం కల్పనా సాహిత్య రచనే. అయితే ఈ నవలలో కొంత ఆత్మకథ. చాలా వరకు చరిత్ర ఉన్నాయి. 2006 ఆగష్టు 22వ తేదీన కేంద్ర సాహిత్య అకాడమి వాళ్ళు మెక్సికో దేశానికి పంపిన సాహిత్య ప్రతినిధి వర్గ సభ్యుడిగా రచయిత మధురాంతకం నరేంద్ర ఆ దేశానికి వెళ్ళాడు. అతనితో బాటు లక్నో నుంచి అఖిలేశ్వర్ కుమార్ అనే హిందీ రచయిత కూడా వెళ్ళారు. వీరు తిరుగు ప్రయాణం ఆగష్టు 28వ తేదీన ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయం చేరుకున్నారు. సాంకేతిక లోపం కారణంగా విమానం 30 గంటలు ఆలస్యంగా నడిచింది. ఆ కారణంగా వీరు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలో వీరు తీవ్ర ఉద్విగ్నతకు గురయ్యారు. ఆ వివరాలను రచయితే స్వయంగా ఇలా తెలిపారు.

"మేము మెక్సికోలో ఉన్న సమయంలో ఆగష్టు 23వ తేదీన ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయంలో కొందరు భారతీయుల్ని నిర్భందంలోకి తీసుకున్నారు. వాళ్ళు అదే రోజున నార్త్ వెస్ట్ ఎయిర్‌లైన్స్ విమానంలో ముంబాయికి బయల్దేరిన వాళ్ళు విమానం ఆకాశంలో ప్రయాణం చేస్తుండగా వాళ్లలో కొందరు సీటు బెల్టులు పెట్టుకోమని హెచ్చరించినా వినలేదట! పైగా సెల్‌ఫోన్లు మార్చుకోసాగారట! ఎయిర్‌లైన్స్ మార్షల్ వాళ్ళను బలవంతంగా అదుపులోకి తీసుకొని విమానం బయల్దేరిన అరగంట లోపే తిరిగి ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయానికి తీసుకొచ్చేశారు. అప్పుడు ఆ విమానంలో 149 మంది ప్రయాణికులున్నారట! మరునాడు

ఉదయం అనుమానితులుగా కనిపించిన 12 మందిని తప్ప, మిగిలిన ప్రయాణికులందరినీ మరో విమానంలో ముంబాయికి పంపించేశారు. నిర్బంధించబడిన 12 మంది ప్రయాణికుల్ని ఆ తరువాత విచారణ చేశారు. హింసాత్మకమైన విధ్వంసం సృష్టించబోతున్నారనడానికి కావాల్సిన సాక్ష్యమేమీ దొరకలేదని చివరకు అక్కడి పోలీసులు తేల్చేశారు. భారతదేశ సంతతికి చెందిన ఆ 12 మంది ప్రయాణికులు తీవ్రవాదులయివుండే (potential terrorists) అవకాశముందని డచ్ పోలీసులు భావించారు. వాళ్ళు తమ సూచనలను పాటిస్తున్నట్లుగా కనిపించినా అనుమానాస్పదంగానే ప్రవర్తించడం చేత, వాళ్లను నిర్బంధించి, విచారణ చేశారు. ఈ విషయానికి స్పందించిన 'ఆసియన్ ఏజ్' అనే పత్రిక విలేఖరి ఇలా భారతీయులను నిర్బంధించడానికి కారణం డచ్ వాళ్ళకుండే జాత్యహంకారమేనని విమర్శించాడు. అయితే ఇలా ఒకరిద్దరు రక్షణాధికారులు చేసిన పనికి మొత్తం డచ్ ప్రజలనంతా నిందించడం భావ్యం కాదని డచ్ పత్రికలు సమాధానం చెప్పాయి. విమాన ప్రయాణం చేసే యాత్రికులు ఇటీవల జరుగుతున్న విపత్కర పరిణామాలను గురించి తెలుసుకుని తీరాలని, అందరూ నియమబద్ధంగా ప్రవర్తించక తప్పదని గుర్తు చేశాయి. ఆ పన్నెండు మంది భారతీయులు నిర్దోషులే అయినా, తమ అమాయకత్వానికి తగిన మూల్యం చెల్లించారని తేల్చిపారేశాయి. విచారణ ముగిసేవరకూ వాళ్ళు ప్రమాదకరమైన వ్యక్తులు కారని తెలిసేవరకూ అప్రమత్తతతో వాళ్ళకు బేడీలు వేయక తప్పదని ప్రకటించాయి. ఇదే పని ముంబాయి విమానాశ్రయంలో జరిగితే అక్కడి పోలీసులు

తన అనుభవాలను చిత్రించడానికి రచయిత 'నవల' ప్రక్రియను ఎన్నుకున్నాడు. అందుకనుగుణంగా వస్తువును పాత్రలను మలచుకున్నాడు. వాస్తవాంశాలను కథాత్మకంగా వివరించాడు. ఈ నవలలోని వస్తువును గురించి సుప్రసిద్ధ రచయిత్రి ఆర్. వసుంధరాదేవిగారు "తనకు మార్మిక సంకేతాలు అందుతున్నాయని నమ్మే వ్యక్తికి, నేడు హద్దుల్లేకుండా పెరుగుతున్న టెక్నాలజీ ప్రపంచంలో అప్రతిభుడై పోతున్న మరో వ్యక్తికీ విశాలమైన ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయంలో ఎదురైన వింత అనుభవాల హాస్యవల్లరి ఈ నవల. వాస్తవికతతో సంబంధం తక్కువగా ఉంచుకొనే భారతీయ మనస్తత్వానికి రచయిత చేసిన భాష్యం ఇది. కఠిన వాస్తవికతను చిత్రిస్తూనే జీవితపు చలనసూత్రాలను ఈ నవల ప్రతిభావంతంగా ఆవిష్కరిస్తుంది" అన్నారు.

ఈ నవలలో రచయిత తన పేరును గుర్రంకొండ గుర్రపురౌతుగా పేర్కొన్నాడు. రచయిత దమ్మాలాల్ చోప్రాతో కలసి మెక్సికోకు కె.యెల్.యెమ్ '686' విమానంలో వెళ్తాడు. తనకు హిందీ రాకపోవటంతో రచయిత అతనితో కలసి వెళ్తాడు. థామస్ కుక్ కంపెని ఉద్యోగి గాబ్రియల్ వీరిద్దరిని ఒకరితో మరొకరికి పరిచయం చేస్తాడు. న్యూ మెక్సికో యూనివర్సిటీలో జరిగే సెమినార్‌లో పేపర్ ప్రజంటేషన్ చేయటానికి బయలుదేరతాడు. దమ్మాలాల్ చోప్రా కూడా ఆ పని నిమిత్తమై బయలుదేరతాడు. యూనివర్సిటీల్లో ప్రొఫెసర్‌గా వుండే వ్యక్తికి, అంతర్జాతీయ సెమినార్లలో పరిశోధనా పత్రాలు సమర్పించడం చాలా అవసరం. ప్రతి సంవత్సరం ఎన్ని పరిశోధనా

---

ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం – పు:102

పత్రాలు చదివారో ఎన్ని ప్రముఖ పత్రికల్లో వ్యాసాలు ప్రింటయ్యాయో లెక్క చెబితేనే ప్రమోషన్లుంటాయి. అందువల్ల వాళ్ళు అంతర్జాతీయ సెమినార్లెక్కడ జరుగుతున్నాయో ఇంటర్నెట్‌లో తెలుసుకొని వాళ్ళు ఆమోదం తెలిపాక ఖర్చులకోసం యూనివర్సిటీ అధికారుల దగ్గర పోయిరావడానికి కొంత డబ్బు పుచ్చుకొని, మిగిలిన ఖర్చులకు స్వంత డబ్బులే్న వాడుకుని, విదేశాలకెళ్ళి సెమినార్లకు హాజరవుతుంటారు. ఆ విధంగానే రచయిత కూడా న్యూ మెక్సికో యూనివర్శిటీలో జరుగుతున్న అంతర్జాతీయ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్‌కు బయలుదేరతాడు. థామస్‌కుక్ కంపెనీ వారి ద్వారా ఇద్దరూ కలుసుకొని ప్రయాణం చేస్తారు. ఇద్దరికీ విదేశీ ప్రయాణం కొత్తే. ఈ నేపథ్యంలో కొన్ని ఇబ్బందులెదుర్కొంటారు.

తన సూట్‌కేసును విమానాశ్రయం ఉద్యోగులు తీసుకొని లగేజీ క్యాబిన్‌లోకి పంపుతారు. బరువు తూచాక మళ్ళీ మనం విమానం దిగాక మన టికెట్ వివరాలన్నీ ఆ సూట్‌కేసు పై అతికించి ఉంటారు. అది చూసి మన సూట్‌కేసు మనం తీసుకోవచ్చు. అయితే ఈ విషయాలు తెలియని దమ్మాలాల్ చోప్రా తన సూట్‌కేసును లాక్కుపోయారని గగ్గోలు పెడతాడు. అక్కడ ఇదంతా గమనిస్తున్న చైతన్య అనే యువకుడు కలుగజేసుకొని అతని సూట్ కేసు ఎక్కడికీపోదని, ఎవ్వరూ తీసుకోరని, విమానం దిగాక మనకే అప్పజెప్పుతారని చెప్పాక శాంతిస్తాడు. చెకింగ్ మిషన్ వద్ద కూడా దమ్మాలాల్ చోప్రా వద్ద ఉన్న నీళ్ళ సీసాను విమానాశ్రయం అధికారులు తీసిపారేస్తారు. అప్పుడు కూడా చోప్రా బాధపడతాడు. అతని ఆవేదనను అర్థం చేసుకొని చైతన్య ఊరడిస్తాడు. కొన్ని సందర్భాల్లో చైతన్య మాటలు దమ్మాలాల్

చో[ప్రాకు నచ్చవు. పైగా అతనికి అతీత శక్తుల పట్ల నమ్మకం ఎక్కువ. తమకు ఏదో ప్రమాదం ముంచుకొస్తుందనే సంకేతం ఉందని రచయిత అయిన గుప్రపురౌతును భయపెడతాడు. విమాన ప్రయాణంలో రచయిత కూడా పక్క వారిని నమ్మడు. ప్రతి ఒక్కరినీ అనుమానంగానే చూస్తాడు. అలా చూస్తూ చూస్తూ అలసిపోయి నిద్రలోకి జారుకుంటాడు.

విమానాశ్రయంలో దిగాక చూసుకుంటే చైతన్య తన వస్తువులు పోగొట్టుకొని ఉంటాడు. వాటిని వెదకటానికి చో[ప్రా కుడా వెళ్తాడు. అప్పుడు అతనిది తనది అయిన రెండు సూట్‌కేసులను కళ్ళార్పకుండా రచయిత చూసుకుంటుంటాడు. చో[ప్రా కోసం ఎదురు చూస్తుంటాడు చో[ప్రా. చాలా సేపటి తర్వాత వస్తాడు. అక్కడ రెస్ట్ రూంలో తాను ఇరుక్కున్న సంగతిని వివరిస్తాడు. రెస్ట్ రూంలోనూ, విమానాశ్రయంలోనూ అన్నీ అద్భుతాలే జరుగుతున్నాయంటాడు చో[ప్రా. అతని మాటలకు రచయితకు కోపం వస్తుంది. అయితే ఏమీ అనలేకపోతాడు. ఎలాగూ సెమినార్ కోసం వచ్చాం, అతన్ని దూరం చేసుకుంటే తనకు భాష రాదు. అందువల్ల రచయిత సర్దుకుపోతాడు.

విమాన ప్రయాణంలో దమ్మాలాల్ చో[ప్రా నీళ్ళు త్రాగబోయి పొరబాటున గ్లాసును కింద పడేస్తాడు ఆ గ్లాసుడు నీళ్ళు పోయినందుకే చో[ప్రా ఎంతో బాధపడతాడు. ఏదో పోగొట్టుకున్నట్టుగా అక్కడ వెదకుతాడు. అయితే అతన్ని చూశాక రచయితకు ఒక విషయం గుర్తుకు వస్తుంది.

"మూడు నాలుగు వందల యూరో డాలర్లు నాలుగైదు రకాల క్రెడిట్ కార్డులూ ఉన్న వాలెట్ కనిపించకపోయినా డీలా పడిపోకుండా, ధైర్యంగా తిరిగి వాటిని సంపాదించుకోగలనన్న ధీమాతో వెళ్ళిపోయిన చైతన్య రూపం క్రమంగా నా వూహల్లోంచి కరిగిపోయి, గ్లాసుడు నీళ్ళు పైన ఒలకడంతోనే కింద మీద లైపోతున్న దమ్మాలాల్ చోప్రా ఆకారం నా ముందు బలంగా నిలిచిపోసాగింది" అంటాడు రచయిత. విమానాశ్రయంలో విమానం దిగుతుండగా అందరిలో ఒక్కసారిగా ఏదో కలకలం చెలరేగుతుంది. ఎవరో విమానాన్ని హైజాక్ చేస్తున్నారన్న వదంతులు ప్రయాణికుల్లో భయాన్ని కలుగజేస్తుంది. ఏదో చెడు జరగబోతుందని తాను మొదటి నుంచి చెప్పుతున్న విషయం నిజమౌతున్నట్లుగా చోప్రా ముఖ కవళికలు చెబుతున్నాయి. అయితే అంతలోనే సర్దుబాటవుతుంది. గతవారం ఒక విమానాన్ని టెర్రరిస్టులు హైజాక్ చేశారని, అందువల్ల మార్షల్స్ తమకు సందేహం వచ్చిన వారిని తనిఖీ చేస్తున్నారని తెలుసుకొని అందరూ ఊపిరి పీల్చుకుంటారు. తమతో ప్రయాణిస్తున్న జపానీ స్త్రీని చూసి మోహితుడౌతాడు చోప్రా. ఆమెతో ఏవేవో అసందర్భపు మాటలు మాట్లాడతాడు. విమానాశ్రయపు లాంజిలో సేదతీరుతారు. అప్పటి చోప్రా స్థితిని రచయిత ఇలా తెలిపాడు.

"పనికిరానిదని దూరంగా పారేసినట్టున్న మా లాంజ్‌ను ఏక ఛత్రాధిపత్యంగా పరిపాలిస్తున్న చక్రవర్తిలా దమ్మాలాల్ చోప్రా రొమ్ములు విరుచుకొని కూర్చుని వున్నాడు. నిద్రపోతున్న మహారాణిలా హాలీవుడ్ సుందరి టీవీగా వెలిగిపోతోంది.

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం – పు–33

వాళ్ళిదరికీ సేవ చేస్తున్న నౌకరులా నేను మిగిలిపోయినట్టున్నాను. లాంజ్‌కటు చివర్లోని పిల్లల ఆటల ప్రాంతం పిల్లల కోసం యింకా ఎదురు చూస్తూనే వుంది”[1] చోప్రా కొంగ జపం చేస్తూ ధ్యాన ముద్రలో ఉన్నపుడు అతన్ని పలకరించాడు రచయిత. చోప్రా చూస్తున్న ఆవిడ, పెద్ద టెర్రరిస్ట్‌గా విమానాశ్రయ పోలీసులు భావిస్తున్నారని, ఆమె వివరాల కోసం తమను కూడా ఇంటరాగేట్ చేశారని చెప్పాడు. అయితే వాటిని చోప్రా పట్టించుకోలేదు. సూట్‌కేసు పట్టుకున్న వాళ్ళందరూ టెర్రరిస్ట్‌లు ఎలా అవుతారని ప్రశ్నించాడు. ఆవిడ ల్యాబ్‌టాప్‌లోని సమాచారాన్నంతా పోలీసులు పరిశీలిస్తున్నారన్నాడు రచయిత. ఆవిడ డాక్యుమెంట్‌లో కవిత్వం ఏముంటుందంటాడు చోప్రా.

ఆఫ్ఘనిస్తాన్ నుంచి చేతి సంచుల్లో మందుగుండు సామగ్రుల్ని ద్రవ పదార్థాలుగానూ, ట్యూబుల్లో జెల్లీలుగానూ మోసుకెళ్లే స్త్రీల డాక్యుమెంట్లలో ఆల్ ఖయిదా సమాచారాలూ, సూయీసైడ్ నోట్‌లో ఉంటాయి. బతకడం కంటే మరణానంతర జీవితాన్నే గొప్పగా భావించిన వాళ్ళ రాతల్లో కవిత్వం గాక ఇంకేముంటుందంటాడు రచయిత. ఆ హాలీవుడ్ సుందరి ఏదో పెద్ద తీవ్రవాదుల కుటుంబానికి చెందిన వ్యక్తి అని సెక్యూరిటీ అధికారులు తనతో చెప్పారని రచయిత అంటాడు. దాంతో చోప్రా కొంత వెనుకంజ వేస్తాడు. క్యాంటిన్‌లో భోజనానికి వెళ్తారు. అక్కడ ఆహారపదార్థాలు చూసి చోప్రా కన్నులతోనే తన అయిష్టతను తెలుపుతాడు. రచయిత తింటూ చోప్రాకు సీసీ కెమెరాలను చూపుతాడు. అతడు

---

ఆమ్‌స్టర్ డ్యాంలో అద్భుతం, పు–58

తినకపోతే సెక్యూరిటీ వాళ్ళు అనుమానపడే అవకాశం ఉందని, ఈ ఉపవాసాలు వ్రతాలూ తీవ్రవాదులే ఎక్కువగా పాటిస్తారని చెప్పాలనుకుంటాడు. అయితే ఆ మాటల్ని కూడా సెక్యూరిటీ వాళ్ళు వినే ప్రమాదముందని స్ఫురించడంతో నోరు మూసుకుంటాడు రచయిత. చోప్రా నోరు మెదపకుండా తింటాడు. ఆ హాలీవుడ్ సుందరి బీఫ్‌ను ఇష్టంగా తింటుంది. అందరూ ఎవరెవరి రూములకు వారు వెళ్ళి పడుకొని నిద్రపోతారు. మరునాడు అందరూ విమానంలో కూర్చుంటారు. విమానం ఎగరదు. ఒక ముసలాయన తన భార్యతో దానికి గల కారణాన్ని వివరంగా చెబుతాడు. "పదిహేను రోజుల క్రితం లండన్ గాట్‌విక్ విమానాశ్రయంలో మోనార్క్ యెయిర్‌లైన్స్ విమానమెక్కి లిస్బన్‌కు! వెళ్ళాడట. విమానం బయల్దేరే ముందు ప్రయాణికులకు స్నాక్స్ డ్రింక్స్ యిస్తూ పాస్ పోర్టూ, వీసా లేకుండా విమానమెక్కిన కుర్రాడి నొకడ్ని యిలాగే విమాన సిబ్బంది పట్టుకున్నారట! అతడికి బోర్డింగ్ పాసెలా దొరికిందో అర్థంగాక వారు బుర్రలు బద్దలు గొట్టుకున్నారట! అతడి వివరాలు తెలిసేంతవరకూ విమానం కదల్లేదట!ఆ కుర్రాడు ఇంగ్లాండులోని ఏదో కేర్ హూమ్ నుంచి పారిపోయి వచ్చాడట ఆ కుర్రాడి తల్లి సెక్యూరిటీకి దొరక్కుండా వాడెలా విమానం ఎక్కాడని అందరినీ నిలదీసిందట! విమానాల్లో వెళ్ళే తీవ్రవాదులు ఇలా అమాయకులుగా వుండే పిల్లల కోసం వలేసుకుని ఉంటారని వాళ్ళ చేత తమకు కావల్సిన సామాన్లను విమానాల్లోకి చేరేసుకుంటారని వాదించిందట! ఆ తరువాత తన కొడుకు పదేళ్లయినా లేని పిల్లవాడు. రోడ్డు పక్కన ఆగివున్న ట్రక్కును దొంగతనంగా నడుపుతూ వొక వూరి నుంచి ఇంకో వూరికి చేరాడని గర్వంగా

ప్రకటించిందట లెండి అది వవేరే సంగతి సెప్టెంబరు తొమ్మిది తరువాత ఇప్పుడున్న ప్రమాదకర పరిస్థితిలో, ఆ కుర్రాడెలా విమానంలో కెళ్లగలిగాడని, సెక్యూరిటీ వాళ్ళు తలలు పట్టుకొని కూచున్నారట! దాంతో ఆ రోజు ఆ విమానాశ్రయం నుంచి వెళ్ళాల్సిన చాలా విమానాల్ని రద్దు చేశారట! మిగిలిన విమానాలు బాగా ఆలస్యంగా నడిచాయట! ఇది వరకూ సెక్యూరిటీ వాళ్ళు తీసుకెళ్ళిన కుర్రాడు కూడా ఈ బాపత్తేనని తేల్చాడు" ఆ కుర్రాడి దుందుడుకు చేష్టల వల్లే విమానం ఆమ్స్టర్ డాం నుంచి ఆలస్యంగా బయలుదేరిందని రచయిత చెప్పాడు. చివరికి కథ సుఖాంతమౌతుంది. రచయిత చో(ప్రాను గురువుగా భావిస్తాడు. పరిణామాలెంత తీవ్రంగా ఉంటాయో తెలియజేస్తాడు. ఈ ఆందోళనలో సామాన్యుడి జీవితమెంత అతలాకుతలంగా తయారౌతున్నదో చూపెట్టటంతో బాటు, దీనికంతా మూల కారణమైన మతం, దాని పుట్టుక స్వభావం గురించి అన్వేషణగా కూడా నేనీ నవలను రాయడానికి పూనుకున్నాను" అంటాడు.

### 3.2. మధురాంతకం నరేంద్ర నవలలు – పాత్ర చిత్రణ:

మధురాంతకం నరేంద్ర 'సహగమనం', 'భూచక్రం', 'ఆమ్స్టర్డాంలో అద్భుతం' అనే మూడు నవలలు రాశాడు. వీటిలో సహగమనం అన్నది భారతిలో 1980లో సీరియల్గా వచ్చింది. తక్కినవి రెండూ పుస్తకరూపాన్ని సంతరించుకున్నాయి. సహగమనం నవల కుటుంబ జీవిత నేపథ్యం సాధకబాధకాలను చిత్రిస్తుంది. 'భూచక్రం' నవల ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయ భూములు ప్లాట్లుగా

---

ఆమ్స్టర్ డాంలో అద్భుతం, పు-92

మార్చబడిన క్రమంలో వివిధ వర్గాల ప్రజల జీవన విధానం ఎలా అస్తవ్యస్తమౌతుందో చిత్రించింది. ఇక 'ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతమన్నది' యాత్రా రచనకు చెందింది. ఒక యూనివర్శిటీ ప్రొఫెసర్ సెమినార్‌లో పాల్గొనటానికి మెక్సికో యూనివర్శిటీకి వెళ్తాడు. అతడు వెళ్ళి వచ్చిన సంగతులు, విశేషాలు ఆ నవలలో చిత్రించబడ్డాయి.

ఈ మూడు నవలల్లోని పాత్రలను పరిశీలిస్తే విభిన్న వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వాళ్ళు కనిపిస్తారు. ఆ పాత్రలన్నీ సమకాలీన సమాజానికి నిలువుటద్దాలే. ఏవీ కల్పిత పాత్రలు కావు, అరె ఇలాంటి వాళ్ళు మన గల్లీలోనో, ఊరిలోనో ఉన్నారా అని మనం ఆశ్చర్యపడతాం. ఒక్కోసారి అలాంటివారు మన ఇంటిలో కూడా ఉండవచ్చు. సమాజాన్ని దగ్గరగా పరిశీలించి రాసిన నవలలు కాబట్టి సమకాలీన సమాజంలోని పాత్రలే అందులో చిత్రించబడ్డాయి.. మధురాంతకం నరేంద్ర నవలల్లోని పాత్రలు రెండు రకాలుగా కన్పిస్తాయి. 1) పురుష పాత్రలు 2) స్త్రీ పాత్రలు.

### 3.2.1. పురుష పాత్రలు:

ఈ పురుష పాత్ర స్వరూప స్వభావాల్ని బట్టి మళ్ళీ పదకొండు రకాలుగా దర్శనమిస్తాయి. 1. కౌలురైతుపాత్ర 2. రియల్ ఎస్టేట్ బ్రోకరు పాత్ర 3. భూస్వామి పాత్ర 4. సెటిల్‌మెంటు చేసే పాత్ర 5. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాత్ర 6. చైతన్యవంతమైన పాత్ర 7. స్నేహపూరిత పాత్ర 8. ప్రేమ పూరిత పాత్రలు 9.మోసపూరిత పాత్రలు 10. ప్రొఫెసర్ పాత్ర 11. తాత్విక పాత్ర.

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం, పు–100

### 3.2.1.1. కౌలురైతు పాత్ర:

నీతి, నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న పాత్ర వడివేలురెడ్డిది. ఏమీ చదువుకోక పోయినా వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకు సాగించాడు. 'మఠందాసుల' దృష్టి మరల్చటానికి ఇలవరిసి అనే అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు.

వడివేలురెడ్డి కౌలుదారుడు. అతని భార్య ఇలవరిసి. వీరిది ప్రేమ వివాహం. ఇద్దరిదీ పల్లిపట్టు దగ్గర గ్రామాలు. భర్తకు దూరమై జీవితంలో కష్టాలు ఎదుర్కొంటున్న ఇలవరిసిని వివాహం చేసికోవటం ద్వారా ఆదర్శ వ్యక్తిగా గుర్తింపు పొందాడు వడివేలురెడ్డి. నిబద్ధతతో వ్యవసాయం చేసేవాడు. సుబోధ యోగదాసు మఠం భూములను సాగుచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతని దగ్గర మంచి కౌలుదారుడని, నమ్మకస్తుడని గుర్తింపు తెచ్చుకున్నాడు. యోగదాసు బారి నుంచి ఇలవరిసిని కాపాడటానికే వడివేలురెడ్డి ఆమెను పెళ్లి చేసుకున్నాడు.

దాసుతో తమ పెళ్లి వృత్తాంతాన్ని గూర్చి వడివేలురెడ్డి ఇలా చెప్పాడు. "స్వాములగారు నన్ను మన్నించాలి. . . .ముందుగా చెప్పింది తప్పేసాములూ. . . . తొలి తడవ దబీమని మీరు నీ మొగుడేడని అడిగితే బయపడి ఈమె నన్ను చూపించింది. పెండ్లిగాని ఆడదాన్ని యవసాయం పనికిరమ్మని పిలిస్తే మీకు కోపం రాదా? అందుకు నేను గొమ్మునుండిపోయినాను. అప్పటికి మాకు పెండ్లి కాలేదు. అయితే స్వాములోరితో తప్పుజెప్తే తప్పించుకునేదాని కయితిందా! అందుకే

---

భూ చక్రం, పు-47

ఆ మాట నిజమైపొయ్యింది. పెండ్లి జేసుకొనే కావాల్సి వచ్చింది" అన్నాడు. నిజాయితీగా వడివేలురెడ్డి. తన తోటి పేద స్త్రీని దాసు బారిన పడకుండా కాపాడటానికే అతడు ఇలవరిసిని పెళ్ళి చేసుకుంటాడు.

మఠం భూముల స్వాముల మధ్య భూ వివాదాలుంటాయి. వాటిలో ఒక వర్గం వడివేలురెడ్డిని పావుగా వాడుకోవాలని చూస్తుంది. అయినా దానికతను లొంగడు. తన యజమాని పట్ల కృతజ్ఞత కలిగి ఉంటాడు. ఆ దొంగ స్వామితో కలిసి నన్ను మా గురూజీని మోసగించాలనుకుంటున్నావా! అని ప్రశ్నించిన వింజామర శిష్యునితో వడివేలురెడ్డి ఇలా అంటాడు.

"స్వామీ! స్వామీ! అంతమాట అనద్దు. నీ దయతో బతికేటోన్ని ఆ పొదుగు సామికసలే వాతం, వుబ్బసం యెన్నాళ్ళు బతికి బట్ట కడతాడు?. . .కొంచెం చూసీ చూడనట్లుపోతే సరిపోతుంది. పెద్ద స్వామి మనసులో ఏముందాదో తెలియదు నగల్నే అమ్ముతాడో, నేలే అమ్ముతాడో యెవురికి తెలుసు? అంటూ తనకు ఏ పాపం తెలయదని స్పష్టం చేస్తాడు వడివేలురెడ్డి.

ఈ నవలలో ఉత్తమ పాత్ర వడివేలురెడ్డిది. కష్టపడి మఠం భూముల్లో వ్యవసాయం చేస్తాడు. మఠం భూములు కాజేయాలని చాలా మంది స్వాములు కుట్రపన్నుతారు. అయినా అవేవీ అతడు పట్టించుకోడు. అణకువ, వినయ విధేయతలు కలిగి ఉంటాడు.

భూ చక్రం, పు-62

### 3.2.1.2. రియల్ ఎస్టేట్ బ్రోకరు పాత్రలు:

భూ చక్రం నవలలో తిరుపాలరెడ్డి, ఓబులరెడ్డి, బలరామయ్య, శేషారెడ్డిలు రియల్ ఎస్టేట్ బ్రోకరు పాత్రలు. తిరుపాలరెడ్డి అమిత్‌రెడ్డికి మేనమామ. అతడూ రియల్ ఎస్టేట్ బ్రోకరుపని చేసి బాగా సంపాదిస్తాడు. అమిత్‌రెడ్డి వాళ్ళ ఆస్తికి కొంత కాలం ఫవరాఫ్ అటార్నీగా ఉంటాడు.

ఓబుల్‌రెడ్డి కూడా రియల్ ఎస్టేట్ బ్రోకర్ అతని గుణాన్ని గూర్చి శేషారెడ్డి ఇలా పేర్కొన్నాడు.

"తూర్పులో పటమెగరక ముందే రియల్ ఎస్టేట్ పనులన్నీ, చక్కబెట్టుకోవాలనే సంగతి ఓబుల్‌రెడ్డికి చెప్పాల్సిన పనిలేదు. చిన్నగ వచ్చిన పనిజూసుకొని యెలబారి పోవాలని యెంత ఇదిగా వుండాడో జూడు" అని మెచ్చుకున్నాడు.

బలరామయ్య రియల్ ఎస్టేట్ బ్రోకరు ఆ వృత్తిలో బాగా సంపాదించాడు. సంపాదించటానికి ఎన్ని అడ్డదారులైనా తొక్కటానికి వెనుకాడడు. కోర్టులు, పోలీసుస్టేషన్లలో భూ వ్యవహారాలు తీర్చటంలో అతడు దిట్ట. అతని ఐశ్వర్యాన్ని గూర్చి శేషారెడ్డి ఇలా అంటాడు.

"మొత్తం ఇన్నూరు అంకణాలతావు. చుట్టూరా తోపు మాదిరిగా గార్డెను పెంచుకొని నడి మధ్యలో బంగళా మాదిరిగా యిల్లు గట్టుకోనుండాడు. ఒకప్పుడు మీ మామ దగ్గర ఆ పక్క నుండే రెండెకరాలు బేరంచేసి, తుడాలో అప్రూవల్

చేయించి ప్లాట్లేసి అమ్ముకున్నాడు. అప్పుడు మిగలబెట్టుకున్న తావే అది. ఇప్పుడు దొంగ చేతికిచ్చినా మూడు కోట్ల రూపాయల ఆస్తి" అంటాడు. బలరామయ్య ఐశ్వర్యాన్ని చూసి అమిత్‌రెడ్డి ఆశ్చర్యపోతాడు.

బలరామయ్య పెద్దపెద్ద నాయకులతో పరిచయాలు పెంచుకుంటాడు.

భూచక్రం నవలలో శేషారెడ్డి మరో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే బ్రోకర్. తనమన తేడా లేకుండా ప్లాట్ అమ్మే వాళ్ళ దగ్గర కొనే వాళ్ళ దగ్గర కమీషన్ తీసుకునేవాడు. సెటిల్‌మెంట్లు కూడా చేసేవాడు. ప్లాట్ అమ్మకానికి పెట్టిన అమిత్‌రెడ్డితో ఇలా అంటాడు.

"మన ఇంటి పత్రాలు నేను ఆ మనిషికే ఇచ్చినాను. వానిది పెద్ద బ్రోకరింగ్ వ్యాపారం. క్లయింట్లు ముందుండారు. పైగా ఊర్లో వుండే పెద్ద తలకాయలంతా యిప్పుడు వానికి దగ్గరైపోయినారు. ఈ సారి మీరు తిరుపతికొచ్చినపుడు. యీ వ్యవహారమెట్లయినా పైసలు జెయ్యాలని చెప్పించాను. మొన్న, నిన్న కూడా ఫోన్లో హెచ్చరించినాను. ఈ పొద్దు తెల్లారి యెనిమిది లోపల యింటికాడికొస్తానని గదా చెప్పినాను" అంటూ మరో పెద్ద బ్రోకరు బలరామయ్యను గురించి చెబుతాడు.

రచ్చలకు రౌడీయిజానికి కూడా జంకని స్వభావం బలరామయ్యది. "ఇప్పుడేమైంది అమిత్‌రెడ్డి! యీ మాదిరి రంపులకు బయపడితే ఈ రియలెస్టేటు యాపారంలో గెలుచుకొని రాలేము" అని అమిత్‌రెడ్డితో అంటాడు శేషారెడ్డి. అమ్మిన

---

భూ చక్రం, పు-130
భూ చక్రం, పు-135

ప్లాట్లనే మరొకరికి అమ్మించి సొమ్ము చేసుకొనే స్వభావం అతనిది. అయితే అట్లా మోసపోయినవారు ఒక్కటైతే బెదిరిపోయేవాడు కూడా శేషారెడ్డి.

### 3.2.1.3. భూస్వామి పాత్రలు:

భూమికి స్వంతగాళ్ళే భూస్వాములు. ఈ భూస్వాములకు సంబంధించిన పాత్రలు కూడా నవలల్లో చోటు చేసుకున్నవి చాలా ఉన్నాయి చూద్దాం.

(ఎ) తుప్పరం రాజమన్నార్‌రెడ్డి:

భూచక్రం నవలలో తుప్పరం రాజమన్నార్ రెడ్డి పెద్ద భూస్వామి. అమిత్‌కు తాత అవుతాడు. జాల్సాలకు అలవాటు పడి ఆస్తినంతా పోగొట్టుకొంటాడు. తాత పోగొట్టిన ఆస్తి ఇప్పుడుండి ఉంటే యాభైకోట్లకు దాటి ఉంటుందని అమిత్ అనుకుంటాడు. ఆయన 12-10-1918లో జన్మించి 3-05-1979లో మరణించాడు.

దురలవాట్లకు జల్సాలకు అలవాటు పడితే ఎంత ఆస్తి అయినా హారతి కర్పూరంలా కరిగిపోతుందని, దాని ద్వారా తరువాతి వారసులు బాధపడవలసి వస్తుందని తుప్పరం రాజమన్నార్ రెడ్డి పాత్ర ద్వారా రచయిత తెలియజేశాడు.

(బి) జనార్ధన రెడ్డి:

భూచక్రం నవలలో జనార్ధనరెడ్డి మరో భూస్వామి అమిత్‌కి మామ అవుతాడు. మంచి ధనవంతుడు పెద్ద గెస్ట్‌హౌస్ గట్టుకొని పల్లెటూరిలో ఉండేవాడు. ఆయన

బతికుండగా ఆ ఇంట్లోకి అడుగు పెట్టటానికి అందరూ భయపడేవారు. ఆయన దర్పాన్ని గూర్చి శేషారెడ్డి అమిత్‌తో ఇలా అంటాడు.

"అప్పట్లో మిద్దెపైకి రావాలంటే మీ అత్త గూడా ముందుగా ఫోను చేసి రావల్ల, అదీ రూలు మొగోడంటే ఆ మాదిరి దర్పంగా బతకాల. ఆయన బతికున్నన్ని దినాలూ యీ ఇంట్లో ఆడోళ్లు కయ్యి కుయ్యి మన్లేదు. యిప్పుడు జూడు... . అంతా యిష్టా రాజ్యం రాజులేదు- కథ జరిగిపోతావుండాది" అంటూ దర్జాను వర్ణిస్తాడు. అతని మాటల్లో స్త్రీలపై ఆధిపత్యం చూపాలన్న భావం స్పష్టంగా కనిపిస్తున్నది.

### 3.2.1.4. సెటిల్‌మెంట్ చేసే పాత్రలు:

ఏదైనా ఒక వివాదాన్ని పరిష్కరించే వాళ్ళని సెటిల్‌మెంటు చేసే వాళ్ళు అంటారు.

**మల్లొంక మస్తాన్ రెడ్డి:**

భూచక్రం నవలలో మల్లొంక మస్తాన్ రెడ్డి తగాదాలు తీర్చటంలో ఆరితేరినవాడు హైదరాబాదులో ఆయన మాటకు తిరుగులేదు. మంది మార్భలమూ ఉండే మనిషి భూ వ్యవహారాల సెటిల్‌మెంట్లు చేయటంలో దిట్ట. అమిత్ వాళ్ల పూర్వీకులు అమ్మిన భూములు వ్యవహారాలను కూడా మస్తాన్‌రెడ్డి పరిష్కరిస్తాడు. శేషారెడ్డి, తిరుపాలరెడ్డి తదితర రియల్‌ఎస్టేట్ వ్యాపారులందరూ మస్తాన్‌రెడ్డిని ఆశ్రయించేవారు.

---

భూ చక్రం, పు-13

ఒకప్పుడు ఇద్దరు వ్యక్తుల మధ్య చిన్న పెద్ద గొడవలు వస్తే పెద్ద మనుషుల హోదాలో ఇరువురికి సర్దిచెప్పి పంపేవారు. కాలక్రమంలో అది వెర్రితలలు వేసింది. అదొక పెద్ద వ్యాపారంగా మారింది. నలుగురుని వెంటబెట్టుకొని తనకు నచ్చిన వ్యక్తి పక్షాన ఏకపక్షంగా నయానో, భయానో తీర్పుచెప్పి, ఇరువురి దగ్గర నుంచి డబ్బులు గుంజటం ఆనవాయితీగా మారిపోయింది. దీనికి సెటిల్‌మెంట్ అనే ముద్దు పేరు తగిలించారు. ఇలా సెటిల్‌మెంట్లు చేసినవారు కోట్లకు పడగలెత్తారు.

మానవజీవిత మూలాలైన నీతి, ధర్మం, సత్యం, అహింస, పరోపకారం వంటి లక్షణాలను ను అడుసులో తొక్కి, ఆర్థికంగా అందనంత ఎత్తుకు ఎదగటానికి అర్రులు చాస్తున్నారు. ఈ కార్యకలాపాల సాఫల్య నేపథ్యంలో తమ మాట విననివారిని, డబ్బులు ఇవ్వనివారిని చంపటానికి కూడా వెనుకాడటం లేదు. అలాంటి సెటిల్‌మెంట్లు మాఫియాలు నేడు ప్రతి ఊరిలోనూ ఉన్నాయి. ప్రతినిధి మల్లొంక మస్తాన్ రెడ్డి పాత్ర.

### 3.2.1.5. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల పాత్ర:

భూచక్రం నవలలో అమిత్‌రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. వృత్తిరీత్యా హైదరాబాదులో స్థిరపడి ఉంటాడు. తమ పెద్దల ఆస్తిని శేషారెడ్డి తిరపాలరెడ్డిలు బ్రోకరింగ్ పనులు చేసి వేరే వాళ్ళకు అమ్మి ఉంటారు. అది ఒక్క పక్క 'గలాబా' వ్యవహారాల్లో ఉంటుంది.

ఆ ఊర్లో అమిత్‌రెడ్డికి ఒక ప్లాటు ఉంటుంది. దాన్ని అమ్మి వచ్చిన డబ్బుతో హైదరాబాదులో అపార్ట్‌మెంట్ కొనాలనుకుంటాడు. అందుకు శేషారెడ్డి అనే

బ్రోకరును సంప్రదిస్తాడు. అతడు బలరామయ్య అనే మరో బ్రోకరుతో వ్యవహారం నడిపించాలనుకుంటాడు. అది అంత త్వరగా తేలదు. ఒక పక్క అమిత్‌రెడ్డి, వారి పై ఒత్తిడి తెస్తాడు. అప్పుడు వారు వారి స్వభావాన్ని బయటపెడతారు.

రియల్ ఎస్టేట్‌లో ఇన్ని వ్యవహారాలున్నాయా! అని అమిత్‌రెడ్డి ఆశ్చర్యపోతాడు. తమ బంధువులు ఒకప్పుడు ఎంతో గొప్పగా ఉండేవారని పొలాలు పోగొట్టుకొని బికారులయ్యారని ఆవేదన చెందతాడు. బ్రోకర్ల వ్యవహారాలకు ఒక సందర్భంలో మండిపడతాడు. "నీదే తప్పు నువ్వు సరిగ్గా పనులు చేసుంటే ఆ కొత్త బ్రోకర్నెవరు రానిచ్చుంటారు" అంటాడు.

పంట పొలాలను బీళ్లుగా పెట్టి ప్లాట్లు వేసి లక్షల్లో ధర రెట్టింపు నిర్ణయించి అమ్మించి సొమ్ము చేసుకుంటున్నారు. దళారులు లాభం పొందుతున్నారు. కొన్నవాడు అమ్మినవాడు అనవసరంగా నష్టపోతున్నారు. అవసరమున్నా లేకున్నా క్రయవిక్రయాలు జరిపిస్తున్నారు. అసలు విలువకు వందల రెట్లుగా ఆస్తి విలువను పెంచేస్తున్నారు. ఇలాంటి వ్యాపారాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.

**3.2.1.6. చైతన్యవంతమైన పాత్ర:**

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం అనే నవలలో చైతన్యది చైతన్యవంతమైన పాత్ర. ఇతడు యువకుడిగా పరోపకారిగా, సమకాలీన ప్రపంచపు పోకడలు తెలిసిన వ్యక్తిగా చిత్రించబడ్డాడు.

---

భూ చక్రం, పు: 141

చైతన్యది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలోని సాలూరు. పూనాలో రెండేళ్ళు ఐ.టి. ఉద్యోగం చేశాడు. అటు తరువాత మంచి కెరీర్ కోసం ఆమ్స్టర్ డాం వెళ్ళాడు. మెక్సికో విమానాశ్రయంలో గుర్రపురౌతును, అతనితో బాటు ప్రయాణించిన మరో వ్యక్తి దమ్మాలాల్ చోప్రాను కలుసుకుంటాడు. భాష రాక విషయం అర్థంగాక ఇబ్బందులు పడుతున్న వీరిద్దరికి సహాయం చేస్తాడు. విమానాశ్రయంలో పాటించాల్సిన నియమాలు తెలియక ఇబ్బందులు పడుతున్న వీరికి చేదోడు వాదోడుగా నిలుస్తాడు. తన సూట్‌కేసు తీసుకెళ్తున్న సెక్యూరిటీ వారు ఏమి చేస్తారోనని బెంబేలుపడుతున్న చోప్రాను అనునయిస్తూ చైతన్య ఇలా అంటాడు. "మీ సూట్ కేసునిప్పుడు వాళ్ళు మీ విమానంలోకి తీసుకెళ్తున్నారంకుల్. మీరు మరెళ్ళాల్సిన యెయిర్ పోర్ట్‌లో దిగాక లగేజీ కలెక్ట్ దగ్గరికి వెళ్ళి తిరిగి తీసుకుంటారు. దానికి మీ పేరూ టికెట్ నెంబరూ రాసిన పేపరుబాందు తగిలించారు గదా! ఇక మీరు తప్ప దాన్ని ఇంకెవ్వరూ తీసికోరు. ఇక మీరు బేఫికర్‌గా ఉండొచ్చు" అని హిందీలో వివరించాడు. గుర్రపురౌతు తెలుగు వాడయినందుకు చైతన్య ఎంతో సంతోషించాడు. రచయిత సూట్ కేసు పైన గుర్రపురౌతు అని రాసి ఉండుట చూసి ఇదేమి పేరంకుల్ అంటూ ఆశ్చర్యపోయాడు. చైతన్య వారిద్దరితో సాన్నిహిత్యం పెంచుకుంటాడు.

వారితో గడిపిన పది నిమిషాల్లో తన గురించిన వివరాలన్నీ చెప్పేశాడు. తాను మూడు వారాల సెలవు పైన స్వంత ఊరికి వచ్చానని, పది రోజుల క్రితం

---

ఆమ్స్టర్ డాంలో అద్భుతం, పు-13

అతడికి పెళ్లయిందని సెలవు పూర్తవగానే మళ్ళీ ఆమ్‌స్టర్‌డాంకు బయల్దేరానని, తన పెళ్ళికి ఆమ్‌స్టర్ డాంలో పని చేస్తున్న స్నేహితులు ఐదు మంది వచ్చారని వాళ్ళు కూడా ఇప్పుడు తనతో బాటు వస్తున్నారని, సంవత్సరానికి ఒకటి రెండు సార్లు ఇలా విమాన ప్రయాణాలు చేయడం వల్ల వాళ్ళకి ఎయిర్ పోర్ట్ తతంగాలన్నీ కొట్టిన పిండి అయిపోయిందని సవివరంగా చెప్పాడు.

పెళ్లైయిన పది రోజులకే భార్యను విడిచిరావటం బాధాకరమని చోప్రా అనగానే చైతన్య వెంటనే ఇలా స్పందించాడు.

"పది రోజులు సర్వీసుండే పెళ్ళాన్ని విడిచి పెట్టి రావడం కంటే పదిహేను సంవత్సరాల సర్వీసుండే ఉద్యోగాన్ని విడిచిపెట్టి రావడం ఎక్కువ కష్టమైన పనిగదా" అని చోప్రాతో అంటాడు. చైతన్య తెలివి తేటలను రచయిత మెచ్చుకొంటాడు. ఆమ్‌స్టర్ డాంలో రిఫ్రెష్ కావాలనుకున్న చోప్రాను రెస్ట్ రూంకు తీసుకెళ్తాడు చైతన్య. అటు తరువాత తిరిగి విమానాశ్రయంలో లాంజ్‌లోకి వస్తాడు. అప్పుడు చూసుకుంటే విలువైన వస్తువులు కనిపించవు. డాలర్లు క్రెడిట్ కార్డులూ, ఐడెంటిటీ కార్డులూ, డ్రైవింగ్ లైసెన్సులూ అన్నీ వాలెట్‌లో పెట్టుకొని ఉంటాడు ఆ వాలెట్ పోగొట్టుకున్నాడు. దాంతో చైతన్య చాలా ఇబ్బందులుపడ్డాడు.

విమానాశ్రయంలో తనిఖీలు పెరిగాయన్న రచయితతో చైతన్య ఇలా అంటాడు. "సెప్టెంబరు పదకొండు దెబ్బతో అమెరికా హడలిపోయిందంకు వరల్డు ట్రేడ్ సెంటర్ టవరునకు ట్రీమిస్టులు యెక్స్ కూల్చేసినప్పటి నుంచీ తొమ్మిదీ, పదకొండూ నెంబర్లంటే గూడా బెదిరిపోతున్నారు. యెక్స్ట్రీ మిస్టులిప్పుడు యెయిర్

పోర్టులనూ, ఫ్లయిట్‌లనూ చూపు వో  చూస్తున్నారు. అక్కడక్కడా బ్లాస్టులు జరిగి పాసింజర్లు పాపం చచ్చిపోతున్నారు. ఇప్పుడెక్కడ చూసినా జనమంతా వొకటే జపం. . . బిన్‌లాడెన్. బిన్‌లాడెన్ అని ఆమ్‌స్టర్‌డాంలో అయితే ఇప్పుడు సెక్యూరిటీ రూల్సు బాగా ఎక్కువైపోయాయి" అంటూ సమకాలీన పరిస్థితులను సవివరంగా చెబుతాడు.

సాఫ్ట్‌వేర్‌లో స్థిరపడి నాలుగురాళ్లు సంపాదించటానికి పూనాకు వదిలి ఆమ్‌స్టర్ డాంకు వెళ్తాడు చైతన్య. బ్రతుకుదెరువు కోసం ఎంత దూరమైనా వలస వెళ్తారనటానికి ఇది గట్టి నిదర్శనం. ఇందులో మరొక అంశం కూడా ఉంది పెళ్లై పదిహేను రోజులకే భార్యను వదిలి వెళ్తాడు. కొత్తగా పెళ్లయిన దంపతులకు పక్షం రోజులకే ఉద్యోగం పేరుతో ఎడబాటు కలగటం కొంత బాధాకరమయిన విషయంగా రచయిత ఈ నవలలో చిత్రించాడు. ఈ నవలా రచయిత స్వగ్రామమైన దామల్ చెరువులో ఎందరో ముస్లిం యువకులు పెళ్లయిన కొద్ది రోజులకే భార్యను ఇక్కడే వదిలి కువైట్‌కు వెళ్లిన సందర్భాలు చాలా ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని రచయిత ఆ సంగతిని చైతన్య పాత్రలో ఆపాదించాడని చెప్పవచ్చు.

### 3.2.1.7. స్నేహపూరిత పాత్రలు:

సహగమనం నవలలో రాజేష్ యూనివర్సిటీ ఉద్యోగి. మంచి ఆదర్శ భావాలున్నవాడు. సాగర్‌కు ప్రాణ మిత్రుడు. తన బావ మరణంతో విషాదంలో మునిగియున్న సాగర్‌ను రాజేష్ ఓదారుస్తాడు. అతని వెన్నంటే ఉంటాడు.

సాగర్ చెల్లెలు వితంతువైన మానసను పెళ్లి చేసుకోవటానికి రాజేష్ ముందుకొస్తాడు. సాగర్ అందుకు చాలా సంతోషిస్తాడు. మానస అత్త సరోజ, మామ చంద్రమౌళీలను సంప్రదించి మానసను పెళ్లి చేసుకుంటానంటాడు. దానికి వారు కూడా సంతోషిస్తారు. పెళ్లి చూపుల సమయంలో ఆమెకు వాంతులవుతాయి. ఆమె తల్లిదండ్రులు, సాగర్ ఏవో అనారోగ్య కారణాలతో వాంతులయి ఉంటాయంటారు. కానీ వాటిని అతడు నమ్మడు. డాక్టర్‌ను పిలిపిస్తాడు. డాక్టర్ పరీక్షించి ఆమె గర్భవతి అంటుంది. దాంతో రాజేష్ తన ఆలోచనను మార్చుకుంటాడు.

చిరంజీవి ద్వారా గర్భవతి అయినందు వలన అతని బిడ్డను తన బిడ్డగా భావించలేనంటాడు రాజేష్. మానసకు అబార్షన్ చేయిస్తే పెళ్లికి సిద్ధమేనంటాడు. అంతకు ముందు విధవను పెళ్లి చేసుకోవటానికి తల్లిదండ్రులు, అతని అన్న అభ్యంతరం చెప్పినా పట్టించుకోడు. వారికి తన ఆదర్శ భావాలను వల్లె వేస్తాడు. వారు ఒక సంబంధం చూసి వచ్చి తనను రమ్మనపుడు తనలో తాను ఇలా మథనపడతాడు. "తనకు పెళ్లి చేసుకోవలసిన వయసొచ్చి నెత్తి మీద కూచుందన్న విషయమూ తెలుసు. తాను పెండ్లాడదలచుకుంటే టెండర్లు పంపుకోవడానికి సిద్ధంగావున్న తల్లిదండ్రులు దండిగానేవున్నారన్న సంగతీ తెలుసు. కానీ పెళ్లి చేసుకోవాలంటే యివేమీ ముఖ్యం కాదని నాన్నకెలా చెప్పాలి? మొదటిసారి చూసినప్పుడు కనీసం క్షణంసేపయినా హృదయాన్ని స్పందింపజేయని అమ్మాయిని జీవితంలోకెలా ఆహ్వానించడం? అమ్మాయికేం? లక్షణంగా ఉంది అంటాడు నాన్న.

చిదిమి దీపం పెట్టుకోవచ్చు అంటుంది అమ్మ. అమ్మాయి అందంగా లేదన్నా నేను ప్రశ్నించేవాణ్ణి. తాను మరింకేమిటి నీ గొడవ అన్నది. ఎలా చెప్పాలి నేను? అరయన్ వంశము నిలపనేగద వివాహము అన్నాడు నాన్న. యెవడన్నాడా మాట అన్నాను. వంశమన్న ప్రవాహంలో వ్యక్తులు కొట్టుకు పోవలసిందేనా? జీవితాన్ని వీలయినంత సుఖవంతంగా మలచుకోవడం కోసమే తోడు కావాలా? కేవలం శరీరక వాంఛల్ని తీర్చుకావాలని? కేవలం శరీరక వాంఛల్ని తీర్చుకోవడం కోసమా పెళ్ళి. కేవలం శరీరక వాంఛల్ని తీర్చుకోవడం కోసమయితే పెళ్లెందుకు?" ఇవి రాజేష్ అభిప్రాయాలు.

మానస చిరంజీవిల పెళ్లికి ముందే ఆమెను ప్రేమించాడు రాజేష్. అనూహ్యంగా మానసకు చిరంజీవితో పెళ్లైపోతుంది. వారి వైవాహిక జీవితం మూడునాళ్ళ ముచ్చటైన ఈ సమయంలో ఆమెను పెళ్లి చేసుకుంటే ఆదర్శ వ్యక్తిని తానుగదా! అంటూ ఆలోచిస్తాడు. అయితే ఆమె గర్భవతి అన్న విషయం అతని కోరికలను, ఆదర్శాలను అణచివేస్తుంది.

రాజేష్ మనసులో ఆదర్శ భావాలుండవచ్చుగాని వాటిని ఆచరణలో పెట్టినపుడే సార్థకత ఉంటుంది. ఆదర్శాలు ఎప్పుడూ ఆచరణలో ఉండాలి. సమస్యలను కష్టనష్టాలను సమాజంలోని కొందరి దుర్విమర్శలను తట్టుకొని ఆదర్శవంతంగా నిలబడి, ఎదుటివారికి సహాయం చేసినపుడే ఆదర్శం అనిపించుకుంటుంది. అంతేగాని మనసులో దాసుకొని లేక అవకాశవాదంతో

---

సహగమనం, పు-39

నడచుకుంటుంటే ప్రయోజనం ఉండదు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు మొదట తన భార్యకు చదువుచెప్పి అటు తరువాత బాలికా విద్యను ప్రోత్సహించాడు.

కులాంతర మతాంతర వివాహాల విషయంలోగానీ, సదలవాట్లు పాటించుటలోగానీ ఆదర్శంగా ఉండాలని భావించినవారు వాటిని ఆచరణలో పెట్టాలి. వారు అలా ఆచరణలో పెట్టినప్పుడు ఎదుటివారు వారిని చూసి నేర్చుకుంటారు. రాజేష్‌కు ఆదర్శ భావాలు మనసులో ఉండవచ్చు. కానీ వాటిని ఆచరణలో పెట్టలేకపోయాడు.

**3.2.1.8. ప్రేమ పాత్రలు:**

సహగమనం నవలలో కృష్ణమూర్తి అన్నపూర్ణమ్మల కొడుకు సాగర్. ఇతని చెల్లెలు మానస. సాగర్ యూనివర్సిటీలో లెక్చరర్‌గా పని చేసేవాడు. అతని మిత్రులు చిరంజీవి, రాజేష్‌లు, చిరంజీవి మంచి ఉద్యోగి, ఆస్తిపరుడు, అందగాడని భావించి తన చెల్లెలితో పెళ్లి జరిపిస్తాడు రాజేష్. డిగ్రీ చదువుతున్న అమ్మాయిని మరీ కాలేజి మాన్పించి పెళ్లి చేస్తాడు. తల్లిదండ్రులు వద్దన్నా వినకుండా తమ పంతం నెగ్గించుకుంటాడు.

తన చెల్లెలికి పెళ్లైన కొన్నాళ్ళకే బావ చిరంజీవి యాక్సిడెంట్‌లో చనిపోతాడు. అప్పటి నుంచి అతని మనో స్థైర్యం దెబ్బ తింటుంది. తన చెల్లెలి జీవితాన్ని తానే చేజేతులా పాడు చేశానని బాధపడ్డాడు. తన చెల్లెల్ని ఎం.ఏ. చదివిస్తానని ఒకసారి, తన చెల్లెలి రక్షణ కోసం ఆశ్రమం నిర్మిస్తానని మరోసారి తన చెల్లెలికి ఎలాగైనా

రెండోపెళ్లి చేస్తానని ఇంకోసారి చెప్తుండే వాడు. భావ చనిపోయినప్పటి నుంచి అతనిలో మానసిక అశాంతి నెలకొంటుంది. ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించలేకపోతాడు. ఇంటికి సక్రమంగా వచ్చేవాడు కాదు. వేళకు తిండి తినేవాడు కాడు. ఎప్పుడూ చెల్లెలి దీన స్థితిని తలచుకుంటూ బాధపడుతుండేవాడు. తన చెల్లెలికి పెళ్లి చేసిగాని తాను పెళ్లి చేసుకోనని నలుగురికి చెబుతుండేవాడు.

అతని మరో స్నేహితుడు రాజేష్, అతడు ఆదర్శభావాలు కలిగినవాడు. మానసను పెళ్లి చేసుకోవాలని అతన్ని కోరుతాడు. అతడూ అంగీకరిస్తాడు. ఒకరోజు రాజేష్ భోజనానికి సాగర్ ఇంటికి వస్తాడు. మానస రాజేష్‌లు ఒకరినొకరు చూసుకుంటారు. మరొకసారి నలుగురి సమక్షంలో పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తారు. సరిగ్గా ఆ సమయంలో ఆమె వాంతులు చేసుకుంటుంది. దాంతో రాజేష్ వెనక్కు తగ్గుతాడు. అబార్షన్ చేయిస్తే పెళ్ళి చేసుకుంటానంటాడు. తన చెల్లెలికి అబార్షన్ చేసి ఆమె జీవితాన్ని నిలబెట్టాలని డాక్టర్‌ను కోరతాడు సాగర్. అబార్షన్ చేస్తే తల్లీ బిడ్డకు ప్రమాదమని ఆమె సున్నితంగా తిరస్కరిస్తుంది.

విధి వక్రించినపుడు మానవుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవు. సీత భర్త వెంట అరణ్యాలకు వెళ్ళింది. రావణుని చేత కొనిపోబడి లంకలో అనాధగా దు:ఖిస్తూ కొంత కాలం ఉన్నది. రావణ సంహారం అనంతరం తిరిగి అడవులకు వెళ్ళింది. దీనికంతటికి ప్రారాబ్దకర్మమే హేతువని చెప్పవచ్చు. అష్టైశ్వర్యాలతో తులతూగవలసిన సీతకు అన్ని కష్టాలు రావలసిన అగత్యం లేదుగదా!.

సాగర్ తన చెల్లెలి బాగు కోరి, యోగక్షేమాలు కోరి తన మిత్రునికే ఇచ్చి పెళ్లి చేస్తాడు. అయినా విధి బలీయమయినపుడు మానవ మాత్రుడు దానిని అడ్డుకోలేడు. దీనికి మానస సంఘటనే ప్రబల నిదర్శనంగా చెప్పవచ్చు. సాగర్ పాత్ర ద్వారా అన్నకు చెల్లెల పట్ల ఉన్న ప్రేమానురాగాలు చక్కగా వ్యక్తమవుతాయి.

**3.2.1.9. మోసపూరిత పాత్రలు:**

భూచక్రం నవలలో సుబోధయోగదాసు ఒక పాత్ర. ఇతని పూర్తి పేరు సుబోధయోగదాసు. మఠం భూములకు అధిపతి. నిజమైన మఠాధిపతుల వద్ద శిష్యుడిగా చేరి వారినే మోసగించి మఠం భూములను కాజేస్తాడు. ఇద్దరు శిష్యులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా తన చీకటి కార్యకలాపాలు నెరవేర్చుకునేవాడు. పరస్త్రీ వ్యామోహం గూడా ఇతనికెక్కువే. మఠం భూములను కౌలుకు చేసుకుంటున్న వడివేలు రెడ్డి భార్య ఇలవరిసి అందచందాలకు మోహితుడౌతాడు. ఆమె వెళ్తుంటే కన్నార్పకుండా చూస్తాడు. అయితే ఆమెను లైంగికంగా ఉపయోగించుకోడు.

తన భూములను చాలా జాగ్రత్తగా చూసుకుంటూ వ్యవసాయ పనులు చేసుకోవాలని కౌలుదారులను కోరతాడు. తనకు నమ్మిన బంటులాగా ఉండాలని శిష్యుల చేత బోధింపజేస్తాడు. అందరూ అతనికి పాదాభివందనం చేయాలని కోరుకుంటాడు. తాను కబ్జా చేసిన భూములు ఇతరులకు చెందకుండా కోర్టు వ్యవహారాలను నడిపిస్తాడు.

ప్రతి మనిషికి ఆరడుగుల నేల చాలు అంటాయి ఆధ్యాత్మిక గ్రంథాలు, పుట్టినప్పుడు ఏమీ తీసుకొనిరావడం లేదని అదే విధంగా చనిపోయినపుడు కూడా ఏమీ తీసుకొనిపోమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతూనే ఉన్నారు. అయితే కొందరు వ్యక్తులు ఆద్యాత్మిక ముసుగులో ఉంటూ అత్యాశలకు లోనై భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. అందుకోసం ఎలాంటి అనైతిక చర్యలకైనా వెనుకాడటం లేదు. అలాంటి వారిని గూర్చి ప్రబోధ చంద్రోదయం ఇలా తెలిపింది.

శ్లో॥ ధనాహారార్జనే యుక్తాః, దాంభికా వేషదారిణః ।

భ్రమంతి జ్ఞానినల్లోకే, భ్రామయంతి జనానప్రిః ॥

లోకములో ఎందరో దాంబిక వేషదారులై జ్ఞానులవలె నటిస్తూ, ధర్మబోధలు చేస్తూ పర్యటిస్తుంటారు. వీరు ప్రజలను భ్రమింపజేస్తూ, ధనాన్ని, షడ్రసోపేతమైన విందులను ఆరగిస్తూ ఆత్మవంచన చేసుకుంటూ జీవిస్తుంటారు. ఇంకొందరు లైంగిక సుఖాలకు అర్రులు చాపుతారు.

ఇలాంటిదే హరిదాసు పాత్ర కూడా సుబోధయోగదాసు ప్రధాన శిష్యుడు హరిదాసు. పేరుకుదగ్గ గుణగణాలు అతనిలో లేవు. గురువుకే మోసం చేయాలనుకుంటాడు. ఆ విషయాన్ని యోగదాసు పొడవు శిష్యుడు పసిగడతాడు. దాంతో అతని బండాలం బయటపడుతుంది.

మహంత స్థాయిలో ఉండి హరిదాసు స్త్రీ లోలుడుగా ఉంటాడు. పైగా దుర్వ్యసనపరుడు కూడా "మహంతు హరిదాసు చిలుం గొట్టాన్ని ముందుకు చాపాడు. లావుపాటి శిష్యుడు పల్లకీలోంచి వెండిడబ్బా తీసుకొచ్చాడు. డబ్బాలోంచి ఆకుపచ్చటి చూర్ణం తీసి చిలుంలోకి దట్టించాడు. హరిదాసు రెండు గుప్పిళ్ళతో చిలుం పట్టుకొని ముఖంలోకెత్తాడు. శిష్యుడు అగ్గిపుల్ల గీసి చిలుం లోపల వెలిగించాడు. రెండు దమ్ములు లాగాక హరిదాసు చూపులు మత్తుగా సోలాయి. అతని ముక్కుల్లోంచి వచ్చిన పొగ అతడి శరీరాన్నంతా కమ్ముకొంది. పొగలోంచి కళ్ళు చికిలించుకొని చూస్తూ మన మఠంలో కామ్ చేసేదానికి ఆడమనిషి కావాలని బావర్చీ పూఛ్‌తాహై! యీ అవురత్‌ను రమ్మని బోలో అని శిష్యులను పురమాయిస్తాడు". నేడు కొందరు వ్యక్తులు దాసులాగా ఉంటూ స్త్రీ లోలత్వానికి దాసులగుచున్నారని రచయిత తెలిపాడు. దాసులు పాటించాల్సిన శిష్టాచారాలన్నీ తుంగలో తొక్కుతున్నారని రచయిత ఆవేదన చెందాడు. హరిదాసులోని స్త్రీ లోలత్వాన్ని తెలుపుటకు రచయిత చెప్పిన ఈ మాటలు పరమ నిదర్శనాలుగా కనిపిస్తాయి.

"మత్తుతో మూతబడుతున్న కళ్లు బలవంతంగా తెరుచుకుని స్పష్టాస్పష్టంగా కనబడుతున్న యిరవరిసికేసి చూస్తూ మహంతు హరిదాసు చిరునవ్వునవ్వాడు" అంటాడు రచయిత. పేదలు, దళితులు, పొట్టకూటి కోసం ఊరుగాని ఊరికి వచ్చిన కుటుంబాలపై ముఖ్యంగా స్త్రీలపై ఇలా మోసపూరితంగా ప్రవర్తించడం తగదంటాడు రచయిత.

---

భూ చక్రం, పు-41
భూ చక్రం, పు-42

### 3.2.1.10. ప్రొఫెసర్ పాత్ర:

గుర్రంకొండ గుర్రపురౌతు ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం నవలలో ప్రధానపాత్ర గుర్రంకొండ గుర్రపురౌతు. ఈ నవల ఉత్తమ పురుష కథనంలో సాగింది. ఇతడు అనంతపురంలోని విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా పనిచేస్తుంటాడు. అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొనడానికి మెక్సికోకు బయలుదేరుతాడు. ప్రయాణ ఏర్పాట్లను చేయాలని థామస్‌కుక్ కంపెనీ వారిని సంప్రదిస్తాడు. వారు హిందీ బాష తెలిసిన దమ్మాలాల్ చోప్రాను పరిచయం చేస్తారు. ఇరువురూ సెమినార్‌లో పాల్గొనడానికే మెక్సికోకు ఒకే విమానంలో బయలుదేరుతారు. చోప్రా చేష్టలు, నడక, ప్రవర్తన అన్నీ రచయితకు వింతగా తోస్తాయి. అయినా ఇక విధిలేక అతనితో సర్దుకుపోతాడు. తనకు అతీత శక్తులున్నాయన్న చోప్రాతో రచయిత వాదించకుండానే ఉంటాడు. అయితే తనలో ఇలా అనుకుంటాడు.

"కలలో సంకేతాలు రావడమూ ఆ సంకేతాలు నిజజీవితంలో అద్భుతాన్ని తేవడమూ, యిదంతా బిజినెస్ మానేజ్‌మెంట్‌లో డాక్టరేటున్న విద్యావంతుడు చెప్పాల్సిన మాటలా చెప్పండి! ఇటువంటి వ్యక్తితో కలిసి విదేశాలకు వెళ్తే నాగతేమవుతుంది" అని సందేహిస్తాడు. విమానాశ్రయంలోనూ, విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు నియమనిబంధనలు తెలియక ఇబ్బందిపడుతున్న చోప్రాకు సహాయపడుతాడు. చోప్రా చేష్టలు మొక్క పాటి నరసింహశాస్త్రి రాసిన 'బారిష్టర్ పార్వతీశం' నవలలోని పార్వతీశాన్ని గుర్తుకు తెస్తాయి.

చైతన్య తన వాలెట్ పోగొట్టుకున్నప్పుడు రచయిత చాలా బాధపడతాడు. చోప్రా రెస్ట్ రూంకు వెళ్ళి ఎంతసేపటికీ తిరిగిరాడు. అతడు వచ్చేంతవరకు అతని సూట్‌కేసును తన దగ్గరే ఉంచుకొని ఉంటాడు. అప్పుడు ఎంతో ఆందోళనకు గురి అవుతాడు.

"మా మెక్సికో విమానానికి బోర్డింగు ఇంకో గంటలో ప్రారంభం కావచ్చు. ఈ లోగా దమ్మాలాల్ చోప్రా తిరిగి రాకపోతే నేనేం చేయాలి? ఈ దమ్మాలాల్ చోప్రా అనే వ్యక్తి పేరు గూడా నాకు వారం క్రింతం తెలియదు. ఇతడిని నేను కలిసి కొన్ని గంటలు మాత్రమే అయింది. ఇంత చిన్న పరిచయముండే మనిషి కోసం వెతకవలసిన అవసరమెందుకొచ్చింది. నాకు? నేను లాగుతున్న రెండు సూట్‌కేసులూ, రెండు అనవసరపు బాధ్యతల్లా పీడిస్తున్నాయి. ఈ విమానాశ్రయంలోకి నేను కొన్ని యుగాల క్రితం వచ్చినట్టుగానూ, అప్పటి నుంచీ యిలాగే ఎవరికోసమో వెతుకుతున్నట్టుగానూ ఒక వింత ఆలోచన రాగానే నేను కలవరపడిపోయాను. ఈ వెతుకులాట ఎప్పటికి ముగియకుండా నేనిలా నిరంతరంగా తిరుగుతూనే ఉండిపోతానేమో ననిపించడంతో మరింతగా విసిగిపోయాను. క్రమంగా నా చుట్టూ ఉన్న ప్రపంచమంతా చీకటైపోయి ఆ చీకట్లో దిక్కూ దారీ తెలియకుండా అగమ్యగోచరమైన పరిస్థితిలో మరో గత్యంతరం లేకుండా నేను నడుస్తున్నట్లు తోచడంతో పెద్దగా బెంబేలు పడసాగాను. బోర్డింగ్ మొదలు పెట్టేలోగా ఈ దమ్మాలాల్ చోప్రా వస్తాడో రాడో! మాకిద్దరికీ కలిసివొకే జాయింట్ టికెట్ ఏర్పాటు చేసిన గాబ్రియల్ ముందు గుర్తుకొస్తున్నాడు. అతడికి నేనేమపకారం చేశాను? నన్నెందుకిలా ఇరికించాడు? నేను వొంటరిగా వెళ్తే,

టిక్కెట్టు చూసి ఆ బోర్డింగ్ సెక్యూరిటీ వాళ్ళు ఇంకొక పాసెంజరెక్కడని తప్పకుండా అడుగుతారు. అప్పుడు నేనేమి సమాధానం చెప్పాలి? తప్పిపోయిన వాళ్ళను గురించి ప్రకటన ఇచ్చే సౌకర్యమేదయినా ఇక్కడుందా? ఎవరిని అడగాలి? ఈ ఆమ్‌స్టర్ డాంలో అద్భుతమేదో జరగబోతుందని అన్నాడు గదా చోప్రా! అతను కనబడకుండా మాయమైపోవడమేనా ఆ అద్భుతం. ఏదో మాయ జరిగి అతనో పక్షిలా మారి ఆకాశంలోకి ఎగిరిపోలేదు గదా! లేకపోతే సూక్ష్మ శరీరాన్ని ధరించి ఈ సరికే ఆ విమానంలో కెక్కి కూచోలేదు గదా! నేను చిన్నప్పుడు చూసిన జానపద సినిమాలన్నీ గుర్తుకొస్తున్నట్టున్నాయి నాకు యే అద్భుతం జరిగిందిక్కడ? లేకపోతే యేం జరగబోతోంది?" అంటూ ఆందోళన చెందుతాడు.

ఒక కొత్త ప్రాంతంలో అతనికెదురైన పరిస్థితికి పరిష్కారం కనుగొనలేక, చూపేవారు లేక పరిపరి విధాలుగా ఆలోచిస్తాడు. ఆస్థితి మన కెదురైనా అలాగే ఆలోచించి ఉండేవారము.

రచయిత తన ప్రయాణంలోని అనుభవాలను అనుభూతులుగా మలచుకున్నాడు. గ్లాసుడు నీళ్ళు మీద ఒలకడంతో చోప్రా ఏదో పోగొట్టుకున్నట్టు బాధపడతాడు. ఆ దృశ్యాన్ని చూసిన రచయిత చైతన్యను గుర్తుకు తెచ్చుకుంటాడు. మూడు నాలుగు వందల యూరో డాలర్లూ, నాలుగైదు రకాల క్రెడిట్ కార్డులూ ఉన్న వాలెట్ కనిపించకపోయినా డీలాపడిపోకుండా ధైర్యంగా తిరిగి వాటిని సంపాదించుకోగలనన్న ధీమాతో వెళ్ళిపోయిన చైతన్య రూపం క్రమంగా రచయిత ఊహల్లోంచి కరిగిపోయింది. అతని స్థిర దృఢ చిత్తానికి మనసులోనే అభినందనలు

తెలియజేస్తాడు. విమానాశ్రయపు లాంజ్‌లో విదేశీ వనితను కన్నార్పకుండా చూస్తున్న చోప్రా దృష్టిని మరల్చడానికి రచయిత ప్రయత్నిస్తాడు. అయినా రచయిత ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. చివరికి ఆమె టెర్రరిస్ట్ కావచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారని చోప్రాను నమ్మించి భయపెడతాడు. అయినా చోప్రా మారడు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లే, సెక్యూరిటీ అధికారులకు ప్రయాణికులందరూ తీవ్రవాదులుగానే కనబడుతారని కొట్టిపారేస్తాడు చోప్రా. అయినా రచయిత పరిపరివిధాలుగా ఎత్తుగడవేసి, అతన్ని భయపెడతాడు. తదేకంగా స్త్రీలను చూసే చోప్రా దృష్టిని మరల్చుతాడు.

విమానాశ్రయంలోకి టెర్రరిస్ట్‌లు ప్రవేశించారన్న కలకలం చెలరేగుతుంది. దాంతో రచయిత భీతి చెందుతాడు. కొంతసేపటికి ఆ కలకలం సర్దుమణుగుతుంది. అందరూ భోజనాలకు కూర్చుంటారు. అక్కడ ఒక యువతి బీఫ్ తెప్పించుకొని తింటున్నదంటాడు చోప్రా. ఇంతకంటే అనాచారం ఎక్కడైనా ఉందా అంటూ చోప్రా బాధపడిపోతాడు. అప్పుడు రచయిత చోప్రాను శాంతపరుస్తాడు. అందులో అనాచారమని విచారించవలసిన అవసరం లేదని ఒక ప్రాంతం వారి ఆచారాలు ఇంకో ప్రాంతం వాళ్ళకు అనాచారాలుగా కనడుతాయని చోప్రాతో చెబుతాడు. అంతెందుకు మా వైపున్న ముస్లిం కుటుంబాలు తమ పెద్దలు చనిపోయిన తరువాత దివసాల రోజుల్లో మాంసం వండి బిర్యానీలు చేసి విందులు ఏర్పాటు చేస్తారని చెప్తాడు. అలాగే కొండ ప్రాంతాల వాళ్ళు, చనిపోయిన వ్యక్తులకు ఇష్టమైన పదార్థాలను వండి సంతర్పణలు చేస్తారని చెబుతాడు. ఇలాంటి సంభాషణల

ద్వారా ఇద్దరి మధ్య అభిప్రాయబేధాలు వస్తాయి. దాంతో కె.ఎల్.ఎం విమానానికి బోర్డింగ్ ప్రారంభించే వరకూ దమ్మాలాల్ చోప్రాకు దూరంగా కూర్చుంటాడు రచయిత. విమానం కదలగానే ఇద్దరూ ప్రక్కప్రక్కన కూర్చోని ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. వారి ప్రయాణంలో చోప్రా ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక ప్రసంగాలు చేస్తాడు. విమానాశ్రయం సెక్యూరిటీ అధికారులు రచయితను ముస్లింగా భావించి అనుమానించారని చోప్రా అంటాడు. నేను ముస్లిం నని నీకెలా తెలుసునని ప్రశ్నిస్తాడు రచయిత. అప్పుడు తనకు తిరుపతి యూనివర్శిటీలో ఒక మిత్రుడున్నాడని అతని మెయిల్ ద్వారా తెలుసుకున్నానంటాడు చోప్రా. అప్పుడు రచయిత కంగుతింటాడు. చోప్రా వల్లనే తనకు ఇబ్బందులు కలిగాయని నేను భావిస్తే, నా వల్లనే ఇబ్బందులు కలిగాయని చోప్రా అంటాడేమిటని రచయిత ఆశ్చర్యపోతాడు. అప్పుడు రచయిత తన గతాన్ని ఇలా నెమరు వేసుకుంటాడు.

"మా నాయన నేను పదో తరగతి చదువుతూవున్నప్పుడు నా సర్టిఫికెట్టులో దుదాకుల అని దిద్దించాడు. అంతవరకూ నేను హిందువే మాతాత ఆర్య హిందువుగానే బతికాడు. మా అవ్వ పెద్ద బొట్టు పెట్టుకొని తిరగడం నాకు బాగా గుర్తు. అయితే ఈ రెండు పడవలపైన ప్రయాణం ఇబ్బందయిపోయి అటు వెళ్లడం సాధ్యం కాక పోవటంతో యిటేవచ్చేశాడు మాతాత. మా నాయన పూర్వీకులంతా మునుపు హిందువులే అని తరువాత ఎప్పుడో తప్పని సరై ఇలా దూదేకుల వాళ్ళయ్యారనీ మా పెద్ద వాళ్ళు చెప్తూ ఉంటారు. ఇప్పటికీ నేను హిందువో, ముస్లిమో నాకే స్పష్టంగా తెలియదు. అయినా ఈ గొడవంతా యిప్పుడు దమ్మాలాల్ చోప్రాకు

చెప్పడం వల్ల లాభమేముంది? అతడితో కలసి ప్రయాణం చేసినందుకు భయపడ్డాడు. రచయిత ఢిల్లీలో విమానం దిగబోతోందని పైలట్ ప్రకటించాడు. బెల్టులు తగిలించుకోమని హెచ్చరించాడు. విమానం క్రమంగా, నేలకు చేరువై ఢిల్లీ రన్‌వేపై కొచ్చింది. ఆమ్‌స్టర్ డాం మే అద్భుత్. . . ఆమ్‌స్టర్ డాంమే అద్భుత్ అన్నాడు దమ్మాలాల్ చోప్రా వుద్వేగంగా! నిజమే! ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం జరిగింది. దమ్మాలాల్ చోప్రా దృష్టిలో వొక విధంగా! నా దృష్టిలో మరో విధంగా!" అనుకుంటూ తన అనుభూతులను నెమరు వేసుకుంటాడు రచయిత.

మనం వివిధ పనుల మీద విదేశాలకు వెళ్ళినపుడు ఎన్నో సమస్యలు ఎదురౌతాయని, వాటిని సమయస్ఫూర్తితో పరిష్కరించుకోవాలని, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాల కనుగుణంగా నడుచుకోవాలని, సహ ప్రయాణికుల నుంచి కూడా కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని కూడా చూసీ చూడనట్లు సర్దుకుపోవాలని ప్రయాణంలో ప్రతి నిముషం జాగ్రత్తగా ఉండాలని, రచయిత గుర్రంకొండ గుర్రపురౌతు తన అనుభవాలను అనుభూతులుగా మలచి మనకు చెప్పాడు.

### 3.2.1.11. తాత్విక పాత్ర:

దమ్మాలాల్ చోప్రా ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం నవలలో ఆధ్యాత్మిక వేత్తగా, వ్యాపారవేత్తగా, విద్యావేత్తగా చిత్రించబడ్డాడు. మరో కోణంలో చూస్తే స్త్రీ లోలుడుగా,

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం, పు–97

అమాయకుడిగా, లోకజ్ఞానం తెలియని వాడిగా చిత్రించబడ్డాడు. రచయిత మదురాంతకం నరేంద్ర భిన్నకోణాల్లో చోప్రా పాత్రను చిత్రించాడు.

దమ్మాలాల్ చోప్రా జైసల్మీర్ యూనివర్శిటీలో పదేళ్ళ క్రితం యం.బి.ఎ చదివాక స్వంత వ్యాపారం ప్రారంభించాడు. వ్యాపారం చేస్తూనే యం.బి.ఎ.లో పిహెచ్.డి చేశాడు. సబ్జక్టును మరచిపోకూడదని అప్పుడప్పుడూ సెమినార్లకు వెళ్తుంటాడు. అతడు పుట్టింది జైసల్మీర్ నగరానికి యాభై రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే చిన్నవూరు. చుట్టూ ఎడారి, ఎడారిలో పుట్టి పెరగడం వల్ల తనకు బాల్యం నుంచీ భూమితోనూ, ఆకాశంతోనూ, గాలితోనూ మాట్లాడే శక్తులు వచ్చాయంటాడు. చిన్నప్పుడు ఏ వయస్సులో అవి వచ్చాయో తనకు తెలియదంటాడు చోప్రా. ఆ శక్తులు తనకు వచ్చిన తర్వాతనే ఆ విషయం తనకు తెలిసిందంటాడు. తెలుసుకున్న తరువాత ఆ శక్తులు తనకు మాత్రమే ఎందుకొచ్చాయని ఆలోచించాడట. చిన్నప్పుడు వాళ్ళ నాయన ఎప్పుడూ అబద్ధం చెప్పగూడదనీ, సత్యమే మాట్లాడాలని చెప్పాడట. అప్పటి నుంచి అతడెప్పుడూ అబద్దాలు చెప్పలేదట. పన్నెండేళ్ళు సత్యమే మాట్లాడిన వ్యక్తి ఆ తరువాత ఏం మాట్లాడినా అది సత్యమైపోతుందని ఋషులు చెప్పారట. ఆ సత్య వ్రతంలోనే తాను ఉన్నానంటాడు చోప్రా. మెక్సికోకు వీసా వచ్చిన రోజు రాత్రి కలలో మొదటిసారిగా అతనితో నీళ్ళు మాట్లాడాయట. అంతవరకూ పంచభూతాల్లోని భూమి, ఆకాశం, గాలి నిప్పులతో మాత్రమే మాట్లాడుతూ వుండిన తాను ఇప్పుడున్నట్టుండి నీళ్ళు కూడా మాట్లాడడం మొదలు పెట్టేసరికి అప్రమత్తుడైపోయాడట! ఆమ్స్టర్ డాం

అనే మాట అతడి చెవిలో పడుతుండగా సీసాలో నీళ్ళు కిందపడిపోతూ రెండవ సంకేతాన్ని పంపాయట. రెండవసారి ఆ పేరు విన్నప్పుడు నీళ్ళు కిందపడుతూ హెచ్చరించాయట. ఆ రెండు సంకేతాలను తానెక్కడ పట్టించుకోకపోతానో అన్న అనుమానంతో ఇప్పుడు నీళ్ళు ఆమ్స్టర్‌డాం నగరాన్ని చుట్టూ క్రమ్మేశాయని రచయితతో అంటాడు. తనకు రెండు రోజులుగా కలలో సంకేతాలేవో అందుతున్నాయని, నీళ్ళు వొలికిపోయే సమయంలో వినబడే కొత్త శబ్దం పైన ద్యాస పెట్టమని ఆ సంకేతాలు మార్మికంగా చెబుతున్నాయని ఆ నీళ్ళు వొలికినపుడు తాను ఆమ్స్టర్ డాం అన్నమాట విన్నానని రచయితతో అంటాడు.

ఇంత తెలివైన చోప్రా విమానాశ్రయంలో పాటించే నియమనిబంధనలు రచయిత అయిన గుర్రంకొండ గుర్రపురౌతును అనుసరిస్తాడు. ఎయిర్ పోర్ట్ ఉద్యోగి చోప్రా చేతిలోని సూట్‌కేసును లాక్కుని బరువును కొలిచాక కన్వేయరు బెల్టుపైకి గిరాటు వేస్తాడు. అది వెనక్కు వెళ్ళిపోతుండగా మేరా సూట్‌కేస్ . . . మేరా సూట్‌కేస్" అంటూ చోప్రా గట్టిగా ఘోషిస్తాడు. అతని పరిస్థితి గమనించిన కౌంటర్‌లోని అమ్మాయి "డోంట్ వర్రీ సార్! యూకెన్ కలెక్ట్ ఇట్ ఇన్ మెక్సికో' అని సముదాయిస్తుంది. దాంతో అతని టెన్షన్ తగ్గుతుంది. రచయిత అతన్ని వెయిటింగ్ పార్లర్‌కి తీసుకెళ్తాడు. అక్కడ కూచున్నాక కూడా మేరా సూట్‌కేస్ . . . . మేరా సూట్‌కేస్ అని విలపిస్తాడు. చైతన్య అనే యువకుడు కలుగుజేసుకొని సూట్‌కేసును భద్రంగా తిరిగి, దిగే విమానాశ్రయంలో అప్పజెప్పుతారని ఊరడిస్తాడు. దాంతో చోప్రా దిగులు తీరుతుంది. విమానాశ్రయంలో క్యూలో కూడా పోయే

మార్గం తెలియక చోప్రా ఇబ్బందిపడతాడు. రీఫ్రెష్ కావటానికి చైతన్య అనే యువకునితో కలిసి రెస్ట్ రూంకు వెళ్తాడు. అక్కడ చైతన్య రీఫ్రెష్ అయి త్వరగా వెళ్ళిపోతాడు. అటు తరువాత చోప్రా ఆరూమ్ నుంచి బయటకు రావటానికి తెలియక ఇబ్బందులు పడతాడు. ఆ విషయాలను పూసగుచ్చినట్లు రచయితకు వివరిస్తాడు. అయినా మెక్సికో నగరంలో వారం రోజుల పర్యటన దమ్మాలాల్ చోప్రాలో ఆవగింజంతయినా మార్పు తేలేదని రచయిత భావించాడు.

విమానమంతా హడావడిపడుతున్న ప్రయాణికులతో తేనెతుట్టెలా తత్తరిల్లిపోతున్నా దమ్మాలాల్ చోప్రా మాత్రం రాణి ఈగలా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుని ఉంటాడు. నాప్‌కిన్ తీసుకొచ్చి ఇచ్చిన ఎయిర్ హెూస్టెస్ బెల్టుపెట్టుకోమని అతన్ని హెచ్చరిస్తుంది. అప్పుడు తన బద్ధకాన్ని వదిలాడు చోప్రా. ఎప్పుడు ఎక్కడ ఏ సంఘటన జరిగినా తాను ముందే చెప్పాను గదా ఏదో అద్భుతం జరుగుతుందని అంటాడు. దమ్మాలాల్ చోప్రా అయిదడుగులకు పైన ఆరో, ఏడో యించీల పొడవుంటాడు. లావులేదు కానీ దృఢంగా వ్యాయామం చేస్తున్న వాడిలా ఉంటాడు. అతని ఆకారం గోధమరంగు శరీరమే అయినా ఈశాన్య భారతదేశపు మనుషులకుండే తెలుపుదనపు పాలుకొంత కలిసే ఉంది. యాభై సంవత్సరాల వాడై ఉంటాడని తెలిపే బట్టతల, ప్రారంభపు సూచనలు స్పష్టంగానే సూచిస్తుంటాయి. ముళ్ళలా సెంటీమీటరు పొడవున్న నలుపూ తెలుపూ గడ్డం, లేత నీలి రంగు జీన్స్ ప్యాంటు పైన గోధుమరంగు జుబ్బా, అత్యవసరమైనప్పుడు అతికష్టమైన రెండు మూడు ఇంగ్లీషు ముక్కలు మాత్రమే మాట్లాడే ఇతగాడిని చూచినవారు ఆఫ్ఘనిస్తాన్

నుంచి వచ్చాడని నమ్ముతారు. అతని సూట్ కేసును జాగ్రత్తగా చూసుకొనే బాధ్యత రచయిత పైన్నే ఎక్కువగా పడుతుంది. చాలా సందర్భాల్లో తనకేమీ పట్టనట్లుంటాడు.

విమానాశ్రయంలో ఒంటరిగా కూర్చుని ఉన్న యువతిని తదేకంగా చూస్తాడు. అమెతో ఏవేవో మాటలు కలుపుతాడు. ఆమె పక్కన పిల్లలున్నారని అలా చూడటం మాట్లాడటం భావ్యం కాదంటాడు రచయిత. ఆ మాటలను చోప్రా కొట్టి పారేస్తాడు. ఆ సంధర్భంగా వారిద్దరి మధ్య ఆసక్తికరమైన సంభాషణ జరుగుతుంది. రచయిత విస్తుపోయి, అతనికెందరు పిల్లలున్నారని అడిగాడు. అతను చిలిపిగానవ్వి పెళ్లైవుంటే పిల్లలెందుకుండరని ఎదురు ప్రశ్న వేస్తాడు. అంటే తన కింతవరకూ పెళ్లే కాలేదా? తనను చూసి తనకు పెళ్లయ్యిందో లేదో ఊహించమంటూ సవాలు చేశాడు. చూడ్డానికి యేభై ఏళ్ళ వాడిలాగున్నాడు గదా యితను! మా వూళ్లోనయితే ఇలా కనబడే వాళ్ళు తాతలు కూడా అయ్యారు రచయితను కాస్సేపు వుడికించక తనకిద్దరు పిల్లలున్నారని అబ్బాయి తన వ్యాపారపు బాధ్యతలు పంచుకుంటున్నాడని అమ్మాయికి పెళ్లయి సంవత్సరం దాంటిదని చోప్రా చెప్తాడు. అయినా తానంత పెద్ద వాడిగా కనిపించను గదా అంటూ పెద్దగా నవ్వేస్తాడు. తనకు ఇరవై యేళ్ళకంతా పెళ్లైయిపోయిందని, అతని భార్య అతనికంటే ఏడేళ్ళు పెద్దదని, ఆవిడకు చోప్రా రెండో పెళ్లని ఆవిడ మొదటి మొగుడు ఆమె పెళ్లయిన రెండేళ్లకే బాల్చీతన్నేశాడని, తన తెలివి తేటలకు ఆవిడ పడిపోయిందని, ప్రపంచంలో ఉండే మేధావులందరూ తనకంటే పెద్దదయిన స్త్రీలనే పెళ్లాడారని మంచి వయస్సులో ఉండే మొగవాడు తనకంటే పెద్దదీ, మంచి వర్చస్సుతో ఉండేది అయిన ఆడదాన్ని పెళ్లాడాలనీ

తనకు నడి వయస్సు వచ్చాక కావాలంటే ఇంకో స్త్రీని పెళ్లి చేసుకోవచ్చనీ, మొగవాడు రెండు మూడు పెళ్లిళ్లు చేసుకోవడంలోనే సుఖముందనీ చోప్రా ఏకదాటిగా చెప్తాడు. ఆమె టెర్రరిస్ట్ అని చెప్పి రచయిత దృష్టిని మరల్చుతాడు.

కంటికి కనిపిస్తున్న దానికీ, మనస్సుకు మాత్రమే కనిపిస్తున్న దానికీ మధ్య కట్టిన మాటల వంతెనే కవిత్వమంటాడు చోప్రా. తన కవిత్వాన్ని సెక్యూరిటీ ఆఫీసర్లు చదివితే వారిలో మార్పు వస్తుందంటాడు. మరొక సంధర్భంలో విమానాశ్రయపు లాంజిలో ఆడుకుంటున్న పిల్లల దగ్గరకు వెళ్ళి వారితో ఆడుకుంటాడు. ఆడపిల్ల బుగ్గగిల్లతాడు. రచయిత దగ్గరకు వచ్చి "యే బచ్చా నహీ! సైతాన్" అని నవ్వాడు. ఆకలికి ఓర్చుకోలేకపోతాడు తింటున్న వాళ్ళందర్నీ హిందీలో తనకు తిండి పెట్టమని అడుగుతాడు. కడుపునిండా తిని కంటి నిండా నిద్రపోయేరకం చోప్రాది. అయితే ప్రవక్తల కథలూ, అవదూతల వ్యవహారాలూ, ఆధ్యాత్మిక రచనలూ బండ్లు బండ్లుగా చదివి పారేశాడు. రకరకాల మార్మిక అనుభవాల్ని మింగేశాడు. ఒకసారి రచయితతో ఇలా అంటాడు.

"మంచేదో చెడేదో ప్రతి మనిషికీ తెలుసుననుకుంటే పొరబాటే! మంచేదో కొద్ది మంది గొప్పవాళ్లకే తెలుస్తుంది. వాళ్ళు ఆ మంచిని తప్పని సరిగా అవసరమైతే బలవంతంగా నైనా ఇతరుల పైన రుద్దాల్సిందే. నేను చెబుతున్నది మతం కాదు ధర్మం ముందుగా నేను కొందరు శిష్యుల్ని తయారు చేసుకుంటాను. వాళ్ళు నా బోధనలను ఆచరిస్తూ, ఇతరులందరూ ఇలా చేసేలా వొప్పిస్తారు. వొప్పుకోని

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం, పు:69

వాళ్ళను శిక్షిస్తారు. అందుకోసం వాళ్ళు ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతారు. శాశ్వతమైనది, గొప్పది అయిన గొప్ప ఆదర్శం కోసం అవసరమైతే దుర్మార్గమైనది, కఠినమైనది అయిన మార్గాన్ని యెంచుకోవడంలో తప్పులేదు. ఇంత వరకూ ఉన్న ప్రార్థనాలయాలన్నీ యికపైన కేవలం చారిత్రక ప్రదేశాలైపోతాయి. తన కర్తవ్యాన్ని తాను చేయడమే ప్రార్థన. పాత మత గ్రంథాలన్నీ గ్రంథాలయాల్లో చారిత్రక అవశేషాలుగా మిగిలిపోతాయి. ఇకపైన మనుషులెలాబతకాలో వివరిస్తూ కొత్త పవిత్ర గ్రంథమొకటి రాబోతుంది. అతీతశక్తితో నా ద్వారా గొప్ప సమాజాన్ని తయారు చేస్తాను. అందుకోసం ప్రాణత్యాగానికైనా వెనకాడని గొప్ప సైనికుల్ని రూపొందిస్తాను. నా ఆలోచనలకు భిన్నంగా మాట్లాడడమే పాపం వినడమొకటే నీ కర్తవ్యం. నేను చెప్పినట్టుగా చేయడమే నీ ధర్మం. నా మాటలు వినే స్థాయికి ఎదగడమే నీ లక్ష్యం. గొప్ప విప్లవానికి ఇదే ప్రారంభం. నా మాటలు పాటించని వాళ్ళంతా కలుపుమొక్కలు వాళ్లను పీకి పారేయాలి. అది హింసకాదు. అది పునరుజ్జీవనం, ఈ లోకంలో నా మాటలు విననివారు జీవించలేరు. అది నా శాసనం" అంటూ సుదీర్ఘంగా తన గుణగుణాలను లక్ష్యాలను, ఆశయాలను ఏకరువు పెడతాడు. అతని విశ్వరూపాన్ని తెలుసుకున్న రచయిత మనసులో ఎన్నో ఆలోచనలు మెదలుతాయి.

చోప్రా తాత్విక పరిజ్ఞానానికి రచయిత ముగ్ధుడైపోతాడు. అతన్ని గురువుగా భావిస్తాడు. చివరిగా ఢిల్లీ విమానాశ్రయంలో దిగేటప్పుడు చోప్రా రచయితతో ఇలా అంటాడు.

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం, పు-95

"నువ్వు ముస్లిం అని తెలుసు నాకు. వాళ్ళకు ముస్లిముల పైన్నే అనుమానం. తిరుపతి యూనివర్సిటీలో నాకో స్నేహితుడున్నాడు. అతడూ నేనూ ఇలాగే సెమినార్లలో కలుసుకుంటూ ఉంటాం. అతడికి యీ మెయిలిచ్చాను అతడి సమాధానం నేను మెక్సికోలో ఉండగా అందింది" అంటూ రచయిత వృత్తాంతాన్ని తెలుసుకున్నానంటాడు చోప్రా. ఆ మాటలతో ఇన్ని రోజులు చేసిన ప్రయాణంలో కలిసి ఉన్న సమయంలో చోప్రా కంటే తానే తెలివైన వాడనని రచయిత ఊహాలోకాల్లో తేలిపోతుండేవాడు. చివరిగా విమానం దిగి వీడ్కోలు తీసికుంటున్న సమయంలో చోప్రా చెప్పిన మాటలు రచయితను పరిపరి విధాలుగా ఆలోచింపజేసాయి. మనం ఒకరిని అనుమానిస్తుంటే మరొకరు కూడా మనలను అనుమానిస్తుంటారని రచయిత తెలుసుకుంటాడు.

విమానాశ్రయాల్లో సెక్యూరిటీ అధికారుల వద్ద చోప్రా ఎన్నోసార్లు చీవాట్లు తిన్నాడని రచయిత భావిస్తుంటే, అందుకు భిన్నంగా చోప్రా ఝలక్ ఇస్తాడు. రచయితకు వాళ్లకు ముస్లింలపైననే అనుమానమని, నీవు ముస్లింవి అంటాడు. చోప్రా మాటలకు ఒక్కసారిగా రచయిత కంగుతింటాడు.

### 3.1.2.2. స్త్రీ పాత్రలు:

సమాజంలో స్త్రీ పురుషులు సమానమే. ఒకరు ఎక్కువ కాదు మరొకరు తక్కువ కాదు. స్త్రీ లేనిదే పురుషుడు లేదని పురుషుడు లేనిదే స్త్రీ లేదు. ఈ విషయం గుర్తించిన ఎన్నో దేశాలు నేడు స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నాయి.

---

ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం, పు–97

లయకారుడైన శివుడు తన భార్య పార్వతికి తన శరీరంలో అర్థ భాగాన్ని ఇచ్చాడు. శిష్ట జానపద సాహిత్యంలో స్త్రీలకు ప్రత్యేక స్థానం ఇవ్వబడింది. ఆ దారిలోనే ఆధునిక కవులూ నడుచుకున్నారు. ఆ పరంపరలోనే మధురాంతకం నరేంద్ర కూడా కొన్ని స్త్రీ పాత్రలను తన నవలల్లో చిత్రించాడు. అయితే వీరు స్త్రీ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలేదని చెప్పవచ్చు. సహగమనం, భూ చక్రం, ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం ఈ మూడు నవలల్లో కేవలం రెండు రకాలైన స్త్రీ పాత్రలే చిత్రించబడ్డాయి. 1. విధివంచిత పాత్రలు 2. నిరుపేద పాత్రలు.

#### 4.2.2.1. విధివంశిత పాత్ర:

సహగమనం నవలలో మానస ప్రధాన స్త్రీ పాత్ర. ఆమె తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కూతురు, ఆమె మంచి అందగత్తె. ఆమె సోదరుడు సాగర్. అతడు యూనివర్శిటీ ఉద్యోగి. అతని మిత్రుడు చిరంజీవి అతనికిచ్చి పెళ్లి చేస్తే తన చెల్లెలి జీవితం బాగుపడుతుందని పట్టుబట్టి తల్లిదండ్రులను ఒప్పించి మానస–చిరంజీవిలకు పెళ్లి చేస్తాడు. డిగ్రీ చదువును మాన్పించి మరీ పెళ్ళి చేస్తారు. అలాంటి మంచి సంబంధం మళ్ళీ రాదన్నది వారి అభిప్రాయం. వారి వివాహ జీవితం కొన్నాళ్ళు బాగానే గడిచింది. చిరంజీవికి తాగుడు అలవాటు ఉండేది. ఒక రోజు క్లబ్‌లో పార్టీ చేసుకొని తాగి బండి నడుపుతూ ఇంటికి వస్తుండగా యాక్సిడెంట్ జరుగుతుంది. ఆ ప్రమాదంలో అతడు మరణిస్తాడు. చిన్న వయస్సులోనే మానస వితంతువు అవుతుంది. ఆమె వైవాహిక జీవితం మూడునాళ్ళ ముచ్చటగా మారిపోతుంది. ఇప్పుడామె జీవితం ఇటు తల్లిదండ్రులకు, అన్నకు అటు మెట్టినింటి అత్తమామలకు భారమైపోతుంది.

మానస-సాగర్‌ల బంధం చాలా ప్రేమపూరితమైనది. ఆ అన్నాచెల్లెలు ఒకరిని వదలి మరొకరుండేవారు కారు. ఇలా రక్త పాశ సంబంధానికి ప్రతీకగా నిలిచారు. దీని వలన అన్నా చెల్లెల అనుబంధం గురించి సమాజానికి తెలుస్తుంది.

తల్లిదండ్రులు, అన్న అందరూ కలిసి పెళ్లి చేసిన మానస జీవితం ఎంతో దుర్భరంగా మారి ఎన్నో మలుపులు తిరుగుతుంది. అందరికీ ఆమె భారమైపోతుంది. చివరికి మానస ఎటూ తోచక ఆత్మహత్యా ప్రయత్నం చేస్తుంది.

**3.2.2.2. నిరుపేద పాత్ర:**

భూచక్రం నవలలో 'ఇలవరిసి' ఒక స్త్రీ పాత్ర. ఆమె మంచి కష్టజీవి, పేదరికంలో మగ్గినా బతుకు తెరువు కోసం అడ్డమైన దారులు తొక్కలేదు. మంచి గుణశీలాలతో పాతివ్రత్యంతో జీవిస్తుంది.

ఈ నవలలో ప్రధాన స్త్రీ పాత్ర ఇలవరిసి. ఆమె మహంతు భూములను కౌలుకు వ్యవసాయం చేసుకొనే వడివేలు రెడ్డి భార్య. ఆమె చాలా అందగత్తె నడిచిపోతున్న ఇలవరిసినే చూస్తూ మహంతు యోగదాసు ఇలా "బహుత్ అచ్ఛీ అవురత్ కోబులాకీ లాయిరే తుమ్. . .గద్దర్ కీసాలా" అంటూ కూనిరాగం తీసాడు. అయితే ఆమె వడివేలు రెడ్డి భార్య అనే విషయం తెలుసుకొని తన ప్రయత్నాన్ని మానుకుంటాడు. యోగదాసు యిలవరిసి వివరాలు అడుగుతాడు అతనితో వడివేలురెడ్డి ఇలా చెబుతాడు.

"ఈ ఇలవరిసిది షోలింగరం నుంచి మూడు మైళ్ళ దూరంలో వుండే కొత్తూరు. మాదేమో షోలింగరం నుంచి రెండు మైళ్ల దూరంలో ఉండే పంటపల్లి.

శనివారం సంతలో పరక్కట్టలూ పాదరక్షలూ, గెనుసుగడ్డలూ, యీతపండ్లూ, అప్పుడప్పుడూ కుండలు, మూకుడులు, అమ్ముకుంటా ఉండేది. కొన్ని దినాలయినాక యీమె సంతకురాలేదు. ఏం జరిగిందో తెలియలేదు. అంతే మూడేండ్ల తరువాత మల్లా సంతలో కనబడింది. సత్రం లోపల ఒక మూల కూర్చుని యేడ్చుకుంటావుంటుంది. ఏం జరిగిందని అడిగితే బరోమని ఏడుస్తుంది. మూడేండ్లుగా కష్టపడి పని చేసిన తావులో నుంచి మెడబట్టి బయటికి తోసేసినారని చెబుతుంది. అంత అన్యాయం జరగతా ఉంటే నేనెట్ల గొమ్మునుంటాను వచ్చి జరిగినదంతా పెద్ద సాములకు చెప్పుకున్నాను. ఆ పరదేశిని తిట్టి తరిమేసి నన్ను కౌలుకు బెట్టుకున్నాడు. వచ్చే ఫలితంలో కొంచెం ఇలవరిసికి కూడా ఇమ్మని చెబుతాడు. మేమట్టా కలిసి యవసాయం చేసుకుంటూ ఉండేటప్పుడే పాపం పెద్ద సాముల్నెవరో అట్లా ఖూనీ చేసేసినారు. దేముని దయతో మీరు పెద్ద సాములయినారని తెలిసి మేం భలే పండుగ జేసుకున్నాము. అప్పుడే మీరు తొలి తడవ యీ కయ్యలు జూసేదానికి వచ్చినారు. మీరు అడిగే దాంకా మాకు పెండ్లి గిండ్లి అనే ఆలోచనేరాలేదు. మీతో చెప్పిన మాట నిజెంగావాలని అనుకున్నాము. అందుకే పోయిన పెరటాసి నెలలో పెండ్లి జేసుకున్నాము" అంటూ జరిగిన సంగతంతా పూసగుచ్చినట్లు సుబోధ యోగదాసుతో చెబుతాడు వడివేలురెడ్డి.

ఆ దంపతులకు ముగ్గురు కొడుకులు పుట్టారు. చిన్నబ్బ, రామన్న, రోశిరెడ్డిలని వారికి పేర్లు పెట్టారు. కొన్నాళ్ళకు వడివేలురెడ్డి చనిపోతాడు. అయినా దు:ఖ భారాన్ని మోస్తూ బిడ్డలను పోషిస్తుంది ఇలవరిసి.

---

భూ చక్రం, పు-31
భూ చక్రం, పు-48

పేదరాలయిన ఇలవరిసి బాల్యం నుంచి ఎన్నో కష్టాలు అనుభవిస్తుంది. తిండికి గుడ్డకు కూడా ఎన్నో బాధలుపడింది. అయినా జీవితమంతా నీతి నిజాయితీతోనే గడుపుతుంది. తనను లైంగికంగా అనుభవించాలని ఎందరో చూసినా వారికి లొంగకుండా తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న గొప్ప స్త్రీగా చిత్రించబడింది. అందులోని పాత్రలను పురుష, స్త్రీ పాత్రలుగా వర్గీకరించి వారిని తిరిగి స్వరూప స్వభావాల రీత్యా కౌలురైతు పాత్రలు, రియల్ ఎస్టేట్ బ్రోకరు పాత్రలు, భూస్వామ్య పాత్ర, సెటిల్‌మెంట్లు చేసే పాత్రలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు పాత్రలు, ఉద్యోగి పాత్రలు, మఠాధిపతి పాత్రలు, కుటిల మనస్తత్వ పాత్రలు, ప్రొఫెసర్ పాత్రలు, తాత్వికుని పాత్రలుగానూ అదే విధంగా స్త్రీ పాత్రలను విధివంచిత పాత్ర నిరుపేద పాత్రలుగా వర్గీకరించి చర్చించి వివరించటం జరిగింది.

మధురాంతకం నరేంద్ర నవలల్లో కథల్లోలాగా స్త్రీ పాత్రలకు తగినంత ప్రాధాన్యం లేదని స్పష్టం చేయడం జరిగింది.

### 3.3. మధురాంతకం నరేంద్ర నవలల్లో సామాజిక అంశాలు:

సమాజానికి సాహిత్యం అద్దంలాంటిది. ఏ రచయిత అయినా సమాజానికి దూరంగా బతకడు. రచనా కాలంలో తనకు తెలియకుండానే పలు అంశాలు చోటుచేసుకుంటాయి. నరేంద్ర నవలల్లో కన్పించే కొన్ని అంశాలు.

#### 3.3.1. కుటుంబ జీవనం:

"తల్లిదండ్రులు అవివాహితులైన ఆడ మగ బిడ్డలు, వివాహితులైన కుమారులు వారివారి భార్యాబిడ్డలు కలిసి ఒక ఇంటనే నివశిస్తూ ఒక వంటనే భూజిస్తూ

ఒక్కటిగా జీవించుటయే అవిభక్త కుటుంబం" సమాజంలో ఏ కుటుంబీకులైనా సుఖసంతోషాలతో ఉండాలనుకుంటారు. అమ్మాయిని కన్న తల్లిదండ్రులులైతే తమ బిడ్డకు మంచి సంబంధం అంటే బుద్ధిమంతుడగా ఉద్యోగం, డబ్బులు, ఉన్న వ్యక్తి అల్లుడు కావాలని ఆశిస్తారు. అదే విధంగా సహగమనం నవలలో కృష్ణమూర్తి, అన్నపూర్ణమ్మ దంపతులకు ఇద్దరు పిల్లలు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి. వారి పేరే సాగర్, మానస. మానసకు చిన్న వయస్సులోనే చదువు ఆపేసి చిరంజీవి అనే యూనివర్శిటీ ఉద్యోగికి ఇచ్చి పెళ్ళి చేస్తారు. చిరంజీవి కొద్ది రోజుల తర్వాత యాక్సిడెంట్‌లో చనిపోతాడు. సాగర్ మిత్రుడైన రాజేష్ మానసను రెండో పెళ్లి చేసుకొంటానని ముందుకు వస్తాడు. పెళ్లిచూపుల సమయంలో మానస వాంతులు చేసుకొంటుంది. రాజేష్ డాక్టర్‌ని పిలిపించి చెక్ చేస్తే మానస గర్భవతి అని తెలుస్తుంది. చిరంజీవికి పుట్టిన బిడ్డకు నేను తండ్రిని ఎలా అవుతానని ప్రశ్నిస్తాడు. మానసను పెళ్ళి చేసుకోనంటాడు. మానస ఆత్మహత్యాయత్నం చేస్తుంది. మానసను హాస్పిటల్‌లో చెర్పించగా డాక్టర్ బిడ్డకు తల్లికి ప్రాణాపాయం కలుగుతుంది అని చెపుతుంది. అబార్షన్ చేస్తే రాజేష్ పెళ్లి చేసుకుంటానంటాడు. మానస అత్తమామలు వారసుడు కావాలంటారు. మానస బ్రతకాలని ఆమె తల్లిదండ్రులు కోరుకొంటారు. రాజేష్ వాళ్ళ అన్న మానసను చంపేయమని లంచం ఇస్తాడు. ఇలా ఎవరి స్వార్థం వాల్లదని తెలుస్తుంది. స్త్రీకి సమాజంలో పెళ్లైనా పర్వాలేదు. మొగుడు చనిపోయినా పర్వాలేదు. మళ్లీ పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడతాడు మొగోడు. కాని గర్భవతి అంటే మాత్రం ఆ పిల్లను ఎవరూ పెళ్ళి చేసుకోరు. ఎందుకంటే

---

నరసింహారెడ్డి, పాపిరెడ్డి - తెలుగు సామెతలు - జనజీవనం, పు:31

ఆడది కన్యగానే ఉండాలని కోరుకొంటాడు సమాజంలో ప్రతి మొగోడు. ఇది మొగోని నైజం.

### 3.3.2. వ్యాపార జీవితం:

ప్రతి మనిషికీ తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు, ఉండడానికి ఇల్లు అవసరం. పేదోడైన, ధనికుడైనా పోటీపడి ఇంటి స్థలాలను కొనుక్కోవడం సహజం. కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు భూకబ్జా దారుల దగ్గర నుంచి భూమిని కొని, దానిని ప్లాట్లుగా మార్చి ఒకరికి అమ్మిన ప్లాటును మరో పదిమందికి దానినే మార్చి మార్చి అమ్ముతూ కోట్లు డబ్బులు సంపాదించి, రౌడీషీటర్లు రాజకీయ నాయకులు అవుతారు. సుబోధ యోగదాసు అనే స్వామీజీ మఠాధిపతుల దగ్గర భూమిని కబ్జా చేసి శిష్యుల ద్వారా దానిని కాపాడుకుంటున్నాడు. భూకబ్జాదారుల అవినీతి వల్ల పేదోనికి శవదహనక్రియలకు కూడా చోటు కరువైపోతుంది. చివరికి విద్య కూడా వ్యాపారంగా మారిపోయింది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని భూచక్రం నవల సాగింది.

### 3.3.3. యాత్రా జీవితం:

'ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం' అనే నవలలో మధురాంతకం నరేంద్ర (గుర్రంకొండ గుర్రంరౌతుగా) కేంద్ర సాహిత్య అకాడమి వాళ్ళ తొలి సాహిత్య ప్రతినిది వర్గంలో సభ్యుడుగా మెక్సికో నగరంలో సెమినార్ ఇవ్వడానికి వెళ్ళతాడు. రచయితతో పాటు దమ్మాలాల్ చోప్రా అనే హిందీ ప్రొఫెసర్, అఖిఇలేశ్వర్ కుమార్

అనే హిందీ రచయిత కూడా వస్తారు. భారతీయ ఆంగ్ల నవలా రచయిత అయిన కిరణ్ నాగర్కర్ అనే వ్యక్తి బెర్లిన్ నుంచి మెక్సికో నగరానికి వస్తాడు. దమ్మాలాల్ చోప్రా, రచయిత ఇద్దరూ కలసి 2006 ఆగష్టు 22వ తేదీ బయల్దేరి మెక్సికోకు వెళ్తారు. మరలా ఆగష్టు 28వ తేదీన తిరుగు ప్రయాణంలో ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయంలో 22 గం॥లు వేచి ఉండాల్సి వస్తుంది. మళ్ళీ మరో ఆరు గంటల సేపు విమానం కదలదు. ఉగ్రవాదులు ఉన్నారనే అనుమానంతో డచ్చి వారు అక్కడ భారతీయుల్ని నిర్బంధంలోకి తీసుకుంటారు. అందరినీ చెక్ చేసి పోలీసులను పిలిపించి వారి సందేహం తీరిన తర్వాత పంపుతారు. రచయిత మెక్సికోలో ఉన్న సమయంలో ఆమ్‌స్టర్‌డాం విమానాశ్రయంలో ఏం జరుగుతున్నది అని అడగడానికి కూడా భయమేస్తుంది. ఏమడిగితే ఏమి వినాల్సి వస్తుందో అని అనుకున్నాడు. విమానాలను హైజాగ్ చేయడం ఉగ్రవాదులు మానవులకు పెట్టే ఇబ్బందులు భయాందోళనకు దారితీస్తున్నది. ఎక్కడ చూచినా ఉగ్రవాదం ఎక్కువైనదని, ఉదాహరణకు ముంబయ్ తాజ్ ఘటన, హైదరాబాద్‌లో లుంబినీ పార్కులో జరిగిన ఘటన ఇలా ఎన్నో ఎన్నెన్నో. విమానం ఆలశ్యమై 30 గం॥లు విమానాశ్రయంలోనే నిలిపివేయడం వల్ల ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయం నుంచి ప్రాణాలతో తిరిగి రావడమే ఒక అద్భుతంగా భావించి ఈ నవల సాగింది.

### 3.4. మధురాంతకం నరేంద్ర నవలల్లో శైలి-శిల్పం:

మధురాంతకం నరేంద్ర రచించిన మూడు నవలల్లో సహగమనం భూచక్రం అనే రెండు నవలలు సులభ శైలితో సాగింది. అయితే ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం అనే నవల మాత్రం ఉత్తమ పురుష కథనంలో సాగింది.

## నాల్గో అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర నాటికలు

# 4. మధురాంతకం నరేంద్ర నాటికలు

కావ్యాలు, దృశ్యకావ్యాలు శ్రవ్యకావ్యాలు అని రెండు రకాలు. శ్రవ్య కావ్యాలంటే చదువుకొని విని ఆనందించేవి. దృశ్యకావ్యాలు అంటే విని చూచి ఆనందించేవి. ఈ దృశ్య కావ్యాలకే రూపకాలని నాటికలు నాటకాలు అని కూడా పేర్లు.

'కావ్యేషు నాటకం రమ్యం' అని పండితుల మాట అంటే కావ్యాల్లో నాటకం రమ్యమైనది అని అర్థం. అదే విధంగా 'నాటిక పరిధిలో చిన్నదైనా వినడానికి ఇంపుగానూ, చూడడానికి ఆకర్షణీయంగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటుంది. ఈ నేపథ్యంలో మధురాంతకం నరేంద్ర కూడా ఐదు నాటికల్ని రచించాడు, అవి: 1) నిరంతర ద్వయం 2) మాయలేడి, 3) గమ్యం-గమనం 4) దయచేసి తలుపులు తెరవండి 5)పెళ్ళిళ్లు జరిగేచోటు.

## 4.1. నరేంద్ర నాటికలు - సంక్షిప్త పరిచయం:

మధురాంతకం నరేంద్ర ఐదు నాటికల్ని రాశాడు. విశాలంగా ఉన్న ఈ నాటికల్లోని సారాంశాన్ని సంక్షిప్తంగా తెలుసుకుందాం.

### 4.1.1. నిరంతర ద్వయం:

ఒకూర్లో అతను, ఇతను అనే ఇద్దరు ఉంటారు. వాళ్ళు పక్క పక్కన ఇళ్లలో ఉండేవాళ్లు. కొంతకాలానికి వాళ్లిద్దరూ విడిపోయి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి

వుంటారు. ఇతను ఎప్పుడు క్యాంపుకు వెళ్లినా అదే హెూటల్లో దిగుతాడు. ఒక రోజు అదే హెూటల్లో ఇతనికి అతను అనే వాడు పరిచయమవుతాడు. ఇద్దరు కలిసి హెూటల్ మిద్దెపైన మాట్లాడుకుంటుంటారు. మాటల సంధర్భంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్తానంటాడు అతను. సరే తొందరగా చెప్పమంటాడు ఇతను సరిగ్గా ముప్పదేళ్ళ క్రితం మాట మా నాన్న చిరుద్యోగి ఒక పల్లెటూరి ప్రెసిండెంట్‌గారింట్లో అద్దెకుండేవాళ్ళం. మా ఇంట్లో నేను ఆడిందే ఆట పాడిందేపాట చదువులో లాస్ట్ ఆటల్లో ఫస్ట్ నా మాటకు తిరుగులేకుండా సాగిపోతున్న నా పరిపాలనకు అడ్డు తగిలాడు ఒకడు. వాడు వట్టి పుస్తకాల పురుగు, వాడు చదువు తప్ప మరేదీ చేతకాని దద్దమ్మ. వాన్ని చూసి నేర్చుకోమని చెప్పేవారు మా తల్లిదండ్రులు. అతను అన్నీ చేస్తాడు. అతని మాటకు అడ్డుతగులుతూ పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని అంటారు. అయితే నువ్వు చిన్నప్పటి నుంచి అంతేనన్న మాట అంటాడు ఇతను.

నేను చెప్పేది విను అంతే ఎదురుమాట్లాడకు అనితానే చెప్తాడు. ఒకరోజు మానాన్న మిత్రుడు వచ్చి మా ఇంట్లో రెండు రోజులు వుండి పోతూపోతూ తన సూట్‌కేస్ నుంచి ఒక బొమ్మ తుపాకి తీసి మా పక్కింటి కుర్రోని పిలిచి ఆ బొమ్మను వాడి చేతిలో పెట్టి ఇద్దరూ కలిసి ఆడుకొండని చెప్పి వెళ్ళి పోయాడు. ఆ బొమ్మతో వాడూ ఆడుకోడు, నన్ను ఆడుకోనివ్వడు. ఒకరోజు ఎవ్వరికీ తెలియకుండా వాళ్ళింట్లో వుండే బొమ్మ తుపాకిని పెద్ద రాయితో పగలగొట్టేసినానంటాడు. సరిగ్గా

ఇలాంటి సంఘటనే నా చిన్ననాడు జరిగింది. నా మిత్రుడివి నువ్వేనా అంటాడు ఇతను.

నాకు రావలసిన నా బొమ్మను దొంగలించాడు. కాబట్టి వాడికి నేను 'రాహువు' అని పేరు పెట్టానంటాడు. నేనూ, రాహువు ఐదో తరగతి పాసైనాం. టౌన్‌లో వుండే కాన్వెంట్‌లో ఆరో తరగతి చేరాలని ఇద్దరూ పోటీ పడినా చివరికి ఆ రాహువుగాడే గెలిచాడు. నేను పల్లెటూరి నాటు బడిలో చదవాల్సివచ్చిందంటాడు అతను.

అరెరె నువ్వేనా, నాక్లాస్ మేట్‌వి అంటూ సంతోషంగా దగ్గరికి వచ్చేవాడిని అక్కడే ఆగు అంటూ, మళ్ళీతానే చెప్తాడు. కాలేజీ చదువుల్లో అడుగుపెట్టాను. ఒక సంవత్సరంకంతా నా పేరు ప్రఖ్యాతులు కాలేజీ మొత్తానికి మారుమ్రోగిపోయింది. కాలేజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్ అందరూ కలిసి నన్ను ప్రెసిండెంట్ చేయాలనుకున్నారు. కాని నాకు ఒకడు అడ్డుతగిలాడు. చివరికి వాడికే దక్కింది ఆ పదవి. అప్పుడు వాడికి 'హిరణ్యాక్షుడు' అని పేరు పెట్టాను. వాడు నాకు ఎదురుపడుంటే ఒక పట్టు పట్టుండే వాణ్ణి.

బలే వాడివే చాంఫియన్ షిప్‌లో పోటీ పడింది నువ్వే నన్నమాట నాకు ఇంతవరకు తెలియదంటాడు ఇతను.

ఆగు అడ్డుతగలకు అప్పుడే ఏమైంది ఇంకావుంది. సరే కాలేజి చదువు పూర్తై యూనివర్సిటీ ఎంట్రన్స్ రాసి ఇంటర్వ్యూకి వెళ్ళాను. లిస్టులో ఇద్దరు మాత్రమే

ఉన్నాం. నేను ఇంకొకడు. వాడిది ఫస్ట్‌ర్యాంక్. నాకు స్పోర్ట్స్ యన్సెస్ ఉంది. చివరికి హిస్టరీలో వాడికే చోటు దక్కింది. చివరికి నేను ఎకనామిక్స్‌తో సరిపెట్టుకొన్నాను.

కాలేజీకి వెళ్ళగానే 'ప్రియ' అనే అమ్మాయి పరిచయమయ్యింది. ఎకనామిక్స్ ఏమీ అర్థం కాకపోయినా ప్రియ కోసమే కాలేజీకి వెళ్ళేవాన్ని. మా ప్రేమ ఫలించబోతుండగా అప్పుడే అడ్డుతగిలాడు శిశుపాలుడు. డిగ్రీ కూడా చేతికి తీసుకోకముందే పెళ్ళికి సిద్ధమయ్యాడు, ప్రభుద్ధుడు అని చెప్తాడు అతను. ప్రియా అంటే ఏ ప్రియా సుష్మాప్రియానే కదా!

మధ్యలో అడ్డురావద్దు, నేను పూర్తిగా చెప్పిన తర్వాత మళ్లీ నువ్వు మాట్లాడు అని మళ్లీ చెప్తాడు. డిగ్రీ పూర్తయింది. ఉద్యోగం కోసం అప్లై చేశాను. చివరవడబోతలో వెళ్లాం. అక్కడ వో ఇంటర్యూ వచ్చింది. ఇద్దరమే ఉన్నాం వాడికి మంచి మార్కులు వున్నాయి కాబట్టి వాడు ఆఫీసరుగా, నేను అసిస్టెంట్‌గా చేరాం. మంచి మార్కులు యవరికుంటే వాడికే కదా మంచి ఉద్యోగం అన్నిటికీ కారణం నేనేనంటావా అని అంటాడు ఇతను.

చూడు నోరు తెరవకు, నాకు వచ్చుండే అవకాశాలన్నీ వాడే తన్నుకుపోయాడంటాడు అతను. సరే నువ్వు చెప్పావు కదా! నేను చెప్తావిను. బొమ్మను పగలగొట్టిన వ్యక్తి కాన్వెంట్‌లో చేరాలని పోటీపడిన వ్యక్తీ, ప్రెసిడెంట్ పదవికి పోటీగా వచ్చిన వ్యక్తీ, ప్రియను వేదించిన ఆ రౌడీ వీళంతా వేరు, వేరు

వ్యక్తులనుకున్నాను. కానీ ఇవన్నీ ఒకడే చేశాడని తెలుసుకోలేని దద్దమ్మను అంటాడు ఇతను. నువ్వు బాధపడుతుంటే నాకు చాలా సంతోషంగా వుందంటాడు అతను.

అప్పుడు ఇతను చూడు నువ్వు కాన్వెంట్‌లో చేరడానికి నాతో పోటీపడితివి, దాంతో మానాన్న నన్ను హాస్టల్‌లో చేర్చాడు. మా అమ్మను పోగొట్టుకున్నాను. నీ వల్లనే మంచి ర్యాంక్‌ను సాధించ లేకపోయాను. నువ్వు తుపాకీ పగలగొట్టి పెట్టడం వల్ల నా చేతికి గాయమైంది. ఇదీ నీ వల్లనే, నువ్వు చేసిన నేరానికి నేను భారం మోసాను. ప్రియను పెళ్ళి చేసుకొని నరకం అనుభవించాను. ఇదీ నీ మూలంగానే వింటున్నావా! ఇప్పుడు చెప్పితే, ఎవరిది తప్పు ఎవరి వల్ల ఎవరికి నష్టం అని అంటాడు ఇతను.

అప్పుడతను నువ్వు అలా బాధపడుతుంటే నాకు సంతోషం కల్గినా ఒక పక్క జాలి కూడా వుందంటాడు. ఈ విధంగా వాళ్లిద్దరూ మాట్లాడుకుంటుంటే హొటల్ మేనేజరు మిద్దె పైకి వచ్చి సార్! మారూంబాయ్ చేత మీకిద్దరికీ బస్సు టికెట్ రిజర్వు చేయడానికి ప్రయత్నించాను. ఒక టికెట్ మాత్రమే దొరికింది. మీలో ఎవ్వరైనా ఒకరు వెళ్ళండి. మరొకరు రేపు పొద్దున పోదురు, అని చెప్తాడు హొటల్ యజమాని. అప్పుడు ఇతను నాకు ఆఫీస్, పనిపైన పారిన్ ట్రిప్ వుంది. కాబట్టి నేను పోతానంటాడు. నువ్వు ఆగిపోతే నాకే కదా ఆ చాన్స్ అంటాడు అతను. సరె నువ్వెళ్ళు నువ్వు ఆశించింది ఏదీ నాకు కలిసి రాలేదు. నువ్వే వెళ్ళు అంటాడు ఇతను. నీతో పోటీకి వచ్చిన ప్రతిసారీ నేను అవమానపడ్డాను. ఒకవేళ ఇప్పుడు వెళ్లానంటే ఏమైనా అఘాయిత్యం జరగవచ్చు.

నేను పోను నువ్వే వెళ్ళంటాడు అతను. ఇలా వీళ్ళిద్దరు నువ్వే వెళ్ళు అని ఒకరు. కాదు నువ్వే వెళ్ళు అని మరొకరు ఇలా అనుకుంటా ఉంటే గాలి వీచినప్పుడల్లా టీ పాయ్ మీదున్న బస్సు టికెట్ రెపరెపమని శబ్దం చేస్తూవుంటుంది.

## 4.1.2. మాయలేడి:

ఒక ఊర్లో వెంకట సిద్ధయ్య అనే మోతుబరి రైతు ఉంటాడు. ఆయనకుండే ఏడెకెరాల భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తూ ఉంటాడు. ఆ ఏడెకరాలల్లో రెండెకరాల మడి, ఐదెకరాలలో మామిడి తోట వుంటుంది. ఆ ఏడెకరాలల్లో దాదాపు మూడుబోర్లు వేయిస్తాడు. అందులో చాలిచాలని నీళ్ళతో సరిగ్గారాని కరెంటుతో అష్టకష్టాలు పడి జీవనం సాగిస్తుంటాడు.

వెంకట సిద్ధయ్యకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. పెద్దోడు రాజగోపాలు నడిపోడు రెడ్డెప్ప. చిన్నోడు రామచంద్రయ్య ఇద్దరి కూతుళ్ళకి పెళ్ళిళ్లు చేసి అత్తగారింటికి పంపించాడు ఈ ముగ్గురు కొడుకుల్లో పెద్దోడు పాకాలలో పెళ్ళి చేసుకొని, పెళ్ళాన్ని అమ్మగారింట్లో పెట్టి కువైయిట్‌లో ఉద్యోగం చేస్తావుంటాడు. వాడు సంపాదించేదంతా పెళ్ళానికి పంపిస్తా వుంటాడు. దాంతో వాడి భార్యా పిల్లలు బతకతావుంటారు. నడిపోడు ఎం.ఏ., బి.ఇడి., చదివి ఉద్యోగం లేకుండా ఇంటి దగ్గరే సేద్యం చేసుకుంటావుంటాడు. చిన్నోడు చిత్తూరులో క్లర్కు. వాడు అరగొండలో పెళ్ళి చేసుకొని చిత్తూరులో కాపురం పెట్టుకొని జీవిస్తుంటాడు. తండ్రి వెంకట సిద్దయ్య ఈ మధ్యనే మామిడి కాయల వ్యాపారం చేస్తావుంటాడు.

ఒక రోజు రెండో కొడుకు రెడ్డెప్ప మడికి నీళ్ళు కడ్తావుంటాడు. ఒక స్వామి పొలం దగ్గరకు వస్తాడు. ఆ స్వామిని చూసి రెడ్డెప్ప ఏందయ్యా! ఊర్లోకి పోయి భిక్ష మెత్తుకుంటే నాలుగు దమ్మిడీలు రాలుస్తారు, కానీ ఈ మాదిరిగా మళ్ళల్లోకి, తోటల్లోకి వచ్చే స్వాముల్ని నేనెక్కడా చూడలేదంటాడు. రెడెప్ప మాటల్ని పట్టించుకోకుండా మూడెకరలా మామిడి తోట దానికానుకొని ఉండే రెండెకరాల మడి, ఆ పక్కనే రెండెకరాల లేతోట మొత్తం ఏడెకరాలు తూర్పు ఉత్తరం దిక్కుల్లో రెండు చిన్న రాళ్ల గుట్టలు, పడమర పక్క మట్టిబాట, దక్షిణంగా సన్నగా కొండసారవ ఇది చాలా బాగుంది అంటాడు స్వామి.

రెడెప్ప ఏంది స్వామి! అంతా టేపు పెట్టుకొని కొలిచినట్టు చెప్తావుండావు. మానేల సంగతి అంతా పురాణం చెప్పినట్టు ఉంది. అని ఆశ్చర్యపోతాడు. అప్పుడు ఆ స్వామి నాయనా! నేను కూడా నీ మాదిరిగానే, నీ వయస్సులో ఇదే మాదిరిగా ఇదే చోట పారచేతబట్టి కష్టపడి సేద్యం చేసినోడినే, కాకపోతే అప్పుడు నువ్వు పుట్టనూలేదు, అవును నువ్వు వెంకట సిద్దయ్య కొడుకువే కదా! అంటాడు. అవును వెంకట సిద్ధయ్య కొడుకునే అని చెప్తాడు రెడ్డెప్ప. ఇంతకీ మీరు ఎవరు స్వామి అని అడుగుతాడు రెడ్డెప్ప. అప్పుడు స్వామి నాయనా! నేను నలభై సంవత్సరాల క్రితం ఇంట్లో నుంచి వెళ్ళిపోయినోడ్ని నాకెట్లా తెలుస్తాది. బంధాలు, గిందాలు, తెంచుకొని సన్యాసి దీక్ష తీసుకొని వెళ్ళిపోయి ఇదే ఈ పక్కకు రావడం మొదటిసారి అని అంటాడు. ఓహో నువ్వు మా చిన్నాయనవా! మా నాన్న చెప్తావుండేవాడు మా తమ్ముడు ఒకడు ఉండేవాడు. వాడు చిన్నప్పుడే ఎక్కడికో వెళ్ళిపోయినాడని అయితే

ఆయనే నువ్వన్న మాట. ఈ విధంగా వాళ్ళు మాట్లాడేటప్పుడు స్వామి ఎక్కడెక్కడ తిరిగింది. ఏ ఏ పుణ్యక్షేత్రాలు చూసుండేది చెబుతాడు. అప్పుడు పెద్దకొడుకు రాజగోపాల్ మిత్రుడు షకూర్ పరిగెత్తుకుంటూ వస్తాడు. అరె మీ అన్నయ్య కువైట్ నుండి వచ్చాడు. అక్కడెక్కడోపడిపోయి చెయ్యి విగిందంట నిన్ను తీసుకొని రమ్మని నన్ను పంపినాడంటాడు.

రెడెప్పు షకూర్‌తో ఇంటికి పోయి వాళ్ళ అన్నను పలకరించి చిన్నాన్న వచ్చుండే విషయం చెప్తాడు. అట్ల చెప్పేసి షకూర్‌ను తోడుగా పిలుచుకొని టమోటాలు మార్కెట్‌కు తోలుకొని పోతాడు. వాడట్ల పోతానే రాజగోపాలు బాయికాడికి పోయి స్వామిని కలుసుకొని మాట్లాడతా వుంటాడు. కువైట్‌లో కారు యాక్సిడెంట్ అయ్యిందని అక్కడ ఉద్యోగం చాలా కష్టమని, వేరే దేశానికి పోయే ప్రయత్నంలో వుండానని స్వామికి చెబుతాడు.

అదే సమయంలో చిన్నోడు కూడా చిత్తూరు నుంచి అన్నను చూడటానికి వస్తాడు. అన్న స్వామిని తమ్ముడికి పరిచయం చేస్తాడు. మాటల మధ్యలో పెద్దోడు భూమి ప్రస్తావన తెస్తాడు. ఎన్నాళ్లు చేసుకుంటాడు పొత్తుల భూమిలో సేద్యం. నావాటా నాకు ఇస్తే నేనేదో బతుకుంటాను అంటాడు పెద్దోడు. అప్పుడు ఉద్యోగం చేసే చిన్నోడు మీ అందరి వాటా నాకిస్తే నేనే కొనుక్కుంటాను అంటాడు. ఈ విధంగా మాట్లాడుకుంటా వుంటే వెంకట సిద్ధయ్య వస్తాడు.

పక్కనుండే స్వామిని చూసి మన చిన్నాయన అని పరిచయం చేస్తాడు పెద్దోడు. అప్పుడు వెంకట సిద్ధయ్య ఏమిరా! ఏమిరా చిన్నబ్బా ఎప్పుడో చిన్నప్పుడు

పోయినోడు ఈ పక్క ఏడా తిరిగి చూడలేదు. వాళ్ళూ వీళ్ళూ చెప్తావుంటే తెలిసిందని అప్పుడాస్వామి సన్యాసి దీక్ష తీసుకున్నాక రకరకాల పుణ్యక్షేత్రాలు తిరగతా సంచార జీవనం చేసినాను అని చెబుతాడు.

షకూర్ పరిగెత్తుకొని వచ్చి భయ్యా రెడ్డెప్పా నేను మార్కెట్‌కి టమేటాలు తోలుకొని పోయినాము అక్కడగిట్టుబాటు ధరలేదు. టమాటాలు దింపటానికి స్థలం లేక యాడన్నా చెర్లో పారబోసేద్దామని తిరిగొస్తావుంటే, మలుపు తిరగతావుంటే ట్రాక్టరు బోల్తాపడింది. రెడ్డెప్ప ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఆసుపత్రిలో చేర్పించి వచ్చినాను అని చెప్తాడు. ఆ మాట వింటానే వెంకట సిద్ధయ్యకి మతిపోయినంత పనైపోతుంది.

రాజగోపాల్ మాత్రం వాడికి అంతే కావాలి ఉమ్మడి ఆస్థిని కాజేస్తే అవుతుంది. లేకపోతే ఈ భూమిని అమ్మేసి టౌన్‌లో బతకమంటే కాదంటాడా! అంటాడు. తమ్ముడు రామచంద్రయ్య కూడా అన్న లాగానే మాట్లాడుతాడు. తండ్రి, అన్నదమ్ములు స్కూటర్ పై ఆసుపత్రికి వెళతారు.

అప్పుడు స్వామి, షకూర్, మాత్రం మిగులుతారు. స్వామి షకూర్‌తో నిజానికి భూమిలో సగం భాగం నాకు రావాలి. మిగతా సగంలో వాళ్ళు పంచుకోవాలి. కాబట్టి నాసగం భాగంలో నేను ఆశ్రమం కట్టుకుంటానని చెప్తాడు. షకూర్ ఏంది స్వామి వాళ్ళు ఆపదలో వుంటే నీకు ఆస్థి పై దుర్బుద్ధి పుట్టింది. ఇది న్యాయమా! ఇక్కడే వుంటే నాకూ ఆస్థి, పైన ఆశపుట్టేటట్టుగా ఉంది అంటా మెల్లగా వెళ్ళిపోతాడు.

#### 4.1.3. గమ్యం - గమనం:

ఒక ఊర్లో పెద్ద పీరాసాహెబ్ అనే ఒక వ్యక్తి ఉండేవాడు. ఆయనకు ఒక కొడుకు. వాళ్ళకు ఒక జెర్సి ఆవు ఉంటుంది. అది పూటకు నాలుగైదు లీటర్లు పాలిస్తుంటుంది. వాళ్ళు ఆ పాలు అమ్ముకొని బతకతా వుంటారు. ఆ సాయిబు కొడుకు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం సైకిల్‌పైన పాలక్యాన్ వేసుకొని కొత్తపల్లి క్రాస్‌కెళ్లి పాలవ్యాన్‌ను ఎక్కించి వచ్చేవాడు. ఇది వాడి డ్యూటీ యథాప్రకారంగా ఒక రోజు తెల్లవారు జామున పోతావుంటే చీకట్లో వెనకాలే ట్రాక్టర్ వచ్చి గుద్దేస్తుంది. ఆ సాయిబు కొడుకు అక్కడికక్కడే చనిపోతాడు. అప్పుడు ట్రాక్టర్ నడిపే డ్రైవర్‌కి లైసెన్స్ లేదు. ఆ సాయిబు కొడుక్కి ఇన్సురెన్సు ఉండదు. పాపం సాయిబు కొడుక్కి నిఖా కూడా అయింది. కానీ పెళ్లికాకనే చనిపోయినాడు.

అప్పట్లో ఇలాంటి ఇన్సురెన్స్ కేసుల కోసం ఎగ చూసుకొనే లాయర్లు ఎవ్వరూ పెద్దగా లేరు. నెల్లూరు నుంచి ఒక లాయరు వకాలత్తు దాఖలు చేస్తాడు. ప్రతిసారీ నెల్లూరు నుంచి రావాలంటే కష్టమని చిత్తూరులోనే ఇంకో లాయర్‌ను పార్ట్‌నర్‌గా పెట్టుకుంటాడు. ఆ లాయరు సాయిబు కొడుకు కష్టార్జితంగా కనీసం ఐదారు లక్షలన్నా నష్టపరిహారం ఇవ్వాలని ఇన్సూరెన్స్ చేసినాడు. అయితే ఆ లాయరు ఈ కేసును తారుమారు చేసే ప్రయత్నం చేసినాడు. కోర్టులో ఈ సాయిబు చెప్పే విషయాలు విని ఈ కేసును మరో లాయర్‌కు అప్పగిస్తారు. ఆ లాయరు డబ్బుకు ఆశ చూపి ఈ సాయిబు దగ్గర ఇంటి పని, ఆపని, ఈ పనీ, చేయించుకుంటూ

కాలం గడిపేస్తుంటాడు. కేసును మాత్రం ముందుకు కదలనీడు. కొన్నాళ్ళకు జడ్జి ఈ కేసును డిస్మిస్ షార్ డీ పాల్ట్ క్రింద కొట్టేసినాడు.

ఇలాంటి కేస్‌ను చేదించే లాయర్ ఎవరైనావుంటే చెప్పమని ఎస్పై తన మిత్రుడైన కోదండంను అడుగుతాడు. కోదండం యస్పై ద్వారా తన మిత్రుడు సుబ్రమణ్యంకి కేసును అప్పగిస్తాడు. సుబ్రమణ్యం కోదండం మంచి స్నేహితులు సుబ్రమణ్యం లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తుంటాడు. కోదండం గుమస్తాగా రిటైరై వుంటాడు. ఒక రోజు కోదండం, సుబ్రమణ్యం ఇద్దరూ కలిసి క్లయింట్ వాళ్ళ ఊరయిన చెర్లోపల్లికి పాత మోటర్‌బైక్ మీద బయలుదేరుతారు. ఆ బైక్ పాతది కావడం వల్ల దారి పొడువునా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. దానికితోడు ఎండలో వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

దారి మధ్యలో ఒక చెట్టుకింద మోటర్ బైక్‌ను ఆపి కొంతసేపు సేద తీర్చుకుంటారు. ఆ సమయంలో సుబ్రమణ్యం కోదండంతో తన కుటుంబ పరిస్థితి గురించి బంధువులు చుట్టు పక్కల వాళ్లు తనను చులకనగా చూడడం, ఆర్థిక కష్టాలు, పెళ్లి విషయాలు, ఆయన పడే కష్టాల గురించి ఏకరుపు పెట్టుకుంటాడు. అప్పుడు కోదండం లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించిన వాళ్ళందరికీ మొదట్లో కష్టాలు వచ్చేది సహజమేనని, కొన్నాళ్ళు బాగా కష్టపడితే, మంచి స్థాయికి ఎదుగుతావని, అందరి లాయర్ల లాగానే కార్లు, బంగ్లాలు సంపాదిస్తానని, మంచి పేరున్న లాయర్‌గా గుర్తింపు తెచ్చుకోవచ్చని సలహాలిస్తూ ఓదార్చుతాడు. కొంతసేపు ప్రయాణం చేసి

వీళ్ళకంటే ముందుగానే కానిస్టేబుల్ సంజీవనాయుడు ఆ ఊర్లోకెళ్లి వివరాలు తెలుసుకుంటూ ఉంటాడు. వీళ్లు వెళ్ళేసరికి ఆ కానిస్టేబుల్ కూడా వీళ్లతో కలుసుకుంటాడు. లాయర్ సుబ్రమణ్యం క్లయింట్ వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ ఆ ఊరి వాళ్ళు ఎవ్వరూ వివరాలు చెప్పరు. కానిస్టేబుల్ సంజీవనాయుడు ద్వారానే వివరాలన్నీ తెలుసుకుంటాడు. పెద్ద పీరాసాహెబ్ గురించి వాకబు చేస్తాడు లాయర్ సుబ్రమణ్యం. తానే తాటి నుంజులకు పంపానని చెప్తాడు కానిస్టేబుల్ సంజీవనాయుడు.

భోజనాలు ఏమైనా ఏర్పాటు చేశారా అని విచారిస్తాడు లాయర్ సుబ్రమణ్యం. అప్పుడు సంజీవనాయుడు నవ్వుతూ అన్నమైతేనేమిరా! మరి సున్నమైతే నేమిరా! అందుకే ఈ పాడు పొట్టకు అన్నమే వేస్తాముర! అని బైరాగి అంటాడు. మరి ఇప్పుడు మనం అన్నమైతే నేమిరా మరి నుంజులైతేనేమిరా! అందుకే ఈ పాడు పొట్టకు నుంజులే వేస్తాముర అని అంటాడు కానిస్టేబుల్ సంజీవనాయుడు. ఈ విధంగా సుబ్రమణ్యం కానిస్టేబుల్ మాట్లాడుకుంటావుంటే పెద్ద పీరాసాహెబ్ నుంజులు రెండు వొమ్మాలు ఎత్తుకొని వస్తాడు. వీళ్ళను చూసీ చూడనట్లు గుడిసెలోకిపోయి లోపల పెట్టేసి వీళ్ళ దగ్గరకు వస్తాడు.

కానిస్టేబుల్ సంజీవ నాయుడు పెద్దపీరాసాహెబ్‌ను లాయర్ సుబ్రమణ్యంకు పరిచయం చేస్తాడు. అప్పుడు క్లయింట్ పెద్ద పీరా సాహెబ్‌తో లాయర్ సుబ్రమణ్యం చూడు సాయిబు జరిగేదేదో జరిగిపోయింది. నీకు రావల్సిన ఇన్సురెన్స్ అమౌంట్ మొత్తం నేను కోర్టు ద్వారా ఇప్పిస్తాను. నువ్వు నాకు కొంచెం సహకరిస్తే చాలు

నీకు రావాల్సిన మొత్తం ఇప్పిస్తానని చెప్తాడు. అప్పుడా సాయిబు చూడుసార్ ఇలాంటి మాటలు విని డబ్బుపైన ఆశతో పడరాని కష్టాలు పడినాను, చెయ్యరాని పనులు చేసి కోర్టులు చుట్టూ, లాయర్లు చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయి, ఆ డబ్బు మీద కోర్టుల మీద విరక్తి కలిగి ఈ మాదిరిగా నిరాధరణగా బతుకీడుస్తున్నాను. నువ్వొచ్చి మళ్లీ నన్ను ఉసికొల్పితే ఏం ప్రయేజనం లేదు సార్. నా పనేదో నన్ను చేసుకోనివ్వండి అని ఆవేదన కల్గిన మనస్సుతో మాట్లాడుతాడు పీరాసాహెబ్.

కనబడిన లాయర్లకంతా నూర్లు నూర్లుగా చదివించినాను, ఆ మాదిరిగా ఎంత డబ్బు ఖర్చుపెట్టానో నాకే తెలీదని అని యాష్టపోతాడు. పెద్దపీరా సాహెబ్ అప్పుడు కోదండం కల్పించుకొని సాయిబుతో చూడు సాయిబు! ఈ లాయరు చాలా మంచోడు. అందరి లాయర్ల మాదిరిగా కాదు ఆర్నెల్లకంతా నీ ఇన్సురెన్స్ దుడ్డు నీకు తీసివ్వకపోతే అప్పుడడుగు అంటాడు.

ఈ విధంగా మాట్లాడుకుంటావుంటే, లాయర్ సుబ్రమణ్యం పెద్ద పీరా సాహెబ్ కుటుంబ సభ్యుల వివరాలు కనుకుంటాడు. సాయిబు కొడుకుకి నిఖా అయ్యింది కదా! కోడలు పేరు హుస్సేనమ్మ ఆమె రెండో పెళ్లి చేసుకొని ఆ వూర్లోనే కాపురం పెట్టుకొని సాయిబుకు సహాయంగా వుంటుందంట. హుస్సేనమ్మ రెండో భర్త పేరు దస్తిగిరి, ఆయన పచ్చి తాగుబోతు అయినా భార్యను చక్కగా చూసుకుంటాడు.

సుబ్రమణ్యం, హుస్సేనమ్మను, దస్తిగిరిని పిలిపించి మాట్లాడుతాడు. వాళ్ళిద్దరు కూడా లాయర్ చెప్పినట్లే వింటామన్నారు. హుస్సేనమ్మ లాయర్‌తో రహస్యంగా

కోర్టు నుంచి డబ్బు వస్తే నాకు రావలసిన వాటా నా చేతికే ఇవ్వమంటుంది. భర్త చేతికిస్తే తాగి తందనాలాడతాడని, నాకిస్తే నల్లపూసలదండ తీసుకోవాలని కొంత బ్యాంకీలో వేసుకుంటే కొంచెం మతింపుగా వుంటుందని లాయర్‌కు చెప్తుంది.

అప్పుడు లాయర్ సుబ్రమణ్యం నేను చెప్పినట్లు కోర్టులో చెప్తే మీకు రావలసిన డబ్బులు మీకే దక్కుతాయని చెప్పి బయలుదేరుతాడు. లాయర్ హుస్సేనమ్మతో మాట్లాడతావుంటే దస్తగిరి, కోదండం, సంజీవనాయుడు ముగ్గురు కలిసి ఊరి మధ్యలో కల్లు అంగడికి వెళ్ళి ముక్కుల దాకా కల్లు తాగేసి వస్తారు. వీళ్ళ ముగ్గుర్ని చూశాక లాయర్ సుబ్రమణ్యంకు ఒళ్ళు మండుతుంది. హీరా సాహెబ్ క్లయింట్‌ను, కోడల్ని రెండో మొగుడ్ని ఒప్పించేసరికి లాయర్‌కు తలకు మించిన భారమవుతుంది. ఎట్లో ఒకట్ల ఒప్పించి బయలుదేరుతాడు, ఆ పాత మోటర్ బైక్ పైన ముగ్గురు బయలుదేరతారు.

వస్తా వస్తా దారిలో కోదండంతో సుబ్రమణ్యం చూడయ్యా! మనం ఎంత కష్టపడి కేసును పట్టుకొనింది, అది కాక ఈ కేసును మనం చేదిస్తే మనకు వచ్చేది ఎంత, దాంట్లో సీనియర్ లాయర్‌కు ఏమిచ్చేది, క్లయింట్‌కు రావల్సింది ఎంత, హుస్సేనమ్మకు ఇవ్వాలా ఎస్సైకి ఇవ్వాలా, కానిష్టేబుల్‌కి ఇవ్వాలా, ఇక మిగిలేది ఏముంది ఇంత దూరం పోయిందానికి మనకు మిగిలేదేంది, ఒక కష్టం తప్ప మిగిలేది ఏమీ లేదు అని చెప్పి బాధపడతాడు.

అప్పుడు కోదండం అమావాస్య వెనుక పౌర్ణమి ఉన్నట్లు కష్టాలన్నింటినీ ఛేదించి ముందుకు పయనిస్తే నువ్వే మంచి లాయర్‌వి అవుతావని అంటాడు.

ఇది కేవలం మొదటి ప్రయత్నం మాత్రమే సాధించాల్సింది ఇంకా ఎంతో వుంది అని చెప్పివిజయపథం వైపు సాగమంటాడు లాయరు, అతని మిత్రుడు కోదండం ఇద్దరూ సంతోషంగా ఇంటికి వెళతారు.

**4.1.4. దయచేసి తలుపులు తెరవండి:**

ఒకూర్లో యిండ్లబోడిరెడ్డి అనే ఒక అతను ఉంటాడు. వాళ్ళ పెద్దోళ్ళు సంపాదించిన భూమిని అణవరించ లేక పల్లె కొంపల్లో కూళోళ్ళతో ఏగ లేక ఆస్తినంతా అమ్ముకొని పట్నానికి వెళ్ళి చేరిపోతాడు. ఆ పట్నంలో అయిదారు అంతస్తుల మేడ ఉన్న అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో రెండు ఫ్లాట్లు కొనుక్కొని అదే వూర్లో మూడు యిండ్లుకొని వాటి పై వచ్చే బాడుగలతోనూ చీటీలు జరిపిస్తూ బతకతా వుంటాడు.

ఇలా సాగిపోతున్న జీవితంలో ఉన్నట్లుండి ఉపద్రవం ముంచుకొస్తుంది. తన ఇంట్లో బాడుగకు ఉన్న శశిరేఖ అనే ఆమె రెండు నెలలుగా ఇంటికి తాళం వేసి మాయమైపోతుంది. బోడిరెడ్డి ఆమె ఆచూకీ కోసం చేసిన ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. పోలీస్ కంప్లీట్ చేస్తే ఆ కేస్ అట్ల తిరిగి ఇట్ల తిరిగి ఈయన మెడకే చుట్టుకుంటుంది. తెలిసిన ఆయన సహాయంతో ఆ కేస్ నుంచి బయట పడతాడు.

చివరికి లిఫ్ట్ ఎక్కి పై పోర్షన్‌లో చేరుతాడు. లిఫ్ట్ గిల్స్ తెరుచుకుంటానే దయచేసి తలుపులు మూయండి అని గట్టిగా శబ్దం చేస్తూ ఉంటుంది అది అట్లా పూర్తిగా అరవక ముందే బోడిరెడ్డి తలపులు మూసేస్తాడు. ఆ తర్వాత తన 22వ

ప్లాట్ ప్రక్క నుండే ప్లాట్ కాలింగ్ బెల్ నొక్కుతాడు. ఆ ఇంట్లో నుండి ఒకామె వచ్చి తలుపు తీస్తుంది. ఆమె పేరు తార. ఆమె ప్రముఖ లాయర్ కూతురు. ఆమె విసుగ్గా ఎవరు కావాలంటుంది బోడిరెడ్డితో, అప్పుడు బోడిరెడ్డి అమ్మా! నేను ఈ పక్క ప్లాట్ వోనర్ని ఈ యింట్లో వున్నామె రెండు నెలలుగా తాళం వేసి వుంది. ఎక్కడికెళ్లిందో చెప్తారా! అని అడుగుతాడు. అప్పుడామె విసుగ్గా పక్కింటామె గురించి నాకు తెలీదంటుంది.

బోడిరెడ్డి ఎన్నో విధాలుగా ఆమెను ప్రాధేయపడ్తాడు. ఆమె సరైన సమాధానం ఇవ్వదు. పైగా ఇంకా ఎక్కువగా మాట్లాడావంటే న్యూసెన్స్ కేస్ పెడ్తానని చెప్తాది. ఇలా వీళ్ళిద్దరూ మాట్లాడుకుంటూవుంటే తారకొలిగ్ నిరంజన్ (రచయిత) అక్కడికి వస్తాడు. అప్పుడు ఆమె బోడిరెడ్డి గురించి నిరంజన్‌తో చెప్పి తార తలుపు మూసుకుంటుంది. నిరంజన్ బోడిరెడ్డితో నేను రచయితనని కథలు చాలా రాసానని సాహిత్యం గురించి ప్రస్తావిస్తాడు. అప్పుడు బోడిరెడ్డి నేనడిగింది శశిరేఖ గురించి ఆమె అడ్రసు వుంటే ఇవ్వండి. నా రెండు నెలల బాడుగు తీసుకుంటాను అని అంటాడు.

అప్పుడు నిరంజన్, శశిరేఖ ప్లాట్ ఓనర్ నువ్వేనా అని అంటాడు. శశిరేఖ నా కొలిగ్ అని చెప్తాడు నిరంజన్. అప్పుడు బోడిరెడ్డికి పోయిన ప్రాణాలు తిరిగొచ్చినట్లవుతుంది. ఆమె అడ్రస్సు అడుగుతాడు బోడిరెడ్డి. తెలీదంటాడు నిరంజన్. ఈ విధంగా ఇద్దరూ మాట్లాడుకుంటా వుంటారు. అంతలోనే నిరంజన్ మిత్రుడు భాస్కర్ అక్కడికి వస్తాడు. భాస్కర్ పత్రిక విలేఖర్. భాస్కర్‌ని బోడిరెడ్డికి

పరిచయం చేస్తాడు నిరంజన్. అప్పుడు బోడిరెడ్డి తన ఫ్లాట్‌లో వున్న శశిరేఖ గురించి భాస్కర్‌ని అడుగుతాడు. అప్పుడు భాస్కర్ శశిరేఖ అంటే తార స్నేహితురాలే కదా! అని నిరంజన్‌ని అడుగుతాడు. అప్పుడు నిరంజన్ అవును మా ఇద్దరికీ కొలిగ్ అని చెప్తాడు. నిరంజన్, భాస్కర్ ఇద్దరూ కలిసి నిరంజన్ రాసే కథలు గురించి సాహిత్యం గురించి మాట్లాడుకుంటావుంటారు.

బోడిరెడ్డి భాస్కర్‌తో సార్ నా గోడు పట్టించుకోండి సార్, ఆ శశిరేఖ అడ్రస్ ఇవ్వండి సార్ నా రెండు నెలల రెంట్ తీసుకుంటాను అని ప్రాదేయపడ్తాడు. అప్పుడు భాస్కర్ తారను పిలిపించు శశిరేఖ ఎక్కడుందో కనుక్కో వచ్చని బోడిరెడ్డితో చెప్తాడు. అప్పుడు బోడిరెడ్డి నేను పిలవను అలా పిలిస్తే నాపై న్యూసెన్స్ కేస్ పెడ్తానందని చెప్తాడు.

భాస్కర్ తారను పిలిపించి శశిరేఖ గురించి అడుగుతాడు. ఆమె గురించి తెలుసుకోవలసిన అవసరం నాకు లేదంటుంది. ఎక్కువగా మాట్లాడితే మా నాన్న లాయర్ కేస్ పెడ్తానని బెదిరిస్తుంది. భాస్కర్ తారతో! శశిరేఖ నాకు నిన్ననే కనబడి ఒక లెటర్ కూడా యిచ్చింది. దాన్ని నీకివ్వమని చెప్పిందని చెప్తాడు. ఆ మాట వింటానే బోడిరెడ్డికి సంతోషం కల్గుతుంది. సార్ సార్ ఆ శశిరేఖ అడ్రస్ ఇవ్వండి సార్ అని అడుగుతాడు భాస్కర్‌ని. భాస్కర్ ఆమె నిర్జీవంగా కనబడింది నాకు చెన్నైలోని ఒక హెూటల్‌లో అక్కడే ఒక లెటర్ దొరికింది అని చెప్తాడు భాస్కర్. ఆ మాట వింటానే బోడిరెడ్డికి పై ప్రాణాలు పైనే పోతాయి, సార్ ఇక నా రెండు నెలల బాడుగ హుష్‌కాకి అంతేనా అని ఏడుస్తాడు. ఈ మాట అంటానే తార,

శశిరేఖకు నాకు లెటర్స్ రాసుకొనే అంత ఫ్రెండ్‌షిప్ లేదంటుంది. ఈ విధంగా వీళ్ళు మాట్లాడుకుంటూ వుంటే క్రింద లిఫ్ట్ చప్పుడులో పైకి ఎవడో వస్తుంటాడు. వాళ్ళు వస్తూనే ఇరవై రెండో ఫ్లాట్ దగ్గరికి వస్తాడు ఒక యువకుడు. ఆయన ట్రిపిల్ యే రీజనల్ సెక్రటరీ, ట్రిపుల్ యే అంటే అగైనిష్ట్ అట్రాసిటీస్ అసోషియేషన్ దాని రీజనల్ సెక్రటరీ అని ఆ యువకుడు వాళ్ళతో తనకు తానే పరిచయం చేసుకుంటాడు.

యువకుడు వాళ్ళతో ఇరవై రెండో ఫ్లాట్‌లో వున్న శశిరేఖ అనే ఆమె చెన్నైలో చనిపోయిందంట కదా! ఈ మధ్య పేపర్లో అవే వార్తలు. మా అసోషియేషన్ ద్వారా ధర్నాలు, ఉద్యమాలు చేద్దామని ఆమె చావుకు కారణాలు తెలుసుకొని దోషులను శిక్షించాలని పోరాటం సాగించాలని నిర్ణయించుకుంటారు. అందుకని నిజానిజాలు తెలుసుకొనే దానికొచ్చాను అని వాళ్ళతో చెప్తాడు.

సెక్రటరీతో తార, భాస్కర్, బోడిరెడ్డి నిరంజన్ అందరూ కలిసి మాట్లాడుకుంటూ వుంటే క్రింది నుంచి లిఫ్ట్‌లో ఒక ఆగంతకురాలు కాస్త ప్యాషన్‌గా గుర్తు పట్టలేని విధంగా ఇరవై రెండో ఫ్లాట్ దగ్గరకొస్తుంది. ఈమెను చూసి ఎవ్వరు మీరు ఎవరు కావాలి అని అడుగుతాడు బోడిరెడ్డి. అప్పుడు ఆమె నేను ఈ ఇరవై రెండో ఫ్లాట్‌లో వుండే ఆవిడనని చెప్తాది. అంటే మీరు శశిరేఖయేనా, అని అడుగుతాడు భాస్కర్, బోడిరెడ్డి కెవ్వుమని కేక వేసి చనిపోయినామె దెయ్యం అయి వచ్చిందని భయపడతాడు. నిరంజన్, అప్పుడు శశిరేఖకు, ఇప్పుడు శశిరేఖకు చాలా తేడా ఉన్నది గుర్తుపట్టలేని విధంగా వున్నారు మీరు అని అడుగుతాడు.

తార కల్పించుకొని ఎక్కడికి వెళ్ళావు. కనీసం లీవు కూడా లేకుండా పోయావు అని అడుగుతుంది. అప్పుడు శశిరేఖ మా మాజీ భర్త, విడాకులు తీసుకున్నాడు కదా! మళ్లీ ఆయనతోనే గోవాకి హనీమూన్ వెళ్ళాను. మేమిద్దరం కలుసుకున్నాం. విడాకులిచ్చినా కానీ కలుసుకున్నాం అని చెప్తాది. కలుసుకున్నాక ఈ విధంగా నన్ను ఆయన తయారు చేసేశారు. పొట్టి జుట్టు పొట్టి దుస్తులు, ఇలా నా అవతారమే మార్చేశాడు. ఇప్పుడు సాఫీగా సంసారం సాగుతావుందని చెప్తుంది.

శశిరేఖ అనగానే బోడిరెడ్డి తల్లీ ఏమైపోయావమ్మా నా రెండు నెలల రెంట్ పోయిందనుకున్నాను తల్లీ యట్లో వచ్చావు రెంట్ ఇవ్వు తల్లీ అని అడుగుతాడు. శశిరేఖ తలుపులు తెరవమంటుంది. అప్పుడు బోడిరెడ్డి ఈ ప్లాట్‌లో ఇల్లు కొనుక్కున్న పాపానికి నన్నే తాళం పగలగొట్టమంటారా! వుండండి వాచ్‌మెన్ గాడు ఎక్కడుండాడో పట్టుకొచ్చి తలుపులు తెరిపిస్తానని వాచ్‌మెన్ కోసం వెళ్ళిపోతాడు యింట్లరెడ్డి బోడిరెడ్డి.

ట్రిపుల్ యే కార్యదర్శి ఇక ఉద్యమాలు ఏం చేసేది ఆశలన్నీ ఆవిరైనాయని అతనూ అక్కడ నుండి వెళ్ళిపోతాడు.

శశిరేఖ ఓనర్ కోసం ఎదురుచూస్తావుంటుంది తలుపు తెరవడం కోసం.

**4.1.5. పెళ్ళిళ్ల జరిగే చోటు:**

ఒక గుడి ప్రక్కన కళ్యాణ మండపాలు, పండుగనెల పోతానే ఆ కళ్యాణ మండపాలలో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. ధనిక బీద, పట్టింపుల్లేకుండా తన స్థోమతను

బట్టి ఆ కళ్యాణ మండపాల్లో పెళ్ళిళ్లు చేసుకుంటారు. ఆ కళ్యాణ మండపాలకు మేనేజరు వెంకట రమణ. అటెండరు బ్రహ్మయ్య.

పెళ్ళి పనుల్లో హడావిడిగా వున్న బ్రహ్మయ్యను వెంకట రమణ కేకేసి పిలుస్తాడు. అటెండరు బ్రహ్మయ్య పరిగెత్తుకుంటూ గెసపోస్తూ వచ్చి నిలబడతాడు. ఏమీ చెప్పండి సార్ తొందరగా పోవాలని అంటాడు బ్రహ్మయ్య. నేను చెప్పినట్టు నువ్వు వినాలి. కానీ నువ్వు చెప్పినట్టు కాదు అని చెప్పి, ముందు కూర్చో అంటూ కుర్చీ చూపిస్తాడు. ఏదో పిచ్చి మాటలు మాట్లాడుకుంటూ బ్రహ్మయ్య మేనేజరుతో అన్నా! మన కళ్యాణ మండపాలు చాలా చిన్నవిగా వున్నాయి, వెలుతురు లేదు, గాలి సరిగా రాదు. కళ్యాణ మండపాల ప్రక్కన మురుగు కాలువలు, కనీసం కరెంటు సౌకర్యం కూడా సరిగా లేదు అని చెప్తాడు. అప్పుడు వెంకటరమణ బ్రహ్మయ్యతో

ఓరే! నీకేం తెలుసురా పెండ్లి మండపాల సంగతి, లాభాల కంటే నష్టాలే ఎక్కువ, మోస్తే తెలుస్తుంది కావిడి బరువు అని వాపోతాడు. ఈ విధంగా చెప్పుకుంటావుంటే ఉన్నట్టుండి పెళ్ళి మండపంలో కరెంటు పోతుంది. ఆ చీకట్లో అరుపులు, చిన్న పిల్లల ఏడ్పులు గందరగోళంగా వుంటుంది. ఎక్కడ ఏం జరుగుతుందో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలీనట్టుగా వుంటుంది. సరిగ్గా అప్పుడే ఆఫీసు ముందు అరుపులు వినిపిస్తాయి. ఎవరక్కడ? అని మేనేజరు అరుస్తాడు. అవతల నుంచి నాకు మేనేజరు కావాలండి అంటాడు ఒక యువకుడు. ఆ యువకుడిని తేరిపార చూసి కొత్తపెళ్ళికొడుకే అని నిర్ణయించుకుంటాడు. మేనేజరు

వెంకటరమణ. నేనే మేనేజర్ని ఏం కావాలో చెప్పమంటాడు. అప్పుడా యువకుడు నీపైన పోలీస్‌లకు పిర్యాదు చేస్తానని చెప్తాడు. నేనేం చేశానని అంటాడు మేనేజరు. తన వెనుకనున్న అమ్మాయిని పిలుస్తాడు. ఆమె పేరు స్వర్ణ. పసుపు గుడ్డలు కుంకుమలతో పెళ్ళి కూతురులా వస్తుంది. మేనేజరు వీళ్ళను కొత్తగా పెళ్ళి చేసుకొన్న భార్యభర్తలనుకుంటాడు. కానీ ఆ పెళ్ళి కొడుకు ఆ అమ్మాయిని పెండ్లి చేసుకున్నానని, అయితే ఆమె ఎవరో తెలియదంటాడు. తెలియకుండా ఎలా చేసుకున్నావని మేనేజరు అంటాడు.

జరిగిన విషయాలు చెప్పడం ప్రారంభిస్తాడు. పెండ్లి కొడుకు అయిన బంగార్రాజు తెల్లవారుజామున 4 గంటలకు తమ పెళ్ళి జరిగిందని, అయితే ఆ సమయంలో కరెంటు పోవడం వల్ల పెళ్లి కూతురు తారుమారై తన పక్కన ఎవరో తెలియని ఈ అమ్మాయి ఉందంటాడు. ఈ తప్పిదానికి కారణం మీరేనని మేనేజరును నిలదీస్తాడు.

తాను ధనలక్ష్మి అనే అమ్మాయిని ప్రేమించి ఇంట్లో వాళ్ళు ఒప్పుకోక పోవడంతో ఈ విధంగా పెళ్లి చేసుకోవాలనుకున్నామని అయితే చివరికి ఇలా జరిగిందని చెప్తాడు. ధనలక్ష్మి ఊరు తూర్పు గోదావరి జిల్లా రావూరు. బాగా సంపన్నమైన కుటుంబం ఒకానొక కూతురు, ఎవరితో మాట్లాడేదికాదు. ఒద్దికగా ఉండేది. అలాంటి అమ్మాయిని వాళ్ళింటి ముందే హెూటల్ పెట్టుకున్న బంగార్రాజు ఆమెను ప్రేమలో పడేస్తాడు. ఈ విషయం ఆమె నాన్నకు కూడా తెలుస్తుంది. దీంతో వాళ్ళు ఎలాగైనా దొంగ పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు.

స్వర్ణ విషయానికొస్తే ఈమె కర్నూలు జిల్లా మహానంది ఈమె ఊరు భూపాల్ రంగంపేటకు చెందినవాడు. అయితే మహానందిలో ఉద్యోగం చేస్తుంటాడు. వాళ్ళిద్దరు కూడా ప్రేమించుకుంటారు. స్వర్ణది కూడా సంపన్న కుటుంబమే. అయితే వాళ్ళింట్లో ఒప్పుకోరు. భూపాల్ తల్లిదండ్రులు మాత్రం ఒప్పుకుంటారు. అందుకే వారితోనే వచ్చి పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. భూపాల్ తల్లిదండ్రులు పెళ్ళికి పది నిమిషాలు ముందు మాత్రమే స్వర్ణను చూస్తారు.

ఇలాంటి పరిస్థితుల్లో పెళ్ళి తారుమారై బంగార్రాజు ధనలక్ష్మిలు తారుమారై బంగార్రాజు స్వర్ణాలు మిగులుతారు. పెళ్ళి జరిగిపోయింది కాబట్టి మీరిద్దరూ ఒకటిగా ఉండి పొమ్మని మేనేజరు సలహా ఇస్తాడు. వాళ్ళు నీ ఉచిత సలహాలు మాకేం అక్కరలేదు అంటారు. బంగార్రాజు తాను ప్రేమించిన ధనలక్ష్మి ఎక్కడున్నా కావాలని కోరుకుంటాడు. మళ్ళీ తాము ఒకటివ్వాలని బాధపడుతాడు ఒకటవతామని చెప్తాడు. అయితే బంగార్రాజు నిజానికి మాటలతోనూ, గిఫ్టులు యిచ్చి ఆమెను ప్రేమిస్తాడు. నిజానికి అతను ప్రేమించింది ధనలక్ష్మి ఆస్థినే కాని ఆమెను కాదు.

ఎంతో గారాబంగా చూసుకొన్న తల్లిదండ్రులను కాదని బయటకొచ్చిన స్వర్ణది కూడా దాదాపు ఇలాంటి ప్రేమే ఉంటుంది. మేనేజరు వెంకటరమణ మీరు ఇలా తల్లిదండ్రులను కాదని దొంగగా పెళ్ళి చేసుకోవడం చాలా తప్పు కదా! అని చెప్తాడు. ఒక వేళ మీరు ఈ విధంగా పెళ్ళి చేసుకున్నా రేపు ఎలా బ్రతుకుతారు, ఎక్కడకి వెళతారు అని కూడా అడుగుతాడు. తన తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి

తనకు ఏమి కావాలో అది ఇచ్చేవారని చెప్తుంది స్వర్ణ. పెళ్ళి చేసుకొని వెళ్ళితే ఖచ్చితంగా తమను ఆహ్వానిస్తారని చెప్తుంది.

బంగార్రాజు, స్వర్ణలు భార్య భర్తలుగా కలిసి ఉండటానికి అనేక ప్రయత్నాలు చేస్తాడు మేనేజరు వెంకటరమణ. వాళ్ళిద్దరినీ ఏకాంతంగా వదిలి మాట్లాడుకోమని చెప్పి బయటకు వెళ్తాడు. అయితే వాళ్ళు బంగార్రాజు ధనలక్ష్మి గురించి, స్వర్ణ భూపాల్ గురించి ఎక్కువగా ప్రస్తావిస్తూ మాట్లాడుకుంటారు. ఇంతలో చాటు నుంచి వింటున్న మేనేజరు వస్తాడు. మళ్ళీ బంగార్రాజు ఇదంతా నీవల్లే జరిగిందంటాడు.

ఇంతలో బయట నుంచి ఓ ఆగంతకుడి పిలుపు వినిపిస్తుంది సార్ సార్ అని, మేనేజరు ఎవరు నువ్వు అని అడగ్గా ఆ ఆగంతకుడు తన పేరు దొరస్వామి అని చెప్తాడు. మీతో ఒక విషయం మాట్లాడాలి సార్ అంటాడు. పెళ్ళి బట్టల్లో ఉన్న వారిని చూసి జంట బాగా చూడముచ్చటగా ఉందని కితాబిస్తాడు. అయితే వాళ్ళున్నారని విషయం చెప్పడానికి సందేహిస్తాడు. వాళ్ళూ మా వాళ్ళే ఇక్కడే వుంటారు. విషయం చెప్పమంటాడు మేనేజరు. అయితే దొరస్వామి ఆ విషయం చెప్పి అసలు విషయానికి రాకుండా మేనేజరు తల తినేస్తాడు. దాంతో మేనేజరు బ్రహ్మయ్యను పిలిచి ఈ ముసలాయన్ని బయటకు పంపించమని చెప్తాడు.

అంతపని చెయ్యొద్దని అసలు విషయానికి వస్తాడు దొరస్వామి. తన కొడుక్కి పొద్దున్నే పెళ్ళి జరిగిందని అయితే చిన్న తప్పు జరిగిందని చెప్తాడు. మేనేజరు

మావాళ్ళు చేశారా అంటాడు. దొరస్వామి మాత్రం కాదుసార్ మా వాళ్ళే చేశారు. పెద్దదికాదు చిన్న తప్పె అని చెప్తాడు. అదేంటంటే మీరు రాసుకొనే పెళ్ళిళ్ల రిజిష్టర్‌లో పేరు తప్పు వచ్చింది. మా కొడుకు, పేర్లు రాయించేటప్పుడు పెళ్ళి కూతురు పేరు తప్పు చెప్పాడంట అది మాట్లాడాలని అంటాడు. ధనలక్ష్మికి బదులు స్వర్ణ అని పేరు రాశాడంట దాన్ని ధనలక్ష్మి అని సరిచేయమంటాడు.

ఈ విషయాన్ని విని అందరూ నిర్ఘాంతపోతారు. అసలు విషయం చెప్పమని మేనేజరు దొరస్వామిని బెదిరిస్తాడు. వేరే గత్యంతరం లేక అసలు విషయం చెప్తాడు దొరస్వామి.

తన కొడుకు భూపాల్ అని ఒక అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవడానికి ఇక్కడికి తీసుకొచ్చాడని, అయితే ఆ అమ్మాయి మగరాయుడని తమకు ఆమె ఇష్టం లేదని కానీ దేవుడు పెళ్ళితైరుమారు చేసి ధనలక్ష్మి అనే అమ్మాయిని కోడలు అయ్యో విధంగా నిర్ణయించాడని చెప్తాడు.

మేనేజరు ధనలక్ష్మి భూపాల్ ఈ పెళ్ళికి ఒప్పుకున్నారా అని అడుగుతాడు. అప్పుడు దొరస్వామి వాళ్ళ ముందు ఒప్పుకోలేదు. చివరకు వాళ్ళను తన భార్య ఒప్పించిందని ఇప్పుడు బాగా కలిసిపోయారని చెప్తాడు. ఎలాగైనా పేరు మార్పించండని మరోసారి కోరుతాడు దొరస్వామి. భూపాల్ ఇలా చేసినందుకు స్వర్ణ, ధనలక్ష్మి ఇలా చేసినందుకు బంగార్రాజు నిర్ఘాంతపోతారు.

మేనేజరు పేరు సరిదిద్దమంటారా అని బంగార్రాజు, స్వర్ణలను అడుగుతాడు. మార్చమంటారు. దొరస్వామి వెళ్ళిపోతాడు. బంగార్రాజు, స్వర్ణ కూడా ఒకటి అవ్వడానికి ఒప్పుకుంటారు. తమ పేర్లు కూడా మార్పించుకుంటారు. ఇద్దరూ వెంకటరమణ మేనేజరు ఆశీర్వాదాలు తీసుకొని అక్కడ నుంచి వెళ్ళిపోతారు.

**4.2. మధురాంతకం నరేంద్ర నాటికలు – పాత్ర చిత్రణ:**

సాహిత్యంలో రచయితను పది కాలాలపాటు నిలిపేది అతను సృష్టించిన పాత్రలు. ఇతివృత్తం నాటకానికి శరీరమైతే శిల్పం దానికి రూపురేఖలు దిద్దుతుంది. పాత్రలు ప్రాణం పోస్తాయి. నాటిక మరుగున పడవచ్చునేమోగానీ పాత్రలు మాత్రం సజీవాలై శాశ్వతాలై పాఠకుని హృదయం పై చెరగని ముద్ర వేసుకుంటాయి. అంతేకాదు రచయిత ప్రతిభకు, నిశిత పరిశీలనా దృష్టికీ సమాజ లోకజ్ఞతకు గీటురాళ్ళు అవుతాయి.

"ఒక రచనలో స్వాభావిక లక్షణాల్ని మాటల్లోగానీ, చేతల్లోగానీ వ్యక్తం చేసే వ్యక్తిని పాత్ర" అంటారు"[1].

మధురాంతకం నరేంద్ర రచించిన నాటికల్లోని పాత్రల్ని రెండు రకాలుగా వర్గీకరించాను

1. పురుష పాత్రలు 2. స్త్రీ పాత్రలు.

#### 4.2.1. పురుష పాత్రలు:

జగత్తులో స్త్రీ పురుషులిరువురికి సమానత్వం ఉంది. స్త్రీ కుటుంబ జీవనంలో వంటింటికుందేలే. పురుషులకు సమాజంతో సంబంధ బాంధవ్యాలు ఎక్కువ. సాధారణంగా కుటుంబాల్లో ధన సంపాదన కుటుంబ పోషణ ఎక్కువగా పురుషుల మీదనే ఆధారపడి ఉంటాయి. కుటుంబానికి యజమానిగా వ్యవహరించడం సహజంగా పురుషుని లక్షణం. సమాజంలో మగవాళ్ళు వివిధ రకాల మనస్తత్వాలు కలిగిన వాళ్ళుంటారు. సమాజాన్ని బాగా అవగాహన చేసుకొని ప్రజల జీవన విధానాలను చక్కగా పరిశీలించి నరేంద్ర తన నాటికల్లో మంచివాళ్ళు, చెడ్డ వాళ్ళు, మోసపోయిన వాళ్ళు, మోసం చేసిన వాళ్ళు, ఆదర్శవంతులు పోటీతత్వం కలిగిన వాళ్ళు సాంప్రదాయమైన వాళ్ళు ఇలా రకరకాల పురుష పాత్రల్ని చిత్రించిన విధానాన్ని పరిశీలిద్దాం. పురుష పాత్రలు ఐదు రకాలు అవి.

##### 4.2.1.1. పేరులేని పాత్రలు:

ఒక ఊరిలో అతను ఇతను అనే ఇద్దరు వ్యక్తులు ఉంటారు. వాళ్ళు పక్క పక్క ఇండ్లలో నివసిస్తుంటారు. వీళ్ళిద్దరికి చిన్నప్పటి నుంచి ఆడుకోవడంలోను, చదవడంలోనూ, పాఠశాలలో చేరడంలోనూ హాస్టల్లో ప్రవేశం పొందడంలోనూ పోటీతత్వం ఉండేది. ఈ పోటీ అనేది ఒకరినొకరు చంపుకోవడం దాకా వస్తుంది. ఇతను అతను అనే పేరులేని పాత్రల ద్వారా మనుషుల మధ్య ఉన్న ఈర్ష్య, ద్వేషాలు తెలుస్తాయి. మంచి మార్కులు సంపాదించి అతను అనే పాత్ర మంచి ఆఫీసరు అవుతాడు. మార్కులు తక్కువగా ఉన్న ఇతను అనే పాత్ర అసిస్టెంట్

అవుతాడు. ఈ పాత్రల ద్వారా ఈ ప్రపంచం పోటీ ప్రపంచమైనదని పోటీ తత్వం వలన కొన్ని అనర్థాలు కొన్ని మంచివి జరుగుతాయని తెలుస్తుంది.

**4.2.1.2. మోసపోయిన పాత్ర:**

దయచేసి తలుపులు తెరవండి అనే నాటికలో యిండ్ల బోడిరెడ్డిది ప్రధాన పాత్ర. ఈయన వయస్సు 50 సంవత్సరాలు. వర్షాలు లేక కరువుకాటకాలు అధికమై పల్లెలో బతకలేక ఉన్న కాస్తో కూస్తో ఆస్థిని అమ్ముకొని పట్టణానికి వలస వెళ్ళతాడు. అక్కడ ఏదో సాధించాలనుకుంటాడు. ఏదేదో సంపాయించాలని ప్లాట్లను కొని ఇండ్లు కట్టి దానిని బాడుగకు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి కావాలనుకుంటాడు. ఈయన చీటీలు వేస్తూ ఇండ్లను బాడుగకు ఇచ్చి వచ్చే ఆదాయంతో బ్రతుకు సాగిస్తాడు. ఈయన దగ్గర శశిరేఖ అనే ఆమె చీటీ కట్టి మధ్యలో చీటీ ఎత్తుకొని ఎగ్గొట్టి ఇంటి బాడుగ కూడా ఇవ్వకుండా యిండ్లబోడిరెడ్డిని మోసం చేస్తుంది. యిండ్ల బోడిరెడ్డి మోసగించిన ఆమె పై కేసుపెట్టకుండా ఓపికతో ఆమెను గురించి విచారిస్తాడు. ఆకరికి ఆమె కొన్ని నెలల తర్వాత వస్తుంది. ఆయన ఆమె ఇంటి తలుపును తెరవడం కోసం తాళం పగులగొట్టడానికి కూడా సిద్ధపడ్డాడు. పట్టణానికి వెళ్ళి ఎన్ని ఇబ్బందులు పడ్డాడో, పట్టణం మనుషులచే మోసపోయి ఆ డబ్బును వసూలు చేసుకోవడానికి ఆయన అనుభవించిన బాధలు బోడిరెడ్డి పాత్ర చిత్రణ వల్ల తెలుస్తున్నది. రచయిత పట్టణ వాసి కాబట్టి ఈ పాత్ర ద్వారా రచయితకు ఉన్న పాత్ర చిత్రణా దృష్టి కోణం తేటతెల్లమవుతున్నది.

#### 4.2.1.3. ఆదర్శ పాత్రలు:

గమ్యం-గమనం నాటకంలో హుస్సేనమ్మకు రెండవ భర్త దస్తగిరి. ఇతను చాలా ఆదర్శ భావాలు గల వ్యక్తి. హుస్సేనమ్మకు మొదటి భర్త చనిపోతాడు. భర్త చనిపోతే ఆడది విధవ అవుతుంది. అలాంటి స్త్రీని ఎవరూ పెళ్ళి చేసుకోరు. హుస్సేనమ్మను రెండవ పెళ్ళి చేసుకొని దస్తగిరి ఆదర్శ పాత్రగా సమాజానికి దర్శనమిచ్చాడు. మొదటి మొగుడు యాక్సిడెంట్‌లో చనిపోతాడు. చనిపోయిన వ్యక్తి తాలూకు ఇన్సురెన్స్ డబ్బులు వస్తుందంటే హుస్సేనమ్మ తనకు రెండవ పెళ్ళి కాలేదని, తాళి తీసేసి కోర్టుకు వెళతానని చెప్పినప్పటికీ దస్తగిరి సానుకూలంగా స్పందిస్తాడు. దీనివల్ల ఈ పాత్రకు ఉన్న గొప్పతనం తెలుస్తున్నది.

#### 4.2.1.4. వ్యవసాయదారుల పాత్ర:

ఒక ఊర్లో వెంకట సిద్దయ్య అనే మోతుబరి రైతు ఉంటాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు. రెండవ కొడుకే రెడ్డెప్ప. రెడ్డెప్ప ఎమ్.ఎ., బిఇ.డి., చదువుకున్నాడు. ఏ ఉద్యోగమూ లభించలేదు. అయినా అతను నిరుత్సాహపడలేదు. నిరాశతో కృంగిపోలేదు. అన్న కువైట్‌కు వెళ్ళి సంపాదించిన, తమ్ముడు ఉద్యోగం చేసి సంపాయించిన రెడ్డెప్ప ఈర్ష్య పడలేదు. ఉన్నత చదువును చదువుకున్నా వ్యవసాయం ఎలా చెయ్యాలి అని సిగ్గుపడలేదు. వాళ్ళకు ఉన్న పది ఎకరాల భూమిలో ఐదు ఎకరాలు మామిడితోట కాగా మిగిలిన ఐదు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకును సాగిస్తాడు. మనకు ఏమీగాని ఎవరో ఉద్యోగం చేస్తే చూచి మనసొప్పని మనుషుల మధ్య కష్టపడి కాకుండా ఇష్టపడి

వ్యవసాయం చేసుకొని బ్రతుకుతాడు రెడ్డెప్ప. చదువుకున్న వ్యక్తులు ఉద్యోగం కోసమే ఎదురుచూసి ఉద్యోగం దొరకక జీవితాన్ని నాశనం చేసుకోకుండా వ్యవసాయం చేసుకొని కూడా బ్రతకవచ్చు అని రచయిత రెడ్డెప్ప పాత్ర ద్వారా తెలియజేశాడు.

### 4.2.1.5. పెళ్ళికొడుకు పాత్రలు:

**బంగార్రాజు:**

పెళ్ళిళ్లు జరిగేచోటు నాటికలో బంగార్రాజుది పెళ్ళికొడుకు పాత్ర. ఇతనిది తూర్పు గోదావరి. ఇతను ధనలక్ష్మి అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి ఇంటి ముందే హొటల్ పెట్టుకుని ఉంటాడు ఆ అమ్మాయి సంపన్న కుటుంబంలో పుట్టిన ఏకైక కుమార్తె. ఈమెను మాటలతోనూ గిఫ్టులు ఇవ్వడంతోనూ ప్రేమలో పడేస్తాడు బంగార్రాజు. ధనలక్ష్మి వాళ్ళ ఇంటిలో తమ పెళ్లికి ఒప్పుకోకపోవడంతో దొంగతనంగా పెళ్ళి చేసుకోవడానికి తిరుపతికి వస్తారు. కళ్యాణ మండపంలో వసతులు సరిగాలేక ముహూర్త సమయానికి కరెంటు ఆఫ్ కావడంతో ధనలక్ష్మికి బదులు స్వర్ణ బంగార్రాజు భార్యగా మిగిలిపోతుంది. తెల్లవారిన తర్వాత దేవుని దర్శనం అయినాక తన పక్కన స్వర్ణ ఉండటాన్ని చూచి మేనేజర్‌కు రిపోర్టు చేస్తాడు. మేనేజర్ వీరిద్దరినీ కలపడానికి ఎంత ప్రయత్నించినా, వారిని ఏకాంతంగా వదిలిపెట్టినా బంగార్రాజు ధనలక్ష్మి గురించే ఆలోచిస్తాడు. తాను ప్రేమించిన ధనలక్ష్మి యే తనకు భార్యగా కావాలంటాడు. ఎక్కడ ఉన్నా ఒదిలి పెట్టనని తనను ధనలక్ష్మిని ఒకటిగా కలపమని ఆ దేవుని కోరుకుంటాడు. ఆకరికి ధనలక్ష్మి

భూపాల్‌తో సర్దుకుని గుట్టుగా సవ్యంగా కాపురం చేస్తున్నదని తెలుసుకొని భారతీయ సంస్కృతికి కట్టుబడి తాను తాళికట్టిన స్వర్ణను భార్యగా అంగీకరించి కాపురం చేయడానికి ఒప్పుకుంటాడు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలన్న ఆశతో బంగార్రాజు పాత్రను చిత్రించినట్లు తెలుస్తున్నది.

**భూపాల్:**

పెళ్ళిళ్లు జరిగే చోటు అనే నాటికలో భూపాల్ ది పెళ్లికొడుకు పాత్ర ఇతనిది రంగంపేట. ఇతను కర్నూలు జిల్లాలోని మహానందిలో ఉద్యోగం చేస్తూ ఉంటాడు. ఆ జిల్లాలోనే మహానందిలో స్వర్ణ అనే సంపన్న వంతురాలిని ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి వాళ్ళ ఇంట్లో పెళ్లికి ఒప్పుకోరు. వీరిద్దరు కలిసి తిరుపతికి వస్తారు. అక్కడ కళ్యాణ మండపంలో పెళ్ళి చేసుకోవాలని వెళ్ళుతారు. భూపాల్ తన తల్లిదండ్రులను కూడా మండపానికి తీసుకొస్తాడు. ముహూర్త సమయానికి కరెంటు ఆప్ కావడంతో స్వర్ణకు బదులుగా ధనలక్ష్మి మెడలో తాళికడతాడుకాని తన పక్కన వేరే అమ్మాయి ఉన్నదని తెలిసి కూడా తాను ప్రేమించిన స్వర్ణయే తన భార్యగా మనసులో కోరుకొని సంతకాల రిజిష్టర్‌లో పెళ్లికూతురు పేరు స్వర్ణగా పేరు వ్రాయిస్తాడు. ఆకరికి తన తల్లిదండ్రులకు స్వర్ణ అంటే ఇష్టం లేదని తెలుసుకొని ధనలక్ష్మిని మనస్ఫూర్తిగా భార్యగా అంగీకరించి ఆమెతో సవ్యంగా కాపురం చేసుకుంటాడు. పూర్వం ప్రేమ పెళ్ళిళ్లకు సమాజంలో విలువలేదు. తల్లిదండ్రులు నచ్చి మెచ్చిన అమ్మాయినే కొడుకుకు పెళ్లి చేసుకొనే సంప్రదాయంలో ఉన్న మగవారి వ్యక్తిత్వం భూపాల్ పాత్ర ద్వారా తెలుస్తున్నది.

### 4.2.1.6. ఆగంతకుని పాత్ర:

పెళ్ళిళ్లు జరిగే చోటు అనే నాటికలో దొరస్వామిది ఆగంతకుని పాత్ర. ఇతను భూపాల్‌కు తండ్రి, ఎవరు ఏమిటని చెప్పకుండా కళ్యాణ మండపంలోనికి వచ్చి గట్టిగా కేకలు వేస్తాడు. ఇక్కడ మేనేజర్ ఎవరు అని అడగుతాడు. మేనేజర్ వెంకటరమణ వచ్చి ఏమిటని అడిగితే, సార్! ఒక చిన్న తప్పు జరిగిపోయింది అంటాడు. మా వాళ్ళు తప్పు చేశారా అంటాడు మేనేజర్. అప్పుడు నేను, తెల్లవారితో పెళ్లైన జంటలలో భూపాల్ తండ్రి దొరస్వామిని, మా వాడు సంతకాల రిజిష్టర్‌లో పెళ్లి కూతురు పేరు తప్పు చెప్పి వ్రాయించాడు. దాన్ని కొద్దిగా మార్చి రాయండి సార్ అంటాడు. ధనలక్ష్మికి బదులు స్వర్ణ అని తప్పుగా చెప్పేశాడు. జంటలు మారిపోయారు కదా అంటాడు మేనేజర్. ఔను మావాడు, వాళ్ళ అమ్మ మాట విని సర్దుకుని సవ్యంగా కాపురం చేస్తున్నాడు. భూపాల్, ధనలక్ష్మి చక్కటి జంట స్వర్ణ అంటే మాకు ఇష్టంలేదు. ఆ అమ్మాయి చూడడానికి మగరాయుడులాగా ఉ ంది. పెళ్లికి పది నిమిషాల ముందే మేము ఆ అమ్మాయిని చూశాం. మా వాని కోరిక కాదనలేక ఇక్కడికి వచ్చాం. దేవుడు ఎలాగో ధనలక్ష్మిని మా కోడలుగా చేశాడు. అని మనసులో ఉన్న మాటను నిర్మొహమాటంగా చెప్పిన ఆగంతకుని పాత్ర దొరస్వామిది. సంతకాల రిజిష్టర్‌లో పేరు కూడా స్వర్ణకు బదులు ధనలక్ష్మిగా మార్చుకొని సంతోషిస్తాడు.

### 4.2.2. స్త్రీ పాత్రలు:

మధురాంతకం నరేంద్రగారిది స్త్రీ పాత్ర చిత్రణలో చెరగని ముద్ర. ప్రతి స్త్రీ తాను అనుభవిస్తున్న కష్టాలను పాఠకుల హృదయంలో ముద్రవేసి వారి ఎదుట

స్త్రీల పాత్ర చిత్రణను సాక్షాత్కరింపచేస్తాడు. సమాజంలో స్త్రీ పురుషులిద్దరికి సమానత్వం ఉంది. స్త్రీ అబలకాదు సబల అని స్త్రీ పాత్రకు జీవం పోసి తన నాటికల్లో సాక్షాత్కరింపజేశాడు. నరేంద్ర నాటికల్లో స్త్రీ పాత్రలు మూడు రకాలుగా కన్పిస్తాయి.

### 4.2.2.1. మోసపూరిత పాత్ర:

**శశిరేఖ:**

దయచేసి తలుపులు తెరవండి అనే నాటికలో శశిరేఖ ఒక జర్నలిస్టు. ఈ యిండ్ల బోడిరెడ్డి అనే ఆయనకు సంబంధించిన ఇంట్లో బాడుగుకు ఉంటుంది. యిండ్ల బోడిరెడ్డి దగ్గర చీటీ కడుతుంది. ఆమె నివసిస్తున్న ఇంటి యజమాని కూడా యిండ్ల బోడిరెడ్డే ఆయనకు చెప్పకుండా, రెండు నెలల బాడుగ ఇవ్వకుండా, చీటీ మధ్యలోనే పాడి ఎత్తేసి డబ్బులు తీసుకొని ఎక్కడికో పారిపోతుంది. మరలా కొన్ని నెలల తర్వాత వచ్చి నేను శశిరేఖను అని చెప్తుంది. ఎక్కడికి వెళ్ళావని అందరూ అడిగితే తనను వదిలి వెళ్ళి పోయిన విడాకులు తీసుకున్న మొదటి మొదుడితో హనీమూన్‌కు వెళ్ళానని గర్వంగా చెపుతుంది. భార్య భర్తల మధ్య మనస్పర్ధలు అనేవి సహజమైనవి. విడాకులు తీసుకోవడం అనేది నీటి బుడగతో సమానమని, భార్యాభర్తల అనుబంధం పెనవేసుకొన్న పెన్నిదిలాంటిదని శశిరేఖ తెలియజేస్తున్నది. శశిరేఖలాంటి మోసపూరిత స్త్రీలు ఉంటారనే ధోరణినిని ఈ పాత్ర ద్వారా రచయిత తెలియజేశాడు.

### 4.2.2.2. సాంప్రదాయ పాత్రలు:

పెళ్ళిళ్ల జరిగే చోటు అనే నాటికలో స్వర్ణ, ధనలక్ష్మిలు పెళ్ళికూతురులు. స్వర్ణ సంపన్నురాలు. ఆమెది కర్నూలు జిల్లాలోని మహానంది. ఈమెను భూపాల్ అనే యువకుడైన ఉద్యోగస్తుడు ప్రేమిస్తాడు. స్వర్ణ వాళ్ళ తల్లిదండ్రులు తమ పెళ్లికి అంగీకరించరు. వీలిద్దరు దొంగతనంగా పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. ఒక రోజు తిరుపతి వస్తారు. కళ్యాణమండపంలో కరెంట్ ఆఫ్ కావడంతో జంటలు మారిపోయి ప్రేమించిన వాళ్ళతో కాకుండా వేరే వాళ్ళతో పెళ్ళి జరిగిపోతుంది. మేనేజర్ ఎంత సర్దిచెప్పినప్పటికీ, వాళ్ళు ప్రేమించిన వ్యక్తుల్ని గురించి మాత్రమే మాట్లాడుకుంటారు. చివరికి ధనలక్ష్మి భూపాల్‌తో సర్దుకుపోయిన విషయాన్ని తెలుసుకొని స్వర్ణ, బంగార్రాజు కూడా సర్దుకుని కాపురం చేస్తారు. తాళికి విలువనిస్తూ సంస్కృతీ సంప్రదాయాలను మరచిపోకూడదనే భావంతో వాళ్ళు కలిసిమెలసి జీవనం సాగిస్తారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే తలమానికం లాంటిదనే విషయాన్ని రచయిత సమాజానికి తెలియజేశాడు.

### 4.2.2.3. ధన వ్యామోహం గల పాత్ర:

గమ్యం గమనం నాటికలో హుస్సేనమ్మ నాయకురాలు. హుస్సేనమ్మకు మొదటి భర్త యాక్సిడెంట్‌లో చనిపోతాడు. తర్వాత రెండవపెళ్ళి చేసుకుంటుంది. లాయరు వచ్చి నీ మొదటి మొగుని ఇన్సురెన్స్ డబ్బులు నీకు వస్తుంది, నేను చెప్పినట్లు చెయ్యాలని అంటాడు. లాయరు చెప్పినదే తడువుగా హుస్సేనమ్మ ధన వ్యామోహంతో రెండవ భర్త అయిన దస్తిగిరిని ఒప్పించి తనకు పెళ్ళి కాలేదని

తాళిబొట్టును తీసివేసి కోర్టుకు వెళ్ళుతుంది. ఇన్సురెన్స్ డబ్బులు వస్తే పూర్తిగా తన చేతికే ఇవ్వాలని అందులో కొంత డబ్బులతో నల్లపూసలు సైను చేయించుకుంటాను. కొంత డబ్బును బ్యాంకు అకౌంట్‌లో దాచి పెట్టుకుంటానని చెపుతుంది. డబ్బులు ఉంటేనే సమాజంలో పరువు ప్రతిష్ఠ ఉంటుందని చెపుతుంది. ధనవ్యామోహంతో తాళిని కూడా హేళనగా తీసి వేసి పెళ్ళి కాలేదని కోర్టుకు వెళుతుంది. కాబట్టి హుస్సేనమ్మను ధన వ్యామోహం గల పాత్రగా రచయిత చిత్రించాడు.

"స్త్రీ మూల మిధం జగత్" అనేది ఉండేది. ఇప్పుడు అది కాస్త "దన మూల మిధం జగత్" అనే విధంగా ప్రతి వ్యక్తికీ ధన దాహం ఎక్కువైనదనే విషయం కూడా ఈ పాత్ర చిత్రణ ద్వారా తెలుస్తున్నది.

**4.3. మధురాంతకం నరేంద్ర నాటికలు - సామాజిక అంశాలు:**

మధురాంతకం నరేంద్ర రచించిన కథలు, నవలల్లోనే కాదు నాటికల్లో కూడా రచనా కాలం నాటి సామాజిక స్థితిగతులు తారసపడతాయి.

నరేంద్ర నాటికల్లో కన్పించే సామాజిక అంశాల్ని (1) జానపద జీవితం (2) మోసపూరిత జీవితం (3) వ్యవసాయ జీవితం (4) ఆదర్శ జీవితం అని నాలుగు రకాలుగా విభజించి పరిశీలించాను.

**4.3.1. జానపద జీవితం:**

పూర్వం పిల్లలకు తల్లిదండ్రులపై ప్రేమ గౌరవమర్యాదలు అమితంగా ఉండేవి. అదే విధంగా తల్లిదండ్రులకు తమ పిల్లలంటే ప్రాణం. తల్లిదండ్రులు

పిల్లలకు మంచి నడవడికను నేర్పి సంస్కారవంతంగా పెంచి పోషించేవారు. తల్లిదండ్రుల మాటను పిల్లలు జవదాటేవారు కారు. ఆ కోవలోనే శ్రీరాముడు రామాయణంలో తన తండ్రి ఐన దశరథుని మాటకు అడ్డు చెప్పకుండా అడవులకు వెళ్ళాడు. పిల్లలు పెళ్ళీడుకు వచ్చిన తర్వాత ఆ కాలంలో తల్లిదండ్రులే వారికి పిల్లను చూచి పెళ్ళిచేయడం జానపదుల ఆనవాయితి. అలా పెద్దలు చేసిన పెళ్ళిళ్లు చక్కగా ఉండేవి. ఆ జంటలు సుఖసంతోషాలతో జీవితం గడిపేవారు. చిన్న చిన్న ఒడిదుడుకులు సంసారంలో వచ్చినప్పుడు జానపదులైన పెద్దలతోనో తల్లిదండ్రులతోనో సమస్యలను చెప్పుకొని వాటిని పరిష్కరించుకొని సర్దుబాటుతో సంసారం గడిపేవారు. విడాకులు అనే మాట వారికి తెలియదు. ఇప్పుడు చీటికీ మాటికీ గొడవలు చేసుకొని గోటితో పోయే దానిని గొడ్డలిదాకా తెచ్చుకొని నూటికి 50% భార్యాభర్తలు విడిపోతున్నారు. దీనికి కారణం యువతీయువకులు తమ ఇష్టానుసారం ముందూ వెనుకా ఆలోచించకుండా ఇష్టం వచ్చిన వాళ్ళను పెళ్ళి చేసుకోవడమే ఈ విషయాన్ని రచయిత పెళ్ళిళ్లు జరిగే చోటు అనే నాటికలో పెళ్ళి కూతుర్లు పెళ్ళి కొడుకులు తారుమారు కావడం సృష్టించి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలైన జానపద జీవితంలో పెద్దలు చేసిన పెళ్ళిళ్లు చేసుకోవాలని భూపాల్ ధనలక్ష్మి జంటలకు తల్లిదండ్రులు సర్దిచెప్పి పెళ్ళి కూతురు మారిపోయినా తాళికట్టిన పిల్లనే తన భార్యగా భూపాల్, ఆమెయే తమ కోడలుగా భూపాల్ తండ్రి అయిన దొరస్వామి అంగీకరించారు. యవ్వనంలో ఉన్న యువతీయువకులు, తమ ఇష్టానుసారం ప్రవర్తించకూడదని రచయిత యిలా తెలియజేశాడు.

**4.3.2. మోసపూరిత జీవితం:**

దయచేసి తలుపులు తెరవండి అనే నాటికలో శశిరేఖది మోసపూరితమైన జీవితం. పూర్వం పల్లెలలో నివశించే వాళ్ళకు ఇతరులను మోసం చేయడం తెలియదు. పట్టణం మోజులో పడి తమ ఆస్తులను అమ్ముకొని వచ్చి చీటీలు వేసికొని, వడ్డీ వ్యాపారం చేసుకొని, ఇండ్లను కట్టి బాడుగకు ఇచ్చి, ఆ డబ్బుతో కుబేరుడు కావాలనుకుంటాడు యిండ్ల బోడిరెడ్డి.

అతని దగ్గర చీటీ వేసి మధ్యలో చీటి ఎత్తి డబ్బులు తీసుకొని చీటీ కట్టకుండా మోసం చేసి ఎక్కడికో పారిపోతుంది శశిరేఖ. ఇతరులను నమ్మించి మోసం చేసి డబ్బులు దోచుకొని తిరిగే మోసమైన ఆడవారు కూడా సమాజంలో ఉన్నారనే విషయం ఈ నాటిక ద్వారా తెలుస్తున్నది.

**4.3.3. వ్యవసాయదారుని జీవితం:**

మాయలేడి అనే నాటికలో వెంకటసిద్ధయ్య రెండవ కొడుకు రెడ్డెప్ప. ఇతను ఎమ్.ఏ. బిఇడి., చదువుకుంటాడు అయినా ఏ ఉద్యోగమూ దొరకదు. చదువుకున్న వ్యక్తులు ఉద్యోగమే చేసి బ్రతకాలనే సమాజంలో ఇతను చదువుతో పనిలేకుండా తనకు ఉన్న పొలంలో వ్యవసాయం చేసుకొని బ్రతుకును కొనసాగిస్తాడు. ఉద్యోగం లేదని నిరాశా జీవితం గడపకుండా సంతోషంగా తాను వ్యవసాయం చేస్తాడు. మనిషికి మనుగడను సాగించాలంటే ఏదో ఒక విధంగా సంపాదన

అవసరం. చదువుకున్నాగాని వ్యవసాయం కూడా చేసుకొని బ్రతకవచ్చునని సమాజానికి ఈ విషయాన్ని రచయిత సూచనా ప్రాయంగా తెలియజేశాడు.

### 4.3.4. ఆదర్శ జీవితం:

గమ్యం గమనం అనే నాటకంలో హుస్సేనమ్మకు రెండవ భర్త అయిన దస్తగిరిది ఆదర్శ జీవితం. ఆడది కన్యగానే ఉండాలి అప్పుడే మగవాడు ఆమెను పెళ్ళి చేసుకోవడానికి ముందుకొస్తాడు. అలాంటి సమాజంలో పెళ్ళి జరిగి భర్త యాక్సిడెంట్‌లో చనిపోయి, వితంతువైన హుస్సేనమ్మను దస్తగిరి ఆదర్శ వివాహం చేసుకొంటాడు. ఆమెను చక్కగా కంటికి రెప్పలాగా కాపాడుకుంటాడు. భర్తను పోగొట్టుకొని కన్నీరు మున్నీరుగా ఏడ్చుచూ కష్టాలపాలై, తోడూ నీడా లేకుండా జీవితాలను గడుపుతున్న స్త్రీలకు ఆసరాగా ఉండటానికి వారిని పెళ్ళి చేసుకొంటే తప్పులేదు. అలా పెళ్ళి చేసుకొన్న మగవారు సమాజానికి ఆదర్శవంతులౌతారు. గౌరవాన్ని సంపాయిస్తారు. వితంతు వివాహాల్ని ప్రోత్సహించిన వీరేశలింగం పంతులుగారిని కూడా సమాజానికి గుర్తు చేశాడని రచయితకు గల సామాజిక స్పృహ తెలుస్తున్నది.

### 4.4. మధురాంతకం నరేంద్ర నాటికలు – శైలీ శిల్పం:

ఇంత వరకు మధురాంతకం నరేంద్ర రచనల్లోని కథన శిల్పాన్ని, నవలా శిల్పాన్ని చూశాము. నాటికలు అనే ఈ అధ్యాయంలో నరేంద్ర రచించిన నాటికల్లోని

ప్రధానంగా కన్పించే (1) సంఘటన ఘటనా శిల్పం (2) సన్నివేశ కల్పనా శిల్పం (3) సంభాషణా శిల్పం (4) శీర్షికా శిల్పాల్ని పరిశీలిద్దాం.

**4.4.1.1. సంఘటన ఘటనా శిల్పం:**

నాటికలో ఆకర్షక కేంద్రాలుగా కనిపించేవి సంఘటనలు. వీటిని సహజంగా సమర్థవంతంగా భావయుక్తంగా నిర్వహించడాన్ని సంఘటన ఘటనా శిల్పం అని చెప్పవచ్చు.

ఉదాహరణకు 'పెళ్ళిళ్ళు జరిగే చోటు' అనే నాటికలో బంగార్రాజు-ధనలక్ష్మి, భూపాల్-స్వర్ణలు నిజమైన ప్రేమ జంటలు ఐతే ముహూర్త సమయానికి కరెంట్ ఆఫ్ కావడం సందర్భంగా జంటలు తారుమారు అవుతాయి. ఆ సమయంలో ఒక ఆగంతకుడు ఉన్నట్లుండి ప్రవేశించి గట్టిగా కేకలు వేసి తప్పు జరిగిపోయింది. మేనేజర్ ఎవరు అని అడగడంతో జరిగిన విషయం అందరికీ తెలిసిపోతుంది. సాంప్రదాయాన్ని అనుసరించి తారుమారైన జంటల్ని పెద్దలు సర్దిచెప్పి వాళ్ళనే నిజమైన జంటలుగా భావించి జీవించమని చెప్పడం జరుగుతుంది.

**4.4.2.1. సన్నివేశ కల్పనా శిల్పం:**

"కథలో జరిగే వాటికి అనుగుణమైన పరిసరాల్ని నేపథ్యాల్ని వాతావరణ స్థితిగతుల్ని అత్యంత సహజంగా ప్రతీకాత్మకంగా చిత్రించడాన్ని సన్నివేశ కల్పనా శిల్పం"[1] అంటారు. పెళ్ళిళ్ళు జరిగే చోటు అనే నాటికలో భారతీయ సంస్కృతీ

---

1. ముని పల్లె రాజు కథలు ఒక పరిశీలన. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం - వి.వి. భాస్కర పుల్లయ్య, పుట:357

సాంప్రదాయాల్ని సలక్షణంగా సమాజంలో నిలిచి ఉండే విధంగా చెప్పడానికి పెళ్ళి జంటల్ని తారుమారు చేయడానికి తాళికట్టే సమయానికి కరెంటు పోయేటట్లు చేయడమే సన్నివేశ కల్పనా శిల్పానికి ఉదాహరణ.

### 4.4.3.1. సంభాషణా శిల్పం:

పాత్రల మనస్సుల్లోని భావాల్ని సంభాషణా రూపంలో మనోహరంగా భాషింప చేయడాన్ని సంభాషణా శిల్పం అంటారు. ఈ శిల్పాన్ని మధురాంతకం నరేంద్ర తన నాటికల్లో అక్కడక్కడ చాలా చక్కగా నిర్వహించాడు. 'దయచేసి తలుపులు తెరవండి' అనే నాటికలో యిండ్ల బోడిరెడ్డి శశిరేఖ మధ్య జరిగిన సంభాషణా తీరుని సంభాషణా శిల్పానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. యిండ్ల బోడిరెడ్డి శశిరేఖ నివసించే ఇంటికి యజమాని. ఈయన దగ్గర ఒక చీటిని వేస్తుంది. మధ్యలోనే చీటీ ఎత్తుకొని బాడుగ డబ్బు కూడా ఇవ్వకుండా కన్పించకుండా వెళ్ళిపోతుంది. కొంతకాలం తర్వాత తిరిగి ఆ ఊరికే మారురూపంలో వచ్చి నేనే శశిరేఖను అని బోడిరెడ్డితో మాట్లాడుతుంది. అప్పుడు ఆమె తన నిజరూపాన్ని తెలియజేయడానికి వాళ్ళిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఇది. బోడిరెడ్డి అమ్మా నీ పేరు ఏమి అంటాడు. అప్పుడు శశిరేఖ నేను శశిరేఖను ముందు నా భర్తకు విడాకులు ఇచ్చినప్పటికీ తర్వాత అతని గురించి తెలిసి గోవాకు హనీమూన్ వెళ్లాను. అక్కడ వాతావరణానికి అనుకూలంగా పొట్టి జీన్స్, పొట్టి దుస్తులు వేసుకున్నాను. అంతేగాని నేను శశిరేఖను అని తన పూర్వపు రూపాన్ని తెలియజేసి తెలుపుతోంది

### 4.4.4. శీర్షికా శిల్పం:

అందమైన స్త్రీకి నొసట చక్కటి తిలకంబొట్టులాగా చక్కని నాటికకు చక్కదనం చేకూర్చేదే ఆ నాటికకు పెట్టే పేరు. పేరును బట్టి పాఠకుల్ని ఆకర్షించి చదివించే

సంధర్భాలు ఉన్నాయి. నాటికలోని కథకు దగ్గర సంబంధం కుదిరేటట్లు నాటికకు పేరు పెట్టే నిపుణతే శీర్షికా శిల్పం. ఈ శీర్షికా శిల్పానికి ఉదాహరణగా మధురాంతకం నరేంద్ర రాసిన 'నిరంతరద్వయం' నాటికను చెప్పుకోవచ్చు.

'నిరంతర ద్వయం' అనే నాటికలో ఇతను – అతను అనే పేరులేని పాత్రలే ఈ నాటికలో ప్రధాన పాత్రలు. వీరిద్దరి మధ్య కథా ప్రారంభం నుంచి కథాంతం వరకు జరిగే పోటీ తత్వాన్ని రచయిత చక్కగా పోషించిన తీరునే శీర్షికా శిల్పంగా చెప్పుకోవచ్చు.

# ఐదో అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర కవిత్వం

## 5. మధురాంతకం నరేంద్ర కవిత్వం

ఏ కవి అయినా సమాజం నుంచే పుట్టుకొస్తాడు. సామాజిక పరిస్థితులే వాళ్ళ కవితలకు వస్తువు అవుతుంది. వాళ్ళు ఏ రకమైన కవిత్వాన్నైనా ఎన్నుకోవచ్చు. అందుకు వాళ్ళకి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కవులంటే కేవలం ఛందో బద్ధంగా రాసే వాళ్ళే కాదు. గద్యం, గేయం, ఛందోరహిత కవిత ఇంకా ఏ రూపంలో రాసినా వాళ్ళందరూ కవులే. జానపదులే ఆదికవులు. జీవితాన్ని వాళ్ళ కవిత్వంగా అల్లారు. పరిస్థితులకనుగుణంగా అప్పటికప్పుడే ఆశువుగా పాటలు పాడారు. ఆ పాటలన్నీ ముఖత: ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందాయి. భాషకు లిపి ఏర్పరచబడ్డాక కొన్ని నియమాలు పెట్టుకొని కవులు కవిత్వం రాయడం ప్రారంభించారు. దాన్నే ఛందోబద్ధమైన శిష్ట సాహిత్యం అన్నారు.

క్రౌంచ పక్షుల్లో ఒక పక్షిని వేటగాడు బాణంతో కొట్టినపుడు ఆ దెబ్బకు మగపక్షి విలవిలలాడుతూ కింద పడుతుంది. తన ప్రియుని మరణాన్ని భరించలేని ఆడపక్షి గోడు గోడున విలపించింది. ఆ దృశ్యాన్ని చూసిన వాల్మీకి మహర్షి హృదయం ద్రవించిపోయి తన నోటి వెంట అప్రయత్నంగానే శ్లోకం వెలువడింది అదే కింది శ్లోకం:

"మా నిషాద। ప్రతిష్ఠామ్త్వ। మగమ శ్శాశ్వతీ: స్సమా: ।

యత్క్రౌంచ మిధునాదేక । మవధీ: కామమోహితమ్"1

ఓరి బోయవాడా! కామ పరవశమైన క్రౌంచ మిథునంలోని ఒక పక్షిని నిష్కారణంగా చంపావు కదరా! ఇంత ఘోరానికి ఒడిగట్టిన నువ్వు కూడా యిక

---

1. శ్రీమద్రామాయణం – బాలకాండ – రెండవ సర్గ – 15వ శ్లోకం

ఎక్కువ కాలం జీవించవు – అంటూ వాల్మీకి మహర్షి శపిస్తాడు. మహర్షి శోకం శ్లోక రూపంలో వెలువడింది. అటు తరువాత విస్తృతంగా సాహిత్యం సంస్కృత భాషలో వెలువడింది.

సలక్షణంగా తెలుగులో లిఖిత పూర్వక కవిత్వం నన్నయతో ప్రారంభమైంది. భారతాంధ్రీకరణతో ప్రారంభమైన తెలుగు కవిత్వం అటు తరువాత ఎన్నో కొత్తపుంతలు తొక్కింది. ఇతిహాసాలు, కావ్యాలు, ప్రబంధాలు, శతకాలు, నాటకాలు, నవలలు, కథానికలు లాంటి సాహిత్య ప్రక్రియలు ఎన్నో వెలువడ్డాయి. తెలుగు కవులు చాలా కాలం పాటు సంస్కృత గ్రంథాల అనువాదానికే పరిమితమయ్యారు. కానీ ఆధునిక కాలంలో నవల, కథానిక, వచన కవిత లాంటి ప్రక్రియల్లో సమకాలీన వస్తువును ఆధారంగా తీసికొని రచనలు చేయటం ప్రారంభించారు. ఆ పరంపర నేడూ కొనసాగుతూ ఉన్నది. కవులు సమాజాన్ని చూసి, పరిశీలించి, సామాజిక స్పృహ చైతన్య భావ జాలంతో వచన కవితా రచనలు చేస్తున్నారు. ఆ పరంపరలో వెలువడినదే మధురాంతకం నరేంద్ర వచన కవితలు.

## 5.1. వచన కవిత్వం–ప్రాచ్య, పాశ్చాత్యుల నిర్వచనాలు:

కవిత్వం చెప్పేవాళ్ళు కవులు – ఇది స్థూల నిర్వచనం. అయితే మన పూర్వ లాక్షణికులు ఎలా నిర్వచించారో చూద్దాం.[1] "కవిర్మనీషి పరిభూ: స్వయం భూ:" అని ఈశావాస్యోపనిషత్‌లో చెప్పబడింది అంటే కవి క్రాంతదర్శి, సర్వమును చూచువాడని భావం.

1. చూ. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీకాంతం పు: 37 సం 1942

"కవి: క్రాంతదర్శి" – వేదవ్యాఖ్య

భూత భవిష్యద్వర్తమాన కాలాలను చూడదగినవాడు కవి. సర్వద్రష్ట అని తాత్పర్యం. "దర్శనాద్వర్ణనాచ్ఛథ రూఢీలోకే కవిశ్రుతి:" భట్టలోల్లటుడు.

లోక వృత్తాన్ని ముంజేతి కంకణంలాగా, మనోహరంగా వర్ణించువాడు కవి అనిపించుకుంటాడు.

"శబ్దార్థ సహితౌకావ్యమ్" శబ్దార్థములతో కూడుకొని ఉన్నదే కావ్యం అని భామహుని నిర్వచనం.

శ్లో॥ "తై: శరీరంచ కావ్యానా మలంకారాశ్చ దర్శితా:!

శరీరం తావదిష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యమ్" అంటాడు దండి.

దండి దృష్టిలో కావ్యమనగా ఇష్టార్థంతో కూడుకొని ఉన్న పదావళియే అని అర్థం.

'ఔ చిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్" అని అంటాడు క్షేమేంద్రుడు. అంటే ఔచిత్యంతో కూడినదే కావ్య జీవితం. 'తదదోషౌ శబార్థౌ సగుణావనలం కృతీపున: క్వాపికావ్యమ్" అంటాడు మమ్మటుడు.

దోషరహితములు, గుణయుక్తములు, నిరలంకృతములైన శబ్దార్థములు కావ్యము అని మమ్మటుడు పేర్కొన్నాడు.

సంస్కృత లాక్షణికులు చెప్పిన నిర్వచనాలు వాటి కవే సాటి. దేని ప్రాధాన్యం దానిదే.

లోకోభిన్నరుచి: అన్నట్లు మన లాక్షణికులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏ నిర్వచనాన్ని ప్రామాణికంగానైనా తీసికొని కవిత్వం రాయవచ్చు. ఇక పాశ్చాత్యుల నిర్వచనాలు పరిశీలిద్దాం.[1]

"Poetry is the spontaneous overflow of powerful feelings" - William words worth. అంటే తీవ్రానుభూతుల స్వచ్ఛంద విజృంభణమే కవిత్వం.

"The language of the Imagination" - Hazlitt అంటే ఊహాశక్తి పలికెడు శబ్ద సందోహమే కవిత్వం.

"The Rhythemic Creation of beauty" - E.A. Poe అంటే లయబద్ధమైన సౌందర్యసృష్టే కవిత్వం.

"Poetry is metrical composition. It is the art of uniting pleasure with truth by calling imagination to the help of reason and its essence is invention"- Johnson.

కవిత్వం ఛందోబద్ధమైన రచన. హేతువాదమునకు భావనా శక్తిని జతచేసి సత్యమును ఆనందమును సమ్మేళనం చేయగల కళ అని జాన్సన్ అభిప్రాయం.

1. ఆధు. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీకాంతం పు: 42 నుంచి 45

పాశ్చాత్యుల నిర్వచనాలకు మన లాక్షణికుల నిర్వచనాలకు దగ్గర పోలికలున్నాయి. వాస్తవం విశ్వవ్యాప్తంగా ఒకటిగానే ఉంటుందని దీని ద్వారా చెప్పవచ్చు. ఆంగ్లంలో Sonnets, Free Verse లాంటి ప్రక్రియా పరిణామాలు వచ్చినట్లే తెలుగులో వచన కవిత కూడా ఆధునిక కాలంలో రూపుదాల్చింది. అనతికాలంలోనే పాఠకులకు చాలా దగ్గరైంది.

## 5.2. వచన కవిత్వం – స్వరూప స్వభావాలు:

వచన కవిత్వం ఆధునిక కాలంలో ఎక్కువ ప్రచారం పొందిన కవితారూపం. ఈ కవిత్వ ప్రచారానికి అచ్చుయంత్రం చాలా దోహదపడింది. లిఖిత సాహిత్యంలేని భాషల్లో వచన కవిత్వం లేదు. అట్లాగే అచ్చు సౌకర్యం లేని భాషల్లో కూడా వచన కవిత్వం లేదు. అందువల్ల ఆధునిక నాగరికత వ్యాపించిన సమాజాల్లోనే వచన కవిత్వం కనిపిస్తుంది. వచన కవిత్వం ప్రధానంగా చదువుకునే కవితారూపం. అందువల్ల అక్షరాస్యులకే ఈ కవితారూపం అందుబాటులో ఉంటుంది. చదువుకున్న నడిమి తరగతి నాగరికుల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

ఈ వచన కవితా రూపానికి వచన పద్యం, వచన గేయం, వచన గీతం, వచన కవిత అనే పేర్లే ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ సమానార్థకాలే. ఇవి కాక ముక్తచ్ఛందం, స్వేచ్ఛాకవిత, నిశ్ఛంద కవిత వంటి పేర్లను కొందరు వాడుతున్నా అవి ఎక్కువగా వ్యాప్తికాలేదు. పై వాటిలో వచన కవిత అనే పేరు ఎక్కువ వ్యాప్తిలోకి వచ్చింది. కుందుర్తిని వచన కవిత్వానికి ఆద్యుడిగా చెప్పవచ్చు. వారి కవిత్వంలో పూర్తిగా వచన కవితా లక్షణాలు ఉండకపోయినా, వారు ప్రయోగించిన ముత్యాల

సరాల ఛందస్సే పరిణామ క్రమంలో వచన కవితగా రూపుదాల్చి ఉంటుందని చెప్పవచ్చు.

"వచన కవిత్వానికి ప్రాచీన లక్షణ గ్రంథాల్లోలాగా నిర్దిష్ట లక్షణాలను చెప్పలేం. పద్యానికి, గేయానికి నియత నిర్మాణం ముందే ఉంటుంది. కవితనభావాలను భాషా రూపంలో ఆ నిర్మాణంలో ఇముడుస్తాడు. వచన పద్యానికి ముందే తయారయిన చట్రం ఉండదు. అందువల్ల వచన కవి తన చట్రాన్ని తానే ఏర్పరచుకోవాలి. ఆ విధంగా వచన కవి పద్య గేయ కవులకన్నా చాలా స్వతంత్రుడు. అంటే పటిష్టమైన చట్రాన్ని కవి తానే ఏర్పరచుకోవాలి. మామూలు కావ్యాల్లో పదక్రమం ఒక పద్ధతిలో ఉంటుంది. కొన్ని పద్ధతుల్లో ఆ క్రమాన్ని మారిస్తే అసాధారణ పదక్రమం ఏర్పడి వాక్యాలకు కొత్తదనం వస్తుంది. అట్లాగే రకరకాల వాక్యవిన్యాసాల ద్వారా, కూర్పు ద్వారా కవిత్వానికి ఒక చట్రాన్ని వచన కవి తయారు చేసుకుంటాడు"[1] అంటాడు కె.ఎన్. రమణ.

"స్వాతంత్ర్యానంతర కాలంలో బహుళవ్యాప్తి పొందిన కవితారూపం వచన కవిత్వం. అన్ని వాదాలూ, ధోరణులూ, దృక్పథాలకూ ఇది వాహికగా నిలిచింది. వచన కవిత ఆరంభ దశలో దీన్ని ముక్తచ్ఛందం, స్వేచ్ఛా గీతి, అనిబద్ధ కవిత, వచన పద్యం, వచన గేయం, అని పలురకాల పేర్లతో వ్యవహరిస్తూ వచ్చారు. కాలక్రమేణా వచన కవిత అన్న పేరు అందరి ఆమోదాన్ని పొంది రూఢి అయింది"[2] అంటారు ఆచార్య యస్వీ రామారావు.

---

1. తెలుగు మౌలిక అంశాలు – పు:332, [illegible]
2. ఈ శతాబ్ది కవిత పు.93, [illegible]

"కవిత అనగానే వచన కవిత అనే స్థితి ఏర్పడింది. పద్యం రాసినా గద్యం రాసినా కవులు ప్రజాభీష్టాన్ని గౌరవిస్తున్నారన్న సంగతి మరచిపోరాదు. ప్రజలు ఏది ఎక్కువ కోరితే అదే కవులు అందిస్తున్నారు. ప్రజా అనే ద్వ్యక్షరి నిర్వచనం మారుతున్నదేగాని కవుల ప్రజాభీష్టాను కూలంగా కవితా ప్రక్రియలను చేపడుతున్నారన్న సత్యంలో మార్పులేదు. ఆధునిక ఆర్థిక శాస్త్ర పరిభాషలో చెప్పాలంటే కవితా డిమాండును బట్టి కవితాసప్లయి జరుగుతున్నది. ఉత్పత్తి చేసిన కవిత చెల్లుబడి కావాలంటే కవులకు గత్యంతరం లేదు. వచన కవిత సులభంగా అర్థమవుతుంది. అందుకే ప్రజలు దాన్ని ఆదరిస్తున్నారు. కవులకు ప్రజాదరణ కావాలి. పర్యవసానంగా కవులు కవితను వచన రూపంలో అందిస్తున్నారు. ఇది యుగ ధర్మం"[1] అంటూ వచన కవితావశ్యకతను డా॥ జె. బాపురెడ్డిగారు వివరించారు.

"ఆంగ్ల సాహిత్యంలో 'ఫ్రీవర్స్' అనే దానికి సమానార్థకంగా వచన కవిత్వం వచ్చింది. వచన కవితా పితామహుడిగా కుందుర్తి ప్రసిద్ధికెక్కారు. తెలంగాణ, నగరంలో వాని వంటి వచన కావ్యాలు కుందుర్తికి పేరు తెచ్చిపెట్టాయి. ఆధునిక కవులంతా వచన కవిత్వాన్ని ఆదరించి మంచి కవితా సంపుటాలు, కావ్యాలు రాశారు. తిలక్ అమృతం కురిసిన రాత్రిలో మంచి వచన కవితలున్నాయి. ప్రముఖ ఆధునిక కవులంతా వచన కవిత్వంలో మంచి కవితా సంపుటాలు ప్రచురించారు. నాగభైరవ, దేవీప్రియ, అద్దెపల్లి రామ్ మోహనరావు, డా॥ మానేపల్లి సత్యనారాయణ,

---

1. ఆధునిక తెలుగు కవిత్వం – స్వరూప స్వభావాలు – పుట-21.

డా॥ బీరం సుందరరావు కవికొండల వెంకటరావు, శ్రీమతి సి.హెచ్. కళావతి లాంటి వాళ్ళు మంచి వచన కవితా సంపుటాల్ని వెలువరించారు"[1] అంటారు పి.వి. సుబ్బారావు. ఈ దృక్పథంతో మధురాంతకం నరేంద్ర రాసిన వచన కవిత్వాన్ని పరిశీలిద్దాం.

### 5.3. మధురాంతకం నరేంద్ర కవితలు – వర్గీకరణ:

మధురాంతకం నరేంద్ర కథకుడేకాదు కవిగా కూడా తెలుగు సాహితీ లోకంలో గుర్తింపు తెచ్చుకున్నాడు. వీరు సమాజాన్ని తాత్విక దృక్కోణంలో చూచినట్లు కన్పిస్తుంది. అందువల్ల వీరి ప్రతి రచనలోనూ తాత్విక దృక్పథం దాగి ఉంది. అది వీరి కథల్లోను కవితల్లోనూ దర్శనమిస్తుంది.

నరేంద్ర రచించిన 1. బహిష్కృత గీతం, 2. వైరుధ్యాలు, 3. మార్మికరాగం, 4. ప్రస్థానం, 5. వర్తమానం, 6. మాయలాంతరు, 7. హేల, 8. కదలిక, 9. ఒక మరణం రెండు స్మృతిగీతాలు, 10. జీవనం, 11. కలకత్తాకల, 12. వైమాయిని, 13. అసంగతాంతం, 14. యే పాసెజ్ టు డెత్, 15. సాహితిలాంటి కవితల్ని పదిహేను రాశారు. ఇవి ఆహ్వానం, విశాలాంధ్ర, వార్త, పాలపిట్ట లాంటి కవితలు దిన, మాస పత్రికల్లో ప్రచురించబడ్డాయి.

---

1. కోస్తాంధ్ర సాహిత్య చరిత్ర – డా॥ పి.వి. సుబ్బారావు - పు - 78.

నరేంద్ర రచించిన కవితలు పదిహేనే అయినప్పటికీ వస్తువైవిధ్యాన్ని బట్టి 1. మానవ సంబంధ కవితలు 2. సమాజ సంబంధ కవితలు 3. తత్త్వ సంబంధ కవితలు 4. మత సంబంధ కవితలు 5. ప్రకృతి సంబంధ కవితలు అని ఐదు రకాలుగా కన్పిస్తాయి.

**5.3.1. మానవ సంబంధ కవితలు:**

మానవ సంబంధాన్ని తెల్పే కవితలు మానవ సంబంధ కవితలు.

**5.3.1.1. బహిష్కృత గీతం:**

వ్యక్తి ధర్మాలు ఋతువులు పరిణామాల ఆధారంగా బహిష్కృత గీతం కవిత సాగింది.

బహిష్కృత గీతం అనే కవితలో కవి రాత్రిని నదిలో పోల్చాడు. నది మిట్ట నుంచి పల్లానికి ప్రవహిస్తుంది. నిద్రను పడవతో పోల్చాడు. నదిని దాటాలంటే మనకు పడవ అవసరం. కనురెప్పలను తెరచాపలతో పోల్చాడు. ప్రతి మనిషికి కలలు వస్తాయి. వాటిని తిమింగలాలతో సాదృశ్యభావం చెప్పాడు. సముద్ర జీవుల్లోకెల్ల పెద్ద జీవులు తిమింగలాలు. అదే విధంగా మనిషి సగం జీవితం నిద్రలోనే గడుస్తుంది. అందుకనే కవి అలాంటి చక్కని పోలిక చెప్పాడు.

పగలంతా మనిషి జీవితం వెతల్లో సాగుతుంది. ఎన్నో జీవిత సమస్యలు వెంటాడతాయి. వాటి నుంచి ఉపశమనం పొందటానికి నిద్ర ఒక చక్కని సాధనం,

ఆయుధం కూడా ఆ పగలు ఎడారిలాంటిది. పగలు ఎడారిలో వేడిమిని భరించలేం అదే రాత్రిలో ఆ ఎడారి చల్లగా మారిపోతుంది. అదే విధంగా పగలంతా కష్టించిన మనిషి రాత్రిలో వాటన్నింటిని తాత్కాలికంగా పక్కన పెట్టి హాయిగా నిద్రపోతాడు.

ఉదయం నిద్రలేవగానే మళ్ళీ మనిషి యథాప్రకారం చీకటి అనే సమస్యల్లో చిక్కుకుంటాడు. అయినా తన ప్రయాణాన్ని మానుకోడు. ఆకాశపు అంచుల్లో ప్రవహించే నిద్ర అనే నదిలో తనివితీరా ఈదులాడాలని తాపత్రయపడతాడు. ఆ ప్రయాణంలో ఎన్నెన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటాడు. చాలా సార్లు అయోమయానికి గురౌతాడు. కల్పనలనే ఒయాసిస్సులో మనిషిగాను గెద్దులాగా ఎలా తిరుగుతాడో కింది కవితా భాగంలో కవి తెలియజేశాడు.

"అజాగ్రత్తతో బహిష్కరించిన చెట్టు పండును తింటే అనుభవమైనా మిగులుతుంది. చీకటి మనస్సును వెలుతురు బాందిలో నిలపడం కంటే వెలుతురు మనస్సును చీకటి లోయల్లోకి తరమడమే మేలు"

చెట్టు నుంచి రాలిపడే ఆపిల్ పండును తింటే అనుభవమైన మిగులుతుందంటాడు కవి. అంటే అంది వచ్చిన అవకాశాలను వదులుకోకూడదంటాడు. చీకటి అననే మనస్సును వెలుతురు బొందిలో నిలుపుట కంటే వెలుతురు మనస్సును చీకటి లోయల్లోకి తరమడమే మంచిదంటాడు. కఠిన శిలాపర్వతం నుంచి ఆర్ధ్రంగా జారుతున్న చీకటి ప్రవాహాలను అక్కున చేర్చుకున్న కొలనుతో పోల్చాడు.

ఆ రీతిగానే ముంచేసే కెరటం నుంచి మూర్ఖంగా తప్పించుకుంటూ చెలియాలిగట్టుపైన పాకుతున్న తాబేలుతో పగలును పోల్చాడు. వేగంగా గాకున్నా తాబేలు మెల్లగానే ప్రయాణిస్తుంది. ఆ విధంగానే మనిషి జీవితం కూడా సాగుతుంది. ఎన్నో ఒడిదుడుకులు జీవితంలో ఎదురవుతన్నా మనిషి వాటి నుంచి తప్పించుకొని పక్కకుపోడు. అలా పోవడం మనిషి నైజం కాదు. అయితే పగలు-రాత్రి ఎప్పుడూ అట్లాగే ఉండవు. రెండు రాత్రులను పగలు ముడి వేస్తుంది. అంటే రెండు రాత్రుల మధ్య పగలు ఉంటుంది. అప్పుడే దానికి విలువ ఉంటుంది.

ఈ చీకటి రాత్రుల చెలమల్ని నింపుతూ ప్రవాహంలాగా ముందుకు సాగుతుంది. అయితే అది చివరికి వెలుగుకే దారి తీస్తుంది. అందుకే ఒక కవి 'చీకటి వెలుగుల రంగేళి, జీవితమే ఒక దీపావళి' అంటాడు. చీకటి లేనిదే పగటికి పగలు లేనిదే చీకటికి విలువ ఉండదు. చీకటికి గుర్తు నలుపు. వెలుగుకు గుర్తు తెలుపు.

**5.3.1.2. మార్మిక రాగం:**

ఈ కవితలో వ్యక్తి జీవిత చిత్రణ ఉంది. మార్మిక రాగం అనే శీర్షికతో సాగిన "అవలోకిస్తూ ఆగితే విశ్వం" అనే కవితలో విశ్వాన్ని అర్థం చేసుకుంటే భూగోళం అందులో భాగమని మనిషి తెలుసుకుంటాడంటాడు కవి. ఆ భూగోళం పై అగాధకాల సముద్రాన్ని ఔపోసన పట్టేదే అస్తిత్వమని చక్కని నిర్వచనమిచ్చాడు కవి. తుది, మొదలు లేని మన జీవితాలను తలుపు తెరచి లోనికి ఆహ్వానించేది పద్యం. అది కోయిల గానమంటాడు కవి. ఈ అస్తిత్వమనేది కాన్వాసులపైకి

రాగాల్ని చిమ్మి కుంచల్లో కలతలను, కలవరింతలను రంగరించి, వ్రేలి కొనల్లో నక్షత్రాలు, చేతుల్లో పాలపుంతలు కలిపి, చూపుల్లో చీకటి వెలుగును చెమరింతల్లో ఋతుఘోషను జ్వలింపజేసి బాష్పశిలపై గెలాక్సీని చెక్కుతుంది అంటాడు కవి. శిలలు పుష్పిస్తాయి, పులులు ద్రవిస్తే మధురిమలు ఘనీభవిస్తాయి, కాఠిన్యం వీస్తే రాత్రులు రమిస్తాయి, నవ్వులు నడిస్తే కాలచక్రం ఆగుతుంది, వొక గుండె నిజంగా కరిగితె శిలలు పుష్పిస్తాయి, పులులు ద్రవిస్తాయి. మధురిమలు ఘనీభవించిపోతాయి. అదే విధంగా కాఠిన్యం చూపితే రాత్రులు రమిస్తాయని, నవ్వులు నడిస్తే కాలచక్రం ఆగుతుందని అంటాడు కవి.

నల్లని విశ్వశిలను సహస్ర కోటి బాహువులతో లెక్కలేనన్ని సూర్యులనే పులులతో చిన్న గుండెగా మలుస్తున్న మహాకాయుడి పాదచ్ఛాయతో ఆకాశమనే బంతితో చిన్న పిల్లవాడు ఆడుకుంటాడంటాడు. అప్పుడు మనిషి బహిర్జీవితం మేఘంలాగా పల్లవిస్తుందని స్పష్టం చేశాడు కవి. సుషుప్తి చూపుల్లో చిత్రంగా నూనూగు మీసాల్లా మిడిసిపడే కనురెప్పల కింద బుసగొడుతూ రంగుల బుడగలు చిట్లినపుడు బహిర్జీవితం ఇలా ప్రవహిస్తుందంటాడు.

కంటి కొనల్లో దూరిన చూపు

నరాల తీగల్లోకి సాగి

యెద లోయల్లోకి పాకింది సెలయేరై

గుండెల్లో నాటిన అక్షర బీజం

గొంతులోంచి సాగి

వ్రేళ్ల చివర పుష్పిస్తోంది మాటై

ఫుల్‌స్టాప్ కోసం వెతుకుతూ

ఆశ్చర్య ప్రశ్నార్థక విరామ చిహ్నాల్ని

పేరుపేరునా వాకబు చేసిన మాట

చేతులెత్తిన తెల్ల కాగితం పైన

నల్లటి నిరసన బావుటాల్ని యెగరేస్తోంది

. . . . . . . . . . . . . . . . . . . . . .

కంటి కొనల్లో దూరిన చూపు నరాల తీగల్లోకి సాగి సెలయేరై ఎదలోకి పాకుతుంది. అప్పుడు గుండెల్లో నాటిన బీజమనే అక్షరం గొంతులోంచి సాగి మాటై వ్రేళ్ల చివర పుష్పిస్తుంది. ఫుల్‌స్టాప్ కోసం వెతుకుతూ ఆశ్చర్య ప్రశ్నార్థక విరామ చిహ్నాల్ని పేరు పేరునా వాకబు చేస్తూ చేతులెత్తిన తెల్లకాగితం పై నల్లని నిరసన బావుటాల్ని ఎగరవేస్తుంది. అది అప్పుడు గొంతులోకి గుండె సాగితే వేణువై వ్రేలి కొనల్లో మనసు మెరిస్తే వీణయై అలరారుతుందంటాడు కవి. అప్పుడు మనసులో అలజడి చిత్తడి చినుకులాగా కదులుతుంది. అంటే ఆ వ్యక్తి ఏకాంతాన్ని తీగగా సాగదీస్తే గాత్రమౌతుంది. అస్తిత్వం పై అస్తిత్వం వాలితే జుగల్‌బందీ ఔతుంది. పాదాల్లో నుంచి సాగిన వ్రేళ్లు భూమిలోకి పాదుకుంటే అది నాట్యమౌతుంది. అది గోళాలు

చిమ్మే వర్ణ సమ్మేళనంలో అనుకంపనలు రమిస్తే అది తాండవమౌతుందని ఈ క్రింది కవిత ద్వారా ఇలా తెలిపాడు కవి.

గొంతులోకి గుండెసాగితే వేణువు

వ్రేలి కొసల్లో మనసు మెరిస్తే వీణ

చుట్టూ చిన్న చిన్న పాదుల్లో

స్వప్న కాంతుల్ని నింపితే జలతరంగిణి

రాగాల వర్షాలకు కాన్వాసుగా తలపు విరిస్తే తంబురా!

కవికి సంగీతం పట్ల ఉన్న అవగాహనతో వర్ణ సమ్మేళనంలో అనుకంపునలు రమించి అది తాండవమైన స్థితిని

తాకితేనే తెమ్మెర

రవళిస్తేనే కంజిర

కదిలితేనే కెరటం

జ్వలిస్తేనే దీపం

స్పందిస్తేనే మధురిమ

నేనుంటేనే నువ్వు. . . .అంటాడు కవి.

అంటే అణువేదికపై బ్రహ్మాండమంతా వ్యాపించిన అస్తిత్వసరాగం ప్రళయహేలగా మారి అప్పుడు దాన్ని తాకితే తెమ్మెర అవుతుంది రవళిస్తే కంజరి అవుతుంది.

కదలితే కెరటం అవుతుంది జ్వలిస్తే దీపం అవుతుంది. ఆ భావ పరంపర స్పందిస్తేనే మధురిమపుదుతుంది. అప్పుడు నేనుంటేనే నువ్వుంటావు నువ్వుంటేనే నేనుంటాను అని కవి మధురాంతకం నరేంద్ర తెలిపారు.

ఈ కవిత మొత్తం మనిషి జీవితంలోని మార్మిక తత్వాన్ని తెలియజేస్తుంది. కవి విశ్వం నుంచి అస్తిత్వం వరకు సాగే మనిషి జీవితంలోని వివిధ దశలను మార్మికంగా చిత్రించాడు. "కన్ను తెరిస్తే జననం కన్ను మూస్తే మరణం రెప్పపాటే గద ప్రయాణం" అని కవి చంద్రసేన్ తాత్విక దృక్పథంతో ప్రశ్నిస్తాడు. (కంటి తెలివి అనే కవితలో) అంటే పుట్టినపుడు కళ్ళు తెరస్తాదు, చనిపోయినపుడు కళ్ళు మూస్తాదు. మానవ జననం, మరణం మధ్య కాలం రెప్పపాటే అని కవి భావన. ఈ భావన్నే నరేంద్ర కూడా ఈ మార్మికరాగం కవితలో చిత్రించాడు. మర్మమంటేనే రహస్యమని అర్థం. ఈ జీవితం ఎవరికీ అర్థంకాని జడ పదార్థం కాదు. ఋషులు, యోగులు, దీన్ని గురించి సమగ్రంగా తెలుసుకొని మనకు వివరించారు. బ్రహ్మసూత్రాలు మనకు ఈ విషయాన్నే బోధిస్తున్నాయి. 'పూర్వవద్వా' అనే బ్రహ్మసూత్ర సూక్తి ద్వారా సకల జీవరాశుల మార్మిక జననం ఒక్క బ్రహ్మకే తెలుసు. ఈ విషయాన్నే కవి ఇక్కడ ధ్వనింపజేశాదు.

**5.3.1.3. ప్రస్థానం:**

'ప్రస్థానం' కవితలో మానవ జీవిత ప్రస్థానం ఇలా చిత్రించబడింది.

. . . . . . . . . . .. . . . . . . . . .

. . . . . . . . . . .. . . . . . . . . .

శోషొచ్చి స్పృహ తప్పుతున్నపుడు

శరీరాలు రాలుతున్న చప్పుడు

మనం గుహలోకి జారిపోతాం

వెతలను మధనలతో రంగలించి

చేదు కథలతో బతుకు వెళ్ళబోస్తాం

బాల చంద్రుడిలాంటి పిల్ల వాయువొకటి

కుసుమించిన గడ్డిపూల వాసన మోసుకొస్తుంది

మళ్ళీ మనం గుహ బయటికి చేరుతాం

వెన్నెల చల్లదనం వెన్నులోకి జారుతుంది

సెలయేళ్ల వాగులై వరదలతో ముంచెత్తుతాయి

మళ్లీ మనం గుహలోకి జారుకుంటాం" అంతేకాదు

. . . . . . . . . . .. . . . . . . . . . .

. . . . . . . . . . .. . . . . . . . . . .

గబ్బిలాల గూళ్లుండే చీకటి ప్రదేశంలోకి మనిషి ప్రయాణిస్తున్నాడు. చేతులు చాపుకొని అలా ప్రయాణిస్తున్నపుడు, చేతి వేళ్ల కొసలపై వెచ్చటి జిగురు అంటుకుంటోంది. అయినా మనిషి వెనుదిరగక నిశ్శబ్దపు చురకత్తిని చేతబట్టి వెక్కిళ్ల సానరాయిపై పదును పెట్టడం కోసం ముందుకే సాగుతుంటాడు. అక్కడ

ఉండలేక ఎన్నో సార్లు గుహ నుంచి మనిషి బయటకు వస్తాడు. అయినా మళ్లీ వెళ్తాడు. అక్కడున్న చిమ్మచీకటిని రోజులుగా నెలలుగా సంవత్సరాలుగా యుగాలుగా నిట్టూర్పులతో విభాగిస్తుంటాడు.

అప్పుడప్పుడూ అక్కడ తెగిన మిణుగురు పురుగుల మాలవలె వెలుగు కిరణమొకటి ఆ మనిషి పాదాల ముందుకు దొర్లుకొని వస్తుంది. అక్కడ ఆ చీకటిలో మసక వెలుతురులో ఉండలేక తిరిగి మనిషి బయటకు వస్తాడు. బయట ఎండలకు అతని శరీరం వెచ్చగా మారుతుంది. ఎడారి ఒయాసిస్సులను ఎండమావిగా మారుస్తుంది. ఆ ఎండ ధాటికి తట్టుకోలేక శోషవచ్చి స్పృహ తప్పి పడిపోతాడు. కొన్ని శరీరాలు అక్కడే రాలిపోతుంటాయి. అవి చీకటి గుహలోకి జారిపోతుంటాయి. అయినా బతికిన వాళ్లు చేదు కథలతో బతుకును వెళ్లబోస్తుంటారు, ఆ సమయంలో బాలచంద్రుని వంటి పిల్లగాలి తెమ్మెర వికసించిన గడ్డిపూల వాసనను మోసుకొస్తుంది. అయినా అక్కడ ఇమడలేక మళ్లీ మనిషి బయటికి వస్తాడు. అక్కడ వెన్నెల చల్లదనాన్ని వెన్నులోకి జారవిడుచుకుంటాడు. అప్పుడక్కడ సెలయేర్లు వాగులై వరదలై ప్రకృతిని ముంచెత్తుతాయి. ఆ సంతోషాన్ని భరించలేక మళ్లీ మనం గుహలోకి జారుకుంటాము అంటాడు కవి.

ఈ కవితలో మనిషి సంతోషాన్ని భరించలేడు, కష్టానికీ ఓర్చుకోలేడు. ఈ రెండింటి కోసం అటూ ఇటూ తిరుగుతూ వెంపర్లాడుతుంటాడు. ఇది మనిషి జీవితతత్వం. ఈ విషయాన్నే మహా భారతం ఇలా బోధిస్తుంది.

"శ్లో॥ సుఖం వాయది వాదు:ఖం, ప్రియం వాయదిన్నాప్రియం ।

ప్రాప్తం ప్రాప్తముపాసీత, హృదయేన్నా పరాజిత:॥ "

అంటే సుఖంగానీ దు:ఖంగానీ ప్రియంగానీ అప్రియంగానీ ఏది ఎప్పుడు ప్రాప్తమైతే అప్పుడే దానిని సేవించుచుండుము. మనస్సున వ్యాకులత చెందవద్దు అంటుంది. పై శ్లోకం ఇది ప్రతి వ్యక్తికీ ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మాభిమానాన్ని కలిగిస్తుందని భావించవచ్చు. ఈ సూక్తిని ప్రతి వ్యక్తి మనసులో పదిల పరచుకొని నడుచుకోవడం చాలా అవసరం. నేడు ప్రతి వ్యక్తీ నిత్యం ఎన్నో టెంక్షన్లతో గడుపుతున్నాడు. వాటి ద్వారా అనేక రోగాలు తెచ్చుకుంటున్నాడు. వాటిని పక్కన పెట్టి భారతం బోధించినట్లు నడుచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారవుతారు. దాని వెంటే ఫలితం కూడా సిద్ధిస్తుంది అని కవి ఈ కవితలో మనిషి చేయాల్సిన పనిని చేయాలి అంటాడు. ఫలితం దైవాధీనం అని మనిషి బాధ్యతను తెలియజేశాడు.

### 5.3.1.4. మాయలాంతరు:

ఈ కవిత మాన జీవితమంతా మాయ అంటుంది. "నీటి అడుగులోంచీ బుడగలు చిమ్ముతూ పైకి తేలినట్లు, గుండె ఆగి కదిలే చోటికి జైంట్‌వీల్ మోసుకెళ్లినట్లు. . . .గబాలున వెలుగులోకి వచ్చినట్లుగా, కొండకొమ్ము పైకి చక్రాన్ని తోసుకెళ్లినట్లుగా మాంత్రికుడి ముందు ఓ ఘుడియ ఒయ్యారంగా పెనవేస్తుంది.

---

1. వ్యాస భారతం – శాంతి పర్వం – శ్లో – 25

శరీరమే చెట్టయినట్టు

అంగాంగానికి పూలు పూసినట్టు. . . .

కాసేపు చెదిరిన కల సమీకరణాల్ని చిత్రంగా విరిచేస్తుంది. కవి మనిషి శరీరాన్ని చెట్టుగా శరీరంలోని భాగాలను పూలుగా వర్ణించి కలలను సమీకరణాలుగా చక్కగా టాయిలెట్లలో వాత్సాయనుడి వురితీతకు సంరంభం

నాదస్వరం మోగితే

నరాల్లో రక్తం వూగడం మొదలెడుతుంది

యెక్కడో తలుపు తెరిస్తే

ఇక్కడ నీడ కదలాడుతుంది

యెవరో కనుగీటితే

యెక్కడో మొగ్గ విరుస్తుంది.

గుండెల సవ్వడికి అనుగునంగా నీడలు సాగితే సమీకరణాలు సమాధానాలు స్నేహం చేస్తే శరీరమే చెట్టయినట్టు అంగాంగానికి పూలు పూసినట్లు కాసేపు చెదిరిన కల సమీకరణలను సరిచేస్తుంది. నును వెచ్చటి 'టీ' తో బాటు చిలికిన పెదవుల స్పర్శల్ని మోసుకొచ్చేది తోసులాడి తెచ్చుకున్న పెచ్చులూడిన పింగాణీ కప్పు. మోడు బారిన నైట్ క్వీన్ రెమ్మల్లోంచి బీడి పొగల ధూపం ఒక పక్క టాయిలెట్లలో వాత్సాయనుడి వురితీతకు సంరంభంగా నాదస్వరం మోత మరొక వైపు ధ్వనిస్తుండగా నరాల్లో రక్తం ఊగడం మొదలు పెడుతుంది.

మనిషి ఎక్కడో తలుపు తెరిస్తే ఇక్కడ నీడ కదులుతుంది. ఎక్కడో ఎవ్వరో కనుగీటితే ఇక్కడ మొగ్గవిరుస్తుంది. ఆ సందర్భంలో తాదాత్మ్యం చెందిన గుండెను ఖాళీ పేళాల పొట్లంతో బాటూ నలిపిపారేస్తాం.

ఒక్కోసారి ఒకడి కలలోంచి వాడినే తరిమేస్తూ మరొకడు నలిగిన గుండెల పై కసకసా నడుచుకుంటూ లోనికొచ్చేస్తాడు. అయితే కలల బేహారీ గుడారాల చుట్టూ ఉమ్మి తొట్లతో కిళ్లీ మందారాల మధ్య అక్కడక్కడ రక్తపు దారులు దాగి ఉంటాయి. ఆ సందర్భంలో కరిగించే సాయంత్రాలు స్వప్నాల ముళ్ల కొసల్లో మొండాలు లేని తలల్ని పువ్వులు గుచ్చుతాయి. వాహనాల పార్కింగ్ పాస్ కోసం జేబులోకి చేయి పెడితే ఒక చేయి, రెండు ముఖాలు, మూడు కాళ్లు తగులుతాయి అంటాడు కవి.

**5.3.2. సమాజ సంబంధ కవితలు:**

వర్తమానం, కదలిక, జీవనం, కలకత్తా కల, సాహితి అనే ఐదు కవితలు ఈ శీర్షిక కిందికి వస్తాయి.

**5.3.2.1. వర్తమానం:**

ఈ కవితలో వర్తమాన పరిస్థితుల చిత్రణ ఉంది. ఇందులో సామాజిక పరిస్థితులను చిత్రించాడు కవి. ఇసుక బస్తాలను శవాల దొంతరతో పోల్చాడు. సరిహద్దు సైనికులు ఇసుక బస్తాలను పేర్చుకొని వాటిపై తుపాకులు పెట్టుకొని పహారా కాస్తారు. దానినిక్కడ కవి ధ్వనింపజేశాడు ట్రిగ్గర్ పైని అనామిక గమ్యాన్ని

చూపుతుంటుంది. ఎర్రబడిన సైనికుని కన్ను దిగంతరేఖపైనే పహారాకాస్తుంటుంది. మేఘాన్ని చుట్టుకొన్న నంది వర్ధనంలాగా పాపాయి కూడా అక్కడే విహరిస్తుంటుంది. అయితే శిశిరం కోసం ఆకులు రాల్చుకున్న చెట్టులాగా కాన్వెంట్ కుర్రాడొకడు తన బాల్యాన్ని కొద్ది కొద్దిగా దిగజార్చుకుంటూ అటువైపే కదులుతుంటాడు.

"చినిగిన స్వప్నం లాంటి వలను భుజానేసుకొని చిటికెడు సత్యం కోసం ముసలాడొకడు మృగతృష్ణల వైపు సాగుతూ అక్కడే తచ్చాడుతాడు'.

చిరిగిపోయిన స్వప్నంలాంటి వలను భూజానవేసుకొని ఒక ముసలివాడు ఎండమావుల వైపు సాగుతూ అక్కడే తిరుగుతుంటాడు. రాబోయే యుద్ధమనే యజ్ఞానికి సమిధల్ని సమకూర్చే సోమయాజిలా నిండు గర్భిణీ ఒకామె ఆ వైపుకే నడుస్తుంటుంది. అయినా తోక తొక్కిన పాములా బాయినెట్ పడగ తోకముడవదు.

జీవితం గొంగళి పురుగులా ప్రాకుతూనే ఉంటుంది. కుంభమేళాలో తప్పిపోయిన కుర్రాళ్ళలా కార్యాచరణ సంబంధాలు కవ్విస్తాయి.

కోటి కోటి మెగాఫోన్లతో సముద్రం సాగించే ఉపన్యాసపు సారం ఎవరికీ బోధపడదు. ఉదయాస్తమయాల ఆటలో బంతిలా యెగసే సూర్యగోళం జీవన గీతాల నాలపిస్తూనే వుంటుంది.

మనిషి గొంగళి పురుగులా తన జీవితాన్ని గడుపుతుంటాడు. అప్పుడప్పుడూ కుంభమేళాలో తప్పిపోయిన కుర్రాళ్ళవలె కార్యాచరణ సంబంధాలు కవ్విస్తుంటాయి. ఆ స్థితిలో కోటి కోటి మోగా ఫోన్లతో సముద్రం సాగించే ఉపన్యాసపు సారం

ఎవ్వరికీ అర్థం కాదు. అయినా ఉదయాస్తమయాలనే ఆటలో బంతిలాగా సూర్యగోళం జీవన గీతాన్ని ఆలపిస్తూనే ఉంటుంది.

వర్తమానం కొన్నాళ్ళకు గతమౌతుంది. గతం తాలూకు జీవిత వెలుగురేకలను వర్తమానానికి అటు తరువాత భవిష్యత్తుకు తీసుకొని ముందుకు వెళ్ళాలి. అదే ఈ కవిత ద్వారా కవి మనకు తెలియజేస్తున్న తాత్వికాశం. మన పనిని మనం చేస్తుండాలి. ఫలితాన్ని భగవంతునికి వదలాలి అనే తాత్వికత ఇందులో ఉంది.

శ్లో॥ శ్వః కార్య మద్య కుర్వీత॥ పూర్వాహ్నేతా - - పరాహ్నికం ।
నహి: మృత్యో: ప్రతీక్షాస్తి, కృతేనాప్యథవా కృతే॥
రేపటి పనిని నేడే పూర్తి చేయుము
మధ్యాహ్నపు పనిని ఉదయమే చేయుము

ఒకడు తన పనులు చేసినా, చేయకున్నా మృత్యువు మాత్రం ఆగదంటుంది గరుడ పురాణం. అందువల్ల మనిషి తన ప్రయత్నాన్ని తాను చేస్తుండాలి. భగవద్గీతలో కూడా శ్రీ కృష్ణపరమాత్మ ఈ విషయాన్నే "కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన - మాకర్మ ఫలహేతుర్భూ మాతే సంగోస్త్వకర్మణి" అంటూ బోధిస్తాడు. ఓ అర్జునా! కర్మ చేయడమే నీపని. ఫలితం ఇచ్చే బాధ్యత నాది అంటాడు. అందువల్ల మనం మన పనిని త్రికరణ శుద్ధిగా చేయాలి. దాని వెంటే ఫలితం కూడా సిద్ధిస్తుంది అని కవి ఈ కవితలో మనిషి చేయాల్సిన పనిని చేయాలి అంటాడు. ఫలితం దైవాధీనం అని మనిషి బాధ్యతను తెలియజేశాడు.

---

భగవద్గీత - 2-47 శ్లోకం

**5.3.2.2. కదలిక:**

నరేంద్ర ఈ కవితలో సముద్రపు అలలను నిజ జీవితానికి అద్దంపట్టినట్లు ఎంత సహజంగా చిత్రించాడో కవితలోని పూర్వ భాగాన్ని గమనిస్తే తెలుస్తుంది.

'అవిశ్రాంత సాగరం పక్కన
గులకరాయిలా పడి ఉన్నాను నేను
తనలో లయం చేసుకొనే
మహోత్తుంగ తరంగం కోసం నిరీక్షిస్తున్నాను
అప్పుడప్పుడూ కెరటాలు
ముందుకూ వెనక్కూ లాగుతుంటాయి
వొక్కొక్క సారి కోపంగా
విసిరి కొడతాయి
సుదూరంగా వెళ్లిపడిపోయి
కళ్లు నిక్క బొడుచుకొని
చూస్తూ వుంటాను
సముద్రం కెరటాల చేతుల్తో ఆడుకుంటూనే ఉంటుంది.

ఇందులో కవి ఆత్మాశ్రయత్వం దాగి ఉంది. అవిశ్రాంత సాగరం పక్కన గులకరాయిలా పడి ఉంటానని కవి అంటాడు. ఎందుకంటే తనను సముద్రంలో

---

గీతాంజలి-రవీంద్రనాథ టాగూర్

లయం చేసుకొనే మహోత్తుంగ తరంగం కోసం ఎదురుచూస్తున్నానంటాడు. అయితే అప్పుడప్పుడూ కెరటాలు ముందుకు వెనక్కు లాగుతుంటాయి. ఒక్కోసారి కోపంగా విసిరికొడతాయి. అపుడు దూరంగా నిలుచుకొని నిక్కి నిక్కి చూస్తుంటానంటాడు కవి. కానీ సముద్రం మాత్రం కెరటాలతో ఆడుకుంటూనే ఉంటుంది.

దూరం నుంచి ఓ కెరటం ముందుకు దూసుకు వస్తుంటే తన కోసమే షేక్‌హాండ్ ఇవ్వడానికి వస్తున్నదని భావిస్తాడు. అయితే అది చెలియలి కట్టవరకే సాగి వెనుదిరిగి పోతుంటే చూసి నిరాశ చెందుతాడు. కెరటాల్ని అందుకోలేక మూల్గుతుంటే కొన్ని రాళ్లు చూసి కిసుక్కున నవ్వుతాయి. అప్పుడు కవి హృదయం బొమ్మలాగా మురిసిపోతుంది. అయితే సముద్రం బొమ్మలాగా మురిసిపోతుంది. అయితే సముద్రం మాత్రం ఒక్కొక్క సారి పాటల పాపాయి కెరటాల చేతులతో మార్చుకుంటూ దూసుకొస్తుంది. కేరింతలు కొడుతూ నాకు గిలిగింతలు పెట్టాకే పాపాయి సముద్రాన్ని మళ్లీ వెనక్కి తీసుకెళ్లిపోతుంది అంటూ తన్మయత్వం చెందుతాడు కవి. కవి తనను గులకరాయితో పోల్చుకుంటాడు. ఇలాంటి కవితే గీతాంజలిలో కూడా ఉంది. బెంగాళీ భాషలో ఉన్న దాన్ని గుడిపాటి వెంకటాచలం ఇలా అనువదించారు.

అంతులేని లోకాల సముద్రతీరాన
పిల్లలు కలుసుకున్నారు
పైన అనంతాకాశం నిశ్చలంగా ఉంది
అవిరామంగా సముద్రం పొంగిపొర్లుతోంది

గీతాంజలి – రవీంద్రనాథటాగూర్

అంతులేని లోకాల సముద్ర తీరాన

పిల్లలు అరుపులతో నృత్యాలతో కలుసుకున్నారు

ఇసుకతో ఇళ్లు కట్టుకుంటారు

ఉత్త ఆల్చిప్పలతో ఆడుకుంటారు

ఎండుటాకులతో పడవలు చేసి

విశాల సముద్రం పైన చిరునవ్వులతో వొదులుతారు

లోకాన సముద్ర తీరాల పిల్లలాడుకుంటున్నారు

కాని పిల్లలు గులకరాళ్లని పోగుచేసుకొని

వాటిని నీళ్ళలో వెదచల్లుతారు

గుప్తభాగ్యరాశుల కోసం వెతకరు

వాళ్లకి వలలు వెయ్యడం చాతకాదు

అంతులేని సముద్ర తీరాన

పిల్లలు కలుసుకున్నారు

తోవ తెలీని ఆకాశంలో తుఫాను విహరిస్తోంది

నావలు భగ్నమౌతున్నాయి

మృత్యువు విచ్చలవిడిగా సంచరిస్తోంది

పిల్లలు ఆడుతున్నారు, అంతులేని లోకాల తీరంపైన పిల్లల గొప్ప సమావేశం జరుగుతోంది”[1].

---

1. తెలుగు సుధానిధి – పు:44, [illegible]

ఈ కవితలో కవి పిల్లల అమాయక మనస్తత్వాన్ని లోకం తీరును చక్కగా వివరించాడు.

**5.3.2.3. జీవనం:**

జీవితంలో హాయిగా ఉండాలంటే ఏం చేయాలో కవి జీవనం కవితలో చిత్రీకరించాడు.

"పరదాలు తొలగించాలన్న సరదాలేనంత వరకూ
కెరటాల తటిల్లతలు తొలగనంత వరకూ
యెందుకన్న ప్రశ్న ఉదయించనంత వరకూ
యెంతో హాయి! అంటాడు కవి.
రేకు మరచిన చిన్న చీమ
దారి తెలియని క్రూసో
బంది ఖానాలో యెద్మండూ
మానవాళికి మంచి మిత్రులు
అంతు తెలియని వింత లోకపు
అగడ్తపానుపు అనుభవైక వేద్యం
ప్రయాణాల మలుపులో పులి పొంచి వుంటుందని తెలిసినా
అసంకల్పితంగా యెథావిధిగా

సాగుతూనే ఉంటుంది.

సాదాసీదా జీవన ప్రయోజనం

జీవన మొకపదబంధ ప్రహేళిక

అర్థం పర్థంలేని మాటలకు కూడిక

జీవన యొక పరమపదసోపానం

నిచ్చెనలు సైతం పాములైన వేళ

మొదటిగదిలోనే శాశ్వత నివాసం. అహంమంటలో ప్రేమయినా, ద్వేషమయినా వొక్కటే!

నిరంతర ఘర్షణలో

ప్రతి మనిషి సారథిలేని పార్థుడే!

నొక్కిన కొద్దీలేచే పడగా

వేడిన కొద్దీ యెగిసే పంజా

ప్రేమించిన కొద్దీ వేధించే కొరడా

క్షణంక్షణం చస్తున్నా బతకాలన్న కోరిక

స్వప్న శకలాలు కొన్ని సాక్షాత్కరిస్తాయి నిజంగా చీకటి కాంతులు కొన్ని కవ్విస్తాయి"

మృగకృష్ణలో సైతం దాహాలు తీరుతాయి. అనవరత మరణ కేళీలో ఆశమొగ్గ తొడుగుతుంది" అని ప్రతి మనిషీ జీవిత ఘర్షణను ఏ విధంగా ఎదుర్కొంటాడో తెలియజేశాడు కవి. పేరు మరచిన చిన్న చీమ, దారి తెలియని క్రూసో, బంధీఖానాలో ఎడ్మండు మానవాళికి మంచి మిత్రులంటాడు కవి. ప్రయాణాల మలుపులో పులి పొంచి ఉంటుందని తెలిసినా, అసంకల్పితాలుగా, యథావిధిగా జీవితం సాగుతూనే ఉంటుందంటాడు కవి. అదే సాదా సీదా జీవనమంటాడు.

జీవనమొక పదబంధ ప్రహేళిక అంటూ అది అర్థం పర్థం లేని మాటల కూడిక అంటూ స్పష్టం చేశాడు. నిచ్చెనలు సైతం పాములైన వేళ మొదటి గదిలోనే శాశ్వత నివాసం అంటాడు కవి. అహమనే మంటలో ప్రేమయినా ద్వేషమైనా ఒకటేనని ఈ కవిత ద్వారా తేల్చి చెప్పాడు కవి.

**5.3.2.4. కలకత్తాకల:**

ఈ కవితలో కవి స్థానిక ఎన్నికలను ప్రస్తావించాడు. బాగా నిరీక్షించిన తరువాత వచ్చే ఉదయం కలల డొల్లను పగులగొడుతుందంటాడు. కలకత్తాలోని దక్షిణేశ్వరుడి పాన వట్టాల చుట్టూ తిరుగుతున్న పాపతల్లి సికాయె తన పాపాయి కోసం దాచుకున్న బీజాక్షరాలపైన కన్నీళ్లు రాలుస్తున్నదని కరుణ పూరితంగా అంటాడు. సరిచేసిన దూరాన్ని నిర్వోహత్వంతో నిగ్రహించిన నిత్యానందమవునని ఆవలి తీరంలోని కాసిన్ని సత్య జలాల్ని కమండలంలో పొదివి పట్టుకున్నాడంటాడు. నిరుడు వెల్ల వేయించుకొన్న విక్టోరియా భవనమెకటి తన జ్ఞాపకాల్ని విలియమ్స్ కోటలోకి విసిరేసిందంటాడు.

"నిండుగా నిరీక్షణ పొదిగిన వుదయమొకటి కలల డొల్లను పగులగొట్టుకొని బయటకొచ్చేసరికి పురాతన పునరుజ్జీవన పథాలపైన స్థానిక యెన్నికల గద్దొకటి పహారాకాస్తోంది. దక్షిణేశ్వరుడి పాన వట్టాల చుట్టూ తిరుగుతున్న పాత తల్లి వొకతె

తన పాపాయి కోసం దాసుకున్న బీజాక్షరాలపైన కన్నీళ్ళు రాలుస్తోంది

యెటో పారిపోతోంది

ప్రజాస్వామ్యపు గొందుల్లో ధారబోసుకున్న

గతితార్కి కావశేషాల కోసం

కలకత్తా శేష ప్రశ్నల చరిత్ర హీనుల పాద దూళి కోసం కడవల్లో నిండిన కన్నీళ్లు ఎదురు చూస్తున్నాయంటాడు కవి. ఇలా కలకత్తా నగర ప్రాశస్త్యాన్ని దానికి పట్టిన నేటి దుస్థితిని నరేంద్ర ఎంత హృద్యంగా చిత్రించాడో ఈ కవిత తెలియజేస్తున్నది.

**5.3.2.5. సాహితి:**

హితాన్ని కోరే సాహిత్యంలోని గొప్పదనాన్ని తన కవితాశక్తితో పాటకుల్ని కవి ఏ విధంగా ఆకట్టుకున్నాడో ఈ కవితా భాగాన్ని పరిశీలిస్తే స్ఫురిస్తుంది.

"అప్పుడెప్పుడో స్తన్యమిచ్చేందుకు తల్లిగాదయచేసిన నువ్వు యిప్పుడు నాచేతి గోరు ముద్దలు తినడం కోసం పాపాయివైపోయావు నా చేయి పట్టుకొని నడుస్తున్న కూతురివా నువ్వు!

నీ వొడిలో దోగాడుతున్న చిన్నారినా నేను

యెప్పుడో ఆడుకోవడం కోసం మానాన్న తెచ్చి పెట్టిన బొమ్మవిగా నువ్వు!

యిప్పుడు నన్నే బొమ్మగా మార్చుకొని ఆడుకుంటున్న పసిపిల్ల వైపోయావు

నామానసాకాశమంతా నిండి నా ప్రపంచం నుంచే నన్నే నెట్టేసే వామనుడివా నువ్వు

నీ అస్తిత్వమంతా క్రమ్మి నిన్ను మురిపించిన రాధికనా నేను

నిరాశలా సాగిన యెడారిలో ఎటెళ్లాలో తోచకనిల్చుంటే

యెలా వచ్చి కలిశావే నువ్వు తోడుగా!

అంతులేని సృష్టి పిడికిట్లో ముడుచుకున్న వేళ

వేళ్ల సందుల్లోంచీ యెలా జారుకున్నావే! నిర్దయగా

యెండ మావిలా వూరిస్తావు యింద్రధనస్సులా కవ్విస్తావు

చిరునవ్వులా చెమరిస్తావు, కన్నీటి చినుకై అలరిస్తావు

అర్ఘ్యమిచ్చే వేళ దోసిట్లో యిముడు తావు

ఆపోసన పట్టబోతే పుడిసెడే దొరుకుతావు

తల్లివా తండ్రివా తోడబుట్టిన దానవా

గురుడివా మిత్రుడివా ప్రియురాలివా

ప్రేయసివా కూతురివా, అభయహస్తానివా

యెవరివే నువ్వు మాధురీ"! అంటాడు కవి.

సాహితీ అనే పేరుగల కవితలో సాహితిని కవి పరిపరి విధాలుగా భావించాడు. స్తన్యమిచ్చేందుకు తల్లిగా దయచేశావని, తన చేతి గోరు ముద్దలు తినడానికి పాపాయివైపోయావని తన చేయి పట్టుకొని నడుస్తున్న కూతురివని ఆడుకోవడానికి ఎప్పుడో తెచ్చిన బొమ్మవి నువ్వని పసిపిల్లవని, వామనుడివనీ, సాహితిని మురిపించే రాధికతానని తలుస్తూ కవి పరవశం చెందాడు.

మరణ సంధర్భంలో పూలగొలుసుల్తో బంధిస్తున్నావనీ, కెరటాల మేడపై ఎగతాలి చేస్తున్నావని ఇంద్రధనస్సులా కవ్విస్తావని, కన్నీటి చినుకై అలరిస్తావని అర్ఘ్యమిచ్చే వేళ దోసిట్లో ఇమడతావని కవి సాహితిని తలచుకొని తన్మయం చెందుతాడు. చివరికి తల్లివా తండ్రివా! గురుడివా, మిత్రుడివా, ప్రియురాలివా, ప్రేయసివా కూతురివా అభయహస్తానివా ఎవరివే నువ్వు మాధురీ అని ప్రశ్నిస్తూ తనలోని మమకారాన్ని చూపుతాడు కవి.

హితంతో కూడినది, హితాన్ని బోధించేది సాహిత్యం. ఆ సాహిత్యాన్ని సృజించటం మాటలుకాదు. ఒక వేళ కవి సాహిత్య సృజనకు పూనుకుంటే అతని మనో భావాల్లో కలిగే భావవీచికలు ఎలా పరిభ్రమిస్తాయో ఈ కవితలో దృశ్యీకరించాడు. కవి వాటిని పాఠకులతో పంచుకున్నాడు.

### 5.3.3. తత్వసంబంధ కవితలు:

తత్త్వం అంటే స్వభావం అని అర్థం. ఒక వ్యక్తి స్వభావం కావచ్చు, ఒక వస్తువు స్వభావం కావచ్చు ఒక జంతు స్వభావం కావచ్చు. కవి నరేంద్ర నలుపు, తెలుపుల సమ్మేళనమే జీవితం అనే విషయాన్ని ఒక కవితలో చక్కగా చిత్రించాడు.

#### 5.3.3.1. వైరుధ్యాలు:

ఈ కవితలో కవి మధురాంతకం నరేంద్ర చావు బతుకుల మధ్య ఉన్న వైరుధ్యాన్ని చిత్రించాడు.

చలికాలంలో వడగాడ్పులు, మండే ఎండల్లో మంచుపొగలు ఉండవు. ఇవి రెండు భిన్న పార్శ్వాలు అదే విదంగా జీవితం కూడా కష్టసుఖాల సమ్మేళనమని చెపుతాడు కవి. శ్వాస ఉన్నన్నాళ్లు మనిషి మౌనంగా ఉండలేడు. సైతానుల కోరల్లో చిక్కుకున్నాక సమస్యలే ఉంటాయిగాని స్నేహం ప్రేమ ఉండదు. మనిషి తన బ్రతుకులో ఆటుపోట్లను ఎదుర్కొన్నపుడు, ఇక వాటిని భరించలేక ప్రశ్నిస్తాడు. అక్కడే తిరుగుబాటు పుడుతుంది. దాని ఫలితంగా పగ ప్రతీకారం చెలరేగుతాయి. దాంతో ఎన్నో అనర్థాలు కలుగుతాయి. ఈ విషయాన్నే కవి ఈ విధంగా కవిత్వీకరించాడు.

ప్రేమించిన చూపుల్లో
పగబూనిన పడగలు
ముఖాల మీసాల్లో

కరుణించిన చెమరింతల బిందువులు

బతుకంతా చావుల సందోహం కాగా

చావంతా బతుకుల సంరంభం కాదా!

ప్రేమించిన చూపుల్లో

పగబూనిన పడగలు విప్పరాదు. ముఖంలో చిరునవ్వు హాస్యప్రియత్వం ముఖ్యంగా ఉండాలంటాడు. కవి మధురాంతకం నరేంద్ర చివరికి మన బతుకంతా చావుల సందోహమని చావంతా బతుకుల సంరంభమని స్పష్టం చేస్తాడు. కవికి ఈ కవితా రచనకు ప్రేరణ భగవద్గీతలోని "జాతస్య హి ధ్రువో మృత్యు: ధ్రువంజన్మ మృతస్యచ! అనే శ్లోకమే ఆధారం కావచ్చు.

ఈ కవిత ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చి మనిషిలోని స్వార్థాన్ని తొలగించుటకు కవి ప్రయత్నించాడు. కాబట్టే పెద్దలు కూడా పుట్టుట గిట్టుట కొరకే అని అన్నారు. మనిషి జీవితానికి నిర్యాణం తప్పదని క్లుప్తంగా తెలియజేశాడు కవి.

ఇక్కడ ఒక చేయి అంటే జీవితం పై ఆశ. రెండు ముఖాలు అంటే రాత్రిపగలు, మూడు కాళ్లు అంటే త్రికాలాలుగా చెప్పవచ్చు. భూత వర్తమాన భవిష్యత్తులే ఆ మూడు కాళ్లు. కానీ ఇంకా తాత్వికంగా చెప్పాలంటే సత్వరజ తమోగుణాలను మూడు కాళ్లతో పోల్చాడని చెప్పవచ్చు. ఈ కవి అస్తిత్వ వాదాన్ని బలంగా తన రచనల్లో ప్రదర్శిస్తాడు. కాబట్టి ఆయన తాత్విక భావజాలాన్ని ఏ విధంగానైనా అన్వయించుటకు వీలున్నది.

**5.3.4. మత సంబంధ కవితలు:**

"జీవునకును మనుజునకును, నిరవధికునకును, సావధికునకును మధ్య గల సంబంధమే మతమనబడుతుంది. మనుష్యునిలో సహజంగా ఉన్న దేవత్వమును అభివ్యక్తీకరించునది మతం"[1] అంటాడు ఆచార్య శ్రీ సత్యనారాయణమూర్తి, అంతేకాదు "మతం ఒక జాతి సంస్కృతిని సర్వవ్యాపతం చేయగల శక్తిమంతమైనది అంటాడు"[2]. ఈ మార్గంలో నడిచినవే 'హేల' 'యే పాసేజ్ టు డెత్' కవితలు.

5.3.4.1. హేల:

ఈ కవితలో 'శిలువను' మోసిన దేవుని ఔన్నత్యాన్ని కవి ఎలా చిత్రించాడో చూడండి.

"దేవుడు పరుల కోసం శిలువను భరించాడు
మనిషి తన కోసమే తన శిలువను తానే యెన్నుకుంటున్నాడు.
శిలువపై వేలాడే దేవుడి కళ్లలోంచి రక్తాశ్రువులు
శిలువను మోస్తున్న మనిషి పెదవులపైన కనిపించని కవ్వింతలు"

అనే కవితలో ఏసు ప్రభువు పరుల కోసం శిలువను భరించాడు. అయితే మనిషి తన కోసమే తన శిలువను ఎంచుకుంటున్నాడు. శిలువపై వేలాడే దేవుని కళ్లలోంచి రక్తాశ్రువులు కారాయి. అయితే శిలువను మోస్తున్న మనిషి పెదవులపైన

1. వివేకానంద సంపూర్ణ గ్రంథావళి - ఆచార్య శ్రీ సత్యనారాయణ మూర్తి, జొన్నలగడ్డ - సంపుటం- 2, పుట-276
2. వివేకానంద సంపూర్ణ గ్రంథావళి - ఆచార్య శ్రీ సత్యనారాయణ మూర్తి, జొన్నలగడ్డ - సంపుటం-2- పుట-385, మైలాపూరు, మద్రాసు-4-1962

కప్పింతలు కనిపించవు. అయితే వంశానుగతంగా కొందరి భుజాలపైకి శిలువ వస్తుంది. మొదట్లో తమాషాగా ఆడుకుంటుంది. అది అలవాటుగా మారుతుంది. చివరికి బదనికలా తగులుకుంటుంది. ఏదో ఒక నెపంతో శిలువను దగ్గరకు చేర్చుకున్నవాడు అటు తరువాత మరులుగమ్మి దాన్నే మోస్తూ గానుగెద్దు లాగా దొర్లుతుంటాడు. ఇష్టం వచ్చినపుడు మోసి, ఇష్టంలేనపుడు విడిచి అదాక విధంగా ఆడుకుంటాడు. ఏదో ఒక సంక్రమణ వేళ విచిత్రంగా దాన్ని మోహించటం మొదలు పెడతాడు.

రంగుల శిలువను ధరించినవాడు లోహపు శిలువను మోసేవాన్ని కసురుకుంటాడు. ఉక్కు శిలువను మోస్తున్నవాడు చక్క శిలువను మోస్తున్న వాన్ని దగ్గరకు తీసుకుంటాడు.  కొయ్య శిలువను ఎత్తుకున్నవాడు మట్టి శిలువను ఎత్తుకున్నవాన్ని చూసి చిట్లించుకుంటాడు. కొట్టొచ్చినట్లుగా కనిపించే భారీ శిలువను ఎత్తుకున్నవాడు మట్టి శిలువను హత్తుకున్నవాన్ని చూసి ముఖం చిట్లించుకుంటాడు. కనిపించని భ్రాంతిలాంటి శిలువను ఎత్తుకొన్న వాన్ని చూసి కదనానికి కాలు దువ్వుతాడు. శిలువను మోయలేని మూపు కోసం వెదుకుతున్నవాడు ఖాళీగా కనిపించే వీపు కోసం వెదుకుతాడు. ఒక్కోసారి మోసుకొచ్చిన శిలువ కంటే తానే భారమయ్యానని శరీరం అంటుంది. అప్పుడు సగం సగం సల్లేఖనాలూ అరకొర ప్రాయోపవేశాలే శరణ్యం.

భూజాలపైన కండువాను సైతం విసరికొట్టిన వాడు ఎదురైనపుడు శిలువల ముఖాల్లో మోనాలిసా నవ్వులు కనిపిస్తాయి. అప్పుడు శిలువంతా తానే తానంతా

శిలువగానే మనిషి భ్రమిస్తాడు. అపుడుఅడవిలో కొండవాగులో నీటి దొరువు పక్క గుండెను మనస్సును రంగరించి వెలుగు రెక్కల్ని విప్పి జ్వలిస్తున్న గడ్డి పువ్వొకటి శూన్యరాగంలో నిశ్శబ్దంగా లయించి పోతుంది. అప్పుడు చూసేవారికి లోకమంతా గడ్డిపువ్వుగానే కనిపిస్తుంది. గడ్డి పువ్వే లోకంగా భ్రమించబడుతుంది. అలాంటి గడ్డి పువ్వును చూసైనా మనిషి నేర్చుకోవాలి. శిలువ అనే జీవిత భారాన్ని మోస్తూ గడ్డి పువ్వు స్వచ్ఛతను, స్వేచ్ఛను చూసి మనిషి పరవశించాలి.

ఈ కవితలో కవి మనుషుల మధ్య ఏర్పడే అంతరాలను ఎత్తి చూపుతాడు. శిలువ మోయువాడు అంటే శ్రమజీవి. ఆశ్రమజీవి కూడా మరొక శ్రమ జీవిని చులకనగా చూస్తానంటాడు కవి. ఇవి లోకవృత్తం దృష్ట్యా చూస్తే నూటికి నూరు శాతం వాస్తవమనే విషయం స్పష్టమవుతుంది. కవి నిజజీవిత వాస్తవాలను ఏసు క్రీస్తు శిలువ మోతకు లంకె పెట్టి చిత్రించిన తీరు చాలా అద్భుతంగా ఉంది.

**5.3.4.2. యే పాసేజ్ టు డెత్:**

మహా మహులందరూ తామొకటి సాధించి తీరాలని అనుకొని ముందుకు నడిస్తే, అందుకు భిన్నమైన మరొకటి సంప్రాప్తించిన విధానాన్ని, మనిషి ఒకటి తలిస్తే ఏమేమి జరుగుతుందో అనే విషయాన్ని క్రింది కవితా భాగంలో కవి యిలా చెప్పాడు.

కలలకు కలలు కనడం నేర్పుతూ

తానే వోకలగా మారిపోయాడు

ఢిల్లీ కోసం బయలుదేరి

దౌలతాబాదులో రైలుదిగిపోయాడు

దేశపు జండాగా బతుకుతానన్నవాడు

చచ్చాక చిన్న స్మృతి గీతమై మిగులుతానంటాడు

కలలకు కలలుకనడం నేర్పుతూ, తానే ఓ కలగా మారిపోయాడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఢిల్లీ కోసం బయలుదేరి దౌలతాబాదులో రైలుదిగిపోయాడు మరొక వ్యక్తి. దేశపు జెండాగా బతుకుతానన్నవాడు చచ్చాక చిన్నస్మృతి గీతమై మిగులుతానంటాడు ఒక పోరాట యోధుడు.

వీరందరూ ఒకటి సాధించాలని ప్రయత్నించి మరొక రంగంలో ప్రవేశించారు. ఈ కవిత పైకి సర్వ సాధారణ భావాన్ని అందిస్తున్నా అంతరంగికంగా తాత్వికతను ప్రభోదిస్తున్నది. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా ఎన్ని ఆవిష్కరణలు చేసినా శాస్త్ర సాంకేతిక పరంగా ఎన్నో విజయాలు సాధించినా అవన్నీ దైవమనే అతీత శక్తికి లోబడే ఉంటాయంటాడు కవి 'తానొకటి తలచిన దైవ మొకటి తలచు' అన్న సామెత దీనిని బట్టే పుట్టి ఉండచ్చు.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన కవులు, వ్యోమగాములు ఒకరేమిటి ఏ రంగంలో విజయం సాధించిన వారైనాసరే వారు ఒకటి సాధించాలని పూనుకొని, మరొక కొత్త గమ్యానికి చేరుకొన్నా వారు ఉన్నారు. అందుకు కవి ఈ కవితలో చూపిన

ఉదాహరణలే ప్రజల నిదర్శనం. ఈ కవిత ద్వారా కవికున్న విస్తృత విషయ పరిజ్ఞానం కూడా తెలుస్తున్నది.

**5.3.5. ప్రకృతి సంబంధ కవితలు:**

భగవంతుడు సృష్టించిన ప్రకృతి ఎంతో అద్భుతమైంది. ప్రకృతిలో దొరకని వస్తువంటూ ఉండదేమో! అనిపిస్తుంది సృష్టికి ప్రతి సృష్టి చేస్తాడు కవి.

**5.3.5.1. వొకమరణం రెండు స్మృతి గీతాలు:**

మధురాంతకం నరేంద్ర ప్రకృతిలోని వస్తువుల్ని పాఠకునికి ఏ విధంగా ప్రత్యక్షం చేస్తాడో ఈ కవితా భాగాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది.

"నదులు యెండిపోతాయి

నదాలు యివిరి పోతాయి

సాగరాలు మాత్రం సవ్వడి చేయడం ఆపవు

చివుళ్ల రాలిపోతాయి

చెట్లు కూలిపోతాయి

బీజాలు మాత్రం మొలకెత్తడం మానవు

మిణుగుర్లు మలుగుతాయి

కార్చిచ్చు ఆరిపోతుంది

వెదురుగుములు రాపిడిలో వెచ్చదనం కదలుతూనే ఉంటుంది.

బుడగలు చిట్లుతాయి

గాలిగుమ్మటాలు పేలతాయి

భూగాళాన్ని వొడిసిపట్టుకున్న గాలి పిడికిలి సడలదు

మేఘశకలం కరిగి నీరవుతుంది

తోక చుక్కలు నిలువునా జారుతాయి

ఆకాశసంద్రంలో చుక్కల పడవలు సాగుతూనే ఉంటాయి"

కవి ఈ కవితలో ప్రకృతి ధర్మాలను మానవలక్షణాలకు అన్వయించి చెప్పాడు. నదులు ఎండిపోతాయి. నదాలు యిమిరిపోతాయి. కానీ సాగరాలు మాత్రం సవ్వడి చేయడం ఆపవు. చివుళ్ళు రాలిపోతాయి. చెట్లు కూలిపోతాయి. బీజాలు మాత్రం మొలకెత్తడం మానవు. మిణుగురు పురుగులు వెలుగుతాయి. కార్చిచ్చు ఆరిపోతుంది. వెదురు గుములు రాపిడిలో వెచ్చదనం రగులుతూనే ఉంటుంది. అని చెప్పడంలో కవిలో ఉన్న ప్రకృతి పరిశీలనాశక్తి ద్యోతకమవుతుంది.

**5. 3. 5. 2. వైమాయిని:**

కవి ఈ కవిత ద్వారా ప్రకృతిలో వచ్చే మార్పులను విమాన వేగంతో పోల్చి చెప్పడం విశేషం.

"వొక కవిత ఆకాశంలో పుడుతోంది
పుట్టీపుట్టక మునుపే మేఘమై యెగిసి పడుతోంది
సాంద్రమైన అనంతంలో స్వేచ్ఛగా విచ్చుకుంటుంది
మరుపుపూలనూ తలపు పండ్లనూ కవ్విస్తూ
మెరుపు తీగలను, తళుకు తారలనూ తొడుగుతోంది
అనేకానేక నక్షత్రాల మధ్య
తానే ఒక జ్వలన గోళమై
తనదే అయిన గ్రహ కుటుంబాన్ని సృజిస్తోంది" అంటాడు కవి.

కవిత ఆకాశంలో పుడుతుందని, పుట్టీపుట్టక ముందే మేఘమై ఎగిసిపడుతుందంటాడు కవి. అటు తర్వాత అది సాంద్రమైన అనంతంలో స్వేచ్ఛగా విచ్చుకుంటుందంటాడు. చిన్న కదలికలోంచి పుట్టి చుక్కల్ని సవాలు చేస్తుందంటాడు. అది విశాలంగా పరుచుకున్న మౌనంలోంచి విమానమై దూసుకుపోతోందంటాడు.

ఈ కవితలో ప్రకృతి చిత్రణ మనిషికున్న ఆశాజీవితత్వం చక్కగా చిత్రించబడింది. కవిలోని కవితాశక్తికి అభివృద్ధేగానీ అంతం లేదనే విషయం కూడా మనకు కన్పిస్తుంది.

### 5.3.5.3. అసంగతాంతం:

కవి ఈ కవితలో సహజ సిద్ధంగా జరిగే సూర్యోదయ సూర్యాస్తమయాలను వాస్తవ దృక్పథంతో సాదృశ్యాలను చూపుతూ చిత్రించాడు.

సాఫీగా సాగిన గాలి గొంతునొక్కితే సరదాగా స్వరాల తపస్సులు భగ్నమవుతాయని, సాంద్రంగా ఘనీభవించిన రంగు తెరల్ని చిత్రంగా పేనితే చిత్రాలు దొర్లుతాయని అంటూ చెప్పిన ఈ కవితను గమనించండి-

“మధురిమల మార్గాలకున్న అడ్డుకట్టలు

బలహీనమై తెగిపడిన చోట పూలు వికసించాయి

పురి విప్పిన జలపించాల్ని బలవంతంగా విడగొడితే

ఇంద్రధనుస్సులు విరిసాయి

ఉద్రూతలూగించిన జీవిత నాటకానికి

అర్థాంతరంలో తెరపడితే

వూహించని అర్థాలు స్ఫురించాయి

ప్రేమగా రవళించబోయిన రాగంలో

అసంగతాల సంగతులు పేనితే

మనిషి తయారయ్యాడు”

మధురిమల మార్గాలకున్న అడ్డుకట్టలు బలహీనమై తెగిపడిన చోట పూలు వికసిస్తాయని స్పష్టం చేశాడు కవి. మేఘాల ఘర్షణలో ఇంద్రధనుస్సులు పుదుతాయని మానవ జీవన గమ్యంలో అడ్డంకులు పడితే కలిగే పరిణామాలు, మంచి చెడ్డల మధ్య మనిషి స్థితిని ఈ కవితలో ఎంతో హృద్యంగా పొందుపరిచాడు కవి.

### 5.4. సామాజిక స్పృహ:

ఏ కవి అయినా, రచయిత అయినా సామాజిక స్పృహతో రచనలు చేస్తే అవి ప్రజాదరణ పొందుతాయని గట్టిగా చెప్పవచ్చు. ప్రజల సమస్యలను నేపథ్యంగా తీసికొని చేసిన రచనలు సమాజం పై ప్రభావాన్ని చూపుతాయి. అట్టి రచనలకే ప్రజాబాహుళ్యంలో చెప్పుకోదగ్గ గుర్తింపూ ఉంటుంది. ఈ దృక్పథంతో చూసినపుడు మధురాంతకం నరేంద్ర కవిత్వం ప్రజామోదం పొందినదిగానే భావించవచ్చు. వీరి కవితల్లో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. వీరు ప్రజా జీవితంలోని భిన్న పార్శ్వాలను విభిన్న కోణాల్లో పరోక్ష సంకేతాల ద్వారా వ్యక్తం చేస్తారు. అదీ వీరి పత్యేకత.

కవి నరేంద్ర బహిష్కృత గీతం అనే కవితలో కష్టాలను చీకటితోను, సుఖాలను వెలుగుతోను సరిపోల్చారు.

"ప్రతి రెండు చీకట్లనూ ముడివేసే సంకెలపవలు ప్రతి రెండు చీకట్లను ముంచేసే ఉప్పెనరాత్రి" అంటారు. మనిషికి ఎన్నో సమస్యలు ఎదురౌతుంటాయి. అప్పుడు ఆ సమస్యలు ఎదుర్కొనే మనిషి గుండెదిటువుఔతుంది. ఆ సమస్యను భరించే శక్తి వస్తుంది. అదే అతని జీవితంలోని పవలు. అయితే పవలుగాని రాత్రిగాని నిలకడగా ఉండవు. కష్టాలనే చీకట్లను రాత్రి అనే చెలమలను నింపుతూ జీవితమనే ప్రవాహం సాగుతూ ఉంటుంది. అది చివరకు సముద్రాన్ని చేరుతుంది. అక్కడ చేరటమే దానికి గమ్యం. దానినే GOAL అంటారు. అదే జీవిత పరమార్థ సాధక వెలుగు.

'వైరుద్యాలు' అనే కవితలో మనిషి మనస్తత్వాన్ని సామాజిక స్పృహతో లింకుపెట్టి చెబుతాడు.

"ప్రేమించిన చూపుల్లో

పగబూనిన పడగలు" అంటాడు కవి.

మధురాంతకం నరేంద్ర మనిషి సాటి మనిషిని ప్రేమిస్తాడు. అయితే ఆ ప్రేమ ఎంతోకాలం నిలవదు. ఆ ప్రేమ చూపుల్లో పగ-పడగలు విప్పి బుసగొడుతుంటుంది. ఇది భార్య భర్తల తండ్రీ కొడుకుల, తల్లీ కూతుళ్ల, ఇద్దరి మిత్రుల, రాజకీయ ప్రత్యర్థుల, ఇరుగు పొరుగు ఇండ్ల వారి మధ్య, ఇద్దరు సహెూద్యోగుల మధ్య యధేచ్ఛగా కొనసాగుతుంటుంది. పైకి మాత్రం ప్రేమ నటించినా లోలోపల పగ ప్రజ్వరిల్లుతుంటుందని కవి పరిశోధనా బుద్ధితోనూ, అనుభవ పూర్వకంగానూ చెప్తాడు.

ఎవ్వరూ శాశ్వతంగా బతకరని, పగ పనికిరాదని అందరికీ తెలుసు. అయినా దాని నుంచి బయటపడరు, పడలేకున్నారు. శ్రీనాథ మహాకవి తన పల్నాటి వీర చరిత్రలో "పగవృద్ధిబొందించు భ్రష్టులేగాని, యుడగించు నేర్పరుల్ అవనిలో లేరు"[1] అంటాడు. అదే విధంగా తిక్కన మహాకవి పగవల్ల కలిగే నష్టాలను ధర్మరాజు శ్రీకృష్ణ పరమాత్మునికి ఇలా చెప్పాడు. " –

---

1. పలనాటి వీర చరిత్ర – శ్రీనాథుడు – పుట- 36
2. ఆంధ్ర మహాభారతం – తిక్కన శ్లో- ప-21

ఇవన్నీ తెలిసికూడా ప్రజల్లో మార్పు రాలేదు పోతేపోనీ పగలేకుండా బతుకుతున్నారా అంటే అదీ లేదు. ఆ పగ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. దానికి హద్దులు లేవుమరి. అలా పెరిగిపోతున్న పగవల్ల కలిగే ఫలితాన్ని గూర్చి కవి ఇలా అంటున్నాడు.

"బతుకంతా చావుల సందోహం కాగా

చావంతా బతుకుల సంరంభం కాదా"

అంటూ నిర్వేదంతో ప్రశ్నిస్తాడు. ఎంతకాలం బతికినా ఒకనాటికి చావు తప్పదంటాడు కవి. చివరికి ఆ చావు బతుకు కూడా ఒక సంరంభమేనంటాడు.

**మార్మికరాగం:**

మరో కవిత "మార్మికరాగం" అనే కవితలో కవి అస్తిత్వాన్ని తాత్విక దృక్పథంతో ఇలా అంటాడు.

"అగాధకాల సముద్రాన్ని ఆపోసన పట్టేదే అస్తిత్వం" అంటూ నిర్వచించాడు. సముద్రం అనంతమైంది. దానిలోతు నీటి పరిమాణం, అలల అలజడిని నిగ్గుదేల్చలేం. అట్లాంటి దాన్ని వడపోత పోసేది అస్తిత్వం. అది అంత సులువైన కార్యం కాదు. అది నిరుపమానమైందనే చెప్పాలి. అటువంటి అస్తిత్వంలో మనిషి బతుకుపోరాటాన్ని సాగిస్తుంటాడు. అలసిపోతాడు ఆ పోరాటం ఆరాటం చివరికి అణువేదికపై బ్రహ్మాండమంతా వ్యాపించిన అస్తిత్వసరాగ ప్రళయ హేలగా మారుతుంది. ఆ స్థితిలో దానిని తాకితే అది తెమ్మెర అవుతుంది. దానిని రవలిస్తే

కంజిరఅవుతుంది. అది కదిలితే కెరటమౌతుంది. దానిని జ్వలింపజేస్తే దీపమై వెలుగుతుంది. అట్టి దానిని స్పందింపజేస్తే మధురిమఅవుతుంది. ఆ స్థితిలో ఒకరి అవసరం మరొకరికుంటుంది. ఆ విషయాన్ని గురించి కవి 'నేనుంటే నేనువ్వు ఉంటావని స్పష్టంగా ప్రకటించాడు. ఇద్దరి మధ్య ఉండాల్సిన సహృదయ బాంధవ్యాన్ని ఈ కవితలో కవి వ్యక్తం చేశాడు.

ప్రస్థానం అనే కవితలో బతుకు వెతలను చిత్రించాడు కవి మహా ప్రస్థానం పేరుతో శ్రీశ్రీ కవిత్వం రాశాడు. అది సాహిత్యలోకంలో ప్రభంజనం సృష్టించింది. ఆ ప్రస్థానం పుట్టుక బతుకు వెతల నుంచి వచ్చింది. దానిని స్ఫూర్తిగా తీసుకొని మధురాంతకం నరేంద్ర ఇలా రాశారు.

"వెతలను మధనలతో రంగలించి

చేదుకతలతో బతుకు వెళ్లబోస్తాం" అంటాడు.

మన బతుకులో ఎన్నో సమస్యలు తమపై ప్రభావం చూపుతాయి. అవన్నీ చేదుకతలేగదా! ఈ సమాజంలో సమస్యలు లేని వ్యక్తి మనకు కనిపించడు. ఈ విషయం మనకందరికీ అనుభవైక వేద్యమే గదా! సమస్యల గురించి శ్రీశ్రీ ఇలా అంటాడు.

"ఆ సాయంత్రం

రాక్సీలో నార్మాషేరర్

బ్రాడ్వేలో కాంచనమాల

ఎటు కేగుటో సమస్య తగిలిం
దొక విద్యార్థికి
ఉడిపి శ్రీకృష్ణ విలాస్‌లో
అటు చూస్తే బాదం హల్వా
ఇటు చూస్తే సేమాన ఇడ్లీ
ఎంచుకొనే సమస్య కలిగిం
దొక ఉద్యోగికి!
ఆ సాయంత్రం
ఇటు చూస్తే అప్పులవాళ్లు
అటు చూస్తే బిడ్డల ఆకలి!
ఉరిపోసుకు చనిపోవడమో
సముద్రమున పడిపోవడమో
సమస్యగా ఘనీభవించిందొక
సంసారికి!"[1]

శ్రీశ్రీ ఈ కవితలో ఒక విద్యార్థి, ఒక ఉద్యోగి, ఒక సంసారి సమస్యలను కళ్లకు కట్టినట్లు చిత్రించాడు.

---

1. మహాప్రస్థానం – సంధ్యా సమస్యలు, పు:50,

'వర్తమానం' అనే కవితలో

"చినిగిన స్వప్నం లాంటి వలని భుజానేసుకొని

చిటికెడు సత్యం కోసం

ముసలాడొకుడు మృగతృష్ణల వైపు సాగుతూ అక్కడే తచ్చాడుతాడు" అంటాడు కవి.

మనిషికి జీవిత చరమ దశలో కూడా ఆశచావదని, ఇంకా ఎంతో కాలం జీవించాలని, ఏదో సాధించాలని, ఎంతో అనుభవించాలని ఎండమావులవైపు పరుగులు తీస్తాడు అంటాడు కవి. కానీ ఏమీ సాధించలేడు. అయినా అక్కడే తచ్చాడుతుంటాడు. ఇది మనిషి స్వభావం అంటాడు కవి.

హేల: అనే కవితలో "దేవుడు పరులకోసం శిలువను భరించాడు. మనిషి తనకోసమే తన శిలువను తానే ఎన్నుకుంటున్నాడు" అంటాడు మధురాంతకం నరేంద్ర. ఇది ఎంత చక్కటి భావన.

ఈ కవితలో స్వార్థం, ఈర్ష్య, అసూయ పనికిరాదని త్యాగం, పరోపకార గుణం ఉండాలని నొక్కివక్కాణించాడు. ఏసు ప్రభువు పరుల కోసం, ప్రజల కోసం శిలువను భరించాడు. అయితే మనిషి మాత్రం తన స్వార్థం కోసం ఆరాటపడి తన శిలువను తానే అంటే కష్టాలను తానే కొని తెచ్చుకుంటున్నాడు. దీనినే ఆశ అని కూడా అనవచ్చు. నేటి మానవుడు అత్యాశకుపోయి అగ్రులు చాస్తున్నాడు.

శ్లో॥ ఆశనామ మనుష్యాణాం! కాచి దాశ్చర్యశృంఖలా!

యయాబద్ధా: ప్రధావంతి, ముక్తాస్తిష్టంతి పంగువత్"[1]

ఆశ అనే దానితో మనుషులకుండే బంధం చాలా ఆశ్చర్యకరంగాతోస్తుంది. దీనికి బద్ధులైనవారు పరుగులు పెడుతుండగా, ఈ సంకెల నుంచి విముక్తులైన వారు కుంటివారివలె చతికిలపడిపోతున్నారని హితోపదేశం తెలుపుతున్నది. అయినా అత్యాశ పనికిరాదని గట్టిగా చెప్పవచ్చు.

జీవనం కవితలో మనిషిలోని ఆశా తత్వాన్ని "మృగతృష్ణలో సైతం దాహాలు తీరుతాయి అనవరత మరణ కేళీలో ఆశ మొగ్గ తొడుగుతుంది.

జీవనం

నిరంతర నిర్యాణం

అనంత ఉల్లేఖనం" అంటూ వ్యాఖ్యానిస్తాడు కవి.

మృగతృష్ణలో దాహం తీరదు. అయినా దాహం తీర్చుకోవచ్చునంటాడు. ఎలాగంటే మరణ సమయంలో కూడా మనిషిలో ఆశ తీరదంటాడు. కొద్దిసేపటికి చనిపోతానని తెలిసినా నిర్వేదంతో మనిషి మసులుకోడట. అప్పుడు కూడా అతనిలో ఆశ మొగ్గ తొడుగుతుందట. మొగ్గ తొడుగుతుంది అనే పదప్రయోగమే చాలా విశిష్టమైనది. వినూత్నమైనది కవిత్వ తత్వం తెలిసిన కవులకే అది సాధ్యమౌతుంది అంటే అప్పుడు కోరిక పుడుతుందని అర్థం. అలా పుట్టిన కోరిక జీవనానికి

---

1. హితోపదేశం - అ - 3 - శ్లో - 112

దారితీస్తుంది. అయినా నిర్యాణం తప్పదు. దాన్ని వివరించాలంటే అనంత ఉల్లేఖనమవుతుంది అంటారు మధురాంతకం నరేంద్రగారు.

**5.5. సాదృశ్యాలు:**

కవి తాను చెప్పదలచుకున్న విషయాన్ని పాఠకుల హృదయాలకు హత్తుకొనేటట్లు చెప్పటానికి చక్కని సాదృశ్యాలను ఎన్నుకుంటాడు. విషయానుగుణంగా, భావానుగుణంగా ఎన్నుకున్న సాదృశ్యాలు పాఠకులను బాగా ఆలోచింపజేస్తాయి. కవిత్వ రచనలో ఇదొక విశిష్ట గుణం. ఇది వేదాది గ్రంథాల నుంచి పరంపరగా వస్తున్నదే. అక్కడ వీటిని అలంకారాలన్నారు. ఆధునిక కవిత్వంలో దీన్నే సాదృశ్యాలంటారు. చక్కని సాదృశ్యాలను చిత్రించటం సామాజిక స్పృహ ఉన్న కవులకు మాత్రమే సాధ్యమౌతుంది. మధురాంతకం నరేంద్ర చక్కని సామాజిక స్పృహ ఉన్న కవి. ఈయన కవితల్లోని కొన్ని సాదృశ్యాలను పరిశీలిద్దాం.

'బహిష్కృత గీతం అనే కవితలో "చీకటి మనస్సును వెలుతురు బొందిలో నిలపడం కంటే వెలుతురు మనస్సును చీకటి లోయల్లోకి తరమడమే మేలు" అంటాడు కవి.

ఇక్కడ ఒకసారి మనస్సును చీకటితోను, మరోసారి వెలుతురుతోనూ పోల్చిచెప్పాడు. ఆ పంక్తుల్లోనే బొందిని వెలుతురుతోను, లోయను చీకటితోనూ పోల్చాడు. బొంది అంటే శరీరమని అర్థం. ప్రాణమున్న శరీరాన్ని వెలుతురుతో, ప్రాణం లేని శరీరాన్ని చీకటి లోయలోకి తోసేయాలంటాడు. చీకటి లోయ అంటే

ఖననం చేసే సమాధి అని అర్థం. అంతేకాదు రాత్రిని 'నది'తోను నిద్రను పడవతోను, కను రెప్పల్ని తెరచాపలతోను, కలల్ని తిమింగలాలతోను పగలును తాబేలుతోను పోల్చడం కన్పిస్తుంది.

వైరుధ్యాలు అనే కవితలో వణికించే చలిలో వడగాలి దెబ్బలు మండించే జ్వాలల్లో మంచు పొగల క్రీడలు" అంటాడు కవి.

ఈ సాదృశ్యంలో మంచుపొగలను క్రీడలతో వణికించే చలిని వడగాలి దెబ్బలతో పోల్చాడు.

'మార్మికరాగం – వ్యక్తిగత వర్ణం' అనే కవితలో ఆకాశం బంతితో ఆడుకుంటూ అంటాడు కవి ఇక్కడ ఆకాశాన్ని బంతితో పోల్చాడు.

'కవితలో నిశ్శబ్దపు చురకత్తిని' అంటాడు. ఇక్కడ నిశ్శబ్దాన్ని చురకత్తితో పోల్చాడు.

**'వర్తమానం'** కవితలో "సోమయాజిలా నిండు గర్భిణీ వొకతె ఆవైపు నడుస్తుంది" అంటాడు. ఇక్కడ నిండు గర్భిణీని – సోమయాజితో పోల్చాడు కవి.

హేల కవితలో – 'శిలువల ముఖాల్లో మొనాలిసా నవ్వులు నిలిచాయి' అంటాడు కవి. ఇందులో స్వార్థాన్ని ఆశతో పోల్చాడు. మానవుడు అత్యాశకు పోయి అర్రులు చాచుతున్నాడని అంటాడు కవి.

మాయాలాంతరు అనే కవితలో మానవ జీవితం అశాశ్వతం, 'మాయ' అంటాడు కవి.

శరీరమే చెట్టయినట్టు

అంగాంగానికి పూలు పూసినట్టు

కాసేపు చెదిరిన కల సమీకరణల్ని చిత్రంగా విరిచేస్తుంది అంటాడు.

ఇక్కడ శరీరాన్ని చెట్టుతో, కలలను సమీకరణలతో పోల్చాడు కవి.

**జీవనం** అనే కవితలో -

"అహం మంటలో

ప్రేమయినా ద్వేషమైనా వొక్కటే!" అంటాడు కవి

ఇక్కడ అహం అనే మంటలో ప్రేమ, ద్వేషాలు రెండూ ఒకటే అంటాడు. అంటే ప్రేమకు ద్వేషానికి తేడాలేదంటాడు కవి.

**కలకత్తాకల** – అనే కవితలో

"కలల డొల్లను పగులగొట్టుకొని బయట కొచ్చేసరికి" అంటాడు కవి. ఇక్కడ కలలను డొల్లతో పోల్చాడు.

**'యే పాసేజ్ టుదెల్'** అనే కవితలో -

"రాతి గుండెల్లో చెమ్మచివుర్లు రవలించడం కోసం" అని ఉంది. ఇక్కడ గుండెను రాతితో పోల్చాడు కవి.

**5.6. నరేంద్ర కవితల్లో శైలీ విశేషం:**

మధురాంతకం నరేంద్ర రాసిన కవితలు సరళ శైలిలో ద్రాక్షాపాకం లాగ అందరికీ అర్థమై ఆనందించే లాగా సాక్ష్యాత్కరిస్తాయి. పాఠకుల్ని మళ్లీ మళ్లీ చదవాలనే ఉత్సాహాన్ని కల్గిస్తాయి.

ఉదా:- తాకితేనే తెమ్మెర

రవళిస్తేనే కంజీర

కదలితేనే కెరటం

జ్వలిస్తేనే దీపం

స్పందిస్తేనే మధురిమ

నేనుంటేనే నువ్వు

నువ్వుంటేనే నేను

అంతేకాదు సాహితీ అనే మరో కవితలో వర్ణనా శిల్పాన్ని పరిశీలించండి.

"అప్పుడెప్పుడో స్తన్యమించేందుకు తల్లిగా దయచేసిన నువ్వు

ఇప్పుడు నా చేతి గోరుముద్దలు తినడానికి పాపాయి వైపోయావు

నా చేయి పట్టుకొని నడుస్తున్న కుంతురివా నువ్వు

నీ వొడిలో దోగాడుతున్న చిన్నారినా నేను

ఎప్పుడో ఆడుకోవడం కోసం మానాన్న తెచ్చి పెట్టిన బొమ్మవిగా నువ్వు

ఇప్పుడు నన్నే బొమ్మగా మార్చుకొని ఆడుకొంటున్న పసిపిల్లవైపోయావు

నా మానసాకాశమంతా నిండి నా ప్రపంచం నుంచే

నన్నే నెట్టేసే వామనుడివా నువ్వు

నీ అస్తిత్వమంతా క్రమ్మి నిన్ను మురిపించిన రాధికనా నేను

తల్లివా, తండ్రివా, గురుడివా, మిత్రుడివా, ప్రేయసివా,

అభయహస్తానివా, ఎవరివే నువ్వు మాధురీ" అంటాడు కవి.

పై కవితలో సాహిత్యాన్ని కవి పలు విధాలుగా భావించడంలోని వర్ణనాశిల్పం రమణీయంగా ఉంది.

# ఆరో అధ్యాయం

# మధురాంతకం నరేంద్ర రచనలు-భాషా విశేషాలు

# 6. మధురాంతకం నరేంద్ర రచనలు - భాషా విశేషాలు

ఏ భాషలోనైనా ప్రజా వ్యవహారంలో ఉన్న జాతీయాలు, సామెతలు, అలంకారాలు ఆ భాషా సౌందర్యానికి పరిపుష్టిని కల్గిస్తాయనడంలో సందేహం లేదు. అంతేకాకుండా ఆ ప్రాంతంలోని వ్యావహారిక భాషాపదాలు జంటపదాలు, ధ్వన్యనుకరణ శబ్దాలు, అన్యదేశాలు, కూడా భాషా సౌందర్యానికి ఉ పయోగపడతాయి. ఈ నేపథ్యంలో రచయిత నరేంద్ర చిత్తూరు జిల్లా వాసి కాబట్టి ఈ జిల్లాలో ప్రచారంలో ఉన్న జాతీయాలు, సామెతలు, అలంకారాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణ శబ్దాలు చిత్తూరు జిల్లా మాండలిక పదాలు, నింధార్థక పదాలు, ఇంగ్లీషు పదాలు, హిందీ పదాలు, ఉర్దూ పదాల్ని కొన్నింటిని పరిశీలిద్దాం.

## 6.1. జాతీయాలు:

"ఒకే భాషను వ్యవహరించే జాతి మాత్రమే ఉపయోగించే వ్యంగ్య పదాల్ని జాతీయాలు అంటారు. వీటిలో లక్షణార్థం కాక వ్యంగ్యార్థం చోటు చేసుకొని ఉంటుంది"[1]. ఈ జాతీయాలు సంక్షిప్తంగా ఉండడమే కాకుండా ఒక జాతి భాషా సంపదను ఉట్టిపడేటట్లు తెలియజేసేవిగా ఉంటాయి.

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని జాతీయాల్ని పరిశీలిద్దాం.

| | | |
|---|---|---|
| ఊసరివెల్లిరా | = రంగులుమార్చేవాడు - | జాతరలో వేషధారి |
| కత్తితో నరికినట్లు | = ఖచ్చితంగా - | ప్రహేళిక |
| కుక్కను కొట్టినా దుడ్డెరాలుతుంది | = అగ్గవ అని అర్థం - | ప్రత్యర్థి |

1. సారంగపాణిపదాలు - సమివర్శక పరిశీలన - శ్రీమతి. కె. శ్యామలాదేవి, పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం, పుట:220

| | | |
|---|---|---|
| గానుగెద్దు బతుకు | = తీరిక లేని బ్రతుకు | - కుంభమేళా |
| గుంటకీ మిట్టకు యీడస్తా ఉండాది | = ఎక్కువ కష్టపెట్టడం | -దయచేసి తలుపులు తెరవండి - నాటిక |
| గుంతలోకి పుయ్యోదాక | = చచ్చేదాక | -ప్రత్యర్థి |
| గుక్కిళ్లు మింగడం | = బాధపడడం | -ప్రత్యర్థి |
| చెవుల్లో ఊదడం | = రహస్యంగా చెప్పడం | - చిత్రలేఖ |
| తలప్రాణం తోకకొచ్చింది | = చాలా కష్టమైందనడం | - సహగమనం-నవల |
| తాతాచార్లకు పీర్ల పండక్కు ముడిపెట్టద్దు | = సంబంధం లేని - మాటలు మాట్లాడవద్దు | దయచేసి తలుపులు తెరవండి - నాటిక |
| నక్కతోక తొక్కినట్టు | = సంబంధం లేని మాటలు మాట్లాడవద్దు | - ప్రత్యర్థి |
| నాకట్టెలో ప్రాణం ఉండేదాక | = నా శరీరంలో ప్రాణం - ఉన్నంత దాకా | - ప్రత్యర్థి |
| నాలుక్కరచుకున్నాడు | = తన గుట్టు రట్టయిందని బాధపడడం | -సహగమనం-నవల |
| నిప్పులు తొక్కుతున్నట్టుగా | = కోపంగా | -భూచక్రం నవల |
| నిమ్మాకు నీరెత్తడం | = ఎవరికీ తెలియకుండా | -నిత్యమూ. నిరంతరమూ |
| నిప్పులు కురిపిస్తాడు | = అమితమైన కోపాన్ని ప్రదర్శిస్తాడు | -నిషా |
| నేనేమి చలివేంద్రం పెట్టుకోలేదు | = నేనెవరికీ దానం చేయడంలేదు | - ప్రత్యర్థి |
| పక్కలో బల్లెం | = మోసం | -నిరంతర ద్వయం |

| | | |
|---|---|---|
| పీతకష్టాలు పీతవి | = ఎవరి కష్టాలు వాళ్ళవి | -మిత్ర |
| పుల్లలు బెట్టేసి నాడంట | = విరోధి పెట్టేశాడు | -భూచక్రం నవల |
| మూగెద్దు మాదిరిగా | = మౌనంగా | -నిత్యమూ నిరంతరమూ |
| మూసిన ముత్యం | = తెలివైన | -మృగతృష్ణ |
| వక్కాకు పెట్టి పిలవడం | = ప్రత్యేకంగా పిలవడం | -ప్రత్యర్థి |

**6.2. సామెతలు:**

తెలుగుదేశంలో సామెతలు లేని ఇల్లు ఉండదు అనడంలో అతిశయోక్తి లేదు. సామెతలు రోజూ కాకపోయినా ఎప్పుడోఒకప్పుడు వాడుతూనే ఉంటారు. తెలుగులోని సామెత అనే పదానికి ఇంగ్లీషులో "Proverb" అని సంస్కృతంలో "లోకోక్తి" అని కనడంలో "గాదె" అని, తమిళంలో "పళమొళి" అని మలియాళంలో "పళచొళ్ళు" అనే మాటలు వ్యవహారంలో ఉన్నాయి. ఒక తెలుగులోనే కాదు ఇన్ని భాషల్లో సామెత అనే మాట ఉండడం వల్ల భాషా వ్యవహారంలో సామెతకు ఎంత ప్రాముఖ్యక ఉందో తేటతెల్లమవుతుంది.

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే సామెతలు.

| | | |
|---|---|---|
| ఆకుకు అందకుండా పోకకు చెందకుండా | - భూచక్రం | - నవల |
| ఆరునెలలు సావాసం చేస్తే వాళ్ళు వీళ్ళవుతారు | - సహగమనం | - నవల |
| ఇట్లాంటి మొగోనికి పెండ్లాంగా ఉండేదానికన్నా అడవిలో చెట్టులాగా ఉన్నా బాగుంటుంది | - మూలకారణం | |
| ఎప్పుడో ఒడ్డోళ్ళు బావి తొవ్వుతారని ఇప్పుడు గూడా - గాలిలో ఏలకలాడుతారా | - హింసరచన | |

ఒకే రకమయిన పక్షులు ఒకే గూటికి చేరుతాయి - సహగమనం - నవల కుక్క

తలకాయ్ కూడా ఎప్పుడో పనికొస్తుంది - ప్రత్యర్థి

కుక్క పని కుక్క చెయ్యాల ఎద్దు పని ఎద్దు చెయ్యాల - నమ్మకం

గువ్వతొక్కిన కొబ్బరికాయ - నాలుగుకాళ్ల మండపం

తన్తే గారెల బుట్టలో పడినట్లు - కుంభమేళా

తీగ దొరికితే దెయ్యం డొంకనంతా ఊపినట్లు - చిత్రలేఖ

నిందలేందే బొంది పోదంటారు - భూచక్రం - నవల

### 6.3. అలంకారాలు:

కావ్య కన్యకకు అలంకారాలు అంగభూషణం లాంటివి అని అన్నారు పెద్దలు. అలంకారం అంటే అందం అని అర్థం. స్త్రీ శరీరానికి రకరకాల ఆభరణాలు బాహ్యా అందానిచ్చేవి. అయితే స్వభావం, గుణశీలతలు అంతర్గతమైన అందాన్ని ఇస్తాయి. అదే విధంగా కావ్యానికి అర్థాలంకారాలు శరీరమైతే, శబ్దాలంకారాలు గుండెలాంటివి. ప్రతి కవి లేదా రచయితా అలంకార ప్రియులేగాని, అలంకారాన్ని ఈసడించేవాళ్ళు ఎవరూ ఉండరని చెప్పవచ్చు.

మధురాంతకం నరేంద్ర కూడా అలంకారాప్రియుడే. అయితే నరేంద్ర రచనల్లో ఎక్కడా శబ్దాలంకారాలు తారసపడలేదు. కాని కన్పించే అర్థాలంకారాలు ఇవి:

అమావాస్యలా పరచుకున్న ఒంటరి తనం - చిత్రలేఖ

ఆమె ఇప్పుడే గుడ్డుపగలగొట్టుకొచ్చిన బెదస
కోడిపిల్లలా కనబడుతుంది - చిత్రలేఖ

ఆవిడ గడ్డ కట్టుకుపోయిన మంచు బొమ్మలా
కనపడుతోంది - నమ్మకం

ఆ హెూటలు వేటగాడు పక్షుల కోసం పన్నిన వలలా కనబడుతోంది

– ప్రత్యర్థి

ఇంటి లోపలి పాలరాతి నేలపైకి పడుతున్న సాయంకాలపు

ఎండ లేత బంగారంలా ప్రతిఫలిస్తుంది – నిషా

ఎడారి పాయలా కనబడుతున్న అపార్ట్‌మెంట్ – చిత్రలేఖ

కాలనీ రోడ్డు పాలపుంతలా మిలమిలా మెరుస్తోంది – డోలనం

గాలిలో గడ్డిపోసలా – నిత్యమూ..నిరంతరమూ

గాలి బుడగను సూదితో గుచ్చినట్లుగా నిరంజన్

ప్రశ్నపేలింది – డోలనం

గుడిసెల దగ్గర కరెంటు దీపాలనంతా

ఉద్దబోసినట్లుగా ఉంది – భూచక్రం – నవల

గుడ్డును పగలగొట్టుకొని బయటకొచ్చే కోడిపిల్లలా – గమనం

గోకునార పోగుల్లాంటి వెంట్రుకలు – కాకుల గ్రద్దలు

చాకలిబండకు అతుక్కుపోయిన గుడ్డపేలికలా – యుగసంధి

డబ్బారేకులపైన రాళ్ళను దాల్లించినట్లుగా – డోలనం

తాను సృష్టించుకున్న ఊహాప్రపంచం బుడగలా

చిట్లిపోయింది –డోలనం

తెల్లటి వెండి కప్పుపై పడిన వెలుతురు కిరణం

నక్షత్రంలా – చిట్లి పక్కుమని నవ్వింది – సహగమనం– నవల

తోక పైకెత్తుకొని నిల్చున్న రాక్షస మండ్రగబ్బలా

– నిలబడి వున్నాయి – భూచక్రం – నవల

తోపుడు బండ్ల చుట్టు కూలీలు దీపం చుట్టూ మూగే

ఈసుళ్ళులా ముసురుకుపోతున్నారు –హేరేరామ హరేరామకృష్ణ రోడ్డు

| | |
|---|---|
| దూరంగా మేడపైన ఆకాశానంటుతున్నట్లు దీపాల జాతర చెలరేగుతోంది | – దోలనం |
| పందికొక్కు మాదిరిగా నాసొత్తే తినేసి పుయ్యినాడు | – అబద్ధం |
| పిల్లాడి చేతిలో చిక్కిన తుమ్మెదలా | – నిత్యమూ నిరంతరమూ |
| పిచ్చివాడి చేతిలో వాయిద్యాల్లా కీచురాళ్ళు క్రైమంటున్నాయి | – యుగసంధి |
| పొంగుతున్న పాలపైన నీళ్ళను దిమ్మరించినట్లుగా వీరమరెడ్డి | – నీరసపడిపోయాడు |
| | – ప్రత్యర్థి |
| బాణం దెబ్బతిన్న హంసలా | – మిత్ర |
| బాణం దెబ్బతిన్న పక్షిలా విలవిలలాడిపోయింది | – సహగమనం– నవల |
| బీరువానిండా చెల్యూట్ చేస్తూ వరుసగా నిల్చున్న సైన్యకుల్లా – పుస్తకాలు కొలువుతీరున్నాయి | – యుగసంధి |
| బెల్లం కొట్టిన రాళ్ళ మాదిరిగా | – మృగతృష్ణ |
| మన్నుతిన్న పాములా | – కాకుల గ్రద్దలు |
| యుద్ధంలో ఓడిపోయిన సైనికుడిలా | – నిత్యమూ నిరంతరమూ |
| యెర్రగా కుంకుమ కుప్పల్లా వున్న కళ్ళు | – సహగమనం– నవల |
| లాంతర గ్లాసులో చిగులుకున్న ఈగ మాదిరిగా | – మూలకారణం |
| వర్ణ చిత్రంలో దిష్టిబొమ్మలాంటి | – నాలుగుకాళ్ళ మండపం |

### 6.4. జంటపదాలు:

ఒకే అర్థాన్ని ఇచ్చే పదాలు లేదా రెండర్థాల్ని ఇచ్చే పదాలు వెంటవెంటనే రావడాన్ని జంటపదాలు అనవచ్చు. మధురాంతకం నరేంద్ర రచనల్లో తారసపడే కొన్ని జంటపదాల్ని పరిశీలిద్దాం:

| | | |
|---|---|---|
| కూడి కూడి | - భూచక్రం | - నవల |
| జంటలు జంటలు | - నిత్యమూ..నిరంతరమూ | |
| జిలుగుజిలుగు | - చోటు | |
| తర్జన భర్జన | - సహగమనం | - నవల |
| నఖ శిఖ | - కాకులు గ్రద్దలు | |
| నారలు నారలు | - భూచక్రం | - నవల |
| పాడిపాడి | - కుంభమేళా | |
| మందలు మందలుగా | - యుగసంధి | |
| మెల్లమెల్లగా | - మిత్ర | |
| వెంట వెంట | - నిత్యమూ నిరంతరమూ | |
| సట పట | - భూచక్రం | - నవల |
| హెూరు జోరు | - సహగమనం | - నవల |
| క్షణం క్షణం | - సహగమనం | - నవల |

**6.5. ధ్వన్యనుకరణ శబ్దాలు:**

ధ్వనిని అనుసరించే వాడే పదాలు ధ్వన్యనుకరణ శబ్దాలు. రచనలో ఇవి శ్రవణానందాన్ని కల్గిస్తాయి. రెండక్షరాల పదం వెంటవెంటనే వాడినప్పుడు ధ్వని ఇంపుగా ఉంటుంది. ఇది సాహిత్యంలో ఒక ప్రత్యేకతను సంతరించుకొంది.

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని ధ్వన్యనుకరణ శబ్దాలివి:

| | |
|---|---|
| క్రిరు క్రిరు | - గమ్యం |
| కీచు కీచు | - గమ్యం |

| | | |
|---|---|---|
| గబగబా | – నిత్యమూ నిరంతరమూ | |
| గల గల | – నిత్యమూ నిరంతరమూ | |
| గుణ గుణం | – భూచక్రం | – నవల |
| గుట గుట | – యుగసంధి | |
| జల జల | – జాతరలో వేషధారి | |
| టపటపా | – నిత్యమూ నిరంతరమూ | |
| డబ డబ | – గమనం | |
| తళతళ | – భూచక్రం | – నవల |
| దబదబ | – కుంభమేళా | |
| దడదడ | – డోలనం | |
| ధగ ధగ | – భూచక్రం | – నవల |
| నిగ నిగ | – గమ్యం | |
| పకపకా | – నమ్మకం | |
| పెలపెలా | – యుగసంధి | |
| భగభగ | – గమ్యం | |
| భలే భలే | – సహగమనం | – నవల |
| బుడుబుడు | – నిత్యమూ నిరంతరమూ | |
| మిల మిలా | – డోలనం | |
| ముసి ముసి | – నమ్మకం | |

విల విలా – నిత్యమూ నిరంతరమూ

వెల వెలా – నిత్యమూ నిరంతరమూ

**6.6. మాండలిక పదాలు:**

ఒక మండలానికి సంబంధించిన ప్రజలు ప్రత్యేకంగా వ్యవహరించే కొన్ని పదాల్ని మాండలిక పదాలు అంటారు.

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని మాండలిక పదాలు:

| | | |
|---|---|---|
| అంగలార్చడం | – బాధపడడం | – భూచక్రం– నవల |
| అగత్యం | – అవసరం | – భూచక్రం–నవల |
| అనావస్యంగా | – అనవసరంగా, సులకనగా | – భూచక్రం– నవల |
| ఉడీస్ అయ్యింది | – చనిపోయింది | – ప్రహేళిక |
| ఎబ్బెట్టుగా | – అసహ్యంగా | – నమ్మకం |
| కనాకష్టం | – ఎంతతక్కువైనా | – మూలకారణం |
| కిక్కిరిసి | – ఎక్కువగా | – భూచక్రం–నవల |
| గెడిసేపు | – కొంతసేపు | – ప్రహేళిక |
| దుడ్డు | – డబ్బు | – నిషా |
| నాష్టా | – అల్పాహారం (టిఫిన్) | – మూలకారణం |
| నిమ్మలంగా | – నెమ్మదిగా | – భూచక్రం–నవల |
| పురుగుముట్టింది | – పాముకాటేసింది | – నమ్మకం |
| భగిసి | – శక్తి | – ప్రహేళిక |

| | | |
|---|---|---|
| ఛిన్నంగా | - తొందరగా | - నమ్మకం |
| బేరసారాలు | - వ్యాపారలానాదేవీలు | - భూచక్రం-నవల |
| బొగసాట్లు | - అవమానం | - నిషా |
| బొత్తిగా | - పూర్తిగా | - నమ్మకం |
| మానంగడిగేస్తా | - నీబండారమంతా బయటపెడతా | - ప్రహేళిక |
| యెళబారి | - బయలుదేరి | - భూచక్రం - నవల |
| రెండు దరువులు | - రెండుభంగిమలు,రెండురకాలు | - నమ్మకం |
| రొక్కం | - డబ్బు | - భూచక్రం - నవల |
| లగెత్తు లగెత్తు | - పరిగెత్తు పరిగెత్తు | - మూలకారణం |

**6.7. నిందార్థక పదాలు:**

ఒక వ్యక్తిని నిందించే విధంగా ప్రయోగించే పదాల్ని నిందార్థక పదాలుగా చెప్పుకోవచ్చు. మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని నిందార్థక పదాల్ని చూద్దాం:

| | |
|---|---|
| ఉద్యోగాలు చెట్లకు కాస్తాయా | - నమ్మకం |
| ఎడమ చేత్తో కూడా ముట్టను | - నమ్మకం |
| కస్మాలం | - నమ్మకం |
| దగుల్బాజీ | - అబద్ధం |
| నీపాసుగూలా | - ప్రత్యర్థి |
| బట్టకట్టలేవు | - భూచక్రం - నవల |

| | | |
|---|---|---|
| బస్మమైపోతావు | - భూచక్రం - నవల | |
| బాంచెత్ | - ప్రహేళిక | |
| మాదర్చోద్ | - హింసరచన | |
| మానంగడిగేస్తా | - ప్రహేళిక | |
| మా మీదపడి ఏడ్వకపోతే నీకు పొద్దుగడవదు | - నమ్మకం | |
| యే గంగలోనైనా దూకు | - అబద్ధం | |
| సువర్ | - హింసరచన | |

**6.8. ఆంగ్ల పదాలు:**

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని ఆంగ్ల పదాలు ఇవి:

| | | |
|---|---|---|
| అడ్వకేట్ | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |
| ఆటో | - భూచక్రం | - నవల |
| బ్యాంక్ | - భూచక్రం | - నవల |
| బిజినెస్ | - అత్యాచారం | |
| బిల్డింగ్ | - మృగతృష్ణ | |
| బస్సు | - అత్యాచారం | |
| కాలింగ్ బెల్ | - అత్యాచారం | |
| చాప్టరింక క్లోజ్ | - యుగసంధి | |
| కంపార్ట్‌మెంట్ | - కాకులు గ్రద్దలు | |
| డాక్టర్ | - మిత్ర | |

| | | |
|---|---|---|
| డ్రైవ్ | - సహగమనం | - నవల |
| యెగ్జాల్టీ | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |
| ఫారెస్ట్ | - కాకులు గ్రద్దలు | |
| ఫ్యాన్స్ | - నాలుగుకాళ్ళ మండపం | |
| గ్రిల్స్ | - నాలుగుకాళ్ళ మండపం | |
| గుడ్ మార్నింగ్ | - మృగతృష్ణ | |
| జనరలైజేషన్ | - డోలనం | |
| హనీమూన్ | - నిత్యమూ..నిరంతరమూ | |
| హిస్టరీ | - నిరంతర ద్వయం | |
| ఇంప్రూమెంట్ | - మిత్ర | |
| ఇన్‌టెన్సీవ్ కేర్ | - మిత్ర | |
| జర్నలిస్టు | - డోలనం | |
| జెర్సి | - గమనం | |
| కిచెన్ | - సహగమనం | |
| కీ | - భూచక్రం | - నవల |
| లాక్ | - భూచక్రం | - నవల |
| లైఫ్ | - భూచక్రం | - నవల |
| లైబ్రరీ | - భూచక్రం | - నవల |
| మెజిస్ట్రేట్ | - గమనం | |

| | | |
|---|---|---|
| యమ్.యస్.సి. బాటనీ | – డోలనం | |
| నర్సింగ్ హెూమ్ | – సహగమనం | |
| న్యూస్ | – డోలనం | |
| ఆయిల్ | – డోలనం | |
| పోలీస్‌స్టేషన్ | – మృగతుష్ణ | |
| ప్రిస్క్రయిబ్డ్ | – మృగతుష్ణ | |
| పర్సనల్ ఇంపర్‌మేషన్ | – ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం | – నవల |
| రిపోర్టు | – డోలనం | |
| రీసెర్చ్ | – చోటు | |
| రీడింగ్ టేబుల్ | – మృగతుష్ణ | |
| రిజల్టు | – మృగతృష్ణ | |
| రెడ్‌హ్యాండెడ్ | – మృగతృష్ణ | |
| సెవెన్‌హిల్స్ | – భూచక్రం | |
| సెన్‌సేషనల్ న్యూస్ | – గమనం | |
| స్పాట్ డెడ్ | – గమనం | |
| ట్రాన్సిస్టర్ | – మృగతుష్ణ | |
| ట్రీ తర్టీ లోకల్ టైం | – ఆమ్‌స్టర్ డాంలో | |
| టీచర్ | – దయచేసి తలుపులు తెరవండి | – నాటిక |
| యూనివర్సిటీ | – చోటు | |

| | | |
|---|---|---|
| వైస్‌ఛాన్సిలర్ | - సహగమనం | - నవల |
| వెరీగుడ్ | - సహగమనం | - నవల |
| వుమెన్ హాస్టల్ | - మిత్ర | |

**6.9. హిందీ వాక్యాలు:**

మధురాంతకం నరేంద్ర రచనల్లో కన్పించే కొన్ని హిందీ వాక్యాలు ఇవి:

| | | |
|---|---|---|
| తుమారా అద్భుక్ దిఖ్ లానేకో | - ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం | - నవల |
| తుమ్‌కౌన్ అంగీకార్ కర్నేకో | - భూచక్రం | - నవల |
| బోలోముజ్‌కో సచ్చీస్ హెూనా | - భూచక్రం | - నవల |
| వుతనా సమయ్ కైకో | - ఆమ్‌స్టర్ డాంలో అద్భుతం | - నవల |
| వుదర్ అంధకార్ యిదర్ జ్వాలా | - ఆమెస్టర్ డాంలో అద్భుతం | - నవల |

**6.10. ఉర్దూ పదాలు:**

నరేంద్ర రచనల్లో హిందీ వాక్యాలతో పాటు కొన్ని ఉర్దూ వాక్యాలు కూడా దర్శనమిస్తాయి ఇవి:

| | | |
|---|---|---|
| అబ్బీజౌరత్ తే | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |
| అబ్‌యే కిసాన్ కిత్ నా పైసాబాకీ హై | - భూచక్రం | - నవల |
| ఆజ్ తారీఖ్ తీస్‌పడా ఆజ్‌మైరోజా | - ఆమ్‌స్టర్‌డాంలో అద్భుతం | - నవల |
| కబ్ క్యోం అవుర్ కైసే | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |
| క్విస్తీ వసూల్ కా దస్తుర్ | - భూచక్రం | - నవల |
| జల్దీ సేలావ్ | - భూచక్రం | - నవల |

| | | |
|---|---|---|
| తుమ్ బీ ఆయానై | - భూచక్రం | - నవల |
| దోస్త్ దోస్త్‌కో సాలామ్‌కర్ | - హింసరచన | |
| నికల్ జాతా హైనా | - భూచక్రం | - నవల |
| మైకితనాబార్ బులానా | - భూచక్రం | - నవల |
| మై గోవాసే ఆయా హూ | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |
| యహాCబహుత్ అంధేరా హైరే | - భూచక్రం | - నవల |
| యిస్‌కో బీ మాలూం నై | - భూచక్రం | - నవల |
| యిస్ జమీన్ హమారాహైనా | - భూచక్రం | - నవల |
| యిస్ దిన్ తారీఖ్ కితనారే | - భూచక్రం | - నవల |
| యిస్ కో మై కిస్‌కో బీ నై దేతే | - భూచక్రం | - నవల |
| వో కౌన్ పూచ్‌నే కేలియే | - భూచక్రం | - నవల |
| వో ముజ్‌కో కోయీ కబర్ చోడ్ కర్ గయా | - దయచేసి తలుపులు తెరవండి | - నాటిక |

# ఉపసంహారం

# ఉపసంహారం

సిద్ధాంత గ్రంథానికి ప్రవేశిక ఎంత ముఖ్యమో, ఉపసంహారం కూడా అంతే ముఖ్యం. అందుకే మధురాంతకం నరేంద్ర రచనలు - ఒక పరిశీలన అనే ఈ సిద్ధాంత గ్రంథానికి సంబంధించి నా పరిశోధనలో తెలిసిన కొన్ని ముఖ్య విషయాల్ని ఉపసంహారంలో సమీక్షించాను.

మధురాంతకం నరేంద్ర జన్మస్థలం, తల్లిదండ్రులు, కుటుంబం, విద్యాభ్యాసం, ఆయన రాసిన కథలు, నవలలు, నాటికలు, కవితలు, ఆయన స్థాపించిన సాహితీసంస్థ, ఆయన పొందిన అవార్డులు, చేసిన రేడియో ప్రసంగాలు, నిర్వహించిన పదవులు, వ్యక్తిత్వం, రచనలకు ప్రేరణ లాంటి విషయాలు మొదటి అధ్యాయమయిన మధురాంతకం నరేంద్ర జీవన రేఖల్లో కన్పిస్తాయి.

'మధురాంతకం నరేంద్ర కథలు' అనే రెండో అధ్యాయంలో చదువుకున్న స్త్రీ కూడా సమాజానికి భయపడి బ్రతకాల్సిందే అనే విషయం 'మిత్ర' కథ ద్వారా సూచించబడింది. కాకులను కొట్టి గ్రద్దలకు వేసినట్లు అధికారుల అవినీతి లంచగొండితనం సమాజాన్ని పీడిస్తున్నాయని 'కాకులు గ్రద్దలు కథ' వల్ల తెలుస్తుంది. సమాజంలో స్త్రీలు బ్రతుకు తెరువు లేకుండా వేశ్యలుగా కూడా మారిపోతున్నారని 'నాలుగుకాళ్ల మండపం' కథ వల్ల వ్యక్తమవుతుంది. తాగుబోతులైన భర్తల వల్ల స్త్రీలు పడే ఇబ్బందుల్ని కళ్ళకుకట్టినట్లు 'నిత్యమూ నిరంతరమూ' కథలో చిత్రించడం కన్పిస్తుంది. ఎం.ఏ, బి.ఇడి., చదువుకొని ఉద్యోగం దొరకలేదని 'బాధపడకుండా'

ఉన్న పొలంతో వ్యవసాయం చేసుకొని కూడా జీవించవచ్చు అనే సందేశాన్ని సమాజానికి సూచన ప్రాయంగా 'గమ్యం' కథ తెలియజేస్తుంది ఆస్తికత్వం నిజమని నాస్తికత్వం అబద్ధమని ఖచ్చితంగా నిరూపించలేమనే విషయం "అస్థిత్వానికి అటూ యిటూ" కథ చెబుతుంది. విదేశాల్లో బ్రతుకుతున్న భారతీయుల్లో మన సంస్కృతి సంప్రదాయాలు, సంబంధ బాంధవ్యాలు, మంట గలిశాయనే విషయం 'మూగబోయిన పాట' అనే కథ వల్ల తెలుస్తుంది. అగ్రకులాల ఆధిపత్యం, అహంకారం 'ప్రత్యర్థి' కథలో, సమాజంలో ప్రజలకు ఉన్న మూఢనమ్మకాలు 'ప్రహేళిక' కథలో కన్పిస్తాయి. ప్రేమికులకు యవ్వనంలో ఉన్నప్పుడు ఏ విషయాలు కన్పించవని, పెళ్లి తర్వాత తల్లిదండ్రుల విలువ తెలుసుకొని తల్లిదండ్రులే ఇలవేల్పులని అర్థం చేసుకోవడం 'హరేరామ హరేకృష్ణ రోడ్డు' కథలో కన్పిస్తుంది.

మూడో అధ్యాయమయిన మధురాంతకం నరేంద్ర నవలల్లో సమాజంలో నేడు వితంతువైన స్త్రీకి ఉన్న గౌరవం, ఆమె ఎదుర్కొంటున్న సమస్యల్ని గమనిస్తే ఆ రోజుల్లో ఉన్న సతీసహగమన పద్ధతి ఈ రోజుల్లో కూడా ఉంటే మంచిదన్న విషయం 'సహగమనం' నవలలో వ్యక్తమవుతుంది.

భూమార్పిడి, భూ ఆక్రమణలు, మోసాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు లాంటి భూ సంబంధ విషయాలు 'భూచక్రం' నవలలో కన్పిస్తుంది. అంతేకాదు భూసంబంధమైన లావాదేవీలు ఎలా చేయాలో కూడా ఈ నవలలో సూచితమైంది.

ఒక వ్యక్తి ఒకదేశం నుంచి మరో దేశానికి వెళ్ళిరావాలంటే ఎన్ని ఇబ్బందుల్ని ఎదుర్కోవాలో, ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో 'ఆమ్స్టర్ డాంలో అద్భుతం' అనే నవల విశదపరుస్తుంది.

నాల్గో అధ్యాయమైన మధురాంతకం నరేంద్ర నాటికల్లో పెళ్ళి మండపాల్లో జరిగే అవకతవకలు, పెళ్లికొడుకులు ఆస్తి, డబ్బులు ఉన్న అమ్మాయినే ప్రేమిస్తారన్న విషయం, "పెళ్ళిళ్లు జరిగే చోటు" అనే నాటికలో తెలుస్తుంది. పెరుగుతున్న విజ్ఞానానికి తగ్గట్టు గొప్పవాళ్ళుగా సమాజంలో బ్రతకాలంటే మంచి చదువుతో పాటు, నిరంతరం పోటీతత్వం ఉండాలని 'నిరంతరద్వయం' నాటిక చెబుతుంది. మగవాళ్ళకేకాదు ఆడవాళ్ళకు కూడా ధనాశ ఉంటుందనే విషయం 'గమ్యం గమనం' నాటిక తెలియజేస్తుంది. మగవాళ్ళలాగే ఆడవాళ్ళు కూడా సమాజాన్ని మోసం చేస్తున్నారనే విషయం 'దయచేసి తలుపులు తెరవండి' అనే నాటిక వల్ల వ్యక్తమవుతుంది.

ఐదో అధ్యాయమయిన మధురాంతకం నరేంద్ర కవితల్లో పగలంతా మనిషి జీవితం కష్టాలతో సాగుతుందని, ఎన్నో జీవిత సమస్యలు వెంటాడతాయని వాటి నుంచి ఉపశమనం పొందటానికి నిద్ర ఒక చక్కని సాధనం అనే విషయం 'బహిష్కృతగీతం' తెలియజేస్తుంది. సుఖంగానీ, దు:ఖంగానీ, ప్రియంగానీ, అప్రియంగానీ ఏది ఎప్పుడు ప్రాప్తమైతే అప్పుడే సిద్ధిస్తాయన్న విషయం 'మార్మికరాగం' కవితలో తెలుస్తుంది. పుట్టిన ప్రతిజీవి మరణించక తప్పదనే తత్వాన్ని 'వైరుధ్యాలు' అనే కవిత తెలియజేస్తుంది. మతపరమైన పలువిషయాల్ని 'హేల'

అనే కవిత, సహజ సిద్ధంగా జరిగే సూర్యోదయ, సూర్యాస్తమయాల వర్ణనల్ని 'అసంగతాంతం కవిత' చిత్రిస్తుంది.

మధురాంతకం నరేంద్ర రచనలు – భాష విశేషాలు అనే చివరి అధ్యాయంలో నరేంద్ర తన రచనల్లో పొందుపరచిన జాతీయాలు, సామెతలు, అలంకారాలు, జంటపదాలు, ధ్వన్యనుకరణ శబ్దాలు, మాండలిక పదాలు, నిందార్థక పదాలు, ఆంగ్లపదాలు హిందీ వాక్యాలు, ఉర్దూ వాక్యాలు కన్పిస్తాయి.

ఈ విధంగా నేటి సమాజానికి అవసరమైన విషయాలతో కథలు, నవలలు, నాటికలు, కవితల్ని రచించిన మధురాంతకం నరేంద్రను ఒక మంచి రచయిత అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆధారగ్రంథాలు

# ఆధారగ్రంథాలు


1. అమరేంద్ర. కొత్వాల - సీమసాహితీ రత్నాలు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
హైదరాబాద్-2009

2. ఆచార్య కేతు. విశ్వనాథరెడ్డి - సాహిత్య ప్రస్థానం
నవంబరు, డిసెంబరు సంచిక-2013

3. ఆచార్య శ్రీ సత్యనారాయణమూర్తి- వివేకానంద సంపూర్ణ గ్రంథావళి
జొన్నలగడ్డ సంపుటం - 2
మైలాపూరు
మద్రాసు-4 - 1962

4. ఆచార్య రామారావు. యస్.వి.- ఈ శతాబ్ది కవిత
ప్రచురణ : తెలుగు అకాడమి
హైదరాబాద్-2009

5. ఇనాక్, కొలకలూరి - వాస్తవికథ - తెలుగు కథానిక
మహతీ యువభారతి
హైదరాబాద్.

6. కృష్ణమూర్తి, ఇరివెంటి - తెలుగు కథా రచయితలు
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాద్-4-1982

7. డా॥ జె. బాపురెడ్డి - ఆధునిక తెలుగు కవిత్వం–స్వరూప స్వభావాలు
ప్రచురణ : తెలుగు అకాడమీ
హైదరాబాద్, 2012

8. తిక్కన - మహాభారతం, ఉద్యోగపర్వం, తి.తి.దే.
ప్రచురణలు–2011

9. దక్షిణామూర్తి, పోరంకి - కథానిక వాఙ్మయం
నవోదయ పబ్లిషర్స్
విజయవాడ - 1988

10. నరసింహారెడ్డి, పాపిరెడ్డి- తెలుగు సామెతలు - జనజీవనం
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ -
బహుమతి పొందిన గ్రంథం
శ్రీనివాసా పబ్లికేషన్స్, తిరుపతి - 1983

11. నాగభూషణశర్మ. మొదలి- తెలుగు నవలా వికాసం, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ ప్రథమముద్రణ - 1971

12. నాగయ్య. జి - తెలుగు సాహిత్య సమీక్ష
మొదటి భాగం - 1983
నవ్య పరిశోధక ప్రచురణలు
19–1–699, భవానీనగర్,
తిరుపతి

13. నారాయణరెడ్డి. సి - ఆధునికాంధ్ర కవిత్వం
సంప్రదాయాలు - ప్రయోగాలు
సికింద్రాబాదు ద్వి.ము - 1977

14. నారాయణ పండితుడు- హితోపదేశం ప్రచురణ :
వావిళ్లరామస్వామి శాస్త్రులు & సన్స్
మద్రాస్ - 1960

15. పాపయ్యశాస్త్రి, జంధ్యాల- తెలుగు బాల శతకం

16. భాస్కరపుల్లయ్య వి.వి. - మునిపల్లెరాజు కథలు - ఒక పరిశీలన
పిహెచ్.డి., సిద్ధాంత గ్రంథం 2000

17. మూర్తి డి.బి.యస్.ఆర్.సి.హెచ్- సమాజ పరిణామంలో స్త్రీ
ప్రజాశక్తి బుక్ హౌస్
హైదరాబాద్ - 2009

18. యశోదారెడ్డి. పి - కథా చరిత్ర
సుదర్శ పబ్లికేషన్స్
3-4-574 నారాయణగూడ
హైదరాబాద్-1989

19. రమణ. కె.యస్. - తెలుగు మౌలిక అంశాలు
ప్రచురణ : డా॥ బి.ఆర్. అంబేద్కర్
సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్

20. రవీంద్రనాథటాగూర్ - గీతాంజలి
వావిళ్లరామస్వామిశాస్త్రులు & సన్స్
మదరాస్ - 1977

21. వ్యాసుడు - అగ్నిపురాణం
తిరుమల తిరుపతి దేవస్థానం - 1985

22. వీర్రాజు, శీలా - కథానిక నిర్మాణ శిల్పం
మహతి, యువభారతి
సాహిత్య సాంస్కృతిక సంస్థ - 5
సికిందరాబాద్-3 - 1972

23. శ్రీనాథుడు - పల్నాటి వీరచరిత్ర

24. శ్రీమద్భగవద్గీత - ధర్మప్రచారపరిషత్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి - 2001

25. శ్రీమద్రామాయణం - బాలకాండ రెండవ సర్గ
గోరక్‌పూర్
తిరుమల తిరుపతి దేవస్థానం, 2009.

26. శ్రీశ్రీ - మహాప్రస్థానం
సంధ్యాసమస్యలు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
హైదరాబాద్ - 1981

27. సుజాతారెడ్డి, ముదిగంటి- సంస్కృత సాహిత్య చరిత్ర
కథాకావ్యాలు, హైదరాబాదు, 1998

28. సుబ్బారావు. పి.వి. - కోస్తాంధ్ర సాహిత్య చరిత్ర
తెలుగు అకాడమీ, హైదరాబాదు, 2012

# “మధురాంతకం నరేంద్ర రచనలు-బహుముఖప్రజ్ఞత్వ

మధురాంతకం నరేంద్ర చేడు చేయి తిరిగిన రచయితల్లో ఒకరు. ఇతని తండ్రి మధురాంతకం రాజారాం, వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. ప్రవృత్తి రీత్యా కథకుడు. రాయలసీమ తొలి తరం కథకుల్లో ఈయన ప్రముఖుడు. ఇతని మొదటి సంతానమే మధురాంతకం నరేంద్ర. ఈయన తండ్రి లాగే వృత్తి రీత్యా అధ్యాపకుడు. ప్రవృత్తి రీత్యా రచయిత. తండ్రి లాగా ఒకటి రెండు ప్రక్రియల్లో గాకుండా వివిధ ప్రక్రియల్లో రచనలు చేశాడు.

రచనలు: మధురాంతకం నరేంద్ర కథలు, కవితలు, నవలలు, నాటికలు అనువాదాలు లాంటి ప్రక్రియల్లో రచనలు చేశాడు. అయితే వీరికి సాహిత్యంలో ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించి పెట్టింది మాత్రం కథలే. ఈయన ఇప్పటికి సుమారు డెబ్బైకి పైగా కథలు రాశారు. అవి వివిధ దిన, వార పత్రికల్లో ప్రచురించబడ్డాయి. వీరు తన కథలను కుంభమేళా, అస్తిత్వానికి అటూ ఇటూ, రెండేళ్ల పద్నాలుగు, అనే మూడు సంపుటాల్లో ప్రచురించారు. మొదటి సంపుటం 'కుంభమేళా'లో మిత్ర, కాకులు-గ్రద్దలు, మృగతృష్ణ, అత్యాచారం, నాలుగు కాళ్ళమండపం, నిత్యమూ-నిరంతరమూ, జాతరలో వేషధారి, గమనం, నిరంతరద్వయం, కుంభమేళా, చోటు, గమ్యం, యుగసంధి అనే కథలున్నాయి. నాలుగు కాళ్ల మండపం కథలో రంగమ్మ తన పొట్టకూటి కోసం చేసే అనైతిక, అసాంఘీకచర్యలు కళ్లకు కట్టినట్లు చిత్రించబడ్డాయి. అనాధగా కనిపించిన రాజీని చేరదీసి ఇలా అంటుంది. “యేమ్ రాజీ! యెంతసేపని ఆ పుల్లను నమలతావు. ఆ పక్క బోరింగ్ కాడికి పోయి మూతి గడుక్కోని రాపో! నీ లాంటి దానికి పని సూపించలేక పోతానా నేను? యిన్ని సంవత్సరాలుగా ఎందురెందరికి దోవ చూపించలేదు. నీకేమి బయిమొగ్గులే తల్లీ! కొంచెం ఆ తల్లో దూబానెపెట్టు. కంటికి నాణెంగా కూర్చో మిగిలిందంతా నేను చూసుకుంటాను'' అంటూ రాజీకి భరోసా యిచ్చింది. నేరేడు పండులా నిగనిగలాడుతున్న రాజీ శరీరంతో వ్యాపారం చేయాలనుకుంటుంది. నరేంద్ర కథల్లోని పాత్రలన్నీ సమాజంలో నిత్యం మనం చూస్తున్నవే. ఒక కథకుడుగా బాధ్యతతో వాటిని మన కళ్లముందు కదలాడేటట్లు తీర్చిదిద్దాడు.

నరేంద్ర రాసిన రెండవ సంపుటం పురోహిత పరిషత్. ఇందులో ముక్కుపుల్ల, వొక ఇంద్రధనస్సు విరిసే ముందు, అస్తిత్వానికి అటూ యిటూ... . మూగబోయినపాట, మహిమ, డోలనం, నిన్నటికి రేపటికి మధ్యలోనే అనే తొమ్మిది కథలున్నాయి.

ఈ సంపుటిలోని కథలన్నీ 'సీరియస్' భావమున్నవే. ఒక్క 'పురోహిత్ పరిషత్' కథలో మాత్రం 'కామిక్ రిలీఫ్' ఉంది. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో అసంఖ్యాకంగా జరిగే పెళ్లిళ్లలో జరిగే అవకతవకలు ఇందులోని కథా వస్తువు. రెండు యువజంటలు ప్రేమించి పెళ్ళి చేసుకోవటానికి తిరుపతికి వస్తారు. చీకటిలో పెళ్లిళ్లు జరగటం చేత జంటలు తారుమారైపోతాయి. మారిపోయిన పెళ్లికూతుళ్లను ఒక జంట విషయంలో పెద్దలూ రెండవ జంట విషయంలో పెళ్లికొడుకు ఆమోదిస్తారు. ఇది చూడ్డానికి షేక్స్పియర్ 'ది సమ్మర్ నైట్స్ డ్రీం' లాగా వినోదంగా ఉందనటానికి సందేహం లేదు. కానీ ప్రేమ విలువ ఏమిటి? జంటలు పొరబాటుగా మారిపోయినంత మాత్రాన యువతీ యువకులు ఎవరు దొరికితే వారిని ఆమోదించేస్తారా? ఇది ఆధునిక సంస్కారానికి విరుద్ధం కాదా?వంటి సందేహాలు సాటి పాఠకునికి వస్తాయి. ఇవే సందేహాలు కథకునికీ వచ్చి ఉంటాయి. అయితే కూడా ఎందుకు అట్లా రాశాడు? అంటే అతనికి నిశ్చితమైన సామాజిక విశ్వాసాలు పెద్దగా లేవని దీన్ని బట్టి స్పష్టంగా చెప్పవచ్చు.

అయితే అతని కథల్లో అభివృద్ధి నిరోధక విషయాలు అప్రజాస్వామిక భావాలు కనిపించవు. అందుకు మనం సంతోషించాలి.

నరేంద్ర వెలువరించిన మరో కథా సంపుటి 'రెండేళ్ల పద్నాలుగు'. ఇంద ప్రత్యర్థి, నమ్మకం, ప్రహేళిక, అబద్ధం, విషా, మూలకారణం, సారం సారెకృష్ణారెడ్డి, హంసరచన, ప్రార్థన, దొంగతనం, వేరు గావ్‌కాజ న్యాయం, చిత్రలేఖ అనే 13 కథలున్నాయి. ఈ కథలన్నీ ఎక్కువ భాగం గ్రా ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వచ్చిన వారికి సంబంధించి పట్టణాలలో వాళ్లు ఎదుర్కొనే ఇబ్బందులు, ఆ ఇబ్బందులు వాళ్ల అస్తిత్ వ్యాకులతం చేస్తున్న తీరు ఈ కథల్లో ప్రతిఫలిస్తున్నాయి. కులవృత్తులు జరుగుతున్న కాలంలో, ఆ సామాజిక శ్రమ విభజనలో హింస ఏదో స్థాయిలో ఉన్నప్పటికీ, అవి ధ్వంసమయిన తరువాత ప్రత్యామ్నాయ చూపించలేని ఆధునిక వ్యవస్థల్లో మనుషులు మరింత హింసకు గురౌత తీరును ఈ కథలు చిత్రిస్తున్నాయి.

ప్రస్తుత సమాజంలో వివాహ వ్యవస్థ ఇద్దరి వ్యక్తుల్ని వాళ్ల స్వ సంస్కారాలతో ఎటువంటి పరిచయం లేకుండా ఏకం చేస్తోంది. ఇక ఆ ఇద్ద పరిచయం గత్యంతరం లేక కలసి జీవించాల్సి వస్తోంది. సం సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ పరంపరలోని అసంబద్ధత గురించి కథలొచ్చాయి. ఆ పరంపరలోనే నరేంద్ర 'మూలకారణం' అనే కథ రాశారు కథలో వస్తువు కిట్టమ్మ వేసే ప్రశ్నల ద్వారా అర్థమవుతుంది. మెదడు ఎ పనిచేయని మొద్దు స్వరూపాన్ని తనకిచ్చి పెళ్లి చేసినందుకు ఆమె అంటుంది.

“యిట్లాంటి మొగోనికి పెండ్లాంగా ఉండేదానికంటే అడ చెట్టుగావున్నా బాగుంటుంది. తెలిసి తెలిసి ఇట్లాంటి ఒకటివగం మ తగలగట్టి తరిమేసినారు. తినేది పండుకునేది తప్ప యింకేమీ తెలవ మనిసని యెట్లా పిలుస్తారు? కాలూ చెయ్యి అవిటోళ్లతో కూడా సంస చెయ్యొచ్చు. యీ మాదిరి మెదడు పెరగకుండా యెలుంగొడ్డు మాదిరి వాడికి పెండ్లాంగా యెట్లా బతకతారు''? అంటూ ప్రశ్నిస్తుంది. ఇట్ల ముగింపు ఉండే కథలను ఉత్కంఠతో పాఠకులు ఎప్పుడూ చివరి చదువుతారు. నరేంద్రగారు ఈ కథను ఒక అపోహతోంచి మొదలుపెట్టి అపోహ అని నిరూపణ చేయటంతో ఆ కథ ముగుస్తుంది. కథను ఉత్కం నడిపే నేర్పు ఇతనికి కథకుడిగా ఖ్యాతిని తెచ్చి పెట్టింది.

నవలలు: మధురాంతకం నరేంద్ర కథా రచనలో ఎంత ప్రతిభ చూ నవలా రచనలోనూ అంతే ప్రతిభ చూపాడు. ఈయన కలం నుంచి జాలువ నవలలు ఇరుకుగదులు, సహగమనం, చూడు చూడు నేర మానుమనుషులు, ఇదీ మన్నపురి, కొండకింద కొత్తూరు, భూచక్రం వ వెలువడ్డాయి. వీటిలో సహగమనం, కొండకింద కొత్తూరు, భూచక్రం నవ వల్ల రచయితకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన భర్త చిరంజీవితో సహగమనం చేసి పాత్ర మానస. సహగమనం అనేది నేటి సమాజంలో హర్షించదగ్గ అ కాదన్నది అందరికీ తెలుసు. అయినా ఆ అమ్మాయి అలా చేసింది. అయితే నవలలో ఈ అంశాన్ని భార్యాభర్తల మధ్య ఉన్న అనురాగ బంధానికి సంకేత చూడాలన్నది రచయిత ఉద్దేశంగా భావించాలి. కానీ దీన్ని అమ్మాం ఆదర్శంగా ఎంత మాత్రం స్వీకరించరాదు. భర్తే సర్వస్వమని ఏ అ భావించకూడదు. ఆత్మవిశ్వాసంతో జీవించాలి. ఈ సందేశాన్ని ఇచ్చే వి పాత్ర చిత్రణ చేసిఉంటే చాలా బాగుండేది. అయినా 'కవయః నిరం అన్నారు. అంటే కవులు తనకు తోచిన భావాన్ని చిత్రిస్తారు. దాని మంచి చె పాఠకులే నిర్ణయించుకోవాలి.

'భూచక్రం' నవల ఇల్లుకట్టే శ్రామికుల జీవనగతుల్ని, వంద సంవత్స

పట్టణాల్లో వచ్చిన వివిధ మార్పుల్ని, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్ని చిత్రిస్తున్నది. కొండకింద కొత్తూరు అనే నవల పట్టణానికి పదిమైళ్ల దూరంలో ఉండే పల్లెటూళ్లలో వచ్చిన, వస్తున్న వివిధ సామాజిక మార్పుల్ని చిత్రిస్తున్నది. ప్రతి వ్యక్తి బహిరంగ ప్రపంచంతో బాటు తన అంతరంగిక ప్రపంచంలో జీవిస్తుంటాడు. మానవుడి స్వభావాన్ని ప్రభావితం చేసే మూల శక్తులు ఆదినుంచి ఇప్పటి దాకా యథాతథంగానే ఉన్నాయి. తన మనుగడకు అవసరమైనందువల్లే మనిషి సమాజాన్ని తయారు చేసుకున్నాడు. తనకూ సమాజానికీ మధ్య ఏర్పడే ఘర్షణల్ని అవగతం చేసుకోవడం పైన అతడి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. గొప్ప ఆదర్శాల్ని ఊహించుకునే అతడి ఆలోచనలు కార్యరూపాన్ని సంతరించుకోకమునుపే, అతడి స్వభావిక మార్గంలో ఎదురు చూడని మలుపులు తీసుకొస్తుంది. దాంతో నిజ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటాడు. ఈ విషయాలన్నీ ఈ నవలల్లో చిత్రించబడింది. రచయిత పల్లెటూరి నేపథ్యం ఉండి, తదనంతరం పట్నంలో నివాసం ఏర్పరుచుకోవటం మూలంగా ఈ రెండు భిన్న జీవిత ఆవాస ప్రాంత ప్రజలతో సంబంధాలు ఉండుటవల్ల వారి జీవితాలను ఇరుపార్శ్వాల నుంచి చక్కగా చిత్రించగలిగాడు.

**కవితలు:** మధురాంతకం నరేంద్ర కథలు, నవలలతో బాటు పదిహేడు కవితలు కూడా రాశారు. అవి--

1. బహిష్కృతగీతం, 2. వైరుధ్యాలు, 3. మార్మికరాగం, 4. ప్రస్థానం, 5. వర్తమానం, 6. మాయలాంతరు, 7. హేల, 8. కదలిక, 9. టిస్యుమాచ్, 10. ఒకమరణం, రెండు స్మృతిగీతాలు, 11. జీవనం, 12. దాగుడు మూతలు, 13. కలకత్తాకల, 14. వైమాయిని, 15. అసంగతాంతం, 16. యేపాసేడ్‌టు జెట్, 17. సాహితి. వీరి కవితలు అనేక దిన, వార, మాస పత్రికల్లో ప్రచురించబడ్డాయి. వీరి కథలు, నవలల్లోలాగే కవితల్లో గూడా అద్భుతమైన తాత్విక దృక్పథం దర్శనమిస్తుంది. 'హేల' అనే కవితలో "దేవుడు పరుల కోసం శిలువను భరించాడు. మనిషి తన కోసమే తన శిలువను తానే మోస్తున్నాడు" అంటాడు రచయిత.

శిలువను భరించటమంటే కష్టాలు భరించటమే. దేవుడు మ
శిలువన్ను భరించాడు. కానీ ప్రజలు ఏవేవో ఆశలకుపోయి
కొనితెచ్చుకుంటున్నారంటాడు. పరోపకారం ఎటూ చేయటంలేదూ, 
చేసుకోవటంలోనైనా ప్రశాంతంగా బతకండని కవి హితబోధ చేస్తాడు. 
ఎన్నుకోవటమంటే కష్టాలను ఏరికోరి తెచ్చుకోవటమే గదా! ఈ విధం
కవితలో తాత్విక దృక్పథాన్ని, సామాజిక స్థితిగతులతో అన్వయించి
రచయితకు ఉన్న సామాజిక అనుభవాన్ని తెలియజేస్తుంది.

**నాటికలు:** మధురాంతకం నరేంద్ర రచించిన నాటికలు ఆరు
నిరంతరద్వయం, గమ్యం, ఇంద్రధనస్సు, దయచేసి తలుపులు 
మోడరన్ పనిమనిషి, మానవి. ఈయన తొమ్మిది అవార్డులను కూడా 
కవిగా, పరిశోధకుడిగా, అనువాదకుడిగా, ఉత్తమ ఉపాధ్యా
ఆంధ్రదేశంలో విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న అరుదైన వ్యక్తి, మధు
నరేంద్ర. ఈయన రాసిన ప్రతి సృజనాత్మక రచనా చక్కని సామాజిక స్పృహతో ఉంది.




**ముగింపు:**

ఆంగ్లాంధ్ర భాషల్లో నిష్ణాతుడైన నరేంద్ర ఆధునిక సాహిత్యంలో తనదైన శైలి శిల్పంతో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ దృష్టితో చూస్తే ఈయన వర్తమాన రచయితలకు ఆదర్శప్రాయుడని చెప్పవచ్చు. అతని భావంలో ఆధునికత, భాషలో నవ్యత, వివేచనలో తాత్వికత కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. మధురాంతకం నరేంద్ర వివిధ సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేయడం వల్ల బహుముఖ ప్రజ్ఞాశాలి అనడంలో సందేహం లేదు.


**WITHOUT YOU THIS WOULD NOT HAVE BEEN POSSIBLE!**

**Sri J. SATISH**
Regional Head
IVRCL Ltd.
Bangalore Region
Karnataka

***Thank you Sir***



IVRCL
*Engi-visioning a new world*

**Dharma Veera H.G**
(Promoted as)
Asst Manager-HR & Admin
Regional office, Bangalore

***Congratulations***

We like to congratulate you on the occasion of
Recognition of your dedicated services to the company and honoring you with a Good Designation. And w
hope that you further improve your services with this new responsibility to strengthen the bond of Employer 
Employee Relations and sharpen the skills of Administration Based on the polices of Company from time to ti

Staff: Regional Office, IVRCL LTD., Koramangala, Bangalore
Staff: All sites under Bangalore Region, Karnataka
***Family, Friends and well wishers***

376673